వార్త
03 Jan 2025

# సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలి




**కోవూరు, జనవరి 2 ప్రభాతవార్త :** సాంకేతిక రంగంలో వస్తున్న నూతన అంశాలు పోకడలపై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీసీటీఈ ఐడీయూ నెట్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో జరిగిన టెక్ సాక్ష్యమ్-ఐఆర్ 4.0 ఫౌండేషన్ కోర్సు గురు వారం ముగిసింది. మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ డేటా అనలటిక్స్ తదితర అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యా ర్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి సదస్సులను తమ కళాశాలలో తరచుగా నిర్వహిస్తూనే ఉన్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లుగా అంకిత్,దీక్షిత్, మేధిని లు వ్యవహరించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

ఈనాడు
03/01/2025

# సాంకేతిక అంశాలపై అవగాహన

**కోవూరు, న్యూస్ టుడే:** సాంకేతిక అంశాలపై ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపల్ డా.సందీప్‌కుమార్ తెలిపారు. మండలంలోని గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో వారం రోజులుగా నిర్వహిస్తున్న టెక్‌సాక్షం- 4.0 సాంకేతిక సదస్సు గురువారం ముగిసింది. కళాశాల డైరక్టరు డా.సుబ్బారావు, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కళాశాల ఆచార్యులు

P.T.O

సాక్షి

02/01/2025


# ముగిసిన టెక్ సదస్సు




కోవూరు : గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో టెక్‌సాక్షం ప్రోగ్రామ్ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ జి.సుబ్బారావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఇండస్ట్రీ రెవల్యూషన్ 4.0కు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సు, డేటా అనలిటిక్స్ వంటి సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా అంకిత్ దీక్షిత్, మేధిని వ్యవహరించారు.


ప్రజాశక్తి

2025-01-03


# సాంకేతిక అంశాలపై దృష్టి సారించాలి

**ప్రజాశక్తి-కోవూరు**: సాంకేతిక రంగంలో వస్తున్న నూతన అంశాలు పోకడలపై ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ ఐడియు నెట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన టెక్ సాక్ష్యమ్-ఐఆర్ 4.0 ఫౌండేషన్ కోర్సు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ డేటా అనలటిక్స్ తదితర అంశాలపై ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి సదస్సులను తమ కళాశాలలో తరచుగా నిర్వహిస్తూనే ఉన్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్కుమార్ తెలిపారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లుగా అంకిత్, దీక్షిత్, మేధినిలు వ్యవహరించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

P.T.O

ఈనాడు
04/01/2025

# రంగ వల్లులు.. ముత్యాల ముగ్గులు



పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

**కోవూరు, న్యూస్‌టుడే :** ఈనాడు - వసుంధర కుటుంబం సంక్రాంతి సంబరాల పేరుతో శుక్రవారం కోవూరు మండలం గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. విద్యార్థినులు ముగ్గురాళ్లు, రకరకాల రంగులతో ముగ్గులు వేయడంతో ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు టి.సౌమ్యశ్రీ, జి.అక్షయ, బి.కల్యాణి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ డా.సందీప్‌కుమార్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాలకు చెందిన అధ్యాపకులు ప్రియాంక, వసుంధర, పద్మశ్రావ్య, తేజశ్విని, దీప్తి, సుహాసిని, సహజ, సెల్వి, అన్నపూర్ణలు న్యాయ నిర్ణేతలుగా ఉండగా, సమన్వయకర్తగా మేఘనాబాయి, రవికుమార్‌లు వ్యవహరించారు.



విజేతలతో ప్రిన్సిపల్ డా.సందీప్‌కుమార్

ఈనాడు
04/01/2025

# ఈఎస్‌ఎల్ క్రికెట్ ఫైనల్స్ నేడే

**నెల్లూరు(క్రీడా విభాగం), న్యూస్‌టుడే:** ఈనాడు- ఈతరం ఫ్లెక్ట్ ఆధ్వర్యంలో నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరుగుతున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. శుక్రవారం సీనియర్స్ విభాగంలో గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, జేబీ డిగ్రీ కళాశాల, కావలి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలుచుకున్న గీతాంజలి కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన జవహర్ భారతి కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 84 భారీ స్కోర్ చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన గీతాంజలి కళాశాల జట్టు 8.2 ఓవర్లలో 47 పరుగులు చేసి కుప్పకూలిపోయింది. దీంతో 37 పరుగులతో జవహర్ భారతి డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించింది.



జవహర్ భారతి డిగ్రీ కళాశాల జట్టు ఆనందం

## గీతాంజలి విజయం..



గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, కాకతీయ డిగ్రీ కళాశాల జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలుచుకున్న గీతాంజలి కళాశాల బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన కాకతీయ డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత ఓవర్లలో 38 పరుగులకే పరిమితమైంది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన గీతాంజలి కళాశాల జట్టు కేవలం 4.1 ఓవర్లలో 42 పరుగులు చేసి విజయం సాధించింది.

వార్త

06 Jan 2025

## అసోసియేషన్ అధ్యక్షులకు సన్మానం



**కోవూరు, జనవరి 5(ప్రభాతవార్త :** రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా గెలిచిన వై. విజయశంకర్‌రెడ్డిని జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన ఇనమడుగు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఐ. రమేష్‌బాబును ఆదివారం ప్రత్యేకంగా అభినందిం చారు. నెల్లూరు జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గంలో వై. విజయశంకర్‌రెడ్డి, రమేష్‌బాబుకు ప్రాతినిధ్యం ఇవ్వ డం జరిగింది. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా పుష్పగుచ్ఛంతో అభినందించారు.

ప్రజాశక్తి

2025-01-06

## అసోసియేషన్ అధ్యక్షులకు సన్మానం

**ప్రజాశక్తి-కోవూరు**

రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా గెలిచిన వై.విజయశంకర్‌రెడ్డిని జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన ఇనమడుగు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఐ.రమేష బాబును ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు జిల్లా నుంచి రాష్ట్ర కార్యవర్గంలో వై.విజయశంకర్‌రెడ్డి, రమేష్‌బాబుకు ప్రాతినిధ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా పుష్పగుచ్ఛంతో అభినందించారు.

ఆంధ్రజ్యోతి

January 06, 2025

## బాల్‌బాడ్మింటన్ అధ్యక్షుడికి అభినందన

కోవూరు,(ఆంధ్రజ్యోతి): ఇటీవల బాల్‌బాడ్మింటన్ రాష్ట్ర అధ్యక్షుడిగా, సహాయకార్యదర్శిగా ఎన్నికైన వై.విజయశంకరరెడ్డి, ఐ రమేష్ బాబులను ఆదివారం ఇనమడుగులో క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. రమేష్ బాబు ఇనమడుగు జడ్పీ హైస్కూల్‌లో పీఈటీగా పనిచేస్తున్నారు.

వార్త

07 Jan 2025

## గీతాంజలిలో 'హాక్' డే

**కోవూరు, జనవరి 6 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఒక్క రోజు హాక్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు కోడింగ్ స్కిల్‌లో తమ ప్రతిభను పూర్తిస్థాయిలో ప్రదర్శించేందుకు ఒక వినూత్న వేదికగా ఉపయోగపడిందన్నారు. ముఖ్యంగా ఈ హాక్ డే కార్యక్రమం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్, మెషిన్ లెర్నింగ్ వంటి ప్రాజెక్టులు రూపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్రకుమార్, సీఎస్ అండ్ డీఎస్ విభాగాధిపతి టి. సాయిప్రసాద్‌రెడ్డి, కళాశాల అకడమిక్ డీన్ డాక్టర్ ఆర్. రజని, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



సాక్షి

07/01/2025

## గీతాంజలిలో హ్యాకథాన్



**కోవూరు :** గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఒక్కరోజు హ్యాకథాన్ (కోడింగ్ ఈవెంట్) కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ మాట్లాడుతూ హ్యాకథాన్ ద్వారా ప్రధానంగా ఏఐ, బ్లాక్ చైన్, మెషీన్ లెర్నింగ్ వంటి ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి.గాయత్రి, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి.నాగేంద్రకుమార్, సీఎస్అండ్‌డీఎస్ విభాగాధిపతి టి.సాయిప్రసాద్‌రెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ ఆర్.రజని, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

07/01/2025

## ఏఐ సాంకేతికతపై అవగాహన

**కోవూరు :** గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం హ్యాక్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), కోడింగ్ స్కిల్స్‌లో నైపుణ్యాలు, బ్లాక్‌చైన్, మెషిన్ లెర్నింగ్ ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు. ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి. ప్రిన్సిపల్ డా.సందీప్‌కుమార్ బహుమతులు ప్రదానం చేశారు.

వార్త
08 Jan 2025

# జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో గీతాంజలి పాలిటెక్నిక్ విద్యార్థుల విజయభేరి



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల మొదటి వారం నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో గీతాంజలి పాలిటెక్నిక్ విద్యార్థులు విజయఢంకా మోగించారని కళాశాల కార్యదర్శి ఎస్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు మంగళవారం కళాశాల ఆవరణంలో విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి సారిస్తే మానసిక ఉల్లాసం, క్రీడానైపుణ్యం పెరిగి మేధస్సు మరింత పదునెక్కుతుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు క్రీడా స్ఫూర్తి పెంపొందుతాయన్నారు. తమ కళాశాలలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల మానసిక వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో తమ కళాశాల బాలికలు, వ్యక్తిగత చాంపియన్ షిప్ , బాలురు గేమ్స్ చాంపియన్స్ షిప్, ఓవరాల్ చాంపియన్ షిప్ కూడా సాధించారన్నారు. బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడల్లో విజేతలుగా, కబడ్డీ , ఖోఖో పోటీల్లో రన్నర్ గా వచ్చారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. నెల్లూరు జిల్లా స్థాయిలో తమ కళాశాల ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించడం ఇది వరుసగా మూడవ సారి అన్నారు. తమ కళాశాల ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించడం తమకెంతో గర్వకారణం అన్నారు. గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 28,29,30 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొంటారన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్‌కుమార్, అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎస్‌పీఆర్‌ఎస్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

ఈనాడు
08/01/2025

# క్రీడాపోటీల్లో విజేతలకు అభినందన



విజేతలతో కళాశాల అధ్యాపకులు

**కోవూరు, న్యూస్‌టుడే:** చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నట్లు గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి తెలిపారు. గూడూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 2, 3, 4 తేదీల్లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. జిల్లాస్థాయిలో వరుసగా మూడోసారి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడంతో క్రీడాకారులను అభినందించారు. పీడీ అశోక్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

**సాక్షి**

08 Jan 2025

## క్రీడా పోటీల్లో ప్రతిభ

కోవూరు: గూడూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో గీతాంజలి కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ చూపారని కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు కళాశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, కబడ్డీ, ఖోఖోలో అత్యుత్తమ ప్రతిభ చూపారని వివరించారు. విశాఖపట్నంలో ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్‌లో వీరు పాల్గొననున్నారని చెప్పారు. ప్రిన్సిపల్ సతీష్‌కుమార్, కళాశాల ట్రెజరర్ విజయశంకర్, కళాశాల పీడీ అశోక్‌కుమార్, అడ్మిన్ భీమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి**

2025-12-08

## పాలిటెక్నిక్ విద్యార్థుల విజయభేరి

**ప్రజాశక్తి-కోవూరు** : ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జనవరి మొదటి వారం నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో గీతాంజలి పాలిటెక్నిక్ విద్యార్థులు విజయఢంకా మోగించారని కళాశాల కార్యదర్శి ఎస్.సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ఆవరణంలో విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కోశాధికారి వై.విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువే కాకుండా క్రీడలపై కూడా దృష్టి సారిస్తే మానసిక ఉల్లాసం, క్రీడానైపుణ్యం పెరిగి మేధస్సు మరింత పదునెక్కుతుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయన్నారు. తమ కళాశాలలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల మానసిక వికాసానికి కృషి చేస్తున్నామన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో తమ కళాశాల బాలికలు, వ్యక్తిగత ఛాంపియన్ షిప్, బాలుర గేమ్స్ ఛాంపియన్స్ షిప్, ఓవరాల్ ఛాంపియన్ షిప్ కూడా సాధించారన్నారు. గెలుపొందిన విద్యార్థులు 28, 29, 30 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, అడ్మిషన్ డీన్ డాక్టర్ టిఎస్‌విఎల్ఎస్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

**ఆంధ్రజ్యోతి**

January 08, 2025

## సర్టిఫికెట్లు ఆపితే అఫిలియేషన్ రద్దు

- అడ్మిషన్ వద్దంటే కట్టిన ఫీజు వెనక్కివ్వాలి
- ఉన్నత విద్యామండలి చైర్మన్ కీలక ఆదేశాలు

అమరావతి, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఫీజులు కట్టలేదని సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం, అడ్మిషన్ల సమయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోవడం, ఫీజుల కోసం విద్యార్థులను ఒత్తిడి చేయడం తదితర ఘటనలపై ప్రభుత్వం సీరియస్ అయింది. విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి భారీగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో కాలేజీలకు హెచ్చరికలు చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.మధుమూర్తి మంగళవారం కీలక ప్రకటన జారీ చేశారు. అదనపు ఫీజులు వసూలు చేయడం, రీయింబర్స్‌మెంట్ వర్తించే విద్యార్థులను ఫీజులు డిమాండ్ చేయడం వల్ల కాలేజీలు, ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటువంటి విద్యాసంస్థల అఫిలియేషన్ రద్దుచేసి, న్యాయపరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

### కాలేజీలు పాటించాల్సిన నిబంధనలివీ...

అడ్మిషన్ తీసుకున్న తర్వాత విద్యార్థి అడ్మిషన్ వద్దనుకుంటే మొత్తం ఫీజులో 1శాతం (గరిష్ఠంగా రూ.1వేలు దాటకూడదు) మించకుండా మినహాయించుకుని 15 రోజుల్లోగా వారు కట్టిన ఫీజులు వెనక్కి చెల్లించాలి. రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన విద్యార్థులను ఫీజులు చెల్లించాలని అడగటం నిషేధం. అడ్మిషన్ సమయంలో విద్యార్థుల నుంచి మార్కుల షీట్లు, ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకోకూడదు. వ్యక్తిగతంగా నిర్ధారించి రాసిచ్చిన కాపీలు మాత్రమే తీసుకోవాలి. ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించి, తిరిగి ఇచ్చేయాలి. ఏమైనా అనుమానాలుంటే వాటిని జారీచేసిన అథారిటీ ద్వారా ధ్రువీకరించుకోవాలి. ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ఖరారు చేసిన ఫీజు కంటే అదనంగా వసూలు చేయకూడదు.

ఆంధ్రజ్యోతి
January 10, 2025

# ఏఐతో 9.2 కోట్ల ఉద్యోగాలు ఉష్!

- ఉద్యోగులను తగ్గించుకోనున్న 41 శాతం కంపెనీలు
- ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగులపై ప్రభావం: డబ్ల్యూఈఎఫ్

న్యూఢిల్లీ, జనవరి 9: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ).. ప్రస్తుతం సాంకేతిక రంగాన్ని శాసిస్తోంది. పోటీ ప్రపంచంలో దూసుకుపోవాలంటే ఏఐ ఆధారిత స్కిల్స్ తప్పనిసరి అనే పరిస్థితి నెలకొంది. ఇది మంచిదే అయినప్పటికీ.. రాబోయే రోజుల్లో ఈ కృత్రిమ మేధ(ఏఐ) వల్ల ఉద్యోగాలు భారీగా కోల్పోయే ప్రమాదం ఉందని 'వరల్డ్ ఎకానమిక్ ఫోరం ఫ్యూచర్ ఆఫ్ జాబ్స్' తాజా నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 41% కంపెనీలు ఉద్యోగులను తగ్గించుకోవాలని భావిస్తున్నాయని తెలిపింది. ఏఐ వల్ల 2030 నాటికి 17 కోట్ల కొత్త ఉద్యోగాలు వస్తాయని అంచనా వేసిన ఈ నివేదిక, 9.2 కోట్ల ఉద్యోగాలు పోతాయని తెలిపింది. ఏఐ టూల్స్ అభివృద్ధి, డిజైన్ చేసే నైపుణ్యం కలిగిన కొత్త వారిని నియమించుకోవడానికి 70% కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయని పేర్కొంది. భవిష్యత్తులో ఏఐ, బిగ్ డేటా, సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలకు అధిక డిమాండ్ ఉంటుందని వెల్లడించింది. ఏఐ పాత్ర పెరిగినప్పటికీ.. సృజనాత్మక ఆలోచన, క్రియాశీలత వంటి మానవ నైపుణ్యాలు కూడా కీలకమేనని తెలిపింది. జనరేటివ్ ఏఐ, టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పులు.. పరిశ్రమలు, కార్మిక రంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయని, ఈ నేపథ్యంలో వ్యాపారులు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని, నైపుణ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టి, స్థిరమైన ప్రపంచ శ్రామిక శక్తిని నిర్మించాల్సిన అవసరం ఉందని వరల్డ్ ఎకానమిక్ ఫోరం ప్రతినిధి టిల్ లియోపోల్డ్ చెప్పారు.

వార్త
12 Jan 2025

# గీతాంజలిలో ముందస్తు సంక్రాంతి వేడుకలు





**కోవూరు, జనవరి 11 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం సంక్రాంతి శోభతో ప్రకాశించింది. భోగి మంటలు, సంక్రాంతి రంగవల్లులు, గాలిపటాలు అలంకరించిన ఎడ్ల బండ్లు కళాశాల క్యాంపస్‌కు కొత్త అందాన్ని పండుగ సందడిని తీసుకువచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు రంగవల్లుల పోటీలను నిర్వహించారు. అనంతరం కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు, సాంస్కృతిక సాంప్రదాయాల పట్ల విద్యార్థుల్లో చైతన్యాన్ని మరింత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను తమ కళాశాలలో తరచుగా నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలు దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ప్రజలు విభిన్నంగా జరుపుకుంటారన్నారు. భోగిమంటల వలన గాలిలోని కాలుష్యం నివారింపబడుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు, సాంకేతిక సిబ్బంది, తదితరులు ఉన్నారు.

సాక్షి
12/01/2025

# కోలాహలంగా సంక్రాంతి సంబరాలు



**కోవూరు: గీతాంజలిలో..**

కోవూరు: మండలంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. భోగి మంట వేసి రంగవల్లులను తీర్చిదిద్దారు. కళాశాల సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
12/01/2025

# అలరించిన రంగవల్లులు

**కోవూరు, న్యూస్‌టుడే:** మండలంలోని గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు భోగి మంటలు వేసి ఆటపాటలతో సందడి చేశారు. నూతన వస్త్రాలు ధరించి తెలుగుదనం ఉట్టిపడేలా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పిండి వంటలు చేసి పంచిపెట్టారు. ముగ్గులు వేసి పాటలు పాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినులు

**వార్త**

17 Jan 2025

# గీతాంజలిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కోవూరు జనవరి 16 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎస్. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం యూరప్, అమెరికా, జర్మనీలలో ఉన్నత స్థానాల్లో స్థిరపడి ఈ సమావేశానికి హాజరు కావడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు ఇటువంటి వాతావరణంలో కళాశాలతో తమకున్న అనుబంధాన్ని తెలియజేయడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను అభిప్రాయాలను జ్ఞాపకాలను తమ జూనియర్లతో పంచుకుని వారికి తగు మార్గనిర్దేశం చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము సాధించిన విజయాలను వృత్తి జీవితంలో తాము ఎదుర్కొంటున్న సవాళ్లను జూనియర్లకు వివరించి వారు విజయం సాధించే దిశగా సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల పూర్వ విద్యార్థులు తమ ప్రతిభా నైపుణ్యాలతో కళాశాల అధ్యాపకులు అందించిన మార్గదర్శకంలో ఉత్తమ ఇంజనీర్లుగా విజయవంతం అయిన వ్యవస్థాపకులుగా ఎదిగి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి తమ అనుభవాలను జూనియర్లతో పంచుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్ కుమార్, అడ్మిషన్ డీన్ డాక్టర్ కుమార్, ప్లేస్‌మెంట్ అధికారి వై. దినకర్, విభాగాధిపతులు డాక్టర్ టి. రవికుమార్, కోఆర్డినేటర్లు వై. మురళీకృష్ణ, షేక్ హబీబ్‌బాషా, సురేష్, శివనాగమణి, వసుంధర, సుకుమార్, అధ్యాపకులు ఉన్నారు.



**ఈనాడు**

17/01/2025

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కళాశాలలో గతంలో విద్యనభ్యసించిన విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకొని సంతోషంగా గడిపారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ బాగా చదువుకొని దేశవిదేశాల్లో వివిధ ఉద్యోగాల్లో స్థిరపడిన వారంతా ఒక చోట చేరడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కేకు కోసి సంబరాలు చేసుకున్నారు.

ప్రజాశక్తి
2025-01-17

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాశక్తి-కోవూరు:** మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎస్. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ప్రస్తుతం యూరప్, అమెరికా, జర్మనీలలో ఉన్నత స్థానాల్లో స్థిరపడి ఈ సమావేశానికి హాజరు కావడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల పూర్వ విద్యార్థులు ఇటువంటి వాతావరణంలో కళాశాలతో తమకున్న అనుబంధాన్ని తెలియజేయడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను అభిప్రాయాలను జ్ఞాపకాలను తమ జూనియర్లతో పంచుకుని వారికి తగు మార్గనిర్దేశం చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తాము సాధించిన విజయాలను వృత్తి జీవితంలో తాము ఎదుర్కొంటున్న సవాళ్లను జూనియర్లకు వివరించి వారు విజయం సాధించే దిశగా సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల పూర్వ విద్యార్థులు తమ ప్రతిభా నైపుణ్యాలతో కళాశాల అధ్యాపకులు అందించిన మార్గదర్శకంలో ఉత్తమ ఇంజినీర్లుగా విజయవంతమైన వ్యవస్థాపకులుగా ఎదిగి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి తమ అనుభవాలను జూనియర్లతో పంచుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శ్రావణ్ కుమార్, అడ్మిషన్ డీన్ డాక్టర్ కుమార్, ప్లేస్మెంట్ అధికారి వై. దినకర్, విభాగాధిపతులు డాక్టర్ టి. రవికుమార్, కోఆర్డినేటర్లు వై. మురళీకృష్ణ, షేక్ హబీబ్ బాషా, సురేష్, శివనాగమణి, వసుంధర, సుకుమార్ అధ్యాపకులు ఉన్నారు.

ఈనాడు
17/01/2025

# 15% బీటెక్ సీట్లకు అందరూ పోటీపడొచ్చు!

- ఇప్పటివరకు తెలంగాణ, ఏపీ విద్యార్థులకే అవకాశం
- ఈసారి అన్ని రాష్ట్రాల వారికీ అవకాశమిచ్చేలా సిఫారసు చేయనున్న కమిటీ

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం(2025-26) కన్వీనర్ కోటాలోని 15% బీటెక్, బీఫార్మసీ సీట్లకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల వారు పోటీపడే అవకాశం ఇవ్వాలని ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశానికి లోకల్, నాన్ లోకల్‌ను నిర్ధారణ చేసేందుకు విధివిధానాల రూపకల్పనపై ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసు చేయనుంది. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి ఛైర్మన్‌గా, మరో ముగ్గురు ఐఏఎస్ అధికారులు సభ్యులుగా ఇటీవల ఈ కమిటీని నియమించిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన పూర్తయి పదేళ్లు కావడంతో ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర ప్రవేశాలకు స్థానికతపై ప్రామాణికతను నిర్ధారించడంతోపాటు 15% కోటాపైనా స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ కోటా కింద ఇప్పటి వరకు తెలంగాణ, ఏపీతోపాటు తెలంగాణలో గతంలో నివసించి... ఉద్యోగ, వ్యాపారరీత్యా ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన వారి పిల్లలు ఎప్‌సెట్ రాసి సీట్లు దక్కించుకుంటున్నారు. ఒకవేళ ఈ కోటా తొలగిస్తే ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన తెలంగాణ కుటుంబాల పిల్లలకు సీట్లు ఎలా అన్న ప్రశ్న తలెత్తుతోంది. అందుకే ఈసారి అన్ని రాష్ట్రాల వారు ఆ సీట్లకు పోటీపడి దక్కించుకునేలా సిఫారసు చేస్తామని, త్వరలో ప్రభుత్వానికి ముసాయిదా నివేదిక అందజేస్తామని కమిటీ ఛైర్మన్ బాలకిష్టారెడ్డి చెప్పారు. ఈ కోటా కింద రాష్ట్రంలో సుమారు 12 వేల బీటెక్ సీట్లుంటాయి. వాటిల్లో ప్రస్తుతం ఏపీ విద్యార్థులు 4 వేల నుంచి 5 వేల సీట్ల వరకు దక్కించుకుంటున్నారని అంచనా.

వార్త

19 Jan 2025

# మెకానికల్ ఇంజనీరింగ్‌కు మంచి భవిష్యత్తు ఉంది

**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఐటీ రంగాన్ని ఎంచుకోకుండా మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఇతర కోర్ రంగాల పట్ల దృష్టి సారించాలని హైదరాబాద్‌కు చెందిన ప్యారీ కన్సల్టెన్సీ సర్వీసెస్ అధినేత గీతాంజలి కళాశాల పూర్వ విద్యార్థి మహమ్మద్ వల్లీవుల్లా తెలిపారు.



కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ద్వితీయ , తృతీయ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో బ్రేజింగ్ వెల్డర్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మెకానికల్ ఇంజనీరింగ్ రంగం క్రమంగా పుంజుకుంటుందని, విద్యార్థులకు చక్కని ఉపాధి అవకాశాలు సమీప భవిష్యత్తులో లభిస్తాయన్నారు. విద్యార్థులు వ్యవస్థాపక రంగంపై కూడా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. పద్మ బ్రహ్మ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వై. మురళీకృష్ణ వ్యవహరించారు.



# మెకానికల్ ఇంజనీరింగ్‌కు మంచి భవిష్యత్తు

**ప్రజాశక్తి-కోవూరు**

మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఐటీ రంగాన్ని ఎంచుకోకుండా మెకానికల్ ఇంజనీరింగ్లో ఇతర కోర్సు రంగాల పట్ల దృష్టి సారించాలని హైదరాబాద్‌కు చెందిన ప్యారీ కన్సల్టెన్సీ సర్వీసెస్ అధినేత గీతాంజలి కళాశాల పూర్వ విద్యార్థి మహమ్మద్ వల్లీవుల్లా తెలిపారు. గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ద్వితీయ, తృతీయ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో బ్రేజింగ్ వెల్డర్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మెకానికల్ ఇంజనీరింగ్ రంగం క్రమంగా పుంజుకుంటుందని, విద్యార్థులకు చక్కని ఉపాధి అవకాశాలు సమీప భవిష్యత్తులో లభిస్తాయన్నారు. విద్యార్థులు వ్యవస్థాపక రంగంపై కూడా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. పద్మ బ్రహ్మ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వై. మురళీకృష్ణ వ్యవహరించారు.

సాక్షి
21/01/2025

# జేఈఈ మెయిన్స్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

నెల్లూరు (టౌన్) : ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ మెయిన్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. ఆయా శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు మండలం గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల, పొట్టేపాళెంలోని ఇయాన్ డిజిటల్ సెంటరు, విద్యా నగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్షలు జరుగుతాయన్నారు. ఈనెల 22 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు ఉంటాయన్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో జరిగే పరీక్షలకు ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు.

వార్త
22 Jan 2025

# రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి




**కోవూరు జనవరి 21 ప్రభాతవార్త :** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి తెలిపారు కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం భద్రత వారోత్సవాల సందర్భంగా హెల్మెట్ల పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ద్విచక్ర వాహన చోదకులు రోడ్డు భద్రత నియమాలు సక్రమంగా పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్లు, కార్ నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. ముఖ్యంగా రహదారిలో ప్రయాణించే సమయంలో అత్యవసర సర్వీసు గల వాహనాలకు తప్పనిసరిగా దారి ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు ఈ ర్యాలీ కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. సందర్భంగా కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి ఎస్ఐ రంగనాథ్ గౌడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సందీప్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై హెల్మెట్లు ధరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు

ఆంధ్రజ్యోతి
22/01/2025

# విధిగా హెల్మెట్ ధరించాలి



కోవూరు: హెల్మెట్‌ధారణపై అవగాహన ర్యాలీ

కోవూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మోటారు బైక్‌లు నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించాలని సీఐ సుధాకరరెడ్డి కోరారు. జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళ వారం ఆయన గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల కు మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం గం గవరం నుంచి కోవూరు వరకు బైక్‌ర్యాలీ నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎస్ఐ రంగనాథ్‌గౌడ్, గీతాం జలి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థు లు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి



## రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు

రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి తెలిపారు కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం భద్రత వారోత్సవాల సందర్భంగా హెల్మెట్ల పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ద్విచక్ర వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు సక్రమంగా పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్లు, కార్ నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు. ముఖ్యంగా రహదారిలో ప్రయాణించే సమయంలో అత్యవసర సర్వీసు గల వాహనాలకు తప్పనిసరిగా దారి ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు ఈ ర్యాలీ కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.. సందర్భంగా కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి ఎస్ఐ రంగనాథ్ గౌడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే సందీప్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై హెల్మెట్లు ధరించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు

సాక్షి
22/01/2025

కోవూరు: ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రోడ్డు భద్రత మాసోత్సవాలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్మెట్‌ధారణపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఎస్సై రంగనాథ్‌గౌడ్, ప్రిన్సిపల్ సందీప్‌కుమార్, రవాణా శాఖ అధికారులు శ్రీనివాస్, నరేంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.



కోవూరు: హెల్మెట్‌ధారణపై అవగాహన ర్యాలీ

వార్త

23 Jan 2025

# రోడ్డు భద్రత పట్ల అవగాహన అవసరం



**కోవూరు జనవరి 22 ప్రభాతవార్త :** రహదారిలో ప్రయాణించే బస్సు డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలని కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఆయన కళాశాలలోని బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు బయలుదేరే ముందే ఒకసారి డ్రైవర్లు చెక్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా రహదారిలో ప్రయాణించే సమయంలో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ అత్యవసర వాహనాలకు సకాలంలో దారి ఇచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా ప్రతి డ్రైవర్‌కు ఏకాగ్రత ఉండాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఈ కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# వార్త

25 Jan 2025

## సౌత్ జోన్ క్రీడాపోటీల్లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ



**కోవూరు జనవరి 24 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాల విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో అనంతపూర్ జేఎన్‌టీయూ పరిధిలో జరిగిన సౌత్‌జోన్ , ఆలిండియా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో వివిధ క్రీడాంశాలలో 9 మంది విద్యార్థులు తమ సత్తా చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడా రంగంలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా తమ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలికి తీసి కేవలం సాంకేతిక శాస్త్ర బోధనే కాకుండా సాంస్కృతిక క్రీడాంశాల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ సివిల్ విద్యార్థి వి. సునీల్, సీఎస్ఈ ఫైనల్ విద్యార్థి వెంకటేశ్వర్లు, తృతీయ సంవత్సరం సీఎస్ఈ విద్యార్థి యశ్వంత్‌రెడ్డి వాలీబాల్, రాఘవర్షిత టెన్నిస్‌లోనూ, జితేంద్ర ఖోఖోలోనూ, జలశ్రీ వాలీబాల్‌లోనూ, సుజిత్ , అభిరామ్, సాత్విక్ పెన్‌కాక్ సిలాట్‌లోనూ ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

# ఈనాడు

25/01/2025

## క్రీడాకారులకు సత్కారం

**కోవూరు :** గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ విద్యార్థులు అనంతపురం జేఎన్‌టీయూ, ఆలిండియా స్థాయిలో జరిగిన వివిధ క్రీడాపోటీల్లో ప్రతిభను చాటినట్లు కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి కొనియాడారు. వివిధ క్రీడల్లో రాణించిన తొమ్మిది మందిని శుక్రవారం ఘనంగా సత్కరించారు. మిగతా విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# సాక్షి

25/01/2025

## క్రీడా పోటీల్లో ప్రతిభ

కోవూరు: అనంతపురం జేఎన్టీయూ పరిధిలో సౌత్ జోన్ స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో వివిధ అంశాల్లో గంగవరంలోని గీతాంజలి కళాశాల విద్యార్థులు తొమ్మిది మంది సత్తాచాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-కోవూరు** :కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాల విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో అనంతపూర్ జేఎన్టీయూ పరిధిలో జరిగిన సౌత్ జోన్.ఆలిండియా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో వివిధ క్రీడాంశాలలో 9 మంది విద్యార్థులు తమ సత్తా చాటి జాతీయ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్ర వారం కళాశాలలో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడా రంగంలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా తమ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలికి తీసి కేవలం సాంకేతిక శాస్త్ర బోధనే కాకుండా సాంస్కృతిక క్రీడాంశాల్లో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు. క కాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సివిల్ విద్యార్థి వి. సునీల్, సీఎస్ఈ ఫైనల్ విద్యార్థి వెంకటేశ్వర్లు, తతీయ సంవత్సరం సీఎస్ఈ విద్యార్థి యశ్వంత్‌రెడ్డి వాలీబాల్, రాఘవర్షిణి చెన్నైనూ, జితేంద్ర జలశ్రీ వాలీబాల్లోనూ, సుజిత్, అభిరామ్, సాత్విక్ పెన్నాక్ సిరాటల్లోనూ ఎంపికయ్యారని తెలియజేశారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

వార్త

26 Jan 2025

# జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో గీతాంజలి విద్యార్థిని ప్రతిభ



**కోవూరు జనవరి 25 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీ రింగ్ కళాశాల ప్రథమ బీటెక్ చదువుతు న్న డి. నవ్యశ్రీ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసర చన పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధిం చింది. ఈ మేరకు శని వారం కళాశాలలో విద్యార్థిని అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింప జేశారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి డి. నవ్యశ్రీ నథింగ్ లైక్ ఓటింగ్ ఐ వోట్ ఫర్ షూర్ అనే అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించి జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా బహుమతి స్వీకరించడం తమకెంతో ఆ నందంగా ఉందన్నారు. తమ కళాశాల కేవ లం సాంకేతిక విద్యాబోధనలోనే కాక విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికి తీసేందుకు కృషి చేస్తుంద న్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, అధ్యాపకులు, విభాగాధిపతులు ఉన్నారు.



బహుమతి అందజేస్తున్న దృశ్యం

## గీతాంజలి విద్యార్థిని ప్రతిభ

కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ క ళాశాల ప్రథమ బీటెక్ చదువుతున్న డి. నవ్యశ్రీ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. ఈ మేరకు శనివారం కళాశాలలో విద్యార్థిని అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించి తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడిం పజేశా రన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి డి. నవ్యశ్రీ నథింగ్ లైక్ ఓటింగ్ ఐ వోట్ ఫర్ షూర్ అనే అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతి సాధించి కలెక్టర్ ఆనంద్ బహుమతి అందజేశారు.

వార్త

27 Jan 2025

# గీతాంజలిలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**గంగవరం(కోవూరు), జనవరి 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళా శాలలో 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య స్ఫూర్తిని పరిరక్షించాల్సిన నన బాధ్యత నేటియువతరంపై ఉందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులుసామాజిక బాధ్యతను పెంపొందించుకొని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని దేశ సాంకేతిక శాస్త్ర ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ప్రత్యేకంగా నిలించింది. అంతకముందు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. కళాశాల డీన్ డాక్టర్ టీఎస్‌వీఎల్‌ఎన్ కుమార్, ఎన్‌ఎస్‌ఎన్ విభాగాధిపతి వై.మురళీకృష్ణ, ఫిజికల్‌డైరక్టర్ అశోక్‌కుమార్, వివిధ అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు



కోవూరులో

నెల్లూరు జిల్లాలోని ప్రముఖ గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎస్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వ్యక్తిగత క్రమశిక్షణ, శ్రమించే తత్వం అంకితభావంతో పనిచేసినప్పుడే రాజ్యాంగ నిర్మాతల బంగారు స్వప్నాలు సహాకారం అవుతాయని తెలిపారు. టి. ఎల్.వి.ఎల్.ఎస్ కుమార్ మాట్లా డారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి అశోక్ కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వై మురళీకృష్ణ, వివిధ విభాగాధి పతులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

05/02/2025

# రాష్ట్రంలో కొత్తగా ఉన్నత విద్య కమిషనరేట్ ఏర్పాటు!

- ఉన్నత విద్యామండలి అధికారాలు తగ్గించి.. కమిషనరేట్‌కు అప్పగింత
- ప్రవేశ పరీక్షల సీట్ల భర్తీ.. డిగ్రీ కళాశాలల కౌన్సెలింగ్ నిర్వహణ బాధ్యతలు
- ప్రైవేటు డిగ్రీ సంస్థలకు అనుమతుల అధికారం సైతం

ఈనాడు, అమరావతి: ఉన్నత విద్యామండలికి ఉన్న కొన్ని అధికారాలు తగ్గించి.. కొత్తగా ఉన్నత విద్య కమిషనరేట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఇప్పటి వరకు ఉన్నత విద్యామండలి, సాంకేతిక విద్యా శాఖలు నిర్వహిస్తున్న కార్యకలాపాల్లో కొన్నింటిని రద్దు చేసి, కమిషనరేట్‌కు అప్పగిస్తారు. ఈ ప్రతిపాదనలను కేబినెట్‌లో పెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి ప్రవేశ పరీక్షల సీట్ల భర్తీకి కౌన్సెలింగ్, ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు అనుమతులు, వీటిల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ), ఫార్మసీ కౌన్సిల్ నుంచి వచ్చే అనుమతులు, నిరభ్యంతర(ఎన్‌ఓసీ) పత్రం ఇవ్వడం లాంటి వ్యవహారాలను కమిషనరేట్‌కు అప్పగిస్తారు. దీనికి ఐఏఎస్‌ను నియమిస్తారు. ప్రస్తుతం ఉన్న కళాశాల విద్య, ఉన్నత విద్యామండలి, సాంకేతిక విద్యాశాఖ అధికారాలతో ఈ కమిషనరేట్ పని చేస్తుంది. ఉన్నత విద్యామండలి నామమాత్రంగా మారిపోతుంది. కేవలం అకడమిక్ వ్యవహారాలకే పరిమితమవుతుంది. ఉమ్మడి ప్రవేశ పరీక్షలు నిర్వహించేందుకు వర్సిటీల నియామకం, పరీక్షల నిర్వహణ మాత్రమే మండలి ఆధీనంలో ఉంటుంది. స్వయం ప్రతిపత్తి సంస్థగా ఉన్న ఈ మండలికి వచ్చే ఆదాయం సైతం కమిషనరేట్‌కు వెళ్లిపోతుంది.

## కమిషనరేట్ అధికారాలు ఇలా..

- ఇంజినీరింగ్, ఫార్మసీ, వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఈఏపీసెట్, ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, పీఈసెట్, ఈసెట్‌లాంటి అన్ని ప్రవేశాల కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తుంది.
- ప్రవేశాల కౌన్సెలింగ్‌కు విద్యార్థులు చెల్లించే ఫీజులు కమిషనరేట్ పర్యవేక్షణలోనే ఉంటాయి. ఉన్నత విద్యామండలి కేవలం ప్రవేశ పరీక్షలు మాత్రమే నిర్వహిస్తుంది.
- ప్రస్తుతం ఉన్నత విద్యామండలి నిర్వహిస్తున్న ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు అనుమతులు, అదనపు సెక్షన్లు, ప్రవేశాల కౌన్సెలింగ్ సైతం కమిషనరేట్ పరిధిలోకి వెళ్లిపోతుంది.
- ఏఐసీటీఈ, ఫార్మసీ కౌన్సిల్ నుంచి వచ్చే కళాశాలల అనుమతుల జాబితాను ప్రస్తుతం సాంకేతిక విద్యాశాఖ పరిశీలిస్తుండగా.. ఇది కమిషనరేట్‌లోకి వచ్చేస్తుంది.
- కళాశాల విద్య కమిషనరేట్ రద్దవుతుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలన్నీ ఉన్నత విద్య కమిషనరేట్ పరిధిలోకి వెళ్లిపోతాయి.
- సాంకేతిక విద్యా శాఖ పర్యవేక్షిస్తున్న ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను కమిషనరేట్‌కు అప్పగిస్తారు.

ఈనాడు

05/02/2025

**న్యాక్ గుర్తింపు తనిఖీల్లో అక్రమాలతో..**

# నాణ్యత మదింపు ప్రశ్నార్థకం

- ఉన్నత విద్య ప్రమాణాలపై నమ్మకం కోల్పోతున్న వైనం
- గతంలో ధనేకుల, ఇప్పుడు కేఎల్‌యూ
- బయటపడని ఘటనలు ఎన్నో..

ఈనాడు, అమరావతి: ఉన్నత విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య అందుతుందా లేదా అని ధ్రువీకరించే జాతీయ మదింపు, గుర్తింపు కౌన్సిల్(న్యాక్) తనిఖీలు గాడితప్పుతున్నాయి. న్యాక్ గుర్తింపు ఉన్న విద్యా సంస్థల్లో నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులు ప్రవేశాలకు ప్రాధాన్యం ఇస్తారు. జాతీయ స్థాయి ర్యాంకుల్లోనూ దీన్ని పరిగణనలోకి తీసుకుంటారు. అదనపు కోర్సులు, పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వం దీన్ని ప్రామాణికంగా తీసుకుంటుంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న న్యాక్ గుర్తింపు పరిహాసంగా మారుతోంది. న్యాక్ గ్రేడింగ్ కోసం దరఖాస్తు చేసుకునే విద్యా సంస్థలు ఆన్‌లైన్‌లోనే పత్రాలను అప్‌లోడ్ చేస్తాయి. వాటిని పరిశీలించేందుకు న్యాక్ ప్రత్యేక తనిఖీ బృందాలను పంపిస్తుంది. ఈ కమిటీ ఏర్పాటు నుంచి తనిఖీల కోసం విద్యా సంస్థలకు వెళ్లే వరకు అంతా రహస్యంగా జరగాలి. కానీ, కేఎల్ విశ్వవిద్యాలయం ఘటనను పరిశీలిస్తే ఇలాంటి ఉల్లంఘనలు తెరవెనుక జరిగిపోతున్నట్లు తెలుస్తోంది. గతంలో తప్పుడు పత్రాలు, సమాచారం ఇచ్చారనే కారణంతో విజయవాడలోని ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలను న్యాక్ బ్లాక్ లిస్టులో పెట్టింది. ఇలాంటి ఘటనల్లో బయటపడుతున్నవి స్వల్పంగానే ఉంటున్నాయని, రహస్యంగా జరిగిపోయేవే అధికంగా ఉంటున్నట్లు విద్యావేత్తలు పేర్కొంటున్నారు. ప్రతిష్ఠాత్మకంగా భావించే న్యాక్ గుర్తింపే అక్రమంగా మారితే ఉన్నత విద్యా సంస్థల్లో ప్రమాణాల మాటేమిటి? దీన్ని నమ్ముకుని ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల పరిస్థితి ఏంటనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## న్యాక్ గుర్తింపుతో ప్రయోజనాలివీ..

- న్యాక్ మూల్యాంకనంలో పాఠ్యప్రణాళిక నాణ్యత, అధ్యాపకుల నైపుణ్యం, మౌలిక సదుపాయాలు, పరిశోధన, విద్యార్థికి అందుతున్న సేవలు లాంటి అంశాలను పరిశీలిస్తారు.
- న్యాక్ ఏ, ఏ++ ఉంటే సమాజంలో ఆయా విద్యా సంస్థల బ్రాండ్ విలువ పెరుగుతుంది. ప్రాంగణ నియామకాలకు ప్రైవేటు కంపెనీలు ప్రాధాన్యం ఇస్తాయి.
- విద్యా సంస్థలు అందించే కోర్సుల్లో నిపుణులైన అధ్యాపకులు ఉన్నట్లు భావిస్తారు. ఉన్నత పరిశోధన కార్యకలాపాలు జరుగుతాయని అనుకుంటారు. పరిశోధనలకు ప్రత్యేకంగా నిధులు పొందేందుకు అవకాశం ఉంటుంది.
- ఇలాంటి విద్యా సంస్థల్లో ఇచ్చే సర్టిఫికెట్లకు ఉద్యోగ మార్కెట్‌లో గుర్తింపు ఉంటుంది.
- విద్యా సంస్థలు సీట్లు పెంచుకోవడంతో పాటు ఫీజులు అధికంగా వసూలు చేస్తాయి. ఇందులో సీట్ల కోసం విద్యార్థుల నుంచి డిమాండ్ పెరుగుతుంది.
- విదేశీ విద్యా సంస్థలతోనూ భాగస్వామ్యం కలిగి ఉండొచ్చు. ఇంటర్న్‌షిప్‌లు, విద్యార్థుల ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు ఉంటాయి.
- పాఠ్యేతర కార్యకలాపాలు, క్రీడలు, క్లబ్బులు, సామాజిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి ఉన్నట్లు గుర్తిస్తారు.
- ఇలా అనేక ప్రయోజనాలు ఉండడంతో న్యాక్ గుర్తింపు కోసం కొన్ని విద్యా సంస్థలు అడ్డదారి పడుతున్నాయి. తనిఖీ కమిటీలను లోబర్చుకుని సదుపాయాలు లేకపోయినా ఉన్నట్లు చూపిస్తున్నాయి. న్యాక్ తనిఖీల్లో అక్రమాలతో ఈ గ్రేడింగ్‌లపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది.

సాక్షి
06/02/2025

# ఏఐదే హవా!

దేశంలో పెరుగుతున్న ఐటీ నిపుణుల అవసరం


## నైపుణ్యం గల యువత కోసం కంపెనీల యత్నాలు

పెరుగుతున్న క్యాంపస్ నియామకాలు

ఏఐ, సంబంధిత నైపుణ్యానికి ప్రాధాన్యత

వచ్చే ఏడాది క్యాంపస్ నియామకాలు 20 శాతం పెరిగే చాన్స్!

### బీటెక్ విద్యార్థుల్లో చిగురిస్తున్న ఆశలు



సాధారణ సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ప్రధాన దేశాల్లో నిపుణుల సంఖ్య (లక్షల్లో)

| దేశం | సాధారణ | ఏఐ/ఎంఎల్ నిపుణులు |
|---|---|---|
| భారత్ | 39 | 4.4 |
| చైనా | 34 | 4 |
| అమెరికా | 16 | 7.88 |

సాక్షి, హైదరాబాద్: దేశంలో సరికొత్త ఆవిష్కరణలకు ప్రాధాన్యత దృష్ట్యా తెలంగాణ సహా దేశవ్యాప్తంగా ఐటీ నిపుణుల అవసరం పెరుగుతోంది. దీంతో పలు సంస్థలు నైపుణ్యం గల యువత కోసం అన్వేషిస్తున్నాయి. ఇందులో భాగంగా క్యాంపస్ నియామకాల కోసం టాలెంట్ హంట్ చేపడుతున్నాయి. మారిన సాంకేతిక అవసరాలకు సరిపోయే నైపుణ్యం ఉన్నవారికే కంపెనీలు ప్రాధాన్యమిస్తున్నాయి. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్ వంటి నైపుణ్యం ఉన్న వారిని అత్యధిక వార్షిక వేతనంతో ఎంపిక చేసుకుంటున్నాయి. వచ్చే విద్యా సంవత్సరంలో క్యాంపస్ నియామకాలు 20% పెరిగే వీలుందని ఐటీ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. పలు దేశాలు భారత్‌లో గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాల(జీసీసీ) ఏర్పాటుపై దృష్టి పెడుతున్నాయి. దీంతో నైపుణ్యం గల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిపుణులు అంటున్నారు. వేగంగా విస్తరిస్తున్న జీసీసీలు అత్యాధునిక మౌలిక వసతులు అందిస్తున్నాయి.




నిపుణులు చెబుతున్నారు. తాజా పరిస్థితులు బీటెక్ విద్యార్థుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి.

**దేశంలో ఏఐ నిపుణులు అంతంతే..**

ఇండీడ్ అనే సంస్థ వెల్లడించిన నివేదిక ప్రకారం గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాలు 2025 చివరి నాటికి దేశవ్యాప్తంగా 3.64 లక్షల ఉద్యోగాలు సృష్టించే వీలుంది. ప్రస్తుతం జీసీసీల్లో ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 19 లక్షలు కాగా 2030 నాటికి అది 28 లక్షలకు చేరుతుందని అంచనా. స్కిల్ ఇండియా రిపోర్టు ప్రకారం 2026 నాటికి దేశంలో 10 లక్షల మందికి పైగా ఏఐ నిపుణుల అవసరం ఏర్పడుతుంది. 2023 ఆగస్టు లెక్కల ప్రకారం దేశంలో 4.16 లక్షల మంది ఏఐ నిపుణులు మాత్రమే ఉన్నారు. అంటే 2026 నాటికి అదనంగా మరో 6 లక్షల మంది అవసరం కానున్నారు. ఈ నేపథ్యంలో అవసరమైన అంశాలను నేర్పించాల్సిన అవసరం ఉంది. ఐటీ దిగ్గజ సంస్థలు అందించిన జాబితా ప్రకారం.. ఇప్పుడు గిరాకీలో ఉన్నవి ఏఐ, డేటా సైన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి కోర్సుల్లో ప్రవేశాలు పెంచుకుంటున్నాయి. కంపెనీలు సైతం ఏఐపై పట్టున్న వారికే ప్రాధాన్యం ఇస్తూ నియామకాల్లోనూ మంచి అవకాశాలు ఇస్తున్నాయి.

**ప్రత్యేక నైపుణ్యమే ప్రధానం**

దేశంలో ప్రతి ఏటా 15 లక్షల మంది ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉపాధి కోసం ప్రయత్నిస్తున్నారు. ఇందులో కేవలం 9 శాతం మాత్రమే ఐటీ రంగంలో మంచి ఉద్యోగాలు పొందుతున్నారు. ఏఐ, మెషీన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌పై పట్టు సాధించిన వారినే కంపెనీలు ఎంపిక చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సీఎస్ఈ, మెకానికల్ వంటి బీటెక్ కోర్సులు చేస్తున్న విద్యార్థులు కూడా ఏఐ, తదితర టెక్నాలజీల్లో సర్టిఫికెట్ కోర్సులు చేస్తున్నారు. క్యాంపస్ నియామకాల్లో ఉద్యోగాలు పొందుతున్నారు. ఏఐ, డేటా సైన్స్ రంగాల్లోని పట్టభద్రులకు క్యాంపస్ నియామకాల్లో సంప్రదాయ ఐటీ రంగాల నిపుణుల కన్నా 30 శాతం ఎక్కువ వేతనాలు లభిస్తున్నాయి. జీసీసీల్లో అత్యధిక డిమాండ్ కలిగిన విభాగాల్లో నైపుణ్యం ఉన్నవారికి మంచి ప్యాకేజీలు ఇస్తున్నారు. క్యాంపస్ నియామకాల్లో ఏఐ ఇంజనీరింగ్, జనరేటివ్ ఏఐ, డేటా సైన్స్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్స్, క్లౌడ్ నేటివ్ ప్లాట్‌ఫామ్స్, అటానమస్ సిస్టమ్స్, బిజినెస్ ఇంటెలిజెన్స్, హైపర్ ఆటోమేషన్, సైబర్ సెక్యూరిటీ వంటి నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. సైబర్ సెక్యూరిటీలో ప్రారంభ వేతనం సగటున ఏడాదికి 9.07 లక్షలుగా ఉంది.

జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో 2024-25 క్యాంపస్ నియామకాల్లో సగటు వార్షిక ప్యాకేజీలు ఇలా..

| సంస్థ | ప్యాకేజీ (రూ.లక్షల్లో) |
|---|---|
| హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ | 29.53 |
| ఐఐటీ కాన్పూర్ | 19.15 |
| ఐఐటీ గువాహటి | 18.70 |
| ఐఐటీ ఢిల్లీ | 17.60 |
| ఐఐటీ రూర్కీ | 16.72 |
| ఐఐటీ హైదరాబాద్ | 16.25 |
| ఐఐటీ వారణాసి | 16.00 |
| ఐఐటీ బాంబే | 15.00 |
| ఐఐటీ ఖరగ్‌పూర్ | 15.00 |
| ఐఐటీ మద్రాస్ | 15.00 |
| బిట్స్ పిలానీ | 13.00 |
| ఎన్ఐటీ వరంగల్ | 10.00 |

**ఏఐ నైపుణ్యానికి కంపెనీల ప్రాధాన్యం**

కంపెనీలు ఏఐ సహా ఇతర కొత్త టెక్నాలజీల్లో ప్రాంగణ నియామకాలు పెరుగుతున్నాయి. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఎంఎల్‌తో పాటు ఏఐ ఆధారిత కోర్సులు చేసిన విద్యార్థులకు కంపెనీలు ప్రాధాన్యమిస్తున్నాయి. అయితే సీఎస్ఈ, మెకానికల్ విద్యార్థులు కూడా ఈ ట్రెండును అర్థం చేసుకుని, ఎంఎల్ మైనర్ డిగ్రీ కోర్సులు చేస్తున్నారు. వీరికి కూడా ప్లేస్‌మెంట్స్ లభిస్తున్నాయి.

– ప్రొఫెసర్ విద్యాపతి ఐనాల్
వైస్ ప్రిన్సిపల్, జేఎన్‌టీయూహెచ్

**స్థానిక వనరులపై ఐటీ సంస్థల దృష్టి**

ఏఐ విస్తరణకు అనుగుణంగా డేటా కేంద్రాలు, మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా జరుగుతోంది. అదే సమయంలో స్థానికంగా మానవ వనరుల అభివృద్ధి పెంచుకోవడంపై సంస్థలు దృష్టి పెట్టాయి. ఇందులో భాగంగానే నైపుణ్యం గల వారి కోసం క్యాంపస్ నియామకాలు పెంచాయి.

– సతీష్ ప్రమోద్
ఎంఎన్‌సీ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్

వార్త
07 Feb 2025

# క్యాంపస్ నియామకాల్లో పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

**కోవూరు, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త :**



కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు చెన్నైకు చెందిన కోర్ ఇంజనీరింగ్ సంస్థ వ్యాలీయే ప్రిక్షన్ మెటీరి యల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన క్యాంపస్ నియామ కాల్లో విజయఢంకా మోగించారని కళాశాల కార్యదర్శి ఎస్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం జరిగిన అభినందన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ తమ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 40 విద్యార్థులు డిప్లమా ట్రైనీగా ఎంపికై తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మా ట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్‌తో సమానంగా అవకాశాలు ఉన్నాయన్నారు. డిప్లమా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం అభివృద్ధిపై దృష్టికి సారిస్తే ఇటువంటి అవకాశాలు వస్తాయన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు డిప్లమా ఇంజనీరింగ్ ట్రైనీకి ఎంపిక కావడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ కుమార్, ప్లేస్‌మెంట్ అధికారి అనిల్‌కుమార్‌లు పలు సూచనలు చేశారు. ఈ అభినందన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి వై. దినకర్, తదితరులు ఉన్నారు.

వార్త

11 Feb 2025

## సాంకేతిక అంశాల పట్ల మరింత అవగాహన అవసరం




**కోవూరు, ఫిబ్రవరి 10ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి కేవలం పుస్తక జ్ఞానం సంపాదించుకుని దీంతో పాటు సాంకేతిక అంశాల పట్ల కూడా అధ్యయనం చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ పేర్కొన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అమర్ రాజా ఎనర్జీ మొబిలిటీ సంస్థ ఆధ్వర్యంలో క్వాలిటీ సర్కిల్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సాంకేతిక అంశాలను మరింత పెంపొందించుకోవాలన్నారు. అమర్‌రాజా ఎనర్జీమొబిలిటీ లిమిటెడ్ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ ఆర్. భరత్‌కృష్ణ మాట్లాడుతూ నాణ్యమైన ప్రమాణాలను చురుకుగా పర్యవేక్షించడానికి ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా సిక్స్ సిగ్మా వంటి క్వాలిటీ మేనేజ్‌మెంట్, క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ టెక్నిక్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రావ్య, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్ ఉన్నారు.

ప్రజాశక్తి

2025-02-11

## సాంకేతిక అంశాలపై అవగాహన

**ప్రజాశక్తి-కోవూరు:** ప్రతి విద్యార్థి కేవలం పుస్తక జ్ఞానం సంపాదించుకుని దీంతో పాటు సాంకేతిక అంశాల పట్ల కూడా అధ్యయనం చేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం అమర్ రాజా ఎనర్జీ మొబిలిటీ సంస్థ ఆధ్వర్యంలో క్వాలిటీ సర్కిల్పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని సాంకేతిక అంశాలను మరింత పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రావ్య, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

వార్త

13 Feb 2025

# నూతన సాంకేతిక అంశాలపై మరింత అవగాహన అవసరం

**కోవూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న కృత్రిమ మేదస్సు బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి అంశాలపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఈ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు హైదరాబాద్ న్యూరోక్రాఫ్ట్ సంస్థ ద్వారా గెస్ట్ లెక్చర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని నూతన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి, రిసోర్స్ పర్సన్‌లుగా జహీర్ అహ్మద్, వెంకట సాయిలు వ్యవహరించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ ఎస్. సాయి సింధూరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



ప్రజాశక్తి

2025-02-13



# నూతన సాంకేతిక అంశాలపై అవగాహన

**ప్రజాశక్తి-కోవూరు:** ప్రస్తుతం ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న కృత్రిమ మేదస్సు బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటి అంశాలపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సీఎస్ఇ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు హైదరాబాద్ న్యూరోక్రాఫ్ట్ సంస్థ ద్వారా గెస్ట్ లెక్చరర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని నూతన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో క శాశాల సిఎస్ఇ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి, రిసోర్స్ పర్సన్లుగా జహీర్ అహ్మద్, వెంకటసాయిలు వ్యవహరించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా డాక్టర్ ఎస్. సాయి సింధూరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

సాక్షి
13/02/2025

# ఐఐటీలు, ఎన్‌ఐటీల్లో

## ఆన్‌లైన్ విధానంలో కొత్త కోర్సులు తెచ్చే యోచనలో ఐఐటీలు

# మరో 15వేల సీట్లు

## కేంద్ర ప్రభుత్వానికి విద్యాసంస్థల ప్రతిపాదనలు

సాక్షి, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఉన్న ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్‌ఐటీ) కాలేజీల్లో ఇంజనీరింగ్ సీట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రాథమిక అంచనా ప్రకారం 15 వేల (ఐఐటీల్లో 5 వేలు, ఎన్‌ఐటీల్లో 10 వేలు) సీట్లు పెంచాలనే ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వద్దకు వచ్చాయి. దీంతోపాటు ఆన్‌లైన్ విధానంలో కొన్ని కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని ఐఐటీలు యోచిస్తున్నాయి. కొత్తగా విద్యార్థుల నుంచి వస్తున్న డిమాండ్ మేరకు సీట్లు పెంచాల్సిన అవసరాన్ని ఐఐటీలు, ఎన్‌ఐటీలు గత ఏడాది కేంద్రం దృష్టికి తీసుకెళ్లాయి. జేఈఈ అడ్వాన్స్‌డ్ అర్హత సాధించిన విద్యార్థులంతా అన్ని ఐఐటీల్లోనూ కంప్యూటర్ కోర్సులనే మొదటి ఆప్షన్‌గా పెట్టుకుంటున్నారు. దాదాపు 1.45 లక్షల మంది ఈ బ్రాంచ్‌నే కౌన్సెలింగ్‌లో మొదటి ఆప్షన్‌గా ఎంచుకున్నారు. సీట్లు పెంచాలంటే ఫ్యాకల్టీతోపాటు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి అదనంగా నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఐఐటీలు కేంద్రానికి పంపిన నివేదికలో పేర్కొన్నాయి. వీటిపై కేంద్రం సానుకూలంగా ఉందని, త్వరలో నిర్ణయం రావొచ్చని భావిస్తున్నారు. ఐదు ఐఐటీల్లో ఈ ఏడాది ఏఐ/ఎంఎల్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/మెషీన్ లెర్నింగ్), డేటా సైన్స్ తదితర కంప్యూటర్ కోర్సుల్లో కనీసం 4 వేల సీట్లు పెరిగే అవకాశముంది. ప్రస్తుతం ఐఐటీల్లో మొత్తం 17 వేల సీట్లు ఉన్నాయి.



### గత ఏడాది ప్రధాన ఐఐటీల్లో కటాఫ్ ర్యాంకులు

| ఐఐటీ | బాలురు | బాలికలు |
|---|---|---|
| బాంబే | 67 | 291 |
| కాన్పూర్ | 238 | 610 |
| ఖరగ్‌పూర్ | 279 | 702 |
| ఢిల్లీ | 118 | 419 |
| మద్రాస్ | 148 | 479 |
| హైదరాబాద్ | 674 | 1300 |
| తిరుపతి | 3701 | 6558 |
| రూర్కీ | 412 | 1165 |
| పాలక్కాడ్ | 5162 | 11200 |

### సీటు అక్కడే కావాలి...

జేఈఈ అడ్వాన్స్‌డ్ ర్యాంకు పొందిన వారు బాంబే-ఐఐటీపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. అందువల్ల సీట్లు పెంపునకు కేంద్రం అంగీకరిస్తే బాంబే-ఐఐటీకి మొదటి ప్రాధాన్యమివ్వాలని కోరింది. ఆ తర్వాత ఢిల్లీ, కాన్పూర్, మద్రాస్ ఐఐటీలకు ప్రాధాన్యమిస్తున్నారు. వీటి తర్వాత స్థానంలో హైదరాబాద్ ఐఐటీ నిలిచింది. బాంబే ఐఐటీలో ఓపెన్ కేటగిరీలో బాలురకు 67, బాలికలకు 291వ ర్యాంకుతో ప్రవేశాల సీటు కేటాయింపు ముగిసింది. మొత్తం మీద మంచి పేరున్న ఐఐటీల్లో 5 వేలలోపు ర్యాంకు వరకూ సీటు దక్కింది. అయితే, విద్యార్థులు అంతగా ప్రాధాన్యమివ్వని ఐఐటీల్లో 11,200 ర్యాంకు వరకూ సీట్లు వచ్చాయి. ఈ కేటగిరీలో పాలక్కాడ్ ఐఐటీ ఉంది. ఇలాంటి ఐఐటీల్లో సీట్లు పెంచడం అవసరం లేదని భావిస్తున్నారు.

### ఎన్‌ఐటీల్లో...

ఐఐటీల్లో సీట్లు పెంపు నేపథ్యంలో ఎన్‌ఐటీల్లో ఈసారి కటాఫ్ పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వరంగల్ ఎన్‌ఐటీలో కంప్యూటర్ సైన్స్‌కు అంతకుముందు 1896 ర్యాంకు వరకూ సీటు వస్తే, 2024లో బాలురకు 3115 ర్యాంకు వరకూ సీటు వచ్చింది. సీట్లు పెరిగితే 2025లో 4 వేల ర్యాంకు వరకూ సీటు వచ్చే అవకాశముంది. తమిళనాడు-తిరుచిరాపల్లి ఎన్‌ఐటీలో బాలురకు గత ఏడాది 986 ర్యాంకుతోనే సీట్లు ఆగిపోగా, ఈ ఏడాది మాత్రం బాలురకు 1,809 ర్యాంకు దాకా సీటు వచ్చింది. ఎన్‌ఐటీల్లో 82 శాతం విద్యార్థులు తొలి ప్రాధాన్యంగా కంప్యూటర్ సైన్స్‌ను ఎంచుకోగా, రెండో ప్రాధాన్యత కూడా 80 శాతం ఇదే బ్రాంచ్ ఉండటం విశేషం. మొత్తం మీద గత ఏడాది అన్ని రౌండ్ల తర్వాత 34,463వ ర్యాంకు వరకూ బాలికలకు మిజోరంలో సిక్కిం ఎన్‌ఐటీలో సీఎస్ఈ సీట్లు వచ్చాయి. మేఘాలయలో మాత్రం 58 వేల ర్యాంకు వరకూ ఓపెన్ కేటగిరీ సీట్లకు కటాఫ్ ఉంది. ఐఐఐటీల్లోనూ 48 వేల వరకూ సీటు వచ్చింది. ఈసారి సీట్లు పెరిగితే ఈ కటాఫ్‌లో మార్పులు ఉంటాయని భావిస్తున్నారు.

వార్త
16 Feb 2025

# నూతన అభ్యాసన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 15ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న నూతన యంత్ర అభ్యాసన పద్ధతులపై విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని బెంగుళూరు ప్రెసిడెన్సీ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ వి. జోషి మనోహర్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మిషన్ లెర్నింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ లెర్నింగ్ అనేది భవిష్యత్తుకు ఎంతో కీలకం అన్నారు. దీని ద్వారా పరిశ్రమలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్, ఐఐసీ కోఆర్డినేటర్ సి. శిల్ప ప్రియాంకలు మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు తాము నూతనంగా నేర్చుకోవాల్సిన అంశాలను అర్థం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రయోజనకరమైన వర్క్‌షాప్‌లను నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో నిర్వహించిన లైవ్ డెమో ప్రాక్టికల్ సెషన్‌లు విద్యార్థులకు , పరిశోధనకులకు తమ కెరీర్ డెవలప్‌మెంట్‌కు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అకడమిక్ డీన్ డాక్టర్ టీఎల్‌వీఎల్ఎన్ కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

ప్రజాశక్తి

# నూతన అభ్యాసన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి

**ప్రజాశక్తి-కోవూరు:** ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న నూతన యంత్ర అభ్యాసన పద్ధతులపై విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని బెంగుళూరు ప్రెసిడెన్సీ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ వి. జోషి మనోహర్ తెలిపారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మిషన్ లెర్నింగ్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ లెర్నింగ్ అనేది భవిష్యత్తుకు ఎంతో కీలకం అన్నారు. దీని ద్వారా పరిశ్రమలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్, ఐఐసీ కోఆర్డినేటర్ సి. శిల్ప ప్రియాంకలు మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులు తాము నూతనంగా నేర్చుకోవాల్సిన అంశాలను అర్థం చేసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రయోజనకరమైన వర్క్‌షాప్‌ను నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ వర్క్‌షాప్‌లో నిర్వహించిన లైవ్ డెమో ప్రాక్టికల్ సెషన్లు విద్యార్థులకు, పరిశోధనకులకు తమ కెరీర్ డెవలప్‌మెంట్‌కు ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, అకడమిక్ డీన్ డాక్టర్ టీఎల్ వీఎల్ఎన్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వార్త
18 Feb 2025

# డిజైన్ స్టూడియో ద్వారా సాంకేతిక సేవలు

**కోవూరు,ఫిబ్రవరి 17(ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల తృతీయ సంవత్సరం సీఎస్ఈ విద్యార్థి వి. సాయితరుణ్ తన సృజనాత్మకత ప్రతిభతో డి.జైన్. స్టూడియో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెజ సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఈ విద్యార్థి ప్రారంభించిన డి.జైన్. స్టూడియో ఇతర విద్యార్థులకు వ్యవస్థాపక స్ఫూర్తిని అందిస్తుందన్నారు.




ఈ సేవలను జిల్లా పోలీస్ యంత్రాంగం కూడా వినియో గిం చుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా సీఎస్‌సీ విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ తమ విద్యార్థి సాయితరుణ్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని వినియోగించి వివిధ రంగాలకు సాంకేతిక సేవలను విస్తరించడం అభినందనీయమన్నారు. కృత్రిమ మేదా త్వరితంగా వ్యాపిస్తుందన్నారు. విద్యార్థులు సాంకేతిక స్ఫూర్తిని అందిపుచ్చుకుని మరిన్ని స్టార్‌అప్‌లు ప్రారంభించేలా కృషి చేయాలన్నారు. ఇతర విభాగాధిపతులు, అధ్యాపక బృందం సాయితరు ణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజాశక్తి

# డిజైన్ స్టూడియో ద్వారా సాంకేతిక సేవలు

**ప్రజాశక్తి-కోవూరు :** మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల తృతీయ సంవత్సరం సిఎస్ఇ విద్యార్థి వి. సాయితరుణ్ తన సృజనాత్మకత ప్రతిభతో డి.జైన్. స్టూడియో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ కెజ సందిప్‌కుమార్ మాట్లా డుతూ ఈ విద్యార్థి ప్రారంభించిన డి. జైన్. స్టూడియో ఇతర విద్యార్థులకు వ్యవస్థాపక స్ఫూర్తిని అందిస్తుం దన్నారు. ఈ సేవలను జిల్లా పోలీస్ యంత్రాంగం కూడా వినియోగిం చుకుంటున్నా రన్నారు. ఈ సందర్భంగా సిఎస్‌సి విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ తమ విద్యార్థి సాయితరుణ్ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానాన్ని వినియోగించి వివిధ రంగాలకు సాంకేతిక సేవలను విస్తరించడం అభినందనీయ మన్నారు. ఇతర విభాగాధిపతులు, అధ్యాపక బృందం సాయితరుణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ఈనాడు
18/02/2025

# ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలి

**కోవూరు:** ఇంజినీరింగ్ విద్యార్థులు నేటి ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ డా.సందీప్‌కుమార్ తెలిపారు. గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం జరిగిన డి.టి.జైన్.స్టూడియో ద్వారా సాంకేతిక సేవల గురించి ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన సాయితరుణ్ తన సృజనాత్మకత ప్రతిభలో డి.టి.జైన్. స్టూడియోను ప్రారంభించి సాంకేతిక సేవలను వివిధ రంగాలకు విస్తరించేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు.

వార్త

19 Feb 2025

## గంగవరం గ్రామంలో గీతాంజలి ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు

**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని గంగవరం గ్రామంలో విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు కూడా చెత్తాచెదారాలను



తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు గ్రామస్తులు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో పేర్కొని ఉన్న తడి చెత్త పొడిచెత్త శుభ్రం చేసి ఎలక్ట్రానిక్, మెడికల్ వ్యర్థాలను తొలగించారు. కాలువలను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ చల్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రవణ్‌కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎన్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, క్యాంపస్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

ప్రజాశక్తి

2025-02-19

## 'గీతాంజలి'లో స్వచ్ఛ సర్వేక్షణ్

**ప్రజాశక్తి-కోవూరు :** గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ



సర్వేక్షన్ కార్యక్రమాన్ని గంగవరం గ్రామంలో విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు కూడా చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రవణ్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, క్యాంపస్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఈనాడు

19/02/2025

## విద్యార్థుల శ్రమదానం

**కోవూరు, న్యూస్‌టుడే:** మండలంలోని గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగానికి చెందిన పలువురు విద్యార్థులు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంలోని వీధులు శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ సందీప్‌కుమార్, పీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వార్త**

21 Feb 2025

# గీతాంజలిలో విజయవంతంగా మెగా వైద్య శిబిరం



**కోవూరు, ఫిబ్రవరి 20ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మెడికవర్ ఆస్పత్రి,కళాశాల ఎన్ఎ స్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో అగ్రస్థానంలో ఉందన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సిబ్బందిలో సేవా స్ఫూర్తిని పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్సందీప్కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆస్పత్రికి చెందిన వైద్యులు డాక్టర్ రవీంద్రరెడ్డి, డాక్టర్ డీవీ కిరణ్మయి రెడ్డి, సహచర వైద్యులు , సిబ్బంది 300 మంది విద్యార్థులకు పైగా ఈసీజీ, జీఆర్బీఎస్, బీఎంఐ, వైటనల్ చెకప్లు నిర్వహించిన అవసరమైన మందులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం సభ్యులు, విద్యార్థులు ఉన్నారు.

**ప్రజాశక్తి**

2025-02-21

# మెగా వైద్య శిబిరం విజయవంతం

**ప్రజాశక్తి-కోవూరు:** మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం మెడికవర్ ఆస్పత్రి, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల సామాజిక సేవా కార్యక్రమాల్లో అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ విభాగం సభ్యులు, విద్యార్థులు ఉన్నారు.

**ఈనాడు**

21/02/2025


# ఏప్రిల్ 30న పాలిసెట్

**ఈనాడు, అమరావతి:** పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2025ను ఏప్రిల్ 30న నిర్వహించేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దీనిని నిర్వహిస్తారు. దీనికి 1.50 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

సాక్షి
21/02/2025

# పరీక్షా కాలమ్!

- ఇంటర్ నుంచి సెట్స్ వరకు వరుసగా వార్షిక పరీక్షలు
- అన్ని పరీక్షలకు కలిపి 24.50 లక్షల మంది విద్యార్థులు
- మార్చి 1 నుంచి జూన్ మూడో వారం వరకు ఎగ్జామ్స్
- 1 నుంచి ఇంటర్ పరీక్షలు.. రాసే విద్యార్థులు 10.59 లక్షల మంది
- మార్చి 17 నుంచి టెన్త్ ఎగ్జామ్స్... రాసే వారు 6.49 లక్షల మంది
- ఆ తర్వాత పలు ప్రవేశ పరీక్షలు




సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పరీక్షల సీజన్ వచ్చేసింది. వార్షిక పరీక్షలతో పాటు ప్రవేశ, పోటీ పరీక్షలు వరుసగా జరగనున్నాయి. దాదాపు 24.50 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. విద్యా సంవత్సరంలో 10 నెలలపాటు నేర్చుకున్న అంశాలను పేపర్‌పై పెట్టి, ప్రతిభను పరీక్షించుకోనున్నారు. మార్చి ఒకటో తేదీన ఇంటర్మీడియెట్ పరీక్షలతో మొదలై.. పదో తరగతి, జేఈఈ మెయిన్స్–2, అడ్వాన్స్‌డ్, ఈసెట్.. తదితర పరీక్షలు పెద్ద సంఖ్యలో జూన్ మూడో వారం వరకు దాదాపు మూడున్నర నెలల పాటు జరుగుతాయి. ఇంటర్ ప్రాక్టికల్స్ గురువారంతో ముగిశాయి. మార్చి 1 నుంచి 20 వరకూ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు జరుగుతాయి. ఇంటర్ పరీక్షలు చివరలో ఉండగానే పదో తరగతి పరీక్షలు మార్చి 17న మొదలై 31 వరకు సాగుతాయి. ఇంటర్ పూర్తి చేసిన ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల్లో సగం మందికి పైగా ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశానికి ఏపీఈఏపీ సెట్‌కు హాజరవుతారు. ఎంపీసీ విద్యార్థులు ఐఐటీలు, జాతీయ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీట్లు సాధించేందుకు జేఈఈకి హాజరవుతారు. ఇప్పటికే జేఈఈ తొలివిడత సెషన్ పూర్తవగా, రెండో విడత ఏప్రిల్ 1 నుంచి 8 వరకూ జరుగుతుంది. ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ మే 18న జరుగుతుంది. ఆ తర్వాత డిగ్రీ, పీజీ, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి వరుస పరీక్షలున్నాయి. ఐసెట్, పీజీఈసెట్, ఈసెట్, ఎడ్‌సెట్, లాసెట్... వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే యూజీ, పీజీ నీట్... ఇలా జూన్ మూడో వారం వరకూ పబ్లిక్ పరీక్షలు. ఇంటర్‌లో పబ్లిక్ పరీక్షలకు 10.58 లక్షల మంది విద్యార్థులు హాజరవుతుండగా, పదో తరగతి పరీక్షలకు రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు 6.49 లక్షల మంది సిద్ధమవుతున్నారు. ఇతర సెట్స్‌తో పాటు అన్ని పరీక్షలకు రాష్ట్రంలో సుమారు 24.50 లక్షల మందికి పైగా హాజరు కానున్నారు. విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడంలో తల్లిదండ్రులు, 9 లక్షల మంది ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తారు. ఈ లెక్కన దాదాపు 70 లక్షల మందికి ఇది పరీక్షా కాలమనే చెప్పాలి. దీంతోపాటు పరీక్ష కేంద్రాలకు ప్రశ్నపత్రాలు పంపడం నుంచి వాటిని మూల్యాంకన కేంద్రాలకు చేరవేసే వరకూ ప్రభుత్వ యంత్రాంగానికి సవాలే. విద్య, వైద్యం, రెవెన్యూ, రవాణా, పోలీస్... ఇలా అన్ని శాఖలకు కూడా ఇది పరీక్షా కాలమే.

### రాష్ట్రంలో వార్షిక పరీక్షలు ఇలా..

| పరీక్ష | తేదీ | రాసే విద్యార్థులు |
|---|---|---|
| ఇంటర్ | మార్చి 1 - 20 | 10.59 లక్షలు |
| టెన్త్ | మార్చి 17 - 31 | 6.50 లక్షలు |
| జేఈఈ మెయిన్–2 | ఏప్రిల్ 1 - 8 | 1 లక్ష |
| అడ్వాన్స్‌డ్ | మే 18 | 30 వేలు |
| ఏపీఈఏపీ సెట్ | మే 19, 20 (అగ్రికల్చర్, ఫార్మా) మే 21 - 27 (ఇంజనీరింగ్) | 3.70 లక్షలు |
| ఆర్‌సెట్ | మే 2 - 5 | 2 వేలు |
| ఐసెట్ | మే 7 | 45 వేలు |
| ఈసెట్ | మే 6 | 37 వేలు |
| లాసెట్ | మే 25 | 20 వేలు |
| ఎడ్‌సెట్ | జూన్ 8 | 20 వేలు |
| పీజీఈసెట్ | జూన్ 5-7 | 22 వేలు |
| పీజీ సెట్ | జూన్ 9-13 | 34 వేలు |
| పీఈసెట్ | జూన్ 25 | 2 వేలు |
| నీట్ యూజీ | మే 4 | 70 వేలు |

### తెలంగాణలో 25 లక్షల మంది

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్నారు. దీనికి అండగా నిలిచే తల్లిదండ్రులు, పరీక్షలు సమగ్రంగా సిద్ధం చేసే అధ్యాపకులు, ఇతరులు కలిపి మరో కోటి మంది ఈ క్రతువులో భాగస్వాములవుతారని అంచనా. పరీక్షల సమయంలో పిల్లలకు అందుబాటులో ఉండేందుకు తల్లిదండ్రులు సెలవులు పెట్టడం లాంటి ఏర్పాట్లు చేసుకుంటుంటే, విద్యాసంస్థలు ప్రత్యేక తరగతులు, మోడల్ టెస్టులతో విద్యార్థులను సన్నద్ధం చేయడంలో నిమగ్నమయ్యాయి. తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25వ తేదీ వరకు, టెన్త్ పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. ఈఏపీ సెట్ ఏప్రిల్ 29, 30 (అగ్రికల్చర్, ఫార్మా), మే 2 నుంచి 5 (ఇంజనీరింగ్) వరకు జరుగనున్నాయి. ఐసెట్ జూన్ 8, 9 తేదీల్లో, పీజీఈసెట్ జూన్ 16 నుంచి 19 వరకు, ఈసెట్ మే 12, ఎడ్‌సెట్ జూన్ 1, లాసెట్ జూన్ 6న జరుగుతాయి. పీఈసెట్ జూన్ 11, 14 తేదీల్లో నిర్వహిస్తారు.

ఆంధ్రజ్యోతి
February 21, 2025

# 23న ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్

**● ఏడు కేంద్రాల్లో పరీక్ష : కలెక్టర్ ఆనంద్**

నెల్లూరు (హరనాథపురం), ఫిబ్రవరి 20 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఈనెల 23న జరుగుతుందని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో ఆ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు కేంద్రాల్లో ఉదయం, మధ్యాహ్నం పరీక్ష నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కోవూరు మండలం గంగవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరులోని వీఆర్ పీజీ స్టడీస్, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, ధనలక్ష్మీపురంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల, వెంకటాచలం సమీపంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల, కలివెలపాలెం, ధనలక్ష్మీపురంలోని నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్, నెల్లూరు రామలింగాపురంలోని జగన్స్ డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఆ ఏడు కేంద్రాలకు ఏడుగురు లైజనింగ్ అధికారులను నియమించినట్టు తెలిపారు. మొత్తం 4,102 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్టు ఆయన చెప్పారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్‌వోపీ) ప్రకారం పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరీక్షలకు సంబంధించి సాంకేతికంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పరీక్షల కో ఆర్డినేటింగ్ అధికారి, కందుకూరు సబ్ కలెక్టర్ టీ శ్రీపూజ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ కృష్ణవేణి కూడా పాల్గొన్నారు.

వార్త

22 Feb 2025

# గీతాంజలిలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

**కోవూరు, ఫిబ్రవరి 21(ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం తెలుగు సభ మరియు కళాశాల హ్యాపీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాతృభాష సేవా శిరోమణి అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ మాట్లాడుతూ అన్ని భాషల్లో కల్లా తెలుగు భాష వైవిద్యభరితమైన భాష అని, పాశ్చాత్య భాషల వ్యామోహంలో నేటి యువత మాతృభాష ప్రధాన్యాన్ని గుర్తించడం లేదన్నారు. యునిస్కో వంటి ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సంస్థలు మాతృభాషలు యొక్క కీలకపాత్రను గౌరవించి అనేక భాషలను అంతర్జాతీయ భాషలుగా గుర్తించిందన్నారు. ముఖ్యంగా మాతృభాషలోనే విద్యాభ్యాసం చేసినప్పుడు విద్యార్థి యొక్క సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. జర్మనీ, చైనా, ఫ్రాన్స్, కొరియా వంటి దేశాలు తమ మాతృభాష ద్వారానే ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి సాధించాయన్నారు. సుప్రసిద్ధ రచయిత వెంకటప్పయ్య మాట్లాడుతూ తెలుగు భాష అతి ప్రచీనమైనదని, అనేక యాసలు ఉన్నప్పటికీ తెలుగు ప్రజలు ఐక్యతా స్ఫూర్తిని చాటుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి బాల్యం నుంచి భాగవతం, రామాయణం, వేమన శతకం వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్‌లు పలు సూచనలు చశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.



ప్రజాశక్తి

2025-02-22

**ప్రజాశక్తి-కోవూరు :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం తెలుగుసభ, హ్యాపీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాతృభాష సేవా శిరోమణి అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ మాట్లాడుతూ అన్ని భాషల్లో కల్లా తెలుగు భాష వైవిధ్యభరితమైన భాష అని, పాశ్చాత్య భాషల వ్యామోహంలో నేటి యువత మాతభాష ప్రధాన్యాన్ని గుర్తించడం లేదన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ రవికుమార్లు పలు సూచనలు చశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈనాడు

22/02/2025

# మాతృభాషతో మనోవికాసం

**కోవూరు, న్యూస్‌టుడే:** మాతృభాషలో బోధనతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రముఖ కవి పెరుగు రామకృష్ణ తెలిపారు. మండలంలోని గంగవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కవి వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.



24 Feb 2025

# ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

**కోవూరు,ఫిబ్రవరి 23ప్రభాతవార్త** : కోవూరు మండలం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్ పరీక్షలు యథావిధిగా ఆదివారం ప్రశాంతంగా కొనసాగాయి. కొన్ని రోజులుగా ఈ పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ ఏపీపీఎస్సీ సెక్రటరీకి ప్రభుత్వం లేఖ రాసింది. ఈ నేపథ్యంలో పరీక్షలు యథావిధిగా నిర్వహించాలని సింగిల్ జడ్జ్ ధర్మాసనం కూడా మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం ఈ పరీక్షకు వెయ్యి మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా..895మంది హాజరయ్యి.. 105 మంది పరీక్షకు గైర్హాజరు అయ్యారు. ఈ గ్రూప్-2 మెయిన్ పరీక్షకు సీఐ వి. సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఎస్సై రంగనాథ్ గౌడ్, సిబ్బంది పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షా హాల్‌లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా పోలీసులు నిశిత పరిశీలన చేపట్టి పరీక్ష కేంద్రంలోకి అను మతింపజేశారు.





2025-02-24

# ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

**ప్రజాశక్తి-కోవూరు** : కోవూరు మండలం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఎపిపిఎస్‌సి గ్రూప్-2 మెయిన్ పరీక్షలు యథావిధిగా ఆదివారం ప్రశాంతంగా కొనసాగాయి. కొన్ని రోజులుగా ఈ పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ ఎపిపిఎస్‌సి సెక్రటరీకి ప్రభుత్వం లేఖ రాసింది. ఈ నేపథ్యంలో పరీక్షలు యథావిధిగా నిర్వహించాలని సింగిల్ జడ్జ్ ధర్మాసనం కూడా మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం ఈ పరీక్షకు వెయ్యి మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా.. 895 మంది హాజరై 105 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. ఈ గ్రూప్-2 మెయిన్ పరీక్షకు సిఐ వి.సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ రంగనాథ్ గౌడ్, సిబ్బంది పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షా హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా పోలీసులు నిశిత పరిశీలన చేపట్టి పరీక్ష కేంద్రంలోకి అనుమతింపజేశారు.



సాక్షి
24/02/2025

# బందోబస్తు నడుమ గ్రూప్ – 2 పరీక్ష



**కోవూరు: పరీక్ష రాసి వస్తున్న అభ్యర్థులు**

**కోవూరు:** మండలంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గ్రూప్ – 2 పరీక్షలను పోలీస్ బందోబస్తు నడుమ ఆదివారం నిర్వహించారు. ఉదయం నిర్వహించిన పరీక్షకు వెయ్యి మందికి గాను 899 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షకు వెయ్యి మందికి గానూ 105 మంది గైర్హాజయ్యారు.

ఈనాడు
24/02/2025

# ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

**కోవూరు, న్యూస్‌టుడే:** మండలంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రూపు-2 మెయిన్స్ పరీక్షలకు వెయ్యి మందికి గాను 899 మంది పరీక్షలకు హాజరైనట్లు ప్రిన్సిపల్ డా. సందీప్‌కుమార్ తెలిపారు. 101 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 89.9 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారని పేర్కొన్నారు. ఎస్సై రంగనాథ్ సిబ్బందితో కలిసి బందోబస్తును నిర్వహించారు.

వార్త
26 Feb 2025

# ఉద్యోగ దాతలుగా విద్యార్థులు మారాలి



**కోవూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా మార్చే దిశగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న గీతాంజలి యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని శ్రీ కృష్ణ దేవరాయ యూనివర్శిటీ సీఈవో డాక్టర్ సి. చంద్రమౌళి పేర్కొన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీసీ ఆధ్వర్యంలో నిపుణుల ప్రసంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సొంత పరిశ్రమలను స్థాపించడానికి కావాల్సిన మెళుకువలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా మార్కెటింగ్‌కు అవసరమైన ముఖ్యాంశాలపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు స్టార్ అప్ కల్చర్‌ను పెంపొందించేందుకు ఒక ఉత్తమ పారిశ్రామిక పర్యావరణాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రవణ్‌కుమార్ రెడ్డి, డీన్ ఆఫ్ ఐఐసీసీ డాక్టర్ పి. చక్రపాణి, విభాగాధిపతులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రజాశక్తి
2025-02-26

# ఉద్యోగ దాతలుగా విద్యార్థులు మారాలి

**ప్రజాశక్తి-కోవూరు**

ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం ఉద్యోగ అన్వేషకులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా మార్చే దిశగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న గీతాంజలి యాజమాన్యం ప్రత్యేకంగా అభినందిస్తున్నామని శ్రీ కష్ణ దేవరాయ యూనివర్సిటీ సిఇఒ. డాక్టర్ సి. చంద్రమౌళి పేర్కొన్నారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఐటీసీ ఆడా నిపుణుల ప్రసంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సొంత పరిశ్రమలను స్థాపించడానికి కావాల్సిన మెలుకువలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ఓటింగ్‌కు అవసరమైన ముఖ్యాంశాలపై విద్యార్థులు మరింత అవగాహన చేసుకుని పారిశ్రామిక వేత్తలుగా తయారు కావాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాలలో స్టార్ అప్ కల్చర్ను పెంపొందించేం దుకు ఒక ఉత్తమ పారిశ్రామిక పర్యావరణాన్ని అందిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె. శ్రవణ్ కుమార్ రెడ్డి, డీన్ ఆఫ్ ఐఐసీసీ డాక్టర్ పి చక్రపాణి, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
26/02/2025

# గంగవరంలో ఫాగింగ్

కోవూరు: గంగవరంలో దోమల నివారణకు ఫాగింగ్‌ను గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల ఎన్నెస్సెస్ విభాగ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టారు. డీన్ కుమార్, ఎన్నెస్సెస్ విభాగాధికారి మురళీకృష్ణ, కళాశాల క్యాంపస్ మేనేజర్ వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
2025-02-26

# దోమలను నిర్మూలించండి

**ప్రజాశక్తి-కోవూరు**: జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల సమీపంలోని గంగవరం గ్రామంలో దోమల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కళా శాల డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ అడ్మిషన్స్ అడ్మినిస్ట్రేషన్ టి.ఎన్.వి ఎల్.ఎన్. కుమార్ మంగళవారం తెలియజేశారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం కార్యక్రమం అధికారి వై.మురళీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గంగవరం గ్రామంలోని అన్ని వీధులు, కాలనీలు ఫాగింగ్ యంత్రం ద్వారా దోమల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియ జేశారు. కళాశాల క్యాంపస్ మేనేజర్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఎన్.ఎస్ఎస్ కార్యకర్తలు సహ కారం అందించారు.

ఈనాడు

28/02/2025

# వెయ్యి మందికిపైగా సమీక్షకులకు ఉద్వాసన పలికిన న్యాక్

దిల్లీ: ఉన్నత విద్యా సంస్థల పని తీరును సమీక్షించి వాటికి గ్రేడ్‌లను అందించే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ (న్యాక్) సంస్థ.. ప్రమాణాలకు అనుగుణంగా పని చేయని వెయ్యి మందికిపైగా సమీక్షకులను (అసెసర్లను) తొలగించింది. వారి స్థానంలో కొత్త వారిని నియమించుకుంది. 'మొత్తం 7వేల మంది సమీక్షకులు న్యాక్ కోసం పని చేస్తున్నారు. వారి పనితీరును సమీక్షించి కొందరిని 6నెలల పాటు, కొందరిని ఏడాది పాటు విధుల నుంచి తొలగించాం. మరి కొందరిని డిబార్ చేశాం. అదే సమయంలో వెయ్యి మందికిపైగా కొత్త సమీక్షకుల్ని నియమించాం. వారికి శిక్షణ ఇస్తాం' అని న్యాక్ అధికారి ఒకరు తెలిపారు. ఓ విశ్వవిద్యాలయానికి ఏ ప్లస్‌ప్లస్ రేటింగ్ ఇచ్చేందుకు ఒక న్యాక్ బృందం లంచం తీసుకుందన్న ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు ప్రారంభించిన నేపథ్యంలో ఈ ఉద్వాసనలు, నియామకాలు జరిగాయి. 'ఇకపై కళాశాలల పరిశీలన మొత్తం ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. కళాశాలల సందర్శనలు ఇక ఉండవు. విశ్వవిద్యాలయాల సమీక్షలో ప్రత్యక్ష, ఆన్‌లైన్ సమీక్షల మిశ్రమ పద్ధతి పాటిస్తాం. ఎక్కువ భాగం విద్యాలయ సమీక్షలు ఆన్‌లైన్ పద్ధతిలో జరిగినా పొరపాట్లు జరగకుండా నిరోధించడానికి కొన్ని క్షేత్ర స్థాయి సమీక్షలూ నిర్వహిస్తాం' అని ఆ అధికారి వివరించారు.

ఆంధ్రజ్యోతి

28/02/2025

# ఉన్నత విద్యలో నాన్-లోకల్ కోటా ఎత్తివేత

## తెలంగాణలో ఇకపై సీట్లన్నీ స్థానికులకే

- ఏపీ పునర్విభజన చట్టం పదేళ్ల గడువు పూర్తితో జీవో

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ఉన్నత విద్యకు ఇకపై నాన్-లోకల్ క్యాటగిరీ ఉండదు. ఇంజనీరింగ్, ఇతర వృత్తివిద్య కోర్సులతోపాటు.. డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, ఫార్మ్-డి, బీబీనెస్, లా, ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఇప్పటి వరకు ఉన్న రిజర్వేషన్లను ప్రభుత్వం సవరించింది. ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ పునర్విభజన చట్టం-2013 ప్రకారం.. రాష్ట్రంలో ఉన్నత విద్యనభ్యసించేందుకు స్థానికులకు 85%, స్థానికేతరులకు 15% కోటా అమల్లో ఉంది. గత ఏడాది జూన్ 2తో ఆ చట్టంలో విధించిన పదేళ్ల గడువు పూర్తవ్వడంతో మొత్తం సీట్లను స్థానికులకే కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్థానికేతరుల కోటాను ఎత్తివేశాక మిగిలే 15% సీట్ల భర్తీపై ప్రభుత్వం ఇప్పటికే నిపుణుల కమిటీని నియమించింది. ఉన్నత విద్యపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి ఆ కమిటీ నివేదికను అందజేసింది. 15% సీట్లను నాలుగు భాగాలుగా విభజించింది. ఇందులో రాష్ట్ర విద్యార్థులతోపాటు.. తల్లిదండ్రుల కేంద్ర సర్వీసు ఉద్యోగాల కారణంతో ఇతర రాష్ట్రాల్లో చదివిన తెలంగాణ విద్యార్థులకు అవకాశం కల్పించాలంది. అయితే.. వీరు పదేళ్లు తెలంగాణలో చదివి ఉండాలనే నిబంధనను విధించింది. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు, కార్పొరేషన్లు, స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న వారి పిల్లలు, ఉద్యోగుల జీవిత భాగస్వాములనూ 15% కోటాకు అర్హులుగా పరిగణించాలని సూచించింది.

వార్త

01 Mar 2025

# వైజ్ఞానిక స్ఫూర్తిని పెంపొందించుకోవాలి



కోవూరు **ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** : ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి మారుతున్న కాలానికి అనుగుణంగా వైజ్ఞానిక స్ఫూర్తిని పెంపొందించుకుని వివిధ సాంకేతికతలపై పట్టు సాధించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సైన్స్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా 30 లక్షల పైగా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వివిధ విశ్వవిద్యాలయాల నుంచి బయటకు వస్తున్నారన్నారు. వారిలో కేవలం 50 వేల నుంచి లక్ష మందికి మాత్రమే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ నేటి ఆధునిక శాస్త్ర పరిజ్ఞానమంతా పురాతన వేదాల్లో లభ్యమవుతుందన్నారు. రసాయన, భౌతిక, గణిత, ఖగోళ, జ్యోతిష్య శాస్త్రాలు వేదాలకు నిలయాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు వైజ్ఞానిక స్ఫూర్తిని అలవరుచుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్‌అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్ పలు సూచనలు చేశారు. ఏర్పాటు చేసిన పలు సైన్స్ మోడల్స్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

2025-03-01

# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-కోవూరు** : ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి మారుతున్న కాలానికి అనుగుణంగా వైజ్ఞానిక స్ఫూర్తిని పెంపొందించుకుని వివిధ సాంకేతికతలపై పట్టు సాధించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ తెలిపారు. గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ సైన్స్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ఎస్‌అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పిఎం కిషోర్ పలు సూచనలు చేశారు. వివిధ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

వార్త
02 Mar 2025

## భారతీయ సాంస్కృతి సాంప్రదాయాల్లో మహిళలకు ఉన్నతస్థానం




**కోవూరు, మార్చి 1 ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో మహిళలకు సముచిత స్థానం ఇవ్వడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు సోదరసోదర భావంతో మెలగాలని ట్రైనీ డీఎస్పీ శివప్రియ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం లైంగిక వేధింపుల చట్టం 2013పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థినులను వేధింపుల గురి చేసే కార్యక్రమానికి పుల్‌స్టాప్ పెట్టాలన్నారు. సత్ప్రవర్తన, మంచి లక్షణాలను అలవరుచుకుని చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లైంగిక వేధింపులకు గురి చేస్తున్న విద్యార్థులకు చట్టపరమైన శిక్షలు ఉంటాయన్నారు. డాక్టర్ ఆలూరు సాహిత్య మాట్లాడుతూ విద్యార్థులు సోదరీమణుల యొక్క సమస్యలను సానుకూల దృక్పథంతో అవగాహన చేసుకుని పరిష్కార మార్గాలను అన్వేషించాలన్నారు. న్యాయవాది దీప్తి లక్ష్మి మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుదీరి ఉంటారన్నారు. భారతదేశం చరిత్రలో ఛత్రపతి శివాజీ తన చేతిలో ఓడిపోయిన శత్రురాజుల భార్యలను తన ఆడపడుచులుగా భావించి గౌరవించేవారన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ విజయ, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ పలు సూచనలు చేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, విభాగాధిపతులు, విద్యార్థులు ఉన్నారు.

సాక్షి
02/03/2025

## రీసెర్చ్ మెథడాలజీపై సదస్సు

కోవూరు : గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో 'రీసెర్చ్ మెథడాలజీ – ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపీఆర్)'పై అవగాహన సదస్సు ప్రారంభమైందని ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలోని వివిధ కళాశాలల నుంచి 300 మంది ప్రొఫెసర్లు హాజరై, సూచనలు చేశారన్నారు. ఈ సదస్సు ఐదు రోజుల పాటు ఉంటుందన్నారు.

## విద్యార్థులకు అవగాహన

కోవూరు : లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ట్రైనీ డీఎస్పీ శివప్రియ పాల్గొని, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ కె.విజయ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి వై.మురళీకృష్ణ, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
02/03/2025

## విద్యార్థులను వేధిస్తే కఠిన శిక్షలు




మాట్లాడుతున్న శిక్షణ డీఎస్పీ శివప్రియ, పక్కన అధ్యాపకులు

**కోవూరు, న్యూస్‌టుడే:** విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే కఠిన శిక్షలు పడతాయని కోవూరు ట్రైనీ డీఎస్పీ శివప్రియ తెలిపారు. మండలంలోని గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు శనివారం లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు సోదరభావంతో మెలగాలన్నారు. జూనియర్ విద్యార్థులపై సీనియర్లు గౌరవ మర్యాదలతో వ్యవహరించుకోవడం వల్ల కళాశాలలో తామనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ప్రిన్సిపల్ సందీప్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త

05 Mar 2025

# వాలీబాల్ పోటీల్లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ




**కోవూరు, మార్చి 4 ప్రభాత వార్త :** నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో మార్చి మొదటి వారంలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ టెక్ ఫెస్టివల్‌లో గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వాలీబాల్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ ఎస్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన బీటెక్ విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు క్రీడల పట్ల కూడా ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. అశోక్‌కుమార్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ అనిల్‌కుమార్, విద్యార్థులు ఉన్నారు.

ప్రజాశక్తి

2025-03-05

# గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-కోవూరు :** నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో మార్చి మొదటి వారంలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పోర్ట్స్ టెక్ ఫెస్టివల్లో గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు వాలీబాల్ పోటీలో పాల్గొని ప్రతిభ కనబరిచారని కళాశాల కరస్పాండెంట్ ఎస్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన బీటెక్ విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు క్రీడల పట్ల ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు. ఇప్పటికే తమ విద్యార్థులు జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. అశోక్ కుమార్, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ అనిల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త

09 Mar 2025

# మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదు



**కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త :** మ హిళలు నేటి ఆధునిక యుగంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని వారు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మం దలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశా లలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని కళాశాల అనుబంధ మహిళా రక్షణ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ, పురుషులు ఒకరికొకరు పోటీ కాదని, వీరు పరస్పర సహకార సమన్వయంతో సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఇన్‌చార్జి డాక్టర్ కె. విజయ మాట్లాడుతూ రాజా రామ్మోహన్‌రావు, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం వంటి సంఘ సంస్కర్తలు మహిళల కోసం ఎనలేని కృషి చేశారన్నారు. మహిళలు , పురుషులు కలిసి నడిచినప్పుడే ఆదర్శవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెహిందీ, కుకింగ్ వితౌట్ ఫైర్, శిరోజాలంకరణ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.

ఆంధ్రజ్యోతి

10/03/2025

# APECET-2025

**Conducted on behalf of APSCHE by**

**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY ANANTAPUR, ANANTHAPURAMU-515002.**

## NOTIFICATION

Applications are invited for admission into **2nd year Lateral Entry** into **Engineering/Pharmacy courses** from Diploma holders in **Engineering & Technology** and **B.Sc. (Mathematics)** Degree holders for the **Academic Year 2025-26.** Eligible candidates can submit their applications through online mode only.
The detailed information is available on the website https://cets.apsche.ap.gov.in/ECET.

| Date & time of Entrance Test | Commencement of Online submission of Applications | Last Date for Submission of Online Applications |
|---|---|---|
| **06.05.2025(Tuesday)<br>9:00 am to 12.00 pm<br>2.00 pm to 5.00 pm** | 12.03.2025<br>(Wednesday) | 07.04.2025 (Monday)<br>Without late fee |

*Late fee details are vailable in website.
**Place: Ananthapuramu, Date:10.03.2025**

**Sd/- Convenor, APECET-2025**

ఆంధ్రజ్యోతి
12/03/2025

# JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY KAKINADA

KAKINADA - 533 003, ANDHRA PRADESH, INDIA

## AP EAPCET - 2025 NOTIFICATION

**E**ngineering, **A**griculture and **P**harmacy **C**ommon **E**ntrance **T**est - 2025 (**AP EAPCET-2025**) of Andhra Pradesh will be conducted through Computer Based Test by Jawaharlal Nehru Technological University Kakinada for entry into the first year of the professional courses offered for the Academic Year 2025-26 in the State of Andhra Pradesh. Candidates who wish to apply shall submit their application through online mode only from **15-03-2025** onwards. The last date for submission of application without late fee is **24-04-2025**. For detailed information refer to the website **https://cets.apsche.ap.gov.in**

**Date: 12-03-2025, Kakinada** Sd/- Convener, AP EAPCET-2025

ఆంధ్రజ్యోతి
13/03/2025

# 15 నుంచి ఈఏపీసెట్ దరఖాస్తులు.. మేలో పరీక్షలు

అమరావతి, మార్చి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీలో ప్రవేశాలకు నిర్వహించే ఈఏపీసెట్ నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యామండలి బుధవారం విడుదల చేసింది. ఈనెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభవుతుందని, అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని వివరించింది. ఫైన్‌తో మే16 వరకు దరఖాస్తు చేసుకోచవ్చని పేర్కొంది. మే12 నుంచి విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చంది. మే 19, 20 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా స్ట్రీమ్ ప్రవేశ పరీక్షలు, 21 నుంచి 27 వరకు ఇంజనీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు జరగనున్నాయి. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 13(నేడు) నుంచి ఏప్రిల్ 9 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, మే 7న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపింది. ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలకు ఈసెట్‌కు ఈనెల 12 నుంచి ఏప్రిల్ 7 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, మే 6న ప్రవేశ పరీక్ష జరుగుతుందని వివరించింది.

వార్త

14 Mar 2025

## ఆధునిక వైద్య సేవ రంగంలో బయో సెన్సార్ కీలకపాత్ర



**కోవూరు, మార్చి 13 ప్రభాతవార్త :** ఆధునిక వైద్య సేవ రంగంలో బయో సెన్సార్ కీలకపాత్ర పోషిస్తుందని బెంగుళూరుకు చెందిన ఐఐఎస్‌సీ ల్యాబ్ రీసెర్చ్ కాలర్ ఎం. కామాక్షి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఈసీఈ మెకానికల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బయో సెన్సార్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా ఈ బయో సెన్సార్ మధుమేహ వ్యాధి నిర్ధారణ, రక్త వ్యాధుల పరీక్ష, విభిన్న ప్రతిభావంతులకు నిర్వహించే సాధనాలుగా ఈ బయో సెన్సార్ అధిక ప్రయోజనాలు కలిగిస్తున్నాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె సందీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థులు రుణాత్మకమైన సమాజానికి ప్రయోజనాలు కల్పించే అంశాలపై పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా పరిశోధన పత్రాల ప్రచురణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంతరర్జాతీయ స్థాయి పరిశోధన పత్రికలు జర్నల్‌లో సమకాలిన అంశాలపై పరిశోధన పత్రాలు సమర్పించినప్పుడే డాక్టర్ పట్టాలకు విలువ, గౌరవం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ల్యాబ్ రీసెర్చ్ కాలర్ ఎం. కామాక్షిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఈసీఈ విభాగాధిపతి డాక్టర్. యు. పెంచలరెడ్డి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎం. పద్మశ్రావ్య, ఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్, తదితరులు ఉన్నారు.

ఈనాడు
epaper.eenadu.net
14/03/2025



పరిశోధకురాలు కామాక్షిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్, ఆచార్యులు

## నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలి

కోవూరు : ఆధునిక వైద్యరంగంలో బయో సెన్సర్ల పాత్ర కీలకమని బెంగళూరు ఐఐఎస్‌సీకి చెందిన అప్లైడ్ ఫోటోనిక్స్ ల్యాబ్‌లో పరిశోధనలు నిర్వహిస్తున్నా ఎం. కామాక్షి తెలిపారు. గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన బయో సెన్సర్లపై అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రక్తవ్యాధులు, మధుమేహ నిర్ధరణలో బయో సెన్సర్లు కచ్చితమైన సేవలు అందించడం వల్ల నేడు ఆయా రంగాల్లో విద్యార్థులు నైపుణ్యాలు మెరుగుపరచుకోవాలన్నారు. అనంతరం ఆమెను ప్రిన్సిపల్, సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.

ప్రజాశక్తి
2025-03-14

## బయో సెన్సార్ కీలకపాత్ర

**ప్రజాశక్తి-కోవూరు :** ఆధునిక వైద్య సేవా రంగంలో బయో సెన్సార్ కీలకపాత్ర పోషిస్తుందని బెంగళూరుకు చెందిన ఐ.ఐ.ఎస్ ల్యాబ్ రీసెర్చ్ కాలర్ ఎం కామాక్షి తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఈసీఈ మెకానికల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బయో సెన్సార్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె నందీప్ కుమార్ మాట్లాడుతూ ప్రధానంగా విద్యార్థులు రుణాత్మకమైన సమాజానికి ప్రయోజనాలు కల్పించే అంశాలపై పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు.

ఈనాడు

14/03/2025

# రాష్ట్ర సాంకేతిక విద్యా మరియు శిక్షణా మండలి
# ఆంధ్రప్రదేశ్ - మంగళగిరి

**No. SBTET, AP/POLYCET-2025/Advt-1, Date: 10-03-2025**

## ప్రకటన

**01. పాలిటెక్నిక్ కామన్ ప్రవేశ పరీక్ష - పాలిసెట్ - 2025**

2025-26 విద్యా సంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్‌లలో వివిధ డిప్లొమా కోర్సులలో ప్రవేశం కోరుతున్న అభ్యర్థుల కొరకు రాష్ట్ర సాంకేతిక విద్యా మరియు శిక్షణామండలి, ఆంధ్రప్రదేశ్, మంగళగిరి వారు **"పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్టు - పాలిసెట్-2025"**ను ఈ దిగువ తెలిపిన వివరముల ప్రకారము నిర్వహించబోవుచున్నారు.

**02. పాలిసెట్-2025 నకు హాజరగుటకు అర్హత:**

ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్ష నందు ఉత్తీర్ణత మరియు ఎస్.ఎస్.సి. లేదా తత్సమాన పరీక్షను మార్చి/ఏప్రిల్ 2025లో హాజరు కాబోతున్న విద్యార్థులు అర్హులు.

**03. ముఖ్యమైన తేదీలు గమనించండి:**

| | | |
|---|---|---|
| ఎ. | ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం రూ. 400/- (OC/BC), రూ. 100/- (SC/ST) అభ్యర్థులకు Helpline Centres/Gateway చెల్లింపు ద్వారా దాఖలు చేయుటకు ప్రారంభపు తేది | **12-03-2025** |
| బి. | ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం దాఖలు పరచుటకు ఆఖరు తేది | **15-04-2025** |
| సి. | పాలిసెట్ - 2025 నిర్వహించు తేది | **30-04-2025** |

**04. ప్రకటన పూర్తి వివరములకు వెబ్‌సైట్: http://apsbtet.ap.gov.in ను దర్శించండి మరియు ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలుకు https://polycetap.nic.in చూడండి.**

స్థలం: మంగళగిరి
తేది: 10-03-2025

**జి.గణేష్ కుమార్,** ఐ.ఏ.ఎస్.
డైరెక్టర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ & ఛైర్మన్, SBTET, AP

DIPR NO: 3699PP/CL/ADVT/1/1/2021-22

ఆంధ్రజ్యోతి
15/03/2025

# నేటి నుంచి ఏపీఈఏపీసెట్ దరఖాస్తులు

» ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు
» మే19 నుంచి 27 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు: చైర్మన్ సీఎస్ఆర్కే ప్రసాద్



జేఎన్టీయూకే, మార్చి 14(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపీఈఏపీసెట్)-2025కు శనివారం నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జేఎన్టీయూకే ఉప కులపతి, ఏపీ ఈఏపీసెట్ చైర్మన్ సీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ఈ నెల 12న విడుదల చేశారన్నారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, మే 19 నుంచి 27 వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 46, తెలంగాణలోని హైదరాబాద్‌లో 2... మొత్తం 48 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. https://-cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు పూరించాలని సూచించారు. మే 19 నుంచి 20 వరకు అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాలకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామని, ఇంజనీరింగ్ విభాగంలో మే 21 నుంచి 27 వరకు పరీక్షలు జరుగుతాయని ఏపీఈఏపీసెట్ కన్వీనర్ వీవీ సుబ్బారావు తెలిపారు. మే 24న పరీక్ష ఒక సెషన్‌లో మాత్రమే ఉంటుందని, 25న పరీక్ష ఉండదన్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు జరుగుతాయని చెప్పారు.

**ఫీజు వివరాలు:** ఓసీ రూ.600, బీసీ రూ.550, ఎస్సీ, ఎస్టీలు రూ.500 చొప్పున ఆన్‌లైన్ గేట్‌వే ద్వారా దరఖాస్తు రుసుం చెల్లించాలి. అపరాధ రుసుం రూ.1,000తో మే 1, రూ.2000తో మే 7, రూ.4వేలతో మే 12, రూ.10వేలతో మే 16 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఉర్దూ మాధ్యమాన్ని ఎంచుకున్న విద్యార్థులకు కర్నూలు ప్రాంతీయ కేంద్రంలో మాత్రమే పరీక్ష కేంద్రాన్ని కేటాయిస్తారు.

## కొత్తగా అపార్ ఐడీ ఆప్షన్

ఏపీఈఏపీసెట్ దరఖాస్తులో ఈ ఏడాది కొత్తగా అపార్ ఐడీ ఆప్షన్ ఇచ్చారు. ఇది ఆప్షనల్ మాత్రమే. అపార్ ఐడీ లేకపోయినా పరీక్షకు అనుమతిస్తారు. కౌన్సెలింగ్ సమయానికి కాలేజీ నుంచి అపార్ ఐడీ పొందాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హత ఉన్న విద్యార్థులు దరఖాస్తులో నూతన ఆదాయ ధ్రువీకరణ పత్రం నంబరు పేర్కొనాలి. రిజర్వేషన్ పొందే విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం నంబరు పేర్కొనాలి. విద్యార్థులు తప్పనిసరిగా తమకు సమీపంలోని 5 కేంద్రాలను ఎంపిక చేసుకోవాలి. ఎవరు ముందుగా ఎంపిక చేసుకుంటారో వారికి ప్రాధాన్యతాక్రమంలో కేంద్రాన్ని కేటాయిస్తారు. ఈఏపీసెట్‌లో 75శాతం, 10+2 పరీక్షల్లోని గ్రూప్ మార్కుల నుంచి 25 శాతం వెయిటేజీతో కలిపి ర్యాంకులు కేటాయిస్తారు. మే 6నుంచి 8 వరకు దరఖాస్తుల్లో సవరణకు అవకాశం కల్పిస్తారు. మే 12 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ర్యాంకు కార్డులను ఈఏపీసెట్ వెబ్‌సైట్‌తో పాటు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు సందేహాల నివృత్తికి https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా గానీ 0884-2359690, 2342499 నంబర్లలో గానీ, helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడీ ద్వారా గానీ సంప్రదించవచ్చని కన్వీనర్ సుబ్బారావు వివరించారు.

ఈనాడు
epaper.eenadu.net
15/03/2025

**ఉన్నత విద్యా సంస్థల్లో**

# కన్వీనర్ కోటా రిజర్వేషన్‌పై సందిగ్ధత

- నేటి నుంచి ఈఏపీసెట్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**ఈనాడు, అమరావతి:** ఏపీ ఉన్నత విద్యా సంస్థల్లో కన్వీనర్ కోటా ప్రవేశాల రిజర్వేషన్లపై సందిగ్ధత నెలకొంది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయినందున ఉన్నత విద్యా సంస్థల్లో కన్వీనర్ కోటా ప్రవేశాలపై ఏ విధానం పాటించాలన్నదానిపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఇప్పటికే తెలంగాణలో కన్వీనర్ కోటాలో ఏపీ విద్యార్థులకు అవకాశం లేకుండా అక్కడి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీలో పాత విధానమే కొనసాగుతుందా లేక కొత్త రిజర్వేషన్ల విధానం తీసుకొస్తారా అనే దానిపై ఇంకా నిర్ణయం వెలువడలేదు. మరోవైపు ఈఏపీసెట్‌తో సహా ఈసెట్, ఐసెట్‌లకు ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ ప్రకటనలు విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం ఈఏపీసెట్‌కు దరఖాస్తుల స్వీకరణ శనివారం నుంచి ప్రారంభం కానుంది. మొదట ఈ నోటిఫికేషన్‌ను కొన్ని రోజులు వాయిదా వేసి, రిజర్వేషన్లపై జీఓ ఇచ్చిన తర్వాత విడుదల చేయాలని అధికారులు భావించారు. చివరికి 2025-26కు సంబంధించి కన్వీనర్ కోటా రిజర్వేషన్ అమలు.. ప్రభుత్వం ఇచ్చే జీఓ ఆధారంగా ఉంటుందనే నిబంధన పెట్టి దరఖాస్తులు స్వీకరించాలని శుక్రవారం రాత్రి నిర్ణయం తీసుకున్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత రిజర్వేషన్లకు సంబంధించి ఇచ్చే ఉత్తర్వులు చెల్లుబాటు అవుతాయా లేదా అనేదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల అభ్యర్థులు విద్య, ఉద్యోగ అవకాశాల్లో నష్టపోకుండా ఉండేందుకు ఆర్టికల్ 371(డి)ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం ఉమ్మడి ఏపీలో ఉన్నత విద్యాసంస్థల్లోని సీట్లను ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర, ఉస్మానియా రీజియన్ల వారీగా భర్తీ చేస్తూ వచ్చాయి. విభజన చట్టం ప్రకారం పదేళ్లు ఉమ్మడిగానే ప్రవేశాలు కొనసాగాయి. 2024 జూన్ 2తో ఈ పదేళ్ల గడువు ముగిసింది.

✦ ఏపీలోని విద్యాసంస్థల్లో ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర రీజియన్లను అమలు చేస్తారా? లేదంటే రాష్ట్రం మొత్తం యూనిట్‌గా అమలు చేస్తారా? స్థానికతకు 85% ఉంటుందా? లేదంటే 95% కోటా పెడతారా అనేదానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం దరఖాస్తులు స్వీకరిస్తున్నందున వీటికి ముందే స్పష్టత వస్తే విద్యార్థులు ప్రవేశ పరీక్షలు రాయాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకుంటారు. పరీక్షలు రాసినా తర్వాత రిజర్వేషన్ల విధానం మార్చితే విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి తలెత్తుతుందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

వార్త

21 Mar 2025

## గీతాంజలిలో మెగా ఉచిత దంత వైద్య శిబిరం



**కోవూరు, మార్చి 20 (ప్రభాతవార్త) :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇటువంటి సదస్సులను తరచుగా నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను, వైద్య శిబిరాలను రక్తదాన శిబిరాలను గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ మహమ్మద్ అనీఫ్‌బేగ్, అర్థో డెంటిస్ట్ డాక్టర్ రాహీలా ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు , 150 మంది అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి దంత పరీక్షలు నిర్వహించి దంతాల ఆరోగ్యం పట్ల పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వై. మురళీకృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

ప్రజాశక్తి

2025-03-21

## మెగా ఉచిత దంత వైద్య శిబిరం

**ప్రజాశక్తి-కోవూరు** :మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇటువంటి సదస్సులను తరచుగా నిర్వ హిస్తున్నామన్నారు. ఇప్పటికే తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను, వైద్య శిబిరాలను రక్తదాన శిబిరాలను గ్రామస్తులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ మహ్మద్ అనీబేగ్, అర్థో డెంటిస్ట్ డాక్టర్ రాహీలా ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు, 150 మంది అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి దంత పరీక్షలు నిర్వహించి దంతాల ఆరోగ్యం పట్ల పలు సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వై. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

21/03/2025

## దంత సంరక్షణతోనే ఆరోగ్యం

**కోవూరు, న్యూస్‌టుడే:** దంత సంరక్షణతో ఆరోగ్యంగా ఉంటారని మహ్మద్ గనీబేగ్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మండలంలోని గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యురాలు రహీం, పీడీ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

వార్త
22 Mar 2025

# గీతాంజలిలో మెకానికల్ విభాగం అధ్యాపకులచే గ్రంథ ప్రచురణ



**కోవూరు మార్చి 21 ప్రభాతవార్త** కోవూరు మండలం గంగ గ్రామంలోని గీతాంజలి కళాశాలలో శుక్రవారం మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో మిషన్ డిజైనింగ్ అనే అంశంపై సిద్ధాంత గ్రంథంవిడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సుబ్బారావు కార్యదర్శి ఎన్ సుధాకర్ రెడ్డిలు మాట్లాడుతూ తమ.అధ్యాపకు బృందం తమ సృజనాత్మక ప్రతిభతో మెకానికల్ అనే అంశం సంబంధించి మిషన్ డిజైనింగ్ పై సిద్ధాంత గ్రంథం విడుదల చేయడం అభినందియమని కొనియాడారు ఈ సందర్భంగా మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పద్మ [illegible] వై మురళీకృష్ణ లు మాట్లాడుతూ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ వైద్య పరికరాల తయారీ మరియుఆటోమొబైల్ రంగంలో మిషన్ డిజైనింగ్ కీలకపాత్ర పోషిస్తుంది అన్నారు ఈ పుస్తకాన్ని ప్రచురించిన వారు ఢిల్లీకి చెందిన శిరో ఇంటర్నేషనల్ పబ్లిషర్ అని ఈ గ్రంథం అమెజాన్ ద్వారా శిరో అనే పేరుతో ఆన్లైన్లో లభ్యమవుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె సందీప్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి పి శ్రీనివాసులరెడ్డి కోశాధికారి వై విజయ శంకర్ రెడ్డి ఇతర విభాగాధిపతులు అధ్యాపకులు ఉన్నారు ఈ సందర్భంగా సిద్ధాంత గ్రంథ రచయితలను ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా అభినందించారు

ఆంధ్రజ్యోతి
22/03/2025



# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ. 600 కోట్లు విడుదల

**త్వరలో మరో రూ.400 కోట్లు**

**విద్యాశాఖ కార్యదర్శి వెల్లడి**

**విద్యార్థులపై ఒత్తిడి చేయొద్దని యాజమాన్యాలకు హెచ్చరిక**

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు విడుదల చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రూ.600 కోట్లు విడుదల చేసినట్లు విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలో మరో రూ.400 కోట్లు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే రూ.788 కోట్లు విడుదల చేశామని తెలిపారు. గతంలోని ఫీజుల బకాయిలను కూడా దశలవారీగా చెల్లిస్తామని పేర్కొన్నారు. ఫీజుల కోసం విద్యార్థులపై కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి చేయరాదని ఆదేశించారు. తరగతులకు హాజరుకాకుండా నిరోధించడం, హాల్ టికెట్లు నిలిపివేయడం, పరీక్షలు రాయనీయకుండా అడ్డుపడడం వంటి చర్యలకు దిగితే.. కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

వార్త

23 Mar 2025

# డిజైన్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి



**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** సివిల్ ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు ఫీల్డ్ ప్రాక్టిస్‌లో ఎదుర్కొనే పలు విషయాలపై అవగాహన కల్పించేందుకే ఈ శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలంలోని గంగవరం గీతాంజలి కళాశాలలో శనివారం శ్రీ కృష్ణ దేవరాయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ కంపెనీ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఫీల్డ్ ప్రాక్టిస్‌పై సెమినార్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. ఉమా సాయికృష్ణ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఫీల్డ్‌లో ఎదుర్కొనే సవాళ్లు, డిజైన్ ఆచరణలో పెట్టే విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్కైప్ మేనేజింగ్ డైరెక్టర్ బి. సంతోష్‌రెడ్డి విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.

వార్త

23 Mar 2025

# ఉద్యోగాభివృద్ధికి సాఫ్ట్‌వేర్ ఎంతో ఉపయోగకరం




**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతంజలి కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రొడక్ట్ డిజైన్ అండ్ డ్రాఫ్టింగ్ బై కాటియా వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సందీప్‌కుమార్ మాట్లాడుతూ కాటియా డిజైన్ సాఫ్ట్‌వేర్ విద్యార్థుల ఉద్యోగ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పరిశ్రమల్లో వివిధ పరికరాలను డిజైన్ చేసేందుకు ఈ సాఫ్ట్‌వేర్ ఎంతగానో ఉపయోగపడుతుందని మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. పద్మశ్రావ్య తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త జి. నీలిమా, శిక్షకులు రాంబాబు, అధ్యా పకులు , విద్యార్థులు ఉన్నారు.

ఈనాడు
27/03/2025

# ఇంజినీరింగ్‌లో క్వాంటం కంప్యూటింగ్!

## మూడు, నాలుగో ఏడాది సిలబస్‌లోనూ మార్పులు

**ఈనాడు, అమరావతి:** బీటెక్‌లో క్వాంటం కంప్యూటింగ్ సబ్జెక్టును ప్రవేశపెట్టడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిలబస్ ఉండేలా ఉన్నత విద్యామండలి కసరత్తు చేస్తోంది. ఇంజినీరింగ్‌లో మూడు, నాలుగో ఏడాది సిలబస్‌లో మార్పులు సూచించేందుకు ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఐఐటీ తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణను ఛైర్మన్‌గా ఎనిమిది మందిని సభ్యులుగా నియమించింది. ప్రత్యేక ఆహ్వానితులుగా ఆరుగురు నిపుణులు ఉండనున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలి ఇప్పటికే క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన సిలబస్, దానికి ఇవ్వాల్సిన క్రెడిట్లను సూచించింది. ఈ నేపథ్యంలో ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలలు పరిశ్రమలతో అనుసంధానమై ఇంటర్న్‌షిప్‌లు నిర్వహించేలా కొత్త సిలబస్‌ను తీసుకురానున్నారు. స్వయంప్రతిపత్తి కళాశాలలు నూతన సిలబస్‌లో 20% వరకు మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఉన్నత విద్యామండలి భావిస్తోంది. సిలబస్ మార్పు ప్రక్రియలో ప్రముత్వం పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తోంది.

వార్త
29 Mar 2025

# క్రీడల పట్ల కూడా విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, మార్చి 28 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి సారిస్తే అవి వారికి ఎంతగానో మేలు చేస్తాయని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 2025 వార్షిక క్రీడోత్సవాన్ని విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయన్నారు. వీటి వలన ఏకాగ్రత పెరిగి మెదడు మరింత చురుకుదనాన్ని పెంపొందిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి కనీసం రోజుకు అరగంట పాటు సమయాన్ని క్రీడల పట్ల దృష్టి పెట్టాలన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి తప్పనిసరిగా ఉండాలన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులైన విద్యార్థులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు



క్రీడలకు కూడా సమాన ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే బహుముఖ వ్యక్తి వికాసం సాధ్యమవుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్‌లు పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా జ్యోతిని వెలిగించి అనంతరం క్రీడాకారుల మార్చ్ ఫాస్ట్‌ను స్వీకరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి

# క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి

**ప్రజాశక్తి-కోవూరు**

ఇంజనీరింగ్ విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడా దృష్టి సారిస్తే అవి వారికి ఎంతగానో మేలు చేస్తాయని ఎస్ఐ రంగనాథ్ గౌడ్ అన్నారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 2025 వార్షిక క్రీడోత్సవాన్ని విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయన్నారు. వీటి వలన ఏకాగ్రత పెరిగి మెదడు మరింత చురుకుదనాన్ని పెంపొందిస్తుందన్నారు. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి కనీసం రోజుకు అరగంట పాటు సమయాన్ని క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులైన విద్యార్థులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్ కుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్ కుమార్లు పలు సూచనలు చేశారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా జ్యోతిని వెలిగించి అనంతరం క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్‌ను స్వీకరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

వార్త
30 Mar 2025

# ప్రాథమిక ఇంజనీరింగ్ సూత్రాలపై పట్టు సాధించాలి





**కోవూరు, మార్చి 29 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రధానంగా ప్రాథమిక ఇంజనీరింగ్ సూత్రాలపై పట్టు సాధించాలని అనంతపురం జేఎన్టీయూ విశ్వ విద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శనరావు పిలుపునిచ్చారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం 17వ వార్షికోత్సవ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో ఏ బ్రాంచ్ తీసుకోవడమనేది ప్రధాన కాదని, ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ వివిధ ఇంజనీరింగ్ బ్రాంచ్ల మధ్య సమన్వయపరిచేలా ప్రయాణిస్తుందన్నారు. ప్రస్తుతం ఎలక్ట్రికల్ వాహనాలు, డ్రైవర్ లేని వాహనాలు ఉపయోగంలోకి వస్తున్నాయని, విద్యార్థులు సెల్ఫ్ లెర్నింగ్ను అలవరుచుకోవాలన్నారు. జేఎన్టీయూ అనంతపురం ముంబాయికి చెందిన వాద్వాని గ్రూపుతో పారిశ్రామిక ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రానున్న రోజుల్లో సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానాన్ని ఆక్రమించబోతుందన్నారు. ప్రస్తుతం విద్యార్థులు కృత్రిమ మేధ, సీఎస్ఈ, పైథాన్పై మెళకువలు అలవరుచుకున్నప్పుడే ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ సబ్జెక్టులను స్వయంగా అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులను సైతం మారుతున్న కాలానికి అనుగుణంగా వివిధ టెక్నాలజీపై తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకుని ఉన్నత ప్రమాణాలను సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్కుమార్, డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, కావాలి విశ్వోదయ విద్యాసంస్థల రిజిస్ట్రార్ డి. విజయకుమార్రెడ్డి, చైర్మన్ టీవీ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయశంకర్రెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు అధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు నృత్యరూపకాలు సభను అలరింపచేశాయి. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కార్గిల్ యుద్ధంలో పాల్గొని దేశానికి సేవలు అందించిన మాజీ సైనిక ఉద్యోగులను శాలువాలతో, జ్ఞాపికలతో ప్రత్యేకంగా అభినందించారు.

ఈనాడు
epaper.eenadu.net
30/03/2025

# పోటీ ప్రపంచంలో నైపుణ్యాలు ముఖ్యం



మాట్లాడుతున్న జేఎన్టీయూ వీసీ సుదర్శనరావు

**కోవూరు:** ఇంజినీరింగ్ విద్యలో ఏ బ్రాంచిలో చేరామనేది ముఖ్యం కాదని, నైపుణ్యాలు పెంచుకోవడమే కీలకమని అనంతపురం జేఎన్టీయూ వీసీ సుదర్శనరావు తెలిపారు. గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన కళాశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నేడు పోటీ ప్రపంచంలో రాణించాలంటే సెల్ఫ్ లెర్నింగ్‌ను అలవరచుకోవాలన్నారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త
03 Apr 2025

# రాబోయే తరం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే



**కోవూరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** రానున్న భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇతర సాంకేతికతలపై ఆధిపత్యం కనబరుస్తుందని, యూనివర్సిటీ టెక్నాలజీ పెట్రోనాస్ డాక్టర్ అశ్విని తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల ఈసీఈ విభాగం ఏఐఎంఎల్ విభాగం ఐఎస్‌టీఈ ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యంలో లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఏఐ టెక్నాలజీస్ అనే సాంకేతిక అంశంపై 2025 అంతర్జాతీయ సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ ఇంజనీర్లు ఏఐ , మిషన్ లెర్నింగ్ సాంకేతికతలపై పట్టు సాధించినప్పుడే తమ కెరియర్ ఉన్నత శిఖరాలకు చేరుతుందన్నారు. తిరుపతి ఐఐటీ విభాగాధిపతి డాక్టర్ కేపీ నవీన్ మాట్లాడుతూ ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన సాంకేతిక అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై దృష్టి సారించి ఉద్యోగ మార్కెట్‌లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలని పిలుపునిచ్చారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ సీఎస్ విభాగాధిపతి డాక్టర్ టి. వివేకానందరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతలపై పట్టు సాధిస్తూ ఇంజనీరింగ్ ప్రాథమిక అంశాలను పునశ్చరణ చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించి సమాజ హితమైన ప్రాజెక్టులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా జర్మనీ, అమెరికా, యూకే, ఐర్లాండ్, భారతదేశంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 168 సాంకేతిక పత్రాలు స్వీకరించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిటోరియల్ బోర్డు సభ్యులు డాక్టర్ బి. ఈశ్వర్‌రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ యు. వెంకట్‌రెడ్డి, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్ర కుమార్, కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, కన్వీనర్లు వి. గాయత్రి, సీహెచ్ అమరనాథ్ శర్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
2025-04-03

# 'ఎఐ'దే భవిష్యత్తు



మాట్లాడుతున్న డాక్టర్ అశ్విని

**ప్రజాశక్తి-కోవూరు**

రానున్న భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇతర సాంకేతికతలపై ఆధిపత్యం కనబరుస్తుందని, యూనివర్సిటీ టెక్నాలజీ పెట్రోనాస్ డాక్టర్ అశ్విని తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కళాశాల ఇసిఇ విభాగం ఎఐఎంఎల్ విభాగం ఐఎస్‌టిఇ ఆంధ్రప్రదేశ్ విభాగం ఆధ్వర్యంలో లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఎఐ టెక్నాలజీస్ అనే సాంకేతిక అంశంపై 2025 అంతర్జాతీయ సాంకేతిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువ ఇంజనీర్లు ఎఐ, మిషన్ లెర్నింగ్ సాంకేతికతలపై పట్టు సాధించినప్పుడే తమ కెరియర్ ఉన్నత శిఖరాలకు చేరుతుందన్నారు. తిరుపతి ఐఐటి విభాగాధిపతి డాక్టర్ కేపీ నవీన్ మాట్లాడుతూ ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన సాంకేతిక అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనే అంశంపై దృష్టి సారించి ఉద్యోగ మార్కెట్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించాలని పిలుపునిచ్చారు. తిరుపతి ఎస్‌వి యూనివర్సిటీ సిఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.వివేకానందరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతలపై పట్టు సాధిస్తూ ఇంజనీరింగ్ ప్రాథమిక అంశాలను పునశ్చరణ చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించి సమాజ హితమైన ప్రాజెక్టులు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా జర్మనీ, అమెరికా, యూకే, ఐర్లాండ్, ఇండియాలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 168 సాంకేతిక పత్రాలు స్వీకరించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సందీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిటోరియల్ బోర్డు సభ్యులు డాక్టర్ బి.ఈశ్వర్‌రెడ్డి, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ యు.వెంకటరెడ్డి, ఎఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి.నాగేంద్ర కుమార్, కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, కన్వీనర్లు వి.గాయత్రి, సిహెచ్ అమరనాథ్ శర్మ పాల్గొన్నారు.

04 Apr 2025

# గీతాంజలిలో ముగిసిన అంతర్జాతీయ సాంకేతిక సదస్సు

**కోవూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఈసీఈ విభాగం ఏఐఎంఎల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సాంకేతిక సదస్సు ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ గురువారం కొన్ని సాంకేతిక పత్రాలను ఆన్‌లైన్ ఆఫ్‌లైన్‌లో పంపడం జరిగిందన్నారు. ఈ సదస్సులో పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొని పేపర్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ తపర్ యూనివర్శిటీ సీఎస్ఈ విభాగం అధ్యాపకులు డాక్టర్ రాజేంద్రకుమార్ రౌల్, కావలి విట్స్ కాలేజీ నుంచి డాక్టర్ ఎస్. పెంచల రెడ్డి, విద్యానగర్ ఎన్‌బీకేఆర్ కాలేజీ నుంచి ఈసీ విభాగాధిపతి డాక్టర్ జి. హరినాథ్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు పాల్గొని పలు సూచనలు చేశారు.



# ముగిసిన అంతర్జాతీయ సాంకేతిక సదస్సు

**ప్రజాశక్తి- కోవూరు** : మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఈసీఈ విభాగం ఏఐఎంఎల్ విభాగం సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ సాంకేతిక సదస్సు ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ గురు వారం కొన్ని సాంకేతిక పత్రాలను ఆన్లైన్లో పంపడం జరిగిందన్నారు. ఈ సదస్సులో పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొని -పేపర్ ప్రజెంటేషన్ ద్వారా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ తపర్ యూనివర్శిటీ సీఎస్ఈ విభాగం అధ్యాపకులు డాక్టర్ రాజేంద్రకుమార్ రౌల్, కావలి విట్స్ కాలేజీ నుంచి డాక్టర్ ఎస్. పెంచల రెడ్డి, విద్యానగర్ ఎన్బీకేఆర్ కాలేజీ నుంచి ఈసీ విభాగాధిపతి డాక్టర్ జి. హరినాథ్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు పాల్గొని పలు సూచనలు చేశారు.

వార్త
18 Apr 2025

# గీతాంజలిలో విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం





**కోవూరు, ఏప్రిల్ 17 ప్రభా తవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాం జలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఎన్ఎ న్ఎస్ విభాగం నెల్లూరు రెడ్క్రా న్ సొసైటీ సంయుక్త ఆధ్వ ర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడమనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని, తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భా గంగా ఈ భారీ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో తమ కళాశాలు విద్యార్థులు పాల్గొని 300 యూనిట్ల రక్తదానాన్ని రెడ్క్రాస్ సొసైటీకి అందజేశారన్నారు. రెడ్క్రాస్ సొసైటీ సమన్వయకర్త సీహెచ్ అజయ్‌బాబు మాట్లాడుతూ రక్తదానం వలన అనేక మంది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయం నుంచి బయటపడుతున్నారన్నారు. దృష్టిలో పెట్టుకుని యువత ఇటువంటి రక్తదాన శిబిరంలో పాల్గొనడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఎన్ఎన్ఎస్ విభాగం అధినేత వై. మురళీకృష్ణ, కళాశాలఅడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎల్ఎన్‌వీఎల్ఎన్ కుమార్, రిటైర్డ్ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వరప్రసాద్,విభాగాధిపతులు, అధ్యాప కులతో పాటు రెడ్క్రాస్ సొసైటీ మోటివేటర్లు మధు, భాస్కర్, కళాశాల ఎన్ఎన్ఎస్ వలంటీర్లు ఉన్నారు.

ఈనాడు

18/04/2025

## రక్తదానం.. ప్రాణదానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

**కోవూరు, న్యూస్ టుడే:** రక్తదానం చేయడంతో ఎన్నో ప్రాణాలను యువత కాపాడుతుందని ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ తెలిపారు. మండలంలోని గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లూరు రెడ్‌క్రాస్‌కు చెందిన వైద్య సిబ్బంది సుమారు 300 మంది విద్యార్థుల నుంచి సేకరించారు. కళాశాల డీన్ కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో మురళీకృష్ణ, రెడ్‌క్రాస్ సమన్వయకర్త అజయ్‌బాబు, మోటివేటర్లు మధు, భాస్కర్ పాల్గొన్నారు.

సాక్షి

18/04/2025

## గీతాంజలిలో రక్తదాన శిబిరం



**కోవూరు :** గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 300 యూనిట్ల రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీకి ఇచ్చినట్లు తెలియజేశారు.

## మెగా రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి కోవూరు**


మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నెల్లూరు, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడమనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని, తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ భారీ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిబిరంలో తమ కళాశాల విద్యార్థులు పాల్గొని 300 యూనిట్ల రక్తదానాన్ని రెడ్ సొసైటీకి అందజేశారన్నారు. రెడ్ సొసైటీ సమన్వయకర్త సీహెచ్ అజయ్ బాబు మాట్లాడుతూ రక్తదానం వలన అనేక మంది అత్యవసర పరిస్థితుల్లో ప్రాణా పాయం నుంచి బయటపడుతున్నారన్నారు. కార్యక్రమంలో వై. మురళీకృష్ణ, కుమార్, డాక్టర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
22/04/2025

# కృత్రిమ మేధతో ఉద్యోగాల ఊచకోత

» ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగాలు పోతాయి

» ఏఐపై బిల్‌గేట్స్, బరాక్ ఒబామా ఆందోళన



న్యూయార్క్, ఏప్రిల్ 21: స్మార్ట్‌ఫోన్ల ద్వారా సామాన్యుల చేతుల్లోకి సైతం వచ్చేసిన కృత్రిమ మేధ (ఏఐ) దెబ్బకు.. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఉద్యోగాలు పోతాయని మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్‌గేట్స్, అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సంక్షోభం ఏ స్థాయిలో ఉంటుందంటే.. గత పదేళ్లలో ఎప్పుడూ చూడనంత భారీగా ఉంటుందని వారు వేర్వేరు వేదికలపై నుంచి హెచ్చరించారు. సమీప భవిష్యత్తులో వైద్యసేవలు, బోధన వంటివి కూడా ఏఐ ద్వారా సామాన్యులకు ఉచితంగా అందుబాటులోకి వస్తాయని బిల్‌గేట్స్ జోస్యం చెప్పారు. రానున్న కాలంలో అనేక సమస్యలను కృత్రిమ మేధ పరిష్కరిస్తుందని, నవకల్పనలకు ఊతమిస్తుందని పేర్కొన్న ఆయన.. ఏఐ కారణంగా భవిష్యత్తులో ఏం జరగనున్నది కచ్చితంగా చెప్పలేని అనిశ్చితి ఉందని, అదే చాలా భయం కలిగిస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. ఇక, గతంలో ఏ సాంకేతిక పరిజ్ఞానం వల్ల వచ్చిన మార్పులూ చూపనంత ప్రభావాన్ని ఏఐ చూపుతుందని ఒబామా అన్నారు. ఏఐ ఆధారిత ఆటోమేషన్ వేగం పుంజుకుని, అన్ని రంగాల్లోనూ ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం పడుతుందని.. దీంతో ప్రజలు తమ జీవనోపాధి గురించి వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన ఆందోళన వెలిబుచ్చారు. ఉదాహరణకు.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ మోడళ్లు 60-70% మంది సాఫ్ట్‌వేర్ డెవలపర్ల కన్నా మిన్నగా కోడింగ్ చేయగలుగుతున్నాయని, త్వరలో వారి పని చాలావరకూ కృత్రిమమేధ పరమవుతుందని ఆయన హెచ్చరించారు. తమ పనితీరును మెరుగుపరచుకోవడానికి ఏఐను వాడే అత్యున్నతస్థాయి నైపుణ్యం కలిగిన వారి ఉద్యోగాలు తప్ప, మిగతావారి ఉద్యోగాలు పోతాయని పేర్కొన్నారు. మరోవైపు, భారతదేశంలో మధ్యతరగతి వర్గానికి ఇన్నాళ్లుగా వెన్నెముకగా నిలిచిన వైట్ కాలర్ ఉద్యోగాల సంఖ్య భారీగా తగ్గిపోతోందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ సౌరభ్ ముఖర్జియా హెచ్చరించారు. పెరుగుతున్న ఆటోమేషన్, కృత్రిమ మేధ వంటివాటి కారణంగా సంప్రదాయ ఉద్యోగావకాశాలకు క్రమేపీ కోత పడుతోందని 'బియాండ్ పేచెక్: ఇండియాస్ ఆంత్రప్రెనరల్ రీబర్త్' పేరిట నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ఆయన వ్యాఖ్యానించారు. వైట్ కాలర్ ఉద్యోగాలు ఎక్కువగా ఉండే ఐటీ, మీడియా, ఫైనాన్స్ రంగాల గురించి ఆయన ప్రధానంగా ప్రస్తావించారు. తమ కోడింగ్ అవసరాల్లో 33% మేర కృత్రిమ మేధ తీరుస్తోందన్న గూగుల్ ప్రకటనను ఉటంకించారు. భారతీయ టెక్ కంపెనీల్లోనూ త్వరలో అదే ట్రెండ్ మొదలవుతుందని సౌరభ్ అంచనా వేశారు.

## ఇన్‌స్టాలో మైనర్ల ఖాతాలపై ఏఐతో నిఘా

వాషింగ్టన్, ఏప్రిల్ 21: తప్పుడు వయసు చూపి ఇన్‌స్టాగ్రామ్ వాడుతున్న మైనర్ల ఖాతాలను కృత్రిమ మేధను ఉపయోగించి గుర్తించే ప్రయత్నం చేస్తున్నామని ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటా తెలిపింది. యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకునే సమయంలో కొందరు మైనర్లు తమ వయసును ఎక్కువగా చూపుతున్నారని ఇన్‌స్టాగ్రామ్ అనుమానిస్తోంది. అలాంటి అకౌంట్లను గుర్తించడానికి క్రియాశీలకంగా వ్యవహరించాలని ఇన్‌స్టాగ్రామ్ నిర్ణయించింది. అటువంటి అకౌంట్లను గనక తాము గుర్తిస్తే.. వాటిని మరిన్ని ఆంక్షలు కలిగిన మైనర్ అకౌంట్లుగా మారుస్తామని తెలిపింది. అకౌంట్ ఎప్పుడు క్రియేట్ చేశారు, అకౌంట్ ప్రొఫైల్, దానికి సంబంధించిన కంటెంట్ ఆధారంగా యూజర్ల వయసును నిర్ధారించే ప్రయత్నం చేస్తున్నామని సంస్థ తెలిపింది.

వార్త

23 Apr 2025

# పెన్‌కాక్ సిలాడ్ జాతీయ స్థాయి పోటీల్లో గీతాంజలి విద్యార్థి ప్రతిభ



కోవూరు, **ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** బెంగుళూరులోని నార్త్ యూనివర్శిటీలో నిర్వహించిన పెన్‌కాక్ సిలాడ్ జాతీయ స్థాయి అంతర్ విశ్వ విద్యాలయ పోటీలో తమ కళాశాల ఈసీఈ ఇంజినీరింగ్ విద్యార్థి జేపీ సుజిత్ ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించి తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో మంగళవారం విద్యార్థికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్ డీన్ డాక్టర్ కుమార్ మాట్లాడుతూ బెంగుళూరు నార్త్ యూనివర్శిటీలో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో తమ కళాశాల విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా ఆట పాటలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటామన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టి. రవికుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్, సహాయ పీడీ టి. అనిల్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఈనాడు

23/04/2025

# జాతీయస్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ



సుజిత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

**కోవూరు, న్యూస్‌టుడే:** బెంగళూరులోని నార్త్ యూనివర్సిటీలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించిన జాతీయస్థాయి పెన్‌కాక్ సిలాట్ అంతర విశ్వవిద్యాలయ క్రీడా పోటీల్లో తమ కళాశాలకు చెందిన సుజిత్ ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించినట్లు ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ తెలిపారు. గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న సుజిత్ చదువులో కూడా విశేషంగా రాణిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు.

సాక్షి
23/04/2025

## పెన్‌కాక్ సిలాట్‌లో ఉత్తమ ప్రతిభ

కోవూరు: బెంగళూరులో ఇటీవల నిర్వహించిన పెన్‌కాక్ సిలాట్ జాతీయ స్థాయి అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో తమ కళాశాల నాలుగో సంవత్సర ట్రిపుల్ ఈ విద్యార్థి సుజిత్ ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించారని గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సందీపకుమార్ తెలిపారు. కళాశాలలో విద్యార్థిని మంగళవారం అభినందించారు. అడ్మిషన్స్ డీన్ కుమార్, ట్రిపుల్ ఈ విభాగాధిపతి రవికుమార్, పీడీ అశోక్‌కుమార్, సహాయ పీడీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి
2025-04-23

## గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి-కోవూరు**

బెంగుళూరులోని నార్త్ యూనివర్శిటీలో నిర్వహించి పెన్కాసిలాడ్ జాతీయ స్థాయి అంతర్ విశ్వ విద్యాలయ పోటీలో తమ కళాశాల ఈఈఈ ఇంజినీరింగ్ విద్యార్థి జేవీ సుజిత్ ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించి తమ కళాశాల పేరు ప్రతిష్ లను మరింత ఇనుమడింపజేశారని ప్రిన్సిపల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో మంగళవారం విద్యార్థికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్ డీన్ డాక్టర్ కుమార్ మాట్లాడుతూ బెంగుళూరు నార్త్ యూనివర్సిటీలో నిర్వహించి ఈ జాతీయ స్థాయి పోటీల్లో తమ కళాశాల విద్యార్థి అత్యంత ప్రతిభకనబరిచారన్నారు. అభినందన కార్యక్రమంలో కళాశాల ఈఈఈ విభాగాధపతి డాక్టర్ టి. రవికుమార్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్ కుమార్, తదితరులు ఉన్నారు.

ఈనాడు
23/04/2025

## ఏపీ-ఈఏపీసెట్‌కు 48 పరీక్ష కేంద్రాలు

### మే 12 నుంచి హాల్‌టికెట్ల డౌన్‌లోడ్

కాకినాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ఏపీ-ఈఏపీసెట్‌కు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని సెట్ ఛైర్మన్, జేఎన్‌టీయూకే వీసీ సీఎస్ఆర్‌కే ప్రసాద్ మంగళవారం తెలిపారు. ఇప్పటివరకు 3,41,355 మంది దరఖాస్తు చేసుకున్నారని.. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 48, హైదరాబాద్‌లో రెండు రీజనల్ కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మే 12 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, అదే నెల 19 నుంచి 27వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు జరుగుతాయన్నారు. సమాచార నమోదులో పొరపాటు జరిగితే హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదించాలన్నారు. మే 6 నుంచి 8 లోగా సవరించుకునేందుకు అవకాశం కల్పిస్తామని వివరించారు.

ఆంధ్రజ్యోతి
April 24, 2025

# బీటెక్ విద్యార్థులకు సమ్మర్ ఆన్‌లైన్ ఇంటర్న్‌షిప్

అమరావతి, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ థర్డ్, ఫోర్త్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు మొదటి విడత వేసవి ఆన్‌లైన్ ఇంటర్న్‌షిప్-2025 కోసం శుక్రవారం వరకు దరఖాస్తు చేసుకోవచ్చని నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ జి.గణేష్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండో విడతకు మే 9 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మొదటి విడత ఇంటర్న్‌షిప్ ఏప్రిల్ 28న, రెండో విడత ఇంటర్న్‌షిప్ మే 12న ప్రారంభమవుతుందని వివరించారు. సీఎస్ఈ, ఐటీ, ఈసీఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ విద్యార్థులు ఈ ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

ఆంధ్రజ్యోతి
26/04/2025

# ఏపీఈఏపీసెట్‌కు 3,58,017 దరఖాస్తులు

కాకినాడ(సర్పవరం జంక్షన్), ఏప్రిల్ 25(ఆంధ్రజ్యోతి): ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జేఎన్‌టీయూకే ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఇంజనీరింగ్, అగ్రికల్చర్-ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(ఏపీఈఏపీ సెట్)-2025 కోసం గడువు ముగిసేసరికి 3,58,017 మంది దరఖాస్తు చేసుకున్నట్టు ఏపీఈఏపీసెట్ ఛైర్మన్, జేఎన్‌టీయూకే ఉప కులపతి(వీసీ) ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. వీటిలో ఇంజనీరింగ్ విభాగానికి 2,77,507 మంది, అగ్రికల్చర్-ఫార్మశీ విభాగంలో 79,610 మంది దరఖాస్తు చేశారన్నారు. ఈ రెండు విభాగాలకు 900 మంది దరఖాస్తు చేసినట్టు తెలిపారు.

వార్త
27 Apr 2025

# ఉగ్రవాదం వద్దు.. శాంతి ముద్దు

**కోవూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామం లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బందిచే పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ఇటువంటి ఉగ్రవాద కార్యకలాపాలు మత పరమైన ఉద్రిక్తతలు సృష్టిస్తాయని పేర్కొన్నారు. భారత దేశం ఆది నుంచి శాంతి , అహింసలు బోధించి ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. ప్రజలంతా శాంతి సామరస్యాలతో జీవనం సాగిస్తూ కలిసికట్టుగా ఉగ్రవాద దుశ్చర్యలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నందీప్‌కుమార్ మాట్లాడుతూ అమానుషంగా ఉగ్రవాద తూటాలకు బలి అయిన సందర్శకుల ఆత్మలకు శాంతిచేకూరాలన్నారు. భారతదేశం జాతీయ సమైఖ్యతను స మగ్రతలను పరిరక్షించడానికి విద్యార్థులంతా జాతీయ స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేయాలన్నారు. బాధిత కుటుంబాలకు సంఘీభావాన్ని సంతాపాన్ని ప్రకటిస్తూ 5 నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్, వివిధ శాఖల విభాగాధిపతులు డాక్టర్ పెంచల్‌రెడ్డి, డాక్టర్ పి. రవికు మార్, డాక్టర్ పి.బాబు, పి. చక్రపాణి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, ఉన్నారు.



ఆంధ్రజ్యోతి
April 27, 2025

# పహల్గాం దాడికి నిరసన

కోవూరు, ఏప్రిల్ 26, (ఆంధ్రజ్యోతి): పహల్గాం దాడిని నిరసిస్తూ స్థానిక గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు శనివారం కళాశాల పరిసరప్రాంతంలో ప్రదర్శన చేపట్టారు. జాతీయపతాకాలు పట్టుకుని నినాదాలు చేశారు. ఉగ్రవాదం వద్దు- శాంతి ముద్దు అంటూ నినదించారు. ప్రదర్శనలో కళాశాల డైరెక్టర్ సుబ్బారావు, ప్రిన్సిపాల్ సందీప్, వైస్ ప్రిన్సిపాల్ శ్రావ ణ్ కుమార్, అధ్యాపకులు పెంచలరెడ్డి, బాబు, చక్రపాణి, వై మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
27/04/2025

# ఉగ్రదాడిని నిరసిస్తూ ర్యాలీ

**కొవ్వూరు :** పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా గంగవరం లోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు శని వారం నిరసన ర్యాలీ చేపట్టారు. బాధిత కుటుంబా లకు సంఘీభావాన్ని, సంతాపాన్ని తెలియజేశారు. 'ఉగ్రవాదం వద్దు- శాంతి ముద్దు' అంటూ విద్యా ర్థులు నినాదాలు చేశారు. ఈ ర్యాలీ కళాశాల ఆవరణ నుంచి ముంబై హైవే రోడ్డు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ అమాయకు లైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్య అని తెలిపారు. ప్రతిఒక్కరూ దీనిని ఖండించాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రావణ్‌కుమార్, ఈసీఈ విభాగాధిపతి వెంకటరెడ్డి, ఈఈఈ విభాగాధిపతి రవికుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీకృ ష్ణ పాల్గొన్నారు.



**కొవ్వూరు :** గంగవరంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

ఈనాడు
27/04/2025

# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ప్రదర్శనలు

**కొవ్వూరు, న్యూస్‌టుడే:** జమ్మూకశ్మీరు లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ కొవ్వూరు, పడుగుపాడు, గంగవ రంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్మి కులు, యువత, మహిళలు శనివారం నిర సన ప్రదర్శనలు చేశారు. కొవ్వూరులోని బజారు సెంటరులో కొవ్వొత్తులతో శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని సీపీటీయూ నాయకులు గండవరపు శేషయ్య పిలుపునిచ్చారు. గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల విద్యా ర్థులు.. ప్లకార్డులతో ప్రదర్శన చేశారు. పడు గుపాడులోని పార్కు అభివృద్ధి కమిటీ ఆధ్వ ర్యంలో కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ జరిగింది. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

వార్త
29 Apr 2025

# ఎంఓయూ ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం




**కోవూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం గీతాంజలి ఇన్స్టిట్యూట్, వీక్షా టెక్ సొల్యూషన్స్‌తో అవగాహన ఒప్పంద కార్యక్రమాన్ని కుదుర్చుకుంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతున్న ఈ ఒప్పందం ద్వారా కళాశాలలోని విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, వర్క్‌షాప్‌లు, గెస్ట్ లెక్చర్స్, ఇతర విద్యాసంబంధిత కార్యకలాపాల్లో భాగస్వామ్యం కల్పించడం జరుగుతుందన్నారు. పరిశ్రమల్లో అనుభవం గల నిపుణులచే శిక్షణలు అందించడం ద్వారా విద్యార్థులు తగిన మేర ప్రాక్టికల్ విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా ప్లేస్‌మెంట్స్ అవకాశాలను మెరుగు పరచుకోవడమే ఈ ఒప్పందం యొక్క ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ ఒప్పంద పత్ర ద్వారా విద్యార్థులు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందేందుకు వారి కెరియర్ అభివృద్ధికి ఇది మంచి వేదిక అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి టి. రవికుమార్, వీక్షా టెక్ సొల్యూషన్స్ ప్రతినిధి ఎం. ఉమా మహేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

సాక్షి
29/04/2025

# వీక్షా టెక్‌తో ఎంఓయూ




ఒప్పందపత్రాలు చూపుతున్న ప్రిన్సిపల్

**కోవూరు :** గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం వీక్షా టెక్ సొల్యూషన్స్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొందని ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు కళాశాలలో సోమవారం ఎంఓయూ చేసుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, వర్క్‌షాప్‌లు, గెస్ట్ లెక్చర్స్, ఇతర విద్యా సంబంధిత కార్యకలాపాలలో భాగస్వామ్యం కల్పించడం లక్ష్యంగా ఉందన్నారు. ఈఈఈ విభాగం హెడ్ రవికుమార్, సంస్థ ప్రతినిధి ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు.

వార్త

30 Apr 2025

# నూతన సాంకేతిక అంశాలపై మరింత అవగాహన అవసరం




**కోవూరు, ఏప్రిల్ 29 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న నూతన సాంకేతిక మార్పులకు అనుగుణంగా వాటి పట్ల పూర్తిస్థాయిలో ఇంజనీరింగ్ విద్యార్థులు మరింత అవగాహన చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ శిక్షణా తరగతులు మొదటి దశ పూర్తి కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, ఆశా సొసైటీ, ఎన్ఎన్‌డీసీ ఆధ్వర్యంలో గత 90 రోజులుగా ఈ శిక్షణా కార్యక్రమాలను తృతీయ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి కల్పనలో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నార. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. బాబు, కళాశాల ప్లేస్‌మెంట్ డైరెక్టర్ వై. దినకర్, తదితరులు ఉన్నారు.

ఈనాడు

30/04/2025

# ఆధునిక సాంకేతికతో ఉపాధి కల్పన

**కోవూరు, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్‌లో నేడు వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకోవడంతో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని ప్రిన్సిపల్ డా. సందీప్‌కుమార్ తెలిపారు. గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఏఐ అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ప్రపంచంలో ఆధునికంగా వచ్చిన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడంతో విస్తృతమైన అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, పలు విభాగాలకు చెందిన హెచ్‌వోడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
30/04/2025

# ఏపీఈసెట్‌కు 35 వేల దరఖాస్తులు

- 6న రాత పరీక్ష
- 110 పరీక్ష కేంద్రాలు, ఒకటి హైదరాబాద్‌లో
- ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేనట్టే
- 1 నుంచి ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లు డౌన్‌లోడ్
- ఏపీఈసెట్ చైర్మన్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు, కన్వీనర్ ప్రొఫెసర్ బి.దుర్గాప్రసాద్ వెల్లడి



మాట్లాడుతున్న హెచ్.సుదర్శనరావు, బి.దుర్గాప్రసాద్

**అనంతపురం:** లేటరల్ ఎంట్రీ కింద ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించనున్న ఏపీఈసెట్-2025కు 35,187 దరఖాస్తులు అందినట్లు ఏపీఈసెట్ చైర్మన్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు తెలిపారు. ఈసారి ఏపీఈసెట్‌ను జేఎన్‌టీయూ (అనంతపురం) నిర్వహిస్తోంది. జేఎన్‌టీయూ పాలక భవనంలో మంగళవారం ఈసెట్ చైర్మన్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు, కన్వీనర్ ప్రొఫెసర్ బి.దుర్గాప్రసాద్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మే 6న ఈసెట్ నిర్వహిస్తున్నామన్నారు. 110 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇందులో హైదరాబాద్‌లో ఒక పరీక్ష కేంద్రం ఉంటుందన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు ముగిసిందని తెలిపారు. ఉదయం సెషన్ పరీక్ష 9 గంటలకు ప్రారంభమై 12 గంటలకు ముగుస్తుందని, మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 7.30 గంటలకు, మధ్యాహ్నం పరీక్ష రాసే అభ్యర్థులు 12.30 గంటలకల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేది లేదని స్పష్టం చేశారు. 1 తేదీ నుంచి హాల్‌టికెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. కాలిక్యులేటర్లు, మేథమేటికల్ టేబుల్స్, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ పరీక్ష హాల్లోకి అనుమతించబోమని తెలిపారు. హాల్‌టికెట్, అప్లికేషన్ ఫాం, బ్లూ, బ్లాక్ పెన్, ఐడీ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. పరీక్షలో కాలిక్యులేషన్స్ చేసుకోవడానికి రఫ్ షీట్లు ఇస్తామన్నారు.

వార్త

03 May 2025

# సాంకేతిక సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, మే 2 ప్రభాతవార్త :** జాతీయ సాంకేతిక సదస్సులు, సెమినార్‌లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్స్‌లు ఇంజనీరిర్ విద్యలో అంతర్భాగమని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తమ కళాశాల అన్ని చర్యలు తీసుకుంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎస్‌అండ్ హెచ్ విభాగం ఆధ్వర్యంలో సృజన 2క25 జాతీయ సాంకేతిక సదస్సు నిర్వ హించారు. మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థు లు సాంప్రదాయకమైన అధ్యయన విధానాన్ని విడిచిపెట్టి సెల్ఫ్ లెర్నింగ్ పద్ధతులను అనుసరించాలన్నారు. ముఖ్యంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలపై దృష్టి సారించినప్పుడే ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. తమ కళాశాల గ్రంథాలయంలో డిజిటల్ సౌకర్యంతో పాటు అంతర్జాతీయ స్థాయి జర్నల్స్‌ను సిద్ధాంత గ్రంథాలను, సాంకేతిక పరిశోధన పత్రాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. వీటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమ కన్వీనర్ , కళాశాల ఎస్‌అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ ఈ సృజన 2క25 సదస్సును గణితశాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రాల్లో విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ విద్య పట్ల విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించేందుకే ఇటువంటి సదస్సులు ఉపయోగపడతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు సైన్స్ సబ్జెక్టుల్లో ప్రాథమిక సిద్ధాంతాలపై సూత్రాలపై గట్టి పట్టు సాధించాన్నారు. తద్వారా సమాజానికి ప్రయోజనకరమైన ప్రాజెక్టులు ఆవిష్కరణ చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ జాతీయ సాంకేతిక సదస్సు పురస్కరించుకుని పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ ఫీడ్, పేపర్ ప్రజెంటేషన్ సాంకేతిక అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 50కి పైగా సాంకేతిక పత్రాలను వివిధ రాష్ట్ర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సమర్పించారని డాక్టర్ పీఎం కిషోర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్‌మెంట్ విభాగం డైరెక్టర్ వై. దినకర్, ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్ పి. బాబు, ఏఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, విభాగాధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

ఈనాడు
03/05/2025

# నిమిషం ఆలస్యమైనా.. పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు

## 6న ఈసెట్, 19 నుంచి ఈఏపీసెట్

### ప్రవేశ పరీక్షల షెడ్యూల్, మార్గదర్శకాలు విడుదల

**ఈనాడు, అమరావతి:** గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు.. నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోమని ఉన్నత విద్యామండలి ఇన్‌ఛార్జి కార్యదర్శి కృష్ణమూర్తి స్పష్టం చేశారు. ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్, విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్‌టికెట్‌తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు (ఒరిజినల్)ను పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు. బయోమెట్రిక్ నమోదుకు ఆటంకం కలిగేలా విద్యార్థుల చేతులకు మెహందీ, ఇంకు ఇతరత్రా ఉండకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను తీసుకెళ్లకూడదన్నారు. పరీక్ష సమయంలో వినియోగించే రఫ్ పేపర్లను సైతం ఇన్విజిలేటర్లకు ఇచ్చేయాలని వెల్లడించారు. అభ్యర్థులు తమతోపాటు హాల్‌టికెట్, ఒరిజినల్ గుర్తింపుకార్డు, నలుపు లేదా నీలం రంగు బాల్‌పాయింట్ పెన్ను తీసుకెళ్లాలని సూచించారు.

ఇప్పటివరకు 3.60 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.

- ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఈసెట్ ఈ నెల 6 నుంచి నిర్వహిస్తారు. రోజుకు రెండు విడతల చొప్పున.. ఉదయం 9 గంటల నుంచి 12 గంటలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష రాయనున్నారు.
- ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరేందుకు రాయాల్సిన ఐసెట్‌కు ఈ నెల 7న ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ పరీక్ష సమయం రెండున్నర గంటలు మాత్రమే.
- ఈఏపీసెట్.. ఈ నెల 19, 20 తేదీల్లో వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో చేరాలనుకునే వారు రోజుకు రెండు విడతల చొప్పున పరీక్ష రాయనున్నారు. ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షను ఈ నెల 21, 24, 26, 27 తేదీల్లో మొత్తం 11 విడతల్లో నిర్వహిస్తారు.
- లాసెట్ జూన్ 5న. ఉదయం లాసెట్, మధ్యాహ్నం నుంచి బీఈడీలో ప్రవేశాలకు సంబంధించిన ఎడ్‌సెట్ ఉంటుంది.
- పీజీఈసెట్ జూన్ 6, 7, 8 తేదీల్లో ఆరు విడతల్లో నిర్వహిస్తారు. ఈ పరీక్ష సమయం రెండు గంటలు. పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన పీజీసెట్ జూన్ 9 నుంచి 13 వరకు ఉంటుంది. ఈ పరీక్ష సమయం గంటన్నర మాత్రమే. మొత్తం 10 విడతల్లో రాసేలా ఏర్పాట్లు చేశారు.

ఈనాడు
10/05/2025

# విద్యార్థులకు ఉచిత ఇంటర్న్‌షిప్‌లు

**ఈనాడు, అమరావతి:** ఉన్నత విద్యా మండలి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ)తో కలిసి ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను అందుబాటులోకి తెచ్చింది. విద్యార్థులు ఈ నెల 18 లోపు సంబంధిత పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి. సాధారణ ఇంటర్న్‌షిప్‌లతోపాటు ఉపకార వేతనాలు వచ్చేవీ అందుబాటులో ఉన్నాయి. వీటి కోసం డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర గ్రాడ్యుయేషన్ విద్యార్థులు https://internship.aicte-india.org/dasboard/state/andhra-pradesh పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాత ఆయా విద్యా సంస్థల మెంటార్లు ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఈనెల 25లోపు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కేటాయిస్తారు. ఈ సమయంలో కొన్ని సంస్థలు రూ.5 వేల నుంచి రూ.25 వేల స్టైఫండ్ కూడా ఇస్తాయి.

ఈనాడు
12/05/2025

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

## ఇంజినీరింగ్‌లో 1, 2, 3, 5 ర్యాంకులు మన రాష్ట్ర విద్యార్థులవే

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీఈఏపీసెట్-ఎప్‌సెట్) ఇంజినీరింగ్ విభాగంలో 73.26%... అగ్రికల్చర్-ఫార్మా విభాగంలో 87.82% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండు విభాగాల్లో అబ్బాయిలే టాప్ ర్యాంకులు సాధించారు. ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకులను, అగ్రికల్చర్ విభాగంలో మొదటి పదిలో తొమ్మిది ర్యాంకులను అబ్బాయిలే కైవసం చేసుకున్నారు. ఇంజినీరింగ్‌లో అబ్బాయిలు 72.79%, అమ్మాయిలు 73.88% ఉత్తీర్ణులవగా... అగ్రికల్చర్‌లో అబ్బాయిలు 86.29%, అమ్మాయిలు 88.32% మంది ఉత్తీర్ణులయ్యారు. రెండింటిలోనూ అమ్మాయిల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండటం విశేషం. ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాల ర్యాంకులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో విడుదల చేశారు.


భరత్‌చంద్ర (1వ ర్యాంకు)


రామచరణ్‌రెడ్డి (2వ ర్యాంకు)


హేమసాయి (3వ ర్యాంకు)


వెంకటగణేశ్ (5వ ర్యాంకు)

**టాప్ ర్యాంకర్లయినా.. స్థానికేతరులైతే సీట్లు రావు!**

**విభజన చట్టం 'పదేళ్ల గడువు' పూర్తవడంతో ఏపీ విద్యార్థులకు తెలంగాణలో 15% కోటా రద్దు**

**ఇంజినీరింగ్ విభాగంలో తొలి 5 ర్యాంకర్లు..**

| ర్యాంకు | విద్యార్థి పేరు | సొంతూరు |
|---|---|---|
| 1 | పల్లా భరత్‌చంద్ర | పార్వతీపురం మన్యం, ఏపీ |
| 2 | ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి | మాదాపూర్, హైదరాబాద్ |
| 3 | పమ్మిన హేమసాయి సూర్యకార్తీక్ | విజయనగరం, ఏపీ |
| 4 | లక్ష్మీభార్గవ్ మెండె | నాగారం, హైదరాబాద్ |
| 5 | మంత్రిరెడ్డి వెంకటగణేశ్ రాయల్ | మాదాపూర్, హైదరాబాద్ |

**వరుసగా రెండేళ్లూ ఉత్తరాంధ్ర విద్యార్థులదే తొలి ర్యాంకు:** ఇంజినీరింగ్‌లో ఏపీలోని పార్వతీపురం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్ర 160 మార్కులకు 150.058 సాధించి ప్రథమ ర్యాంకు పొందారు. ఈ విద్యార్థి ఇంటర్మీడియట్‌ను హైదరాబాద్‌లోనే చదివారు. ఈ విభాగంలో 138.25 మార్కులకు పదో ర్యాంకు దక్కింది. గత ఏడాది ఎప్‌సెట్‌లో కూడా శ్రీకాకుళం జిల్లా పాలకొండకు చెందిన సతివాడ జ్యోతిరాదిత్య 160కి 155.63 మార్కులు సాధించి ప్రథమ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. వరుసగా రెండేళ్లపాటు ఇంజినీరింగ్‌లో ఉత్తరాంధ్ర విద్యార్థులే తొలి ర్యాంకు సాధించడం విశేషం.

### టాప్ ర్యాంకర్లు ఏమన్నారంటే..

#### ఐఐటీ బాంబేలో సీటే లక్ష్యం

– పల్లా భరత్‌చంద్ర(1వ ర్యాంకు)

మాది ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుణానుపురం. ప్రస్తుతం శ్రీకాకుళం పట్టణంలో ఉంటున్నాం. నాన్న హెడ్ కానిస్టేబుల్. అమ్మ పంచాయతీ కార్యదర్శి. ఇంటర్ హైదరాబాద్‌లో చదివి 981 మార్కులు సాధించా. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్‌లో ఆల్ ఇండియా 120వ ర్యాంకు వచ్చింది. త్వరలో జరగనున్న అడ్వాన్స్‌డ్‌కు సాధన చేస్తున్నా. ఐఐటీ బాంబేలో సీఎస్ఈ చేయడమే నా లక్ష్యం. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి ఉన్నతంగా స్థిరపడతా.

#### గణితంపై ఇష్టం పెరిగి

– ఉ.రామచరణ్‌రెడ్డి(2వ ర్యాంకు)

మాది ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉంటూ పరీక్షలకు సన్నద్ధమయ్యా. నాన్న కృష్ణారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు కావడంతో చిన్నప్పటి నుంచి ఏ సందేహం వచ్చినా తీర్చేవారు. దీంతో గణితంపై ఇష్టం పెరిగింది. అమ్మ రాణి గృహిణి అయినా వెన్నంటే ఉండి ప్రోత్సహించారు. ఇంటర్మీడియట్‌లో 995 మార్కులు, జేఈఈ మెయిన్‌లో ఆల్ ఇండియా 53వ ర్యాంకు సాధించా. ఐఐటీలో ఇంజినీరింగ్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలని నా కోరిక.

#### ఇంజినీరింగ్ తర్వాత సివిల్స్‌కు వెళ్తా

– పమ్మిన హేమసాయి సూర్య కార్తీక్(మూడో ర్యాంకు)

మాది ఏపీలోని విజయనగరం. ఎస్వీఆర్ జిల్లా కానూరులో పదో తరగతి చదివా. ఇంటర్ విజయవాడలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదివి 988 మార్కులు సాధించా. అమ్మానాన్న దీపిక, జగన్మోహన్‌రావు ఉపాధ్యాయులు. జేఈఈ మెయిన్ పరీక్షలో ఆల్ ఇండియా 76వ ర్యాంకు సాధించా. ఐఐటీ బాంబేలో సీఎస్ఈ సీటు సాధించడమే లక్ష్యం. అనంతరం సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవుతా.

#### అమ్మ ప్రోత్సాహం మరువలేనిది

– మంత్రిరెడ్డి వెంకటగణేశ్ రాయల్(5వ ర్యాంకు)

మా సొంతూరు ఏపీలోని అన్నమయ్య జిల్లా రాయచోటి. మాదాపూర్‌లో ఉంటూ చదువుతున్నా. అమ్మ శ్రీకాంత, నాన్న వెంకటయ్య ప్రోత్సాహంతో అన్నయ్య, అక్కయ్యతో పాటు నేను చదువులో ముందుండేవాళ్లం. ఎలాంటి సందేహం వచ్చినా అమ్మ తీర్చేది. జేఈఈ మెయిన్‌లో 382 ర్యాంకు, ఇంటర్మీడియట్‌లో 980 మార్కులు సాధించా. అడ్వాన్స్‌డ్‌లో మంచి ర్యాంకుతో ఐఐటీలో సీటు సాధించడమే లక్ష్యం.

– న్యూస్‌టుడే, కొమరాడ, విజయనగరం విద్యావిభాగం

ఆంధ్రజ్యోతి
13/05/2025

# మన సీట్లు మనకే

## ఉన్నత విద్యపై నిర్ణయం.. తెలంగాణ బాటనే ఏపీ



- ఆంధ్రా, ఎస్వీయూ రీజియన్లే ప్రామాణికం
- రెండు రీజియన్ల మధ్య 85:15 నిష్పత్తి
- రాష్ట్ర యూనివర్సిటీలకు 65.62: 34.38
- ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యాశాఖ

అమరావతి, మే 12(ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్య అడ్మిషన్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకూ ఉన్నత విద్యాసంస్థల్లోని సీట్లలో ఆంధ్రా యూనివర్సిటీ, శ్రీవేంకటేశ్వరయూనివర్సిటీ(ఎస్వీ), ఉస్మానియా యూనివర్సిటీ మూడు రీజియన్ల ప్రకారం సీట్ల కేటాయింపు జరుగుతోంది. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ(తెలంగాణ) రీజియన్‌లో ఆంధ్రాకు చెందిన విద్యార్థులకు సీట్లు కేటాయించబోమని తెలంగాణ ప్రభుత్వం కొత్త నిబంధన అమల్లోకి తెచ్చింది. దీంతో ఏపీ ప్రభుత్వం కూడా అదే కోణంలో ఇకపై ఉన్నత విద్యాసంస్థల్లో సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు మాత్రమే దక్కేలా అడ్మిషన్ల నిబంధనలకు సవరణలు చేసింది. వీటి ప్రకారం రాష్ట్రంలోని ఆంధ్రా, వెంకటేశ్వర యూనివర్సిటీల మధ్య మాత్రమే సీట్ల పంపిణీ జరుగుతుంది. ఉదాహరణకు ఆంధ్రా యూనివర్సిటీ రీజియన్‌లో.. ఏయూ రీజియన్‌కు 85శాతం సీట్లు వస్తాయి. మిగిలిన 15శాతం సీట్లు అన్ రిజర్వ్‌డ్‌గా ఉంటాయి. వాటిలో అటు ఆంధ్రా, ఇటు వెంకటేశ్వర యూనివర్సిటీల విద్యార్థులు అడ్మిషన్లు పొందవచ్చు. అంటే మొత్తం వంద శాతం సీట్ల పంపిణీ ఆంధ్రా, వెంకటేశ్వరా రీజియన్ల మధ్యే జరుగుతుంది. గతంలో 15 శాతం కోటాలో ఉస్మానియా వర్సిటీ రీజియన్ కూడా ఉండేది. ఇప్పుడు దానిని తొలగించారు.

### వర్సిటీలకు కేటాయింపు ఇదీ..

రాష్ట్ర స్థాయి విశ్వవిద్యాలయాలుగా ఉన్న పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ద్రవిడియన్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ, వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ, ఆర్జీయూకేటీతో పాటుగా క్లస్టర్ యూనివర్సిటీలోని సిల్వర్ జూబ్లీ కాలేజీకి రెండు రీజియన్ల మధ్య 85 శాతం సీట్లను 65.62:34.38 నిష్పత్తిలో విభజించారు. మిగిలిన 15 శాతం సీట్లను అన్‌రిజర్వ్‌డ్ కోటా ప్రకారం రాష్ట్రంలోని విద్యార్థులందరూ పొందవచ్చు. కాగా, ఈ నిబంధనలు 2025-26 విద్యా సంవత్సరానికి మాత్రమే వర్తిస్తాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అలాగే ప్రవేశ పరీక్షలకు, డిగ్రీ అడ్మిషన్లకు కూడా ఇవే నిబంధనలతో మరో రెండు జీవోలు జారీ చేసింది.

**స్థానిక కోటా(85%) అర్హత ఇలా..**

- స్థానిక కోటాలో అడ్మిషన్ పొందేందుకు అవసరమైన అర్హతను నిర్ధారించే కోర్సుతో పాటు అంతకుముందు వరుసగా నాలుగేళ్లు ఆ ప్రాంతంలోనే చదివి ఉండాలి. ఉదాహరణ: బీటెక్‌లో అడ్మిషన్ పొందాలంటే ఇంటర్మీడియట్ రెండేళ్లు, పది తరగతి, తొమ్మిది తరగతి అదే ప్రాంతంలో చదివి ఉండాలి.
- వరుసగా నాలుగేళ్లు అదే ప్రాంతంలో చదవని విద్యార్థులు అర్హత పరీక్ష ప్రారంభమయ్యే నాటికి ముందు వరుసగా ఆ ప్రాంతంలో నాలుగేళ్ల పాటు నివాసం ఉండి ఉండాలి.
- మొత్తం నాలుగేళ్లు లేదా అందులో కొంతకాలం వేర్వేరు ప్రాంతాల్లో చదివి ఉంటే.. అర్హత పరీక్ష నాటికి ముందు వరుసగా ఏడేళ్లు రాష్ట్రంలో చదివి, అందులో ఎక్కువ కాలం ఏ రీజియన్‌లో చదివితే దానిని స్థానికతకు ప్రామాణికంగా తీసుకుంటారు. ఒకవేళ రెండు ప్రాంతాల్లో సమానంగా చదివి ఉంటే చివరి సంవత్సరం చదివిన ప్రాంతాన్ని స్థానికంగా గుర్తిస్తారు.
- మొత్తం ఏడేళ్లు లేదా అందులో కొంతకాలం వేర్వేరు ప్రాంతాల్లో చదివి ఉంటే అర్హత పరీక్ష రాసే సమయానికి ముందు ఏడేళ్లు ఆ ప్రాంతంలో నివాసం ఉండాలి. దీనిలో ఎక్కువ ఏళ్లు ఎక్కడ ఉంటే దానిని స్థానిక ప్రాంతంగా గుర్తిస్తారు. ఒకవేళ రెండు ప్రాంతాల్లో సమానంగా చదివి ఉంటే చివరి సంవత్సరం చదివిన ప్రాంతాన్ని స్థానికతగా గుర్తిస్తారు.

**అన్‌రిజర్వ్‌డ్ కోటా(15%) అర్హత ఇలా..**

- రాష్ట్రంలోని అందరూ అన్‌రిజర్వ్‌డ్ కోటా 15 శాతానికి అర్హులే.
- ఒకవేళ విద్యార్థులు బయట రాష్ట్రాల్లో చదివి ఉంటే.. అలా చదివిన కాలం కాకుండా పదేళ్లు రాష్ట్రంలో నివాసం ఉండాలి. లేదా వారి తల్లిదండ్రులు రాష్ట్రంలో పదేళ్లు నివాసం ఉండాలి. అప్పుడే వీరు అన్‌రిజర్వ్‌డ్ కోటాకు అర్హులు.
- రాష్ట్రంలో పనిచేస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంస్థలలోని ఉద్యోగుల పిల్లలు, జీవిత భాగస్వాములు అర్హులు.

ఈనాడు
14/05/2025

# GEETHANJALI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

(Autonomous)

Accredited by NAAC 'A' Grade, Accredited by NBA (B.Tech. - ECE, EEE & MECH.)

3rd Mile, Bombay Highway, Gangavaram (V), Kovur Mandal, SPSR Nellore (Dt.) 524137. A.P.

Mob: 99125 66220, 99124 45846 email: geethanjali@gist.edu.in web: www.gist.edu.in

## REQUIRES

EAPCET / ECET / POLYCET / PGECET

**GTNN**

- Prof. / Assoc. Prof. / Asst. Prof. - CSE, CSE (AI & ML), AI & DS, ECE, EEE, CIVIL, MECH., Mathematics, Physics, Chemistry & English
- Soft Skills & Aptitude Trainers
- Computer Programmers / Data Entry Operators
- Lab Technicians - All Departments
- Male & Female Hostel Wardens

**Interested candidates may apply to the undersigned before 25th May, 2025.**

**PRINCIPAL**

ఈనాడు
15/05/2025

# పాలిసెట్ 2025లో 95.36% మంది అర్హత

- బాలికలదే పైచేయి
- 19 మందికి 120కి 120
- త్వరలో ప్రవేశాల కౌన్సెలింగ్ తేదీల వెల్లడి

**ఈనాడు, అమరావతి:** ఏపీ పాలిసెట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలను సాంకేతిక విద్యాశాఖ బుధవారం ప్రకటించింది. గత నెల 30న జరిగిన ప్రవేశ పరీక్షకు 1,39,840 మంది హాజరు కాగా 1,33,358 (95.36%) మంది అర్హత సాధించారు. బాలుర కంటే బాలికలు మెరుగైన ప్రతిభ కనబరిచారు. 19 మంది విద్యార్థులు 120కి 120 మార్కులు పొందగా తొలి పది ర్యాంకర్లలో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల విద్యార్థులు 8 మంది ఉన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యధికంగా 98.66%, అనంతపురం జిల్లాలో అత్యల్పంగా 93.11% మంది విద్యార్థులు అర్హత సాధించారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ ర్యాంకులు కేటాయించారు. ప్రవేశాల కౌన్సెలింగ్ తేదీలను త్వరలో ప్రకటించనున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.

**వీరే తొలి పది ర్యాంకర్లు..**

| విద్యార్థి పేరు | జిల్లా | ర్యాంక్ |
|---|---|---|
| బి.సాయివెంకట్ | తూర్పు గోదావరి | 1 |
| బి.కల్యాణ్‌రాం | విశాఖపట్నం | 2 |
| ఎం.జె.ఎస్.ఎన్.వి. చంద్రహర్ష | తూర్పు గోదావరి | 3 |
| బి.శ్రీకర్ | పశ్చిమ గోదావరి | 4 |
| వరుణ్‌తేజ్ | తూర్పు గోదావరి | 5 |
| వి.ప్రవల్లిక | పశ్చిమ గోదావరి | 6 |
| ఎ.నిరంజన్‌శ్రీరామ్ | తూర్పు గోదావరి | 7 |
| సి.హెచ్.చోహన్ | విశాఖపట్నం | 8 |
| కె.కృష్ణ ప్రణయ్ | పశ్చిమ గోదావరి | 9 |
| బి.ఆర్.శ్రీస్వప్న | తూర్పు గోదావరి | 10 |

ఆంధ్రజ్యోతి

17/05/2025

# ఏపీఈఏపీసెట్‌కు 3,62,392 దరఖాస్తులు

జేఎన్టీయూకే, మే 16(ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19 నుంచి 27వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న ఏపీఈఏపీసెట్-2025కు 3,62,392 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని సెట్ ఛైర్మన్, జేఎన్టీయూకే ఉప కులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మీడియా సమావేశంలో పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఇంజనీరింగ్‌కు 2,80,578 మంది, అగ్రికల్చర్ ఫార్మసీకి 81,814 మంది... రెం డింటికీ 912 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఏపీలో 143, హైదరాబాద్‌లో 2 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. హాల్ టికెట్లను ఏపీఈఏపీసెట్‌కు సం బంధించిన https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్‌తో పాటు, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 నంబరు ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ వీవీ సుబ్బారావు తెలిపారు. 19, 20 తేదీల్లో అగ్రికల్చర్ ఫార్మసీ, 21 నుంచి 27 వరకు ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి నిమిషం ఆలస్యంగా హాజరైనా అనుమతించబోరని తెలిపారు. ఏమైనా సందేహాలుంటే 0884-2359599, 2342499 నంబర్లలో కానీ helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడీ ద్వారా కానీ సంప్రదించవచ్చని కన్వీనర్ సూచించారు.

సాక్షి

19/05/2025

# నేటి నుంచి ఏపీ ఈఏపీ సెట్

- సోమ, మంగళవారాల్లో అగ్రికల్చర్, ఫార్మసి
- 21 నుంచి 27 వరకు ఇంజినీరింగ్
- హాజరుకానున్న 11,520 మంది విద్యార్థులు
- జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

నెల్లూరు (టౌన్): ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించనున్న ఏపీఈఏపీ పరీక్ష సోమవారం నుంచి ప్రారంభం కానుంది. సోమ, మంగళవారాల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరగనున్నాయి. ఈనెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఇంజినీరింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 11,520 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 5 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. కావలిలోని పీవీఆర్ విశ్వోదయ ఇంజినీరింగ్ కళాశాల, రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల, కోవూరులోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల, అయాన్ డిజిటల్ సెంటరులో పరీక్షలను నిర్వహించనున్నారు.

ఏపీ ఈఏపీ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులను ఆయా సెంటర్ల ముఖ ద్వారాల వద్ద మెటల్ డిటెక్టర్‌తో క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు బయోమెట్రిక్ హాజరుతో పాటు థంబ్ వేయాల్సి ఉంటుంది.

**ఇవి తప్పనిసరి...**

- పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు కొన్ని పత్రాలను తప్పనిసరిగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. దరఖాస్తు ప్రింట్ తీసుకున్న కాపీలో విద్యార్థి కలర్‌సైజ్ ఫొటోను అతికించి సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌తో సంతకం చేయించుకోవాల్సి ఉంది.
- పరీక్షకు వెళ్లే విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టిక్కెట్‌ను తీసుకువెళ్లాలి. బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌ను కేంద్రంలోకి అనుమతిస్తారు. గుర్తింపు కోసం పాస్‌పోర్ట్, పాన్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ తదితర వాటిల్లో ఏదో ఒక ఒరిజినల్ కార్డును తీసుకెళ్లాలి.
- ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్, స్మార్ట్ వాచీలు, కాలిక్యులేటర్ తదితర వాటిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

ఆంధ్రజ్యోతి

19/05/2025

# ప్రశాంతంగా జేఈఈ అడ్వాన్స్ పరీక్ష

నెల్లూరు(విద్య), (ఆంధ్రజ్యోతి) : ఐఐటీల్లో ప్రవేశాల కోసం దేశవ్యాప్తంగా నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలోని కోవూరు గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, పొట్టేపాళెం అయాన్ డిజిటల్ జోన్ సెంటర్‌ను ఏర్పాటు చేయగా 1500 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వర కు రెండు సెషన్‌లలో పరీక్ష నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్దకు గంటన్నర ముందుగానే హాజరైన విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు.

ఈనాడు
20/05/2025

# యువత.. సామాజిక బాధ్యత

న్యూస్‌టుడే, కోవూరు



రక్తదానం చేస్తున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

కొంతమంది కుర్రవాళ్లు పుట్టుకతో వృద్ధులు.. కానీ, మరి కొంతమంది యువకులు ముందు యుగపు దూతలు అని శ్రీశ్రీ చెప్పినవిధంగా.. రెండో కోవకు చెందిన వారే కోవూరు మండలంలోని గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుల్లో రాణిస్తూనే మరో వైపు సామాజిక బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సమాజసేవలో నిమగ్నమవుతున్నారు. అత్యవసర శస్త్రచికిత్సలు, రోడ్డు ప్రమాదాలకు గురైనవారి ప్రాణాలు కాపాడేందుకు ఈ యువత నడుం బిగించింది. ప్రతి నెల [illegible] నెల్లూరు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి వందలాది మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారు. గంగవరాన్ని దత్తత తీసుకొని రహదారుల పక్కన మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేస్తున్నారు. గ్రామంలోని వృద్ధులకు, చిన్నారులకు, మహిళలకు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు వైద్యసేవలు అందిస్తున్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తమ వంతుగా ఆర్థికంగా ఆదుకుంటున్నారు. చిన్న వయసులోనే సామాజిక బాధ్యతగా పెద్ద మనసును చాటుకున్నా ఆ విద్యార్థులు ఎంతో మందికి ఆదర్శనీయమని చెప్పవచ్చు.

## కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి..



వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కారం. సమాజంలోని ప్రతి ఒక్కరు కనీసం నాలుగు మొక్కలు నాటాలి. నేను గంగవరంలోని వీధుల్లో మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకున్నా. రోజూ మొక్కలకు నీరు పోయడంతోపాటు ఎరువులను వేస్తున్నా. గ్రామంలోని పలువురు మహిళలు, పిల్లలతో కలిసి మొక్కలు నాటించడం ఎంతో ఆనందంగా ఉంది.


అట్లూరు రుచిత, సీఎస్ఈ మూడో సంవత్సరం

## రక్తదానం చేయడం ఆనందంగా ఉంది



రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. కళాశాలలో విద్యతోపాటు సామాజిక సేవ చేయడం ఇష్టంగా ఉంది. సమాజసేవ కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల్లో ఎంతో మార్పు వచ్చింది. సామాజిక బాధ్యత తెలిసింది. అందుకే ప్రతి ఏటా రక్తదానం చేస్తున్నా. నా తోటి విద్యార్థినులతో కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం గురించి అవగాహన కల్పిస్తున్నా. -చింతు యశ్వంతి, ఈసీఈ మూడో సంవత్సరం

## మానవత్వాన్ని తట్టిలేపింది



కళాశాలలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానం చేయడం నాలో మానవత్వాన్ని తట్టిలేపింది. రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది రక్తస్రావంతో మృతి చెందుతుంటారు. అలాంటి వారికి అత్యవసరంగా నేను దానం చేసిన రక్తం ఉపయోగపడడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. జీవితంలో మంచి పనులు చేసినప్పుడు వచ్చే ఆనందం ఎంతో మాటల్లో చెప్పలేను.

– గంజెరపోయిన వెంకటధనుష్, సీఎస్ఎం మూడో సంవత్సరం

## పేదలకు ఉచిత వైద్యసేవలు



గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది నిరుపేదలు కనీస వైద్య సేవలకు నోచుకోవడం లేదు. అందుకే విద్యార్థులంతా కలిసి ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గంగవరంలో ప్రతి ఏటా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వృద్ధులు, వికలాంగులు, పిల్లలు, మహిళలకు ఉచితంగా సేవలు అందిస్తున్నాం. చదువుకుంటూ ఇలా ప్రజాసేవ చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉంది.

డి.గోవర్ధన్, మెకానికల్ ఇంజినీరింగ్ నాలుగో సంవత్సరం

## వందలాది మొక్కలు నాటాం



మా కళాశాల తరఫున గంగవరాన్ని దత్తత తీసుకున్నాం. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని వీధుల్లో వందలాది మొక్కలు నాటాం. ప్రతి ఇంటికి నాలుగు మొక్కలు కూడా పంపిణీ చేశాం. తాము నాటిన మొక్కలను అప్పుడప్పుడు పరిశీలిస్తున్నాం. ఇంటి పెరట్లో పెరుగుతున్న మొక్కలను చూస్తే ఎంతో తృప్తిగా ఉంది.

తలపల శ్రీకార్తికేయ, ఈసీఈ మూడో సంవత్సరం

వార్త
21 May 2025

# యోగోత్సవ్ 2025లో గీతాంజలి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**కోవూరు, మే 20 ప్రభాతవార్త :** ఏసీ సు బ్బారెడ్డి స్టేడియం లో మంగళవారం జరిగిన యోగోత్సవ్ 2025 కార్యక్రమంలో కోవూరు లోని గంగవరం గీతాంజలి కళాశాల ఎన్ఎ స్ఎస్ వి ద్యార్థులు 50 మంది హాజర య్యా రని కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కె.సందీప్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో భాగం గా తమకళాశాల విద్యార్థులు యోగాలోని ప్రాథమిక ఆసనా లను, సూర్య నమస్కారం వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా తమ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రశంసా పత్రాలు పొందారని ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ తెలిపారు.

ఈనాడు
21/05/2025

# ఉత్సాహంగా యోగోత్సవ్



కలెక్టర్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకున్న ఇంజినీరింగ్ విద్యార్థులు

**కోవూరు:** నెల్లూరు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మంగళవారం జరిగిన యోగోత్సవ్‌లో జిల్లా కలెక్టరు ఆనంద్‌తో కలిసి మండలంలోని గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు యోగసనాలు వేశారు. కళాశాలకు చెందిన 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు ఆనంద్ చేతుల మీదుగా పలువురు ప్రశంసా పత్రాలు పొందారు. కళాశాల ప్రిన్సిపల్ సందీప్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో మురళి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
21/05/2025

# ఒకేసారి పరీక్షలు, ఫలితాలు

- ఉన్నత విద్య అకడమిక్ క్యాలెండర్ విడుదల
- ఆగస్టు 4 నుంచి ఇంజనీరింగ్, 11 నుంచి డిగ్రీ తరగతులు

అమరావతి, మే 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అకడమిక్ కార్యకలాపాలను ఏకతాటిపైకి తేవాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. అన్ని యూనివర్సిటీలు... అడ్మిషన్లు, తరగతులు, పరీక్షలు, ఫలితాలు ఒకే సమయంలో నిర్వహించాలని స్పష్టం చేస్తూ 2025-26 మోడల్ అకడమిక్ క్యాలెండర్ విడుదల చేసింది. డిగ్రీ, ఇంజనీరింగ్, బీఫార్మసీ కోర్సులకు కామన్ షెడ్యూలు తేదీలను అందులో సూచించింది. ఇన్నాళ్లూ యూనివర్సిటీలు వేర్వేరుగా అడ్మిషన్లు, పరీక్షలు నిర్వహిస్తుండటంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారు. ఇకపై అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఆగస్టు మొదటి వారం నాటికి డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ పూర్తిచేస్తారు. జూలై చివరి వారం నాటికి ఇంజనీరింగ్ అడ్మిషన్లు, ఫార్మసీ అడ్మిషన్ల ప్రక్రియ ముగిస్తారు. ప్రతి శనివారం పలు అంశాలపై కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఉన్నత విద్యామండలి సూచించింది. యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు, సోషల్ మీడియా ప్రభావం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. సెప్టెంబరు 28 నుంచి అక్టోబరు 5 వరకు దసరా, జనవరి 10 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ఉంటాయి.

## సెమిస్టర్ల వారీగా క్యాలెండర్

| సెమిస్టర్ | డిగ్రీ | ఇంజనీరింగ్ |
|---|---|---|
| సెమిస్టర్ 1 | ఆగస్టు 11న తరగతులు ప్రారంభం | ఆగస్టు 4 నుంచి తరగతులు |
| | డిసెంబరు 10- 23 వరకు పరీక్షలు | డిసెంబరు 29- జనవరి 9 వరకు పరీక్షలు |
| | జనవరి 13 ఫలితాలు | జనవరి 29న ఫలితాలు |
| సెమిస్టర్ 2 | డిసెంబరు 29న తరగతులు ప్రారంభం | జనవరి 19న తరగతులు ప్రారంభం |
| | జూన్ 27- జూలై 10 వరకు పరీక్షలు | జూన్ 8- 28 వరకు పరీక్షలు |
| | జూలై 13 ఫలితాలు | జూలై 18న ఫలితాలు |
| సెమిస్టర్ 3 | జూన్ 30న తరగతులు ప్రారంభం | జూన్ 30న తరగతులు ప్రారంభం |
| | అక్టోబరు 31- నవంబరు 16 వరకు పరీక్షలు | అక్టోబరు 31 నుంచి నవంబరు 20 వరకు పరీక్షలు |
| | డిసెంబరు 6న ఫలితాలు | డిసెంబరు 10న ఫలితాలు |
| సెమిస్టర్ 4 | నవంబరు 17న తరగతులు ప్రారంభం | నవంబరు 21న తరగతులు ప్రారంభం |
| | మార్చి 17 నుంచి 30 వరకు పరీక్షలు | మార్చి 24- ఏప్రిల్ 13 వరకు పరీక్షలు |
| | ఏప్రిల్ 20న ఫలితాలు | మే 3న ఫలితాలు |
| సెమిస్టర్ 5 | జూన్ 30న తరగతులు ప్రారంభం | జూన్ 30న తరగతులు ప్రారంభం |
| | అక్టోబరు 31- నవంబరు 16 వరకు పరీక్షలు | అక్టోబరు 31- నవంబరు 20 వరకు పరీక్షలు |
| | డిసెంబరు 6న ఫలితాలు | డిసెంబరు 10న ఫలితాలు |
| సెమిస్టర్ 6 | నవంబరు 17న తరగతులు ప్రారంభం | నవంబరు 21న తరగతులు ప్రారంభం |
| | మార్చి 17 నుంచి 30 వరకు పరీక్షలు | మార్చి 24 - ఏప్రిల్ 13 వరకు పరీక్షలు |
| | ఏప్రిల్ 20న ఫలితాలు | మే 3న ఫలితాలు |
| సెమిస్టర్ 7 | జూన్ 30న తరగతులు ప్రారంభం | జూన్ 30న తరగతులు ప్రారంభం |
| | అక్టోబరు 31- నవంబరు 16 వరకు పరీక్షలు | అక్టోబరు 31- నవంబరు 20 వరకు పరీక్షలు |
| | డిసెంబరు 6న ఫలితాలు | డిసెంబరు 10న ఫలితాలు |
| సెమిస్టర్ 8 | నవంబరు 17న తరగతులు ప్రారంభం | నవంబరు 21న తరగతులు ప్రారంభం |
| | మార్చి 17 నుంచి 30 వరకు పరీక్షలు | మార్చి 30 - ఏప్రిల్ 13 వరకు పరీక్షలు |
| | ఏప్రిల్ 20న ఫలితాలు | ఏప్రిల్ 30న ఫలితాలు |

వార్త

22 May 2025

# అంతర్జాతీయ స్థాయి ఐకాన్ పోటీలో గీతాంజలి విద్యార్థి ప్రతిభ

**కోవూరు, మే 21 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి బి. గోవర్ధన్ ఈ నెల మూడవవారంలో కర్ణాటక రాష్ట్రం మంగళూరు ఎనిపోయాటీమ్ యూనివర్సిటీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఐకాన్ యూత్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో గోవర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించారు.



అనంతపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీలో కేవలం రెండు స్థానాలు ఉంటే గోవర్ధన్ ఒక స్థానానికి ఎంపికై ఎన్ఎస్ఎస్ విభాగానికి ప్రాతినిధ్యం వహించి జట్టు లీడర్‌గా ఎంపికై అంతర్జాతీయ స్థాయి పోస్టర్ ప్రజెంటేషన్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారన్నారు. ఈ కారణంగా తమ కళాశాల పేరు ప్రతిష్టతలు మరింత ఇనుమడింపజేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పద్మ కావ్య, తదితరులు ఉన్నారు.

ఈనాడు

22/05/2025



విద్యార్థి గోవర్ధన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సందీప్‌కుమార్

# అంతరాతీయ ఐకాన్ యూత్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

**కోవూరు, న్యూస్‌టుడే:** కర్ణాటకలోని మంగళూరు ఎనిపోయా డీమ్డ్ యూనివర్సిటీలో ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఐకాన్ యూత్-2025 పోటీల్లో గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన గోవర్ధన్ (మెకానికల్) ప్రథమ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ తెలిపారు. కళాశాలలో బుధవారం ఆయన విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం తరఫున ఎంపికై జట్టు లీడరుగా అంతర్జాతీయ స్థాయిలో పోస్టర్ ప్రజెంటేషన్‌లో ప్రథమ బహుమతిని పొందడం అభినందనీయమన్నారు.

ప్రజాశక్తి
2025-05-22



# అంతర్జాతీయ స్థాయి ఐకాన్ పోటీలో 'గీతాంజలి' విద్యార్థి ప్రతిభ

**ప్రజాశక్తి-కొవ్వూరు**

కొవ్వూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి బి.గోవర్ధన్ మే మూడవ వారంలో కర్ణాటక రాష్ట్రం మంగుళూరు ఎనిపోయాడీమ్ యూనివర్శిటీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి ఐకాన్ యూత్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో గోవర్ధన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతపూర్లోని జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్శిటీలో కేవలం రెండు స్థానాలు ఉంటే గోవర్ధన్ ఒక స్థానానికి ఎంపికై ఎన్ఎస్ఎస్ విభాగానికి ప్రాతినిధ్యం వహించి జట్టు లీడర్‌గా ఎంపికై అంతర్జాతీయ స్థాయి పోస్టర్ ప్రజెంటేషన్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారన్నారు. ఈ కారణంగా తమ కళాశాల పేరు ప్రతిష్టతలు మరింత ఇనుమడింపజేశారని ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.మురళీకృష్ణ, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పద్మశ్యామ, తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
22/05/2025

# ఏపీఈఏపీసెట్ ఇంజనీరింగ్ పరీక్షలు ప్రారంభం

- **తొలి రోజు 93.85 శాతం హాజరు**

జేఎన్టీయూకే, మే 21 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీఈఏపీసెట్-2025 ఇంజనీరింగ్ విభాగం ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ఇంజనీరింగ్ పరీక్ష ఏపీ, హైదరాబాద్‌ల్లోని 145 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగినట్లు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు తెలిపారు. 93.85 శాతం విద్యార్థులు పరీక్ష రాశారని చెప్పారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షల ప్రాథమిక కీని కొన్ని సాంకేతిక కారణాల దృష్ట్యా ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు విడుదల చేస్తామన్నారు. ఇంజనీరింగ్ పరీక్షల ప్రాథమిక కీని 28న విడుదల చేస్తామని చెప్పారు.

ఆంధ్రజ్యోతి
28/05/2025

# ముగిసిన ఏపీఈఏపీసెట్

**నేడు ఇంజనీరింగ్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల**

జేఎన్టీయూకే, మే 27(ఆంధ్రజ్యోతి): కాకినాడ జేఎన్టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 27వ తేదీ వరకు ఏపీ, హైదరాబాద్‌లోని 145 కేంద్రాల్లో నిర్వహించిన ఏపీఈఏపీసెట్ మంగళవారం ప్రశాంతంగా ముగిసిందని సెట్ చైర్మన్, జేఎన్టీయూకే ఉప కులపతి ప్రొఫెసర్ సీఎస్ ఆర్కే ప్రసాద్ తెలిపారు. ఇంజనీరింగ్ పరీక్షలకు 94.38 శాతం హాజరు నమోదైంది. అగ్రికల్చర్, ఫార్మసీకి అన్ని సెషన్లకు 92.21 శాతం మంది పరీక్షలు రాశారు. అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక కీని మంగళవారం విడుదల చేశామని, విద్యార్థుల రెస్పాన్స్ షీట్లను వెబ్‌సైట్‌లో పొందుపరిచామని సెట్ చైర్మన్ తెలిపారు. ప్రాథమిక కీపై ఈ నెల 29వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యంతరాలు తెలపవచ్చన్నారు. ఇంజనీరింగ్ పరీక్షల ప్రాథమిక కీని బుధవారం ఉదయం విడుదల చేస్తామని, అభ్యంతరాలను ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5గంటల లోపు తెలియజేయాలని సూచించారు. 25శాతం వెయిటేజీని ఇంటర్ మార్కుల ఆధారంగా తీసుకోనున్న నేపథ్యంలో ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ, ఏపీవోఎస్ఎస్, ఎన్ఐవోఎస్, డిప్లొమా ఇతర బోర్డులకు చెందిన విద్యార్థులు మార్కులను ఈఏపీసెట్ వెబ్‌సైట్‌లో ఈ నెల 30వ తేదీలోపు తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలన్నారు.

ఈనాడు
03/06/2025

# ఏపీ ఈఏపీసెట్ అభ్యర్థులు డిక్లరేషన్ ఫారం పరిశీలించుకోవాలి

కాకినాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ఏపీ ఈఏపీసెట్-2025కు సంబంధించి ర్యాంకుల కేటాయింపునకు.. వెబ్‌సైట్‌లోని డిక్లరేషన్ ఫారంలో పొందుపరిచిన ఇంటర్ మార్కులను అభ్యర్థులు ఒకసారి పరిశీలించుకోవాలని సెట్ ఛైర్మన్ సీఎస్ఆర్‌కే ప్రసాద్, సెట్ కన్వీనర్ వీవీ సుబ్బారావు సూచించారు. ప్రవేశ పరీక్షకు సంబంధించి ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీ ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విద్యార్థుల మార్కులను ఆయా బోర్డుల ద్వారా తీసుకొని వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. అవి కాకుండా సీబీఎస్ఈ, సీబీఎస్ఈ, ఏపీ ఓపెన్‌స్కూల్, ఎన్ఐఓఎస్ తదితర ఇతర బోర్డులకు చెందిన విద్యార్థులు 10+2 గ్రూప్ మార్కులను వెబ్‌సైట్‌లోని డిక్లరేషన్ ఫారంలో నమోదు చేయాలన్నారు. మార్కుల నమోదులో సవరణకు ఈ నెల 5న సాయంత్రం వరకు అవకాశం ఉందన్నారు.

## వార్త

06 Jun 2025

# గీతాంజలిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**కోవూరు, జూన్ 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామం లోని గీతాంజలి ఇంజ నీరింగ్ కళాశాల లో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ఎన్ ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ సందీప్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత



ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వేగవం తమైన పారిశ్రామికరణ, విస్తరిస్తున్న పట్టణాలు, నగరాలు పర్యా వరణానికి హానికరంగా మారాయన్నారు. స్వచ్ఛమైన గాలి, పరిశుద్ధమైన జలం పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, విద్యార్థులు ఉన్నారు.

## సాక్షి

06/06/2025

# గ్రామాల్లో 'పర్యావరణ దినోత్సవం'



**కోవూరు: గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో..**

**కోవూరు:** స్థానిక గీతాంజలి ఇంజినీరింగ్ కళా శాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భం గా ప్రిన్సిపల్ సందీప్‌కుమార్ మాట్లాడారు. కళాశా లకు చెందిన ఎన్నెస్సెస్ విభాగ ఆధ్వర్యంలో మొక్క లను నాటామని చెప్పారు. ఎన్నెస్సెస్ అధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
08/06/2025

# అధ్యాపకుల పరిశోధనకు ల్యాబ్ టు మార్కెట్

ఈనాడు, హైదరాబాద్: పరిశోధనలను ప్రజలకు ఉపయోగపడే ఉత్పత్తులుగా మార్చే లక్ష్యంతో ఏఐసీటీఈ 'ల్యాబ్ టు మార్కెట్' పథకాన్ని ప్రారంభించింది. దీని కింద పాలిటెక్నిక్ కళాశాలల్లోని అధ్యాపకుల ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేస్తారు. ఒక్కో ప్రాజెక్టుకు గరిష్ఠంగా రూ.50 లక్షల వరకు పొందవచ్చు. దీనికి సంబంధించి ప్రతిపాదనలను పోర్టల్ ద్వారా 9 నుంచి జులై 31 వరకు పంపవచ్చు.

ఈనాడు
14/06/2025

# GOVERNMENT OF ANDHRA PRADESH
# DEPARTMENT OF TECHNICAL EDUCATION
## AP POLYCET-2025 ADMISSIONS
### FIRST PHASE NOTIFICATION
### FOR WEB BASED COUNSELLING

The Qualified and eligible candidates of **APPOLYCET-2025**, desirous of seeking admission into Diploma Courses are informed that the web based counselling process comprising of online payment of processing fee, certificate verification and exercising of options will be conducted from **20-06-2025 to 01-07-2025.** For complete details and schedule refer the detailed notification placed on the website: **https://polycet.ap.gov.in**

Dated: 12-06-2025 **Sd/- G. Ganesh Kumar, I.A.S.,**
Place: Mangalagiri **CONVENOR & DTE**

DIPR No. 4185PP/CL/Advt/1/1/2021-22

ఆంధ్రజ్యోతి
15/06/2025

# ఫీజు బకాయిలు చెల్లించకపోతే పోరాటం

## ▸▸ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల సంఘం

అమరావతి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక భారంతో కాలేజీలు నడపలేని పరిస్థితి ఏర్పడిందని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల సంఘం తెలిపింది. 2023-24లో మూడు క్వార్టర్లు, 2024-25లో రెండున్నర క్వార్టర్ల ఫీజులు ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సి ఉందని పేర్కొంది. సంఘం సర్వసభ్య సమావేశం శనివారం విజయవాడలో జరిగింది. సమావేశం అనంతరం సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి మధుసూదన్‌రావు, కోశాధికారి గ్రంధి సత్యనారాయణ విలేకరులతో మాట్లాడారు. సుమారు రూ.3వేల కోట్ల ఫీజుల బకాయిలు ఉన్నాయని చెప్పారు. సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నామని, ఈ విషయాన్ని ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లగా, జూలైలో ఫీ జులు ఇస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. హామీ ప్రకారం జూలైలో బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో పోరాటానికి దిగక తప్పదన్నారు.

ఆంధ్రజ్యోతి
17/06/2025

# పాలిటెక్నిక్ కౌన్సెలింగ్‌కు సన్నద్ధం



## 21 నుంచి ధ్రువపత్రాల పరిశీలన
## ఉమ్మడి జిల్లాలో 4 చోట్ల నిర్వహణ
## సందేహాల నివృత్తికి హెల్ప్ డెస్కులు

నెల్లూరు (విద్య), జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : పాలిటెక్నిక్ కౌన్సెలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పాలిసెట్-2025 ర్యాంకుల ప్రకారం రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఈ నెల 21 నుంచి జూలై 3వ తేదీ వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసింది. డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 20వ తేదీలోపు ప్రాసెసింగ్ రుసుము చెల్లించాలి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు పాలిసెట్ డాట్ ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

### ● 4 చోట్ల కౌన్సెలింగ్

ఉమ్మడి నెల్లూరుజిల్లాకు సంబంధించిన కౌన్సెలింగ్‌ను నెల్లూరు వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాల, కావలిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో కౌన్సెలింగ్ జరగనుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుంది.

### ● ఏ రోజు ఎవరికి?

ర్యాంకులు సాధించిన విద్యార్థులు 4 కళాశాలల్లో ఎక్కడైనా కౌన్సెలింగ్‌కు హాజరు కావచ్చు. 21వతేదీన 1వ ర్యాంకు నుంచి 15వేల ర్యాంకు వరకు, 22న 15,001 నుంచి 32,000 వరకు, 23న 32,001 నుంచి 50,000 వరకు, 24న 50,001 నుంచి 68,000 వరకు, 25న 68,001 నుంచి 86,000 వరకు, 26న 86,001 నుంచి 1,04,000 వరకు, 27న 1,04,001 నుంచి 1,20,000 వరకు, 28న 1,20,001 నుంచి చివరి ర్యాంకు వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుంది. అలాగే విద్యార్థులకు వెబ్ ఆప్షన్ల నమోదుకు ఈ నెల 25 నుంచి 30వతేదీ వరకు గడువు ఇచ్చారు. ఈ నెల 25, 26వ తేదీల్లో 1 నుంచి 50వేల ర్యాంకు వరకు, 27, 28వతేదీల్లో 50001 నుంచి 90000 ర్యాంకు వరకు, 29, 30వతేదీల్లో 90001వ ర్యాంకు నుంచి చివర వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జూలై 1వతేదీన వెబ్ ఆప్షన్లకు మార్పులు చేర్పులు.3న కళాశాలలు, బ్రాంచ్‌ల కేటాయింపు వివరాలను విడుదల చేస్తారు.

### ● అవసరమైన సర్టిఫికెట్లు

పాలిసెట్ హాల్‌టికెట్, ర్యాంకు కార్డు, 4 నుంచి 10వతరగతి వరకు స్టడీ సర్టిఫికెట్, పదోతరగతి మార్కుల జాబితా, టీసీ, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణపత్రాలను తీసుకుని హాజరు కావాలి. నాన్‌లోకల్, ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులు పది సంవత్సరాల తల్లిదండ్రుల నివాస ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాలి.

### ఆందోళన చెందొద్దు!

పాలిసెట్ కౌన్సెలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా అన్ని ధ్రువపత్రాలతో నిర్ణీత సమయానికి కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. ఎవరికైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తాము. అన్ని కేంద్రాల్లోనూ హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేశాము.

**- డాక్టర్ రామారావు, జిల్లా సమన్వయకర్త**

### ● ఫీజు ఇలా..

షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి 30వతేదీ వరకు విద్యార్థులకు ఆప్షన్ల ఎంపిక ఉంటుంది. జూలై 1న అంతకుముందు ఇచ్చిన ఆప్షన్లను మార్చుకోవచ్చు. 3న సీట్ల కేటాయింపులు ఉంటాయి. అలాగే ఓసీ, బీసీ విద్యార్థులు కౌన్సెలింగ్ ఫీజును రూ.700, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.250 ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఎన్‌సీసీ, స్పోర్ట్స్ కోటా, దివ్యాంగ విద్యార్థులు ఈనెల 25 నుంచి 28వతేదీ వరకు ధ్రువపత్రాలను ఖచ్చితంగా తీసుకుని విజయవాడలోని బెంజిసర్కిల్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హాజరై పరిశీలన చేసుకోవాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి
18/06/2025

# ఇంజనీరింగ్ అఫిలియేషన్లలో జాప్యం

- తనిఖీలు ప్రారంభించని ఉన్నత విద్యాశాఖ
- గతేడాది జూలై 1 నుంచే అడ్మిషన్ల ప్రక్రియ
- ఈ ఏడాది ఆలస్యం.. విద్యార్థుల ఆందోళన

అమరావతి, జూన్ 17(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కాలేజీలకు అఫిలియేషన్ల ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. గతేడాది ఈ సమయానికి దాదాపుగా అఫిలియేషన్ల ప్రక్రియ పూర్తికాగా, ఈ సంవత్సరం ఇంతవరకు ఈ ప్రక్రియ ప్రారంభం కాలేదు. రాష్ట్రంలోని అన్ని ఇంజనీరింగ్ కాలేజీలకు ఏఐసీటీఈ ఇప్పటికే అనుమతులు మంజూరు చేసింది. దీనికి అనుగుణంగా ఉన్నత విద్యాశాఖ కాలేజీల్లో సీట్ల భర్తీకి అనుమతులు ఇవ్వాలి. మరోవైపు కాలేజీల్లో తనిఖీలు చేపట్టి అఫిలియేషన్లు రెన్యువల్ చేయాలి. ఈ ఏడాది ఇప్పటికీ తనిఖీలు ప్రారంభించకపోవడంతో అడ్మిషన్లలో జాప్యం జరుగుతుందని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గతేడాది జూలై 1 నుంచి రాష్ట్రంలో తొలి విడత ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభమైంది. ఈ సంవత్సరం ఇంకా అఫిలియేషన్ల ప్రక్రియే ప్రారంభం కాకపోవడంతో కౌన్సెలింగ్ ఆలస్యమయ్యే అవకాశం నెలకొంది. కాలేజీల తనిఖీలకు ఒక్కో కాలేజీకి ముగ్గురు చొప్పున అధికారులు కావాలి. రాష్ట్రంలో 287 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. అన్ని కాలేజీల్లో తనిఖీలకు నెలకు పైగా సమయం పట్టే అవకాశం ఉంది. మరోవైపు తెలంగాణలో అఫిలియేషన్ల ప్రక్రియ పూర్తయింది. దీంతో ఏపీ విద్యార్థుల్లో కొందరు తెలంగాణలో చదివేందుకు మొగ్గు చూపుతారేమోనని కాలేజీలు ఆందోళన చెందుతున్నాయి. గతేడాది కొత్త ప్రభుత్వం వచ్చాక జూలైలోనే అడ్మిషన్ల ప్రక్రియ ముగించింది. దీంతో 20 వేల వరకు అడ్మిషన్లు పెరిగాయి. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత శాతం భారీగా పెరిగింది. దీంతో ఇంజనీరింగ్, డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లు పెరుగుతాయనే అంచనా ఉంది. కానీ, అఫిలియేషన్లలో జాప్యం అడ్మిషన్లపై ప్రభావం చూపుతుందేమోనని కాలేజీల యాజమాన్యాలు భావిస్తున్నాయి.

## రిజిస్ట్రేషన్ పేరుతో దోపిడీ

పలు ప్రైవేటు కాలేజీలు రిజిస్ట్రేషన్ పేరుతో దోపిడీ చేస్తున్నాయి. 'మీ కోసం సీటు నిలిపి ఉంచుతా'మంటూ చేస్తామంటూ విద్యార్థుల నుంచి రూ.10 నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నాయి. కన్వీనర్ కోటాలో కోరుకున్న సీటు వస్తుందో రాదోనన్న అనుమానం ఉన్నవారు కొన్ని కాలేజీలకు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లిస్తున్నారు. ఒకవేళ కన్వీనర్ కోటాలో మంచి సీటు లభిస్తే ఆ రిజిస్ట్రేషన్ డబ్బులు పోయినట్లే. మేనేజ్‌మెంట్ కోటాలో సీటు తీసుకున్నా, చేరిన కాలేజీ తప్ప మిగిలిన కాలేజీల్లో కట్టిన రిజిస్ట్రేషన్ రుసుము వెనక్కి ఇవ్వరు. దీంతో విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది.

ఈనాడు
21/06/2025

# నేటి నుంచి పాలిటెక్నిక్ కౌన్సెలింగ్

**బాలుర కళాశాలలో హెల్ప్‌లైన్ కేంద్రం ఏర్పాటు**

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు శనివారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు కౌన్సెలింగ్ జరగనుంది. పాలిసెట్- 2025లో అర్హత సాధించిన వారు.. వచ్చిన ర్యాంకును బట్టి కౌన్సెలింగ్‌లో వారికి కేటాయించిన తేదీల్లో పాల్గొనాలని వెంకటేశ్వరపురం ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ డాక్టర్ రామారావు తెలిపారు. ఇందుకోసం వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. హాజరయ్యే విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 20 నుంచి 27వ తేదీ వరకు ప్రాసెసింగ్ రుసుం చెల్లించాలని, ఓసీ, బీసీ కేటగిరి వారు రూ.700, ఎస్సీ, ఎస్టీ కేటగిరి వారు రూ.250 చెల్లించి రసీదును తీసుకురావాలని తెలిపారు.

## ధ్రువపత్రాల పరిశీలన

కౌన్సెలింగ్‌లో భాగంగా ధ్రువపత్రాల పరిశీలనలో పాల్గొనే వారు ప్రాసెసింగ్ ఫీజు రసీదు, పాలిసెట్ హాల్ టికెట్, నాలుగో తరగతి నుంచి పదో తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలి. స్టడీ సర్టిఫికెట్లు సమర్పించే అవకాశం లేని వారు తహసీల్దారు కార్యాలయం జారీ చేసిన నివాస ధ్రువీకరణ పత్రం తెచ్చుకోవాలి. ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 2025-26 సంవత్సరానికి చెల్లుబాటయ్యే ధ్రువపత్రం తీసుకురావాలి. ఆదాయ ధ్రువపత్రాలు 1-1-2022 తర్వాత జారీ చేసిన వాటినే అనుమతిస్తారు. వీటితోపాటు కులధ్రువీకరణ, టీసీ పత్రాలు తీసుకురావాలి.



**ర్యాంకు ఆధారంగా కేటాయించిన తేదీల్లో**

| తేదీ | ప్రారంభ ర్యాంకు | చివరిది |
|---|---|---|
| 21.6.25 | 1 | 15,000 |
| 22.6.25 | 15,001 | 32,000 |
| 23.6.25 | 32,001 | 50,000 |
| 24.6.25 | 50,001 | 68,000 |
| 25.6.25 | 68,001 | 86,000 |
| 26.6.25 | 86,001 | 1,04,000 |
| 27.6.25 | 1,04,001 | 1,20,000 |
| 28.6.25 | 1,20,001 | చివరి ర్యాంకు వరకు |

## ఐచ్ఛికాల ఎంపికలో జాగ్రత్తలు అవసరం..

ప్రవేశాలకు సంబంధించి ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు ఐచ్ఛికాల ఎంపిక జరుగుతుంది. జులై 1న ఐచ్ఛికాల్లో మార్పులు, 3న సీట్ల కేటాయింపు ఉంటుంది. వీటి ఎంపికల్లో విద్యార్థులు ఇంటర్‌నెట్ కేంద్రాల్లో, ఇతర ప్రైవేటు కళాశాలలను ఆశ్రయించి మోస పోవద్దని జిల్లా కన్వీనర్ పేర్కొన్నారు.

ఈనాడు
22/06/2025



# జీవన యోగం

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. కోవూరు, సర్వేపల్లి ఆత్మకూరు నియోజకవర్గాలతో పాటు రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ● పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 800 చోట్ల యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ● కోవూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విద్యార్థినులతో కలిసి సామూహిక యోగా చేశారు. ● సైదాపురం మండలంలో 19 సచివాలయాల పరిధిలో 177 కేంద్రాల్లో దాదాపు 21,668 మంది పాల్గొన్నారు. ● కలువాయి మండలంలోని 139 చోట్ల యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ● అనంతసాగరం మండలంలోని 16 సచివాలయాల పరిధిలోని 144 కేంద్రాల్లో జరిగాయి ● వీఎస్‌యూలో ఆచార్యులు, విద్యార్థినులు యోగాసనాలు వేశారు. పోర్టులో ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు. ● తోటపల్లిగూడూరు, మర్రిపాడు, ఆత్మకూరు, ఏఎస్‌పేట, విడవలూరు, సంగం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పంచాయతీ, సచివాలయాల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.





అక్షరలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు.. కోవూరులో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి.. పొదలకూరులో ఎమ్మెల్యే సోమిరెడ్డి

సంగం బాలికల గురుకుల పాఠశాలలో.. వీఎస్‌యూలో ఆచార్యులు, విద్యార్థులు.. విడవలూరు జడ్పీ హైస్కూల్‌లో..

ఆంధ్రజ్యోతి
23/06/2025

# ఇంజనీరింగ్‌లో క్వాంటమ్ డిగ్రీ

**» ఉన్నత విద్యామండలి నిర్ణయం**

అమరావతి, జూన్ 22(ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యలో క్వాంటమ్ టెక్నాలజీ సిలబస్‌ను ప్రవేశపెట్టాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీనిపై ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ ఆదివారం మంగళగిరిలో సమావేశమైంది. ఇంజనీరింగ్, డిగ్రీ కోర్సుల్లో వేర్వేరుగా క్వాంటమ్ టెక్నాలజీ సిలబస్‌ను ప్రవేశపెట్టాలని కమిటీ నిర్ణయానికి వచ్చింది. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో 18 క్రెడిట్లతో మైనర్ డిగ్రీ ఇస్తారు. ఇంజనీరింగ్ అండ్ జనరల్ స్ట్రీమ్‌లో కృత్రిమ మేధతో కలిపి 18 క్రెడిట్లతో మైనర్ డిగ్రీ ఉంటుంది. ఈ రెండు డిగ్రీలు సాధారణ డిగ్రీలకు అనుసంధానంగా ఉంటాయి. అదే సాధారణ డిగ్రీ విద్యార్థులకు అయితే 16 క్రెడిట్లతో క్వాంటమ్ టెక్నాలజీ సబ్జెక్టు మైనర్‌గా ఉంటుంది. వారికి డిగ్రీలోనే క్వాంటమ్ టెక్నాలజీ ఉంటుంది. దీనికోసం ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, గణితం, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుల బోధనా సిబ్బందికి అవగాహన కల్పిస్తారు. ప్రముఖ ఐటీ కంపెనీలు టీసీఎస్, ఐబీఎంల సహకారంతో ఐఐటీల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆంధ్రా, జేఎన్‌టీయూ కాకినాడ, నాగార్జున, శ్రీవెంకటేశ్వర, జేఎన్‌టీయూ అనంతపురం, ఆర్జీయూకేటీల్లో క్వాంటమ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నారు.

ఈనాడు
24/06/2025

# ఏపీఈఏపీ సెట్ రెండోవిడత ర్యాంకుల విడుదల

కాకినాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: కాకినాడ జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీఈఏపీ సెట్-2025 ప్రవేశ పరీక్షకు సంబంధించి రెండో విడత ర్యాంకులు కేటాయిస్తున్నట్లు సెట్ కన్వీనర్ సుబ్బారావు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ 'ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి ఏపీ, తెలంగాణ ఇంటర్ బోర్డులు కాకుండా అందుబాటులో లేని ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ, ఏపీఓఎస్ఎస్, ఎన్ఐఓఎస్, ఆర్జీయూకేటీ, డిప్లొమా, ఇతర బోర్డులకు చెందిన 10+2 గ్రూపు మార్కులను డిక్లరేషన్ ఫారంలో అప్‌లోడ్ చేసిన విద్యార్థులకు సోమవారం ర్యాంకులు కేటాయించాం. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగం విద్యార్థులకు బుధవారం ర్యాంకులు కేటాయిస్తాం. ఇంటర్ సప్లిమెంటరీలో ఉత్తీర్ణులైన ఏపీ, తెలంగాణ ఇంటర్ బోర్డులకు చెందిన విద్యార్థులకు శనివారం ర్యాంకులు విడుదల చేస్తాం. ర్యాంకు కార్డుల డౌన్‌లోడ్, ఏపీఈఏపీసెట్ అప్‌డేట్‌ల కోసం ఏపీఈఏపీసెట్-2025 వెబ్‌సైట్‌ను సందర్శించాలి' అని పేర్కొన్నారు.

ఈనాడు

28/06/2025

# పాలిసెట్ కౌన్సెలింగ్ వాయిదా

ఈనాడు, అమరావతి: పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్ కౌన్సెలింగ్ వాయిదా పడింది. కళాశాలలకు అనుమతుల జారీలో జాప్యం జరుగుతుండడంతో వాయిదా వేశారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా.. ఇప్పుడు దీన్ని 30కి వాయిదా వేశారు. గత ఏప్రిల్ 30న పాలిసెట్ నిర్వహించగా.. ఈ ఫలితాలను మే 14న విడుదల చేశారు. పాలిసెట్‌కు 1,39,840 మంది హాజరుకాగా.. 1,33,358 మంది అర్హత సాధించారు.

ఈనాడు
30/06/2025

# నేటినుంచి పాలిసెట్ వెబ్ ఐచ్ఛికాల నమోదు

ఈనాడు, అమరావతి: పాలిసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా కళాశాలలను, బ్రాంచ్‌లను ఎంపిక చేసుకోవడానికి వెబ్ ఐచ్ఛికాల నమోదుకు సోమవారం నుంచి జులై 5 వరకు అవకాశం కల్పించనున్నారు. జులై 6న వెబ్ ఐచ్ఛికాల మార్పు, 9న సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు 10 నుంచి 14 లోపు కళాశాలల్లో చేరాల్సి ఉంటుంది. 10 నుంచి తరగతులు ప్రారంభమవనున్నాయి. ఈ నెల 30 నుంచి జులై ఒకటి వరకు 1-50 వేలు, జులై 2, 3న 50,001 నుంచి 90వేలు, జులై 4, 5న 90,001 నుంచి చివరి ర్యాంకు వరకు వెబ్ ఐచ్ఛికాల నమోదుకు అవకాశం కల్పించనున్నారు.

ఆంధ్రజ్యోతి
01/07/2025



# మూడో వారంలో ఇంజనీరింగ్ కౌన్సెలింగ్?

- అందుబాటులో 2 లక్షలకుపైగా సీట్లు
- ఇంకా తేలని ఫీజులు

అమరావతి, జూన్ 30(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియ జూలై మూడో వారంలో ప్రారంభమయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈఏపీసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై సాంకేతిక విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఆగస్టులో తరగతులు ప్రారంభించేలా కౌన్సెలింగ్ తేదీలు నిర్ణయించనున్నారు. గతేడాది కూడా ముందే ఈఏపీసెట్ కౌన్సెలింగ్ నిర్వహించడంతో దాదాపు 30వేల అడ్మిషన్లు పెరిగాయి. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత శాతం కూడా భారీగా పెరిగింది. దీంతో అడ్మిషన్లు ఇంకా పెరిగే అవకాశం ఉంది. కాగా, ఈ ఏడాది ఈఏపీసెట్ ఇంజనీరింగ్ విభాగంలో 1,89,748 మంది అర్హత సాధించారు. గతేడాది రాష్ట్రానికి ఏఐసీటీఈ 1.81 లక్షల ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి అనుమతిచ్చింది. ఈ ఏడాది ప్రైవేటు యూనివర్సిటీలు పెరగడంతో ఇంజనీరింగ్ సీట్ల సంఖ్య 2లక్షలు దాటే అవకాశం కనిపిస్తోంది. దీనిపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాల్సి ఉంది. మరోవైపు ఫీజులు ఇంకా ఖరారు కాలేదు. గతంలో నిర్ణయించిన ఫీజులపై యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో 2024-25 విద్యా సంవత్సరానికి మాత్రమే ఫీజులు ఖరారు చేశారు. న్యాయస్థానం ఆదేశాలతో ఈ ఏడాది ఫీజులు నిర్ణయించాల్సి ఉంది.

## 9 నుంచి ఈసెట్ కౌన్సెలింగ్

డిప్లొమా నుంచి నేరుగా బీటెక్ రెండో ఏడాదిలో చేరే విద్యార్థుల కోసం ఈనెల 7న ఈసెట్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను సాంకేతిక విద్యాశాఖ విడుదల చేయనుంది. ఈనెల 9 నుంచి 22 వరకు మొదటి విడత, 30 నుంచి ఆగస్టు 4 వరకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. జూలై 24 నుంచి రెండో ఏడాది ఇంజనీరింగ్ తరగతులు ప్రారంభమవుతాయి.

ఆంధ్రజ్యోతి

02/07/2025

# DEPARTMENT OF TECHNICAL EDUCATION
## (On behalf of APSCHE)

# APECET-2025 ADMISSIONS

## FIRST PHASE NOTIFICATION

## FOR WEB BASED COUNSELLING

The Qualified & eligible candidates of APECET-2025 (Diploma Holders in Engineering, Pharmacy, Agriculture Diploma & B.Sc(Maths)) are informed that the web counselling process comprising payment of processing fee cum registration, online certificate verification and option entry will be conducted from **04-07-2025 to 11-07-2025**. For detailed notification (containing the list of Help Line centres, Certificates to be uploaded for online verification and schedule of counselling) visit website **https://cets.apsche.ap.gov.in**

**Date: 01-07-2025**
**Place: Mangalagiri**

**Sd/- G.Ganesh Kumar, IAS**
**Convener & DTE**

ఆంధ్రజ్యోతి
02/07/2025

# ఇంజనీరింగ్‌లో పెరిగిన సీట్లు

- 2 లక్షలకు పైగా అందుబాటులోకి
- అందులో సగానికిపైగా సీఎస్ఈకే
- యూనివర్సిటీ కాలేజీలో క్వాంటమ్ కంప్యూటింగ్
- కొత్తగా రెండు కళాశాలలకు అనుమతి

అమరావతి, జూలై 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఈ ఏడాది సుమారుగా 34 వేల ఇంజనీరింగ్ సీట్లు అదనంగా అందుబాటులోకి వచ్చాయి. గతేడాది 1.81 లక్షల సీట్లకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) అనుమతులు ఇచ్చింది. ఈ ఏడాది దాదాపు 2.15 లక్షల సీట్ల భర్తీకి అనుమతి లభించింది. 18 ప్రభుత్వ కళాశాలల్లో 6,400 సీట్లు, 225 ప్రైవేటు కళాశాలల్లో 1,79,334 సీట్లు, 11 ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో 11,500 కన్వీనర్ కోటా సీట్లు... మొత్తంగా 1,97,234 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లు కూడా ఉంటాయి. అవి కూడా కలిపితే మొత్తం సీట్లు 2.15 లక్షలు దాటుతాయని సాంకేతిక విద్యాశాఖ అంచనా వేసింది. ఈ మొత్తంలో కంప్యూటర్ సైన్స్(సీఎస్ఈ) బ్రాంచ్ సీట్లు సగానికిపైగా ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 1,02,614 సీఎస్ఈ సీట్లున్నాయి. ఐటీలో 6,360, సివిల్‌లో 8,180, మెకానికల్‌లో 9,815, ఈఈఈలో 10,895, ఈసీఈలో 32,390, ఇతర శాఖల్లో 16,260 సీట్లు అందుబాటులో ఉన్నాయి. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఆరు రకాల కొత్త కోర్సులకు అనుమతి లభించింది. ఏఎన్‌యూ పరిధిలో సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఏఐ అండ్ ఎంఎల్.. ఏయూ పరిధిలో వీఎల్ఎస్ఐ, క్వాంటం కంప్యూటింగ్.. కృష్ణా వర్సిటీ పరిధిలో ఏఐ అండ్ ఎంఎల్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో బ్రాంచ్‌లో 60 చొప్పున సీట్లు కేటాయించారు. కొత్తగా ప్రకాశం జిల్లాలో, గుడివాడలో కలిపి రెండు కళాశాలలకు అనుమతులు వచ్చాయి. మొత్తంగా వర్సిటీ కాలేజీల్లో 360, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 19,974 సీట్లు పెరిగాయి. ఈ సంవత్సరం ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం భారీగా పెరిగింది. దీంతో ఇంజనీరింగ్ అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది జనరల్ కేటగిరీలో 3,93,976 మంది ఇంటర్ పూర్తిచేశారు.

## పాత ఫీజులతోనే..?

ఈ విద్యా సంవత్సరంలో కూడా దాదాపుగా పాత ఫీజులే ఖరారయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇంజనీరింగ్ కోర్సుల ఫీజుల అంశం న్యాయస్థానంలో ఉంది. గతేడాది కోర్టు ఆదేశాల మేరకు కనీస ఫీజు రూ.40 వేలు, గరిష్ఠ ఫీజు రూ.1.05 లక్షలుగా ఖరారు చేశారు. ఈ సంవత్సరం కూడా దాదాపుగా అవే ఫీజులతో అడ్మిషన్లు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తం కళాశాలల్లో 110.. రూ.40 వేల ఫీజు స్థాయిలోనే ఉన్నాయి. ఎనిమిది కాలేజీల్లో మాత్రమే ఫీజు రూ.లక్ష దాటింది. ఈ విద్యా సంవత్సరం తర్వాత మళ్లీ మూడేళ్ల కాలానికి ఒకేసారి ఫీజులు నిర్ణయిస్తారు.

**కోర్సుల వారీగా సీట్లు**

| కోర్సు | ప్రభుత్వ కాలేజీలు | ప్రైవేటు కాలేజీలు |
|---|---|---|
| సీఎస్ఈ | 1340 | 101274 |
| ఐటీ | 180 | 6180 |
| సివిల్ | 740 | 7440 |
| మెకానికల్ | 920 | 8895 |
| ఈఈఈ | 740 | 10155 |
| ఈసీఈ | 1190 | 31200 |
| ఇతర బ్రాంచ్‌లు | 1350 | 14190 |

ఆంధ్రజ్యోతి
03/07/2025

# ఇంజనీరింగ్ సీట్ల భర్తీకి అనుమతులు

- ఉమ్మడి జిల్లాలో 12,804 సీట్లకు ఆమోదం
- త్వరలోనే కౌన్సెలింగ్ తేదీల ఖరారు

నెల్లూరు(విద్య), జూలై 2 (ఆంధ్రజ్యోతి) : ఏపీఈఏపీ సెట్-2025 ద్వారా ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 13 కళాశాలల్లో 12,804 సీట్లు అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సీట్ల భర్తీ కోసం ఇంజనీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియను ఈనెల మూడో వారంలో ప్రారంభించి ఆగస్టులో తరగతులు ప్రారంభించేలా సాంకేతిక విద్యాశాఖ కసరత్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈ ఏడాది ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈసారి 15వేల మంది వరకు ఉత్తీర్ణత సాధించారు. గత విద్యాసంవత్సరం ఏపీఈఏపీ సెట్ కౌన్సెలింగ్ ముందుగా నిర్వహించడంతో అడ్మిషన్ల సంఖ్య పెరిగింది. ఈ ఏడాది కూడా ఉత్తీర్ణత శాతం పెరుగుతుందని కళాశాలల నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సీట్ల సంఖ్య కూడా పెరగడంతో అందరి దృష్టి అడ్మిషన్లపైనే ఉంది. ఏపీ ఈఏపీ సెట్‌లో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్‌లో చేరడానికి సంసిద్ధంగా ఉన్నారు. మరోవైపు ఫీజులకు సంబంధించిన ప్రక్రియ మాత్రం ఇంకా ఖరారు కాలేదు. కళాశాలల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఫీజులను నిర్ణయించాల్సి ఉంది. అలాగే డిప్లొమో నుంచి నేరుగా బీటెక్ రెండో సంవత్సరంలో చేరే విద్యార్థుల కోసం ఈనెల 7న ఈసెట్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల కానుందన్నారు. 9 నుంచి 20వ తేదీ వరకు తొలి విడత, 30 నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహిస్తారన్నారు. జులై 24 నుంచి ద్వితీయ సంవత్సరం ఇంజనీరింగ్ తరగుతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
04/07/2025

# 7 నుంచి ఈఏపీసెట్ కౌన్సెలింగ్

**» 22న సీట్ల కేటాయింపు.. ఆగస్టు 4 నుంచి తరగతులు**

అమరావతి, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌ను ఈనెల 7వ తేదీ నుంచి చేపట్టనున్నట్లు అడ్మిషన్ల కన్వీనర్ జి.గణేష్‌కుమార్ గురువారం వెల్లడించారు. శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేస్తామని, విద్యార్థులు ఈనెల 7 నుంచి 16 వరకు రిజిస్ట్రేషన్ చేసుకుని, ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. 7 నుంచి 17 వరకు ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందన్నారు. 10 నుంచి 18 వరకు విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకోవచ్చని, 19న ఆప్షన్ల మార్పునకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. 22న సీట్ల కేటాయింపు జరుగుతుందని, 23 నుంచి 26 వరకు విద్యార్థులు అడ్మిషన్ పొందిన కాలేజీలో రిపోర్టు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఆగస్టు 4 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. వెబ్ కౌన్సెలింగ్ సమయంలో విద్యార్థులు ఫీజు చెల్లించిన రశీదు, ఈఏపీసెట్ ర్యాంకు కార్డు, హాల్ టిక్కెట్, పదో తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు, 6 నుంచి 12వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, టీసీ, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రం కలిగి ఉండాలన్నారు. సందేహాలుంటే 7995681678, 7995865456, 9177927677 హెల్ప్ డెస్క్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఈనాడు
06/07/2025

## DEPARTMENT OF TECHNICAL EDUCATION
## (On behalf of APSCHE)

# APEAPCET-2025 ADMISSIONS (M.P.C STREAM)

## FIRST PHASE NOTIFICATION

### CERTIFICATE VERIFICATION & OPTION EXERCISING FOR WEB BASED COUNSELLING

The Qualified and eligible candidates of APEAPCET-2025 desirous of seeking admission into B.E/B.Tech/Pharmacy Courses are informed that the web counselling process comprising payment of processing fee cum registration, online certificate verification and option entry will be conducted from **07-07-2025** to **22-07-2025**. For detailed notification (containing the list of Help Line Centers, Certificates to be uploaded for online verification and schedule of counselling) visit website **https://cets.apsche.ap.gov.in**

**Date: 05-07-2025**
**Place: Mangalagiri**

**Sd/- G.Ganesh Kumar, IAS**
**Convener & DTE**

ఈనాడు
06/07/2025

# 13 నుంచి ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు

**ఈనాడు, అమరావతి:** ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల ఎంపికకు నిర్వహించే ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదును ఈ నెల 13 నుంచి 18 వరకు నిర్వహించనున్నారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ మేరకు వెబ్ కౌన్సెలింగ్ నమోదు ఈ నెల 10న జరగాల్సి ఉండగా దాన్ని 13కు మార్చారు. ప్రవేశాల ప్రకటనను శనివారానికి బదులు ఆదివారానికి మార్చారు. ఇంజినీరింగ్ కళాశాలలకు విశ్వవిద్యాలయాల అనుబంధ గుర్తింపు, ప్రభుత్వం అనుమతులు రావడానికి కొంత సమయం పడుతుందనే ఉద్దేశంతో వెబ్ ఐచ్ఛికాల నమోదు షెడ్యూల్‌ను మార్చారు.

ఆంధ్రజ్యోతి
08/07/2025

### ఇంజనీరింగ్ కౌన్సెలింగ్

# అంతా అయోమయం

**ఫీజులు తేలలేదు.. అఫిలియేషన్లూ పూర్తికాలేదు**

**సీట్ల మంజూరు జీవోలూ ఇవ్వని ఉన్నత విద్యా శాఖ**

**షెడ్యూలు ప్రకారం ఎల్లుండి నుంచే ఆప్షన్ల ప్రక్రియ**

**ఆలస్యం కావడంతో 13వ తేదీకి వాయిదా**

**ఆప్షన్ల ఎంపికకు 9కి బదులు 6 రోజులే గడువు**

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో ఇంజనీరింగ్ అడ్మిషన్ల ప్రక్రియ అంతా అయోమయంగా మారింది. ఓవైపు ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌కు సాంకేతిక విద్యా శాఖ షెడ్యూలు ప్రకటించగా.. ఇంతవరకూ ఫీజులపై నిర్ణయం తీసుకోలేదు. మరోవైపు కాలేజీల అఫిలియేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. మరో విచిత్రం ఏంటంటే.. ఏపీసీటీఈ మంజూరు చేసిన ఇంజనీరింగ్ సీట్లను ఆమోదిస్తూ రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ఇంతవరకూ జీవోలు జారీ చేయలేదు. విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకునే సమయానికి ఈ మూడు ప్రక్రియలు పూర్తికావాలి. ఏ కాలేజీలో ఏ కోర్సు ఫీజు ఎంత? అనేది విద్యార్థులకు తెలియాలి. కాలేజీల్లో ఎన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయనే జీవోలు విడుదల చేయాలి. 2025-26 విద్యా సంవత్సరానికి కాలేజీలకు అఫిలియేషన్లు మంజూరు కావాలి. జేఎన్‌టీయూ అనంతపురంలో ఆదివారం, జేఎన్‌టీయూ కాకినాడలో సోమవారం అఫిలియేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ఆలస్యం ఫలితంగా ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌లో ఆప్షన్ల ప్రక్రియ వాయిదా పడింది. షెడ్యూలు ప్రకారం ఈ నెల 10 నుంచి 18 వరకు విద్యార్థులకు ఆప్షన్ల ఎంపిక గడువు ఉంది. ఇప్పుడు దానిని ఈ నెల 13 నుంచి 18 వరకు వాయిదా వేశారు. దీంతో విద్యార్థులకు ఆప్షన్ల ఎంపికకు గడువు తగ్గింది. తొలుత ప్రకటించిన తేదీల ప్రకారం తొమ్మిది రోజులు అవకాశం ఇస్తే, ఇప్పుడు దానిని ఆరు రోజులకు కుదించారు.

## ఫీజులపై నాన్చుడు ధోరణి

ఇంజనీరింగ్ అడ్మిషన్లలో ఫీజులు కీలకం. 2024-25లో కనీస ఫీజు రూ.40 వేలు, గరిష్ఠ ఫీజు రూ.1.05 లక్షలుగా ఖరారు చేశారు. ఉన్నత విద్యా కమిషన్ సిఫారసుల మేరకు ఈ ఫీజులు నిర్ణయించారు. అయితే ఈ ఫీజులపై కాలేజీల యాజమాన్యాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. కోర్టు ఆదేశాలతోనే ఫీజులను అమలు చేయాలని గతేడాది నిర్ణయం తీసుకున్నారు. గతేడాది న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ ఏడాది కూడా పాత ఫీజులే కొనసాగించే అవకాశం ఉంది. అయితే దీనిపై ఉన్నత విద్యా శాఖ ఇంతవరకూ ఏటూ తేల్చలేదు. మరోవైపు కౌన్సెలింగ్ సమీపిస్తోంది. ఆప్షన్ల ప్రారంభ సమయానికి ఏ కాలేజీలో ఎంత ఫీజు అనేది విద్యార్థులకు వెబ్‌సైట్‌లో కనిపించాలి. వాటి ఆధారంగానే విద్యార్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకుంటారు.

## అందరికీ సీట్లు

ఈ ఏడాది రాష్ట్రానికి 2 లక్షలకు పైగా ఇంజనీరింగ్ సీట్లను ఏపీసీటీఈ మంజూరు చేసింది. ఇంజనీరింగ్ విభాగంలో 1,89,748 మంది ఈఏపీసెట్‌లో అర్హత సాధించారు. వారిలోనూ కొందరు డిగ్రీ, ఇతరత్రా కోర్సుల వైపు వెళ్తూ ఉంటారు. దీంతో కన్వీనర్ కోటాలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ సీట్లు దక్కుతాయి. కాగా లక్షకు పైగా సీట్లు కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్‌లోనే అందుబాటులో ఉన్నాయి. విద్యార్థుల్లో ఎక్కువ మంది సీఎస్ఈ సీట్లే కావాలని కోరుకుంటున్నారు. ఆ తర్వాత ఈసీఈకి ఎక్కువ డిమాండ్ ఉంది. ఇంకా రాష్ట్రంలో నాలుగు డీమ్డ్ యూనివర్సిటీలు, ప్రైవేటు యూనివర్సిటీల్లోనూ మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లు అందుబాటులో ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి
08/07/2025

# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం

**13 కళాశాలలు.. 12,804 సీట్లు ● ఆగస్టు 4న తరగతులు ప్రారంభం**

నెల్లూరు (విద్య), జూలై 7 (ఆంధ్రజ్యోతి) : ఇంజనీరింగ్ కావాలనుకునే విద్యార్థుల కల నెరవేరడానికి తొలిమెట్టు ప్రక్రియ ఆరంభమైంది. ఈఏపీసెట్ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం మొదలైంది. గతేడాది ఏ కళాశాలలో ఏ కేటగిరీకి ఎన్నో ర్యాంకు వరకు సీటు వచ్చింది అనే వివరాలు పరిశీలించుకుంటూ తామెక్కడ ఉన్నామో.. ఎక్కడ సీటు వస్తుందో అని విద్యార్థులు లెక్కలు వేసుకుంటున్నారు. మరోవైపు అధికశాతం మంది కంప్యూటర్ సైన్స్ కోర్సుపైనే ఆసక్తి చూపిస్తుండగా కోర్సు ముఖ్యమా, కళాశాల ముఖ్యమా అనే ప్రశ్న కూడా తల్లిదండ్రులు, విద్యార్థులను వెంటాడుతోంది. దీనికోసంగా కళాశాలలో వసతులు, విద్యా ప్రమాణాలు, ఫలితాలు, ఉద్యోగావకాశాల పరిస్థితులను అంచనా వేసుకుంటున్నారు.

**● అందుబాటులో 12,804 సీట్లు**

గతంలో 21 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా వీటిలో 8 కాలేజీలు మూతపడ్డాయి. ఏఐసీటీఈ జాబితా ప్రకారం జిల్లాలో 13 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా, 12,804 సీట్లు అందుబాటులో ఉన్నాయి. గతేడాది అత్యధికంగా సీఎస్ఈ, ఈసీఈ సీట్లు భర్తీకాగా మెకానికల్, సివిల్ విభాగాలకు రెండో ప్రాధాన్యం ఇచ్చారు. చివరగా ఈఈఈలో కొంతమంది మాత్రమే ప్రవేశించారు. ఇంజనీరింగ్‌లో చేరాలనుకునే విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగమే లక్ష్యంగా తమకు వచ్చిన ర్యాంకులను బట్టి కళాశాల, గ్రూపుల ఎంపిక చేసుకోవాలని, బ్రాంచ్‌ల ఎంపికే కీలకం కానుందని మేధావులు చెపుతున్నారు.

**● ఈఏపీసెట్ ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియ**

7 నుంచి 16వ తేదీ వరకు రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజులు చెల్లింపులు, 17వ తేదీ వరకు ఆన్‌లైన్‌లోనే ధ్రువపత్రాలు పరిశీలన ఉంటుంది. 13 నుంచి 18వ తేదీ వరకు కళాశాలలు, బ్రాంచ్‌ల ఎంపికకు వెబ్ ఆప్షన్ల ఎంపిక, 19న వెబ్ ఆప్షన్లు మార్చుకునే అవకాశం ఇచ్చారు. 22న కళాశాలలు, బ్రాంచ్‌ల సీట్ల కేటాయింపు జాబితా వెల్లడిస్తారు. సీట్లు దక్కించుకున్న విద్యార్థులు 23 నుంచి 26వ తేదీ వరకు సంబంధిత కళాశాలల్లో రిపోర్టు చేసుకోవాలి. ఆగస్టు 4న తరగతులు ప్రారంభం అవుతాయి.

**అప్రమత్తంగా ఉండాలి**

వెబ్ ఆప్షన్ల నమోదులో విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరించాలి. నచ్చిన కోర్సులు, కళాశాలలను ముందుగానే ప్రాధాన్యత క్రమంలో జాబితాను సిద్ధం చేసుకుని, దీని ఆధారంగా ఆప్షన్లను నమోదు చేయాలి. కళాశాలల పాస్‌వర్డ్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు ఫోన్ నెంబర్, బోధనా రుసుం ఆప్షన్, కులం తప్పుగా నమోదైతే మార్చుకునేందుకు మాత్రమే సంబంధిత ధ్రువపత్రాలతో వెంకటేశ్వరపురం ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలోని సహాయ కేంద్రాన్ని సంప్రదించాలి.

- డాక్టర్ ఎస్.రామారావు, జిల్లా సమన్వయకర్త

ఆంధ్రజ్యోతి

08/07/2025

# APPGECET-2025 ADMISSIONS

(on behalf of APSCHE)

ANDHRA UNIVERSITY, VISAKHAPATNAM-530003

## NOTIFICATION FOR COUNSELLING OF GATE/GPAT/APPGECET-2025

GATE/GPAT qualified and eligible candidates are informed to register through online from **09-07- 2025 to 12-07-2025** and web counselling for admission into M. Tech/ M. Pharmacy/ Pharm. D (PB) Courses in the Universities and Affiliated private Engineering / Pharmacy Colleges in the State of Andhra Pradesh. **Through: (1) GATE/GPAT – from 14-07-2025 to 16-07-2025 and (2) APPGECET from 17-07-2025 onwards.** For detailed notification, payment of registration fee and submission of online application visit website: **https://cets.apsche.ap.gov.in/**

**Place : Visakhapatnam**
**Date: 07-07-2025**

**Convener,**
**APPGECET-2025 Admissions**

ఈనాడు

12/07/2025

# GEETHANJALI

## INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

AUTONOMOUS, NAAC "A" Grade, Accredited by NBA, Nellore

**AP POLYCET - 2025 1st Phase Allotments లో నెల్లూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపిన తల్లిదండ్రులకి మరియు విద్యార్థులకు మా హృదయపూర్వక అభినందనలు.**

Branches Offered :
DCME, DECE,
DEEE, DME, DCE

EAPCET / POLYCET
Code: **GTNN**

10-07-2025 గురువారం నుండి తరగతులు ప్రారంభమైనవి

వివరాలకు సంప్రదించండి : www.gist.edu.in

Cell: 99125 66220, 89850 07473, 80083 11214.

సాక్షి

12/07/2025

# GEETHANAJALI

## INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

AUTONOMOUS, NAAC "A" Grade, Accredited by NBA, Nellore

**AP POLYCET - 2025 : 1st Phase Allotments లో**
నెల్లూరు జిల్లాలో **ప్రథమస్థానంలో** నిలిపిన తల్లిదండ్రులకి
మరియు విద్యార్థులకు మా హృదయపూర్వక అభినందనలు.

Branches Offered:
**DCME, DECE, DEEE,
DME, DCE**

EAPCET/
POLYCET Code:
**GTNN**

10-7-2025 గురువారం నుండి తరగతులు ప్రారంభమైనవి

వివరాలకు సంప్రదించండి: www.gist.edu.in
Cell: 99125 66220, 89850 07473, 80083 11214

ఈనాడు
13/07/2025

# ఈఏపీసెట్ వెబ్‌ఐచ్ఛికాలపై సందిగ్ధత

ఈనాడు, అమరావతి: ఇంజినీరింగ్ ప్రవేశాలకు నిర్వహించే ఈఏపీసెట్ కౌన్సెలింగ్ వెబ్ ఐచ్ఛికాలపై సందిగ్ధత నెలకొంది. సాంకేతిక విద్యాశాఖ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఆదివారం నుంచి బ్రాంచీలు, కళాశాలల ఎంపికకు వెబ్‌ఐచ్ఛికాలు ప్రారంభం కావాలి. కానీ, శనివారం అర్ధరాత్రి వరకూ కళాశాలల అనుమతులు, సీట్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు విడుదల కాలేదు. ఒకవేళ జీవోలు ఆదివారం ఉదయం ఇస్తే వెబ్‌ఐచ్ఛికాల నమోదు సాయంత్రం నుంచి ప్రారంభ మయ్యే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మొదట ప్రకటించిన కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకారం వెబ్‌ఐచ్ఛికాలు ఈ నెల 10 నుంచి ప్రారంభం కావాల్సి ఉంది. అయితే కళాశాలల అనుమతుల కోసమంటూ దీన్ని 13వ తేదీకి మార్చారు. ఇప్పుడు ఇందులోనూ జాప్యం జరుగుతోంది.

## ఈఏపీసెట్ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌లో

# మొదటి విడత అత్యంత కీలకం!

- 'ఈనాడు-జీజీయూ' ఉచిత వెబినార్‌లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసిన నిపుణులు
- అప్షన్ల నమోదులో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దని సూచన

ఈనాడు, హైదరాబాద్, కాకినాడ: ఈఏపీసెట్ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రక్రియలో మొదటి విడత (ఫస్ట్ ఫేజ్) చాలా ముఖ్యమైందని నిపుణులు విద్యార్థులకు సూచించారు. ఈఏపీసెట్-2025 ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌పై అవగాహన కోసం ఈనాడు-'చదువు', గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలు సంయుక్తంగా ఆదివారం ఆన్‌లైన్‌లో ఉచిత వెబినార్ నిర్వహించాయి. దీనిలో ఈఏపీసెట్-2025 ఛైర్మన్ ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్, కన్వీనర్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు పాల్గొని.. విద్యార్థులు, తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేశారు. కంప్యూటర్ సైన్స్, ఏఐ ప్రొఫెసర్ సీల మేఘ శ్యామ్ దేశాయి సమన్వయకర్తగా వ్యవహరించారు. మొదటి విడత కౌన్సెలింగ్‌ను నిర్లక్ష్యం చేస్తే రెండో దశలో కోరుకున్న కళాశాల, బ్రాంచిలో సీటు రాకపోవచ్చనే విషయాన్ని విద్యార్థులు మర్చిపోకూడదని అప్రమత్తం చేశారు. వెబినార్లో నిపుణులు తెలిపిన ముఖ్యాంశాలివి.. ◆ వెబ్ ఆప్షన్లు పెట్టుకునే కళాశాలల కోడ్‌లను జాగ్రత్తగా గమనించాలి. కోడ్‌లన్నీ వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. పొరపాటు చేస్తే మీ ర్యాంకుకు రావలసిన సీటు రాదు. ◆ ఏటా పరిస్థితులు మారుతుంటాయి. గతంలో 1,000 ర్యాంకు వచ్చిన వారికి ఓ కాలేజీలో లభించిన సీటు రాకపోవచ్చు. కానీ, ఈ ఏడాది 1,200 ర్యాంకు వచ్చిన వాళ్లకు కూడా ఆ కళాశాలలో సీటు రావొచ్చు. ◆ విద్యార్థులు వెబ్ ఆప్షన్లు పెట్టే సమయంలో ఓటీపీ కోసం కొందరు నెట్‌సెంటర్ల నిర్వాహకులు వాళ్ల ఫోన్ నంబర్లు ఇచ్చేస్తుంటారు. ఇలాంటప్పుడు మోసాలు జరిగే అవకాశముంది. ◆ సీటు కేటాయింపు (అలాట్‌మెంట్) తర్వాత ఆ విద్యార్థి ఆ కళాశాలలో తప్పనిసరిగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అలా చేయకపోతే రెండో విడత కౌన్సెలింగ్‌లో ఆ సీటు వేరేవారికి అలాట్ అవుతుంది. ◆ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు. ఈ సీట్లు కన్వీనర్ కోటా ద్వారా భర్తీ అవుతాయి. సొంతంగా చేరితే మాత్రం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉండదు. ◆ బీటెక్ తర్వాత ఎంటెక్/ఎంఎస్, పీహెచ్‌డీలు చేద్దామనుకున్నా.., విదేశాలకు వెళ్దామనుకునే వారు కంప్యూటర్ సైన్స్ బ్రాంచ్ తీసుకుంటే మంచిది. కంప్యూటర్ సైన్స్‌లో ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీలు పిల్ల కాల్వల్లాంటివి. వీటిలో 70 నుంచి 80 శాతం సిలబస్, కోర్సులు ఒకేలా ఉంటాయి. ◆ కెమిస్ట్రీ అంటే ఆసక్తి ఉన్నవారు కెమికల్ ఇంజినీరింగ్ తీసుకోవచ్చు. ఫిజిక్స్ ఇష్టపడే వారికి ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ బాగుంటుంది. లాజికల్, ఎనలిటికల్ థింకింగ్ ఉన్నవారికి కంప్యూటర్ సైన్స్, ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ వంటివి మేలు. ◆ కెమికల్ ఇంజినీరింగ్ భవిష్యత్తు బాగుంది. జేఎన్టీయూ కాకినాడలో బాగానే ఉద్యోగాలు వస్తున్నాయి. వరంగల్ నిట్‌లోనూ 100 శాతం ప్లేస్‌మెంట్ ఉంది.



మాట్లాడుతున్న ఈఏపీసెట్ ఛైర్మన్ ప్రొఫెసర్ సీఎస్ఆర్‌కే ప్రసాద్. చిత్రంలో కన్వీనర్ సుబ్బారావు, వెబినార్ సమన్వయకర్త ప్రొ.సీలమేఘ శ్యామ్ దేశాయి (ఇన్‌సెట్‌లో)

మరిన్ని వివరాలకు స్కాన్ చేయండి

ఆంధ్రజ్యోతి
14/07/2025

# బీటెక్‌లో సీఎస్ఈ జోరు

- ఇతర ఇంజనీరింగ్ బ్రాంచ్‌లు బేజారు
- కంప్యూటర్ సైన్స్ గ్రూపుల్లోనే 55% సీట్లు
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలపై మక్కువే కారణం
- ఈసీఈకి కూడా పెరిగిన డిమాండ్
- సివిల్, మెకానికల్, ఈఈఈ వంటి కోర్ బ్రాంచీల్లో క్రమంగా తగ్గుతున్న సీట్లు

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్య స్వరూపం మారుతోంది. ఒకప్పుడు ఇంజనీరింగ్ అంటే కోర్ గ్రూపులకు ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) తప్ప మరో బ్రాంచ్ లేద న్నట్లుగా ఇంజనీరింగ్ విద్య మారిపోయింది. 2025-26 విద్యా సంవత్సరంలోనూ ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. కాలేజీ యాజమాన్యాలు సీఎస్ఈ సీట్లను ఏటా పెంచుకుంటూ వెళ్తున్నాయి. విద్యార్థులు సీఎస్ఈ సీట్లే కావాలని కోరుకుంటున్నందున ప్రైవేటు కాలేజీలు అందుకు అనుగుణంగా ఆ బ్రాంచ్‌లలో సీట్లు పెంచుకుంటున్నాయి. ఫలితంగా కోర్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో సీట్లు తగ్గిపోతున్నాయి. ఆయా బ్రాంచ్‌ల్లో ఉన్నవే తక్కువ సీట్లు అయినా.. అవి కూడా పూర్తిగా భర్తీ కావట్లేదు. అయితే ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం ప్రతి కాలేజీలో మూడు కోర్ బ్రాంచ్‌లు తప్పనిసరిగా ఉండాలి. అందువల్ల కాలేజీలు కోర్ బ్రాంచ్‌ల్లో సీట్లను కనీస సంఖ్యకు కుదించుకుంటున్నాయి. మరోవైపు సీఎస్ఈ బ్రాంచ్‌లను పెంచుకుంటున్నాయి. 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్రానికి ఏఐసీటీఈ మంజూరు చేసిన సీట్లలో 55.24 శాతం సీట్లు ఒక్క సీఎస్ఈలోనే ఉన్నాయి. సివిల్, మెకానికల్, ఈఈఈ, ఈసీఈ, ఇతర బ్రాంచ్‌ల్లో అన్నిట్లో కలిపినా 45 శాతం సీట్లు మాత్రమే ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రైవేటు కాలేజీలు, యూనివర్సిటీలకు ఏఐసీటీఈ 1,85,734 సీట్లు మంజూరు చేసింది. అందులో 1,02,614 సీట్లు ఒక్క కంప్యూటర్ సైన్స్‌లోనే ఉన్నాయి.

### అనుబంధ బ్రాంచ్‌లే అయినా.. వేర్వేరుగా!

సీఎస్ఈలోనూ అనేక బ్రాంచ్‌లు వచ్చాయి. సీఎస్ఈ కోర్ బ్రాంచ్ ఒకటి అయితే.. సీఎస్ఈ- డేటాసైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఏఐ-మెషీన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లతో పాటు బ్లాక్‌చైన్, ఇతరత్రా కొత్త బ్రాంచ్‌లు సీఎస్ఈలో అందుబాటులోకి వస్తున్నాయి. అయితే ఇవన్నీ సీఎస్ఈ అనుబంధ బ్రాంచ్‌లే అయినా ఏఐసీటీఈ మాత్రం వాటిని వేర్వేరుగా పరిగణిస్తుంది. అందువల్ల బ్రాంచ్‌లను వేరుగా చూపిస్తూ కాలేజీలు సీట్లు పెంచుకుంటున్నాయి. ఈ సంవత్సరం కొత్తగా క్వాంటం కంప్యూటింగ్ బ్రాంచ్ కూడా వచ్చింది. ఇవి కాకుండా ప్రైవేటు, డీమ్డ్ యూనివర్సిటీల్లోనూ భారీగా సీట్లు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలోని నాలుగు డీమ్డ్ యూనివర్సిటీల్లో దాదాపు 10 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఐదు వేలకు పైగా సీఎస్ఈ సీట్లు ఉన్నాయి. 11 ప్రైవేటు యూనివర్సిటీల్లో 11,500 సీట్లు ఉండగా.. వాటిల్లోనూ సగానికి పైగా సీఎస్ఈ సీట్లు ఉంటాయి.

**రెండేళ్లలో సీట్ల సంఖ్యలో వ్యత్యాసం ఇలా..**

| బ్రాంచ్ | 2024-25 | 2025-26 | పెరుగుదల/తగ్గుదల |
|---|---|---|---|
| సీఎస్ఈ | 99,494 | 1,02,614 | +3,120 |
| ఐటీ | 6,390 | 6,360 | -30 |
| సివిల్ | 8,930 | 8,180 | -750 |
| మెకానికల్ | 10,415 | 9,815 | -600 |
| ఈఈఈ | 11,420 | 10,895 | -525 |
| ఈసీఈ | 31,310 | 32,330 | +1,020 |

### సాఫ్ట్‌వేర్ ఉద్యోగమే కావాలి

సివిల్, మెకానికల్, ఈఈఈ, ఈసీఈ కోర్సులు చదివితే నిర్మాణ రంగం, ఉత్పత్తి రంగంలో ఉద్యోగావకాశాలు ఉంటాయి. సీఎస్ఈ, ఐటీ బ్రాంచ్‌లు చదివిన వారికి క్యాంపస్ ఇంటర్వ్యూల్లోనే మంచి ప్యాకేజీలతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు వస్తున్నాయి. దీంతో 80 శాతం మంది విద్యార్థులు సీఎస్ఈకే మొగ్గు చూపుతున్నారు. సీఎస్ఈ సీటు రాకపోతే డిగ్రీలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బీసీఏ)లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. పేరున్న కాలేజీల్లో చదివిన వారికే క్యాంపస్ ఉద్యోగాలు లభిస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి
14/07/2025

# ఇంజనీరింగ్ ఆప్షన్ల ఎంపిక ప్రారంభం

## జీవోలు విడుదల చేయకముందే ప్రక్రియ

- జాబితాలో మొత్తం 251 కాలేజీలు
- అందులో కనిపించని ఎస్ఆర్ఎం, మిట్స్
- ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

అమరావతి, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఆదివారం మధ్యాహ్నం ప్రారంభమైంది. నిబంధనల ప్రకారం అడ్మిషన్ల భర్తీకి అనుమతిస్తూ జీవోలు విడుదల చేసిన తర్వాతే ప్రక్రియ ప్రారంభం కావాలి. కానీ జీవోలు ఇవ్వకముందే సాంకేతిక విద్యా శాఖ ఆప్షన్లు ఎంపిక చేసుకునే అవకాశం విద్యార్థులకు కల్పించింది. అప్పటికే జీవోలు విడుదల చేసినట్లు అధికార వర్గాలు చెబుతున్నా.. అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రం రాత్రి వరకూ జీవోలు కనిపించలేదు. కాగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఆప్షన్ల ఎంపిక ప్రారంభమైంది. మొత్తం 251 కాలేజీలు జాబితాలో కనిపిస్తున్నాయి. ఇందులో ప్రభుత్వ యూనివర్సిటీల కాలేజీలు, ప్రైవేటు కాలేజీలు, ప్రైవేటు యూనివర్సిటీలు ఉన్నాయి. అమరావతిలో ఎస్ఆర్ఎం, మదనపల్లిలోని మిట్స్ కాలేజీలు జాబితాలో కనిపించకపోవడంపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రెండు విద్యా సంస్థలకు త్వరలో డీమ్డ్ యూనివర్సిటీ హోదా లభించే అవకాశం ఉండటం వల్లే ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌లో పెట్టలేదని తెలిసింది. అయితే ఇది నిబంధనలకు విరుద్ధమనే వాదన వినిపిస్తోంది. డీమ్డ్ హోదా లభించే వరకూ అవి ప్రైవేటు విద్యా సంస్థలేనని, అప్పటి వరకూ కన్వీనర్ కోటా కింద సీట్లు ఇవ్వాలని నిబంధనలు చెబుతున్నాయని విద్యారంగ నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా అమరావతిలో భూములు పొందిన ఎస్ఆర్ఎం ప్రైవేటు యూనివర్సిటీ సీట్లు ఇవ్వకపోవడంపై స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కాగా మూడు యూనివర్సిటీల పరిధిలో సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సులు ప్రారంభించారు. జేఎన్‌టీయూ కాకినాడ కాలేజీలో ఏఐఎంఎల్‌లో 55 సీట్లు, ఎస్వీయూ ఇంజనీరింగ్ కాలేజీలో 132 సీఎస్ఈ సీట్లు, జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలో 66 సీఎస్ఈ సీట్లు, 66 ఈసీఈ సీట్లు ఈ కోటాలో ఉన్నాయి. వీటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వర్తించదు. కాగా ఆదివారం రాత్రి ఉన్నత విద్యా శాఖ ఇంజనీరింగ్ అడ్మిషన్ల భర్తీకి అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 212 ప్రైవేటు కాలేజీలు, 24 యూనివర్సిటీ కాలేజీల్లో సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. అలాగే ఇంజనీరింగ్ ఫీజులు 2024-25 విద్యా సంవత్సరంలో ఉన్న వాటినే కొనసాగిస్తూ మరో ఉత్తర్వు జారీ చేసింది.

ఈనాడు
14/07/2025

# ఈసెట్‌లో 51% సీట్ల భర్తీ

ఈనాడు, అమరావతి: ఇంజినీరింగ్ రెండో ఏడాది ప్రవేశాలకు నిర్వహించే ఈసెట్‌లో 50.81% సీట్లు భర్తీ అయ్యాయి. విశ్వవిద్యాలయాలు, ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు కలిపి 338 ఉండగా, వీటిల్లో 35,691 సీట్లు ఉన్నాయి. వీటిల్లో 18,138 సీట్లు భర్తీ అయ్యాయి. అర్హత గల అభ్యర్థులు 31,922 మంది ఉండగా.. వీరిలో 21,060 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు రిజిస్టర్ చేసుకున్నారు. బ్రాంచీలు, కళాశాలల ఎంపికకు 20,689 మంది వెబ్‌ఐచ్ఛికాలు నమోదు చేసుకోగా.. 18,138 మందికి సీట్లు కేటాయించారు. క్రీడా, ఎన్‌సీసీ విభాగాల నుంచి సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ పూర్తి కానందున క్రీడా కోటాలో 159, ఎన్‌సీసీ కోటాలో 324 మంది సీట్లను పెండింగ్‌లో పెట్టారు. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయ్యాక వీరికి సీట్లు కేటాయిస్తారు. మరోవైపు పాలిసెట్ విద్యార్థులకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో..: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ కౌన్సెలింగ్‌కు 10 ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో కన్వీనర్ కోటా భర్తీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెంచూరియన్, ఎస్ఆర్ఎం ప్రైవేటు విశ్వవిద్యాలయాలు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన సీట్ల వివరాలను ఇవ్వలేదు. ఒకవేళ ఈ వర్సిటీలు సమర్పించిన సీట్లను ఇస్తే వాటిల్లో 35 % కోటా ఉంటుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈనాడు
15/07/2025

# GOVERNMENT OF ANDHRA PRADESH
# DEPARTMENT OF TECHNICAL EDUCATION

## APPOLYCET-2025 ADMISSIONS

## FINAL PHASE NOTIFICATION

## FOR WEB BASED COUNSELLING

The Qualified and eligible candidates of **APPOLYCET-2025,** desirous of seeking admission into Diploma Courses are informed that the web based counselling process comprising of online payment of processing fee, certificate verification at HLCs and exercising of options will be conducted from **17-07-2025 to 21-07-2025.** For complete details and schedule refer the detailed notification placed on the website: **https://polycet.ap.gov.in**

Dated: 10-07-2025
Place: Mangalagiri

**Sd/- G. Ganesh Kumar, IAS**
**CONVENOR & DTE**

**DIPR No. 4260PP/CL/Advt/1/1/2021-22**

వార్త
16 Jul 2025

# యువతలో స్టార్టప్ స్ఫూర్తికి నాంది




**కోవూరు జూలై 15 ప్రభాతవార్త** : విద్యార్థులు ఉద్యోగాల కోసం వెతకడం కంటే ఉద్యోగాలు సృష్టించే వ్యవస్థగా మారాలని ఏపీసీఎస్‌కేయూ సీఈవో డాక్టర్ సి. చంద్రమౌళి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఐఈడీసీ అటల్ ఇంక్యుబేషన్ సెంటర్, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా వ్యవస్థాపకత సిద్ధత శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిష్కరణతో కూడిన ఆలోచనల ద్వారా స్వయం ఉపాధిని పొందాలన్నారు. స్టార్టప్‌లు ప్రారంభించి యువతకు, సమాజానికి విలువలు అందించాలన్నారు. డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ గీతాంజలి కళాశాల విద్యార్థులను కేవలం వారు సొంతంగా సంస్థలు సాధించేందుకు అవసరమైతే వనరులు, శిక్షణ, మద్దతు, మార్గదర్శకత్వం వంటి సదుపాయాలు కల్పిస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ , ఐఏసీసీ డీన్ డాక్టర్ చక్రపాణి పలు సూచనలు చేశారు. ఈ సదస్సు రెండవ సంవత్సరం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
25/07/2025

# సీఎస్‌ఈకి జై!

- తొలివిడత ఇంజనీరింగ్ సీట్ల భర్తీ పూర్తి
- 9,715 సీట్లకు 6,409 భర్తీ
- అత్యధికశాతం మంది కంప్యూటర్ సైన్స్‌పైనే మొగ్గు
- వచ్చే నెల 4న తరగతుల ప్రారంభం
- త్వరలో మలివిడత కౌన్సెలింగ్

**జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో తొలివిడత సీట్ల కేటాయింపు జాబితాను ఏపీ ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కళాశాలల్లో చేరేందుకు సన్నద్ధమవుతున్నారు. మరికొంత మంది విద్యార్థులకు తాము కోరుకున్న కళాశాలల్లో సీట్లు రాకపోవడంతో మలివిడత కౌన్సెలింగ్‌కు సమాయత్తమవుతున్నారు. మరోవైపు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) వైపు అత్యధిక శాతం మంది మొగ్గు చూపారు. కోర్సు పూర్తి చేసి పెద్ద కంపెనీల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొంది రూ.లక్షల్లో జీతాలు అందుకోవచ్చన్న ఆశతో విద్యార్థులు సీఎస్ఈనే ఎంచుకున్నారు.**

నెల్లూరు(విద్య), జూలై 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు 2025-26 విద్యాసంవత్సరానికి 11,580 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజనీరింగ్‌లో 5,993 మంది, వ్యవసాయ, ఫార్మసీ విభాగంలో 2,263 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలోని 18 ఇంజనీరింగ్ కళాశాలల్లో మేనేజ్‌మెంట్ సీట్లు, కన్వీనర్ కోటా సీట్లు కలిపి 9,715 సీట్ల భర్తీకి ఉన్నత విద్యామండలి అనుమతులిచ్చింది. గతేడాది 8,728 సీట్లకు గాను 6,768 సీట్లు (81.03 శాతం) భర్తీ అయ్యాయి. ఈ విద్యా సంవత్సరంలో 9,715 సీట్ల భర్తీకి అనుమతులివ్వగా తొలి విడతలో 6,409 సీట్లు భర్తీ అయ్యాయి. కొంతకాలంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో క్యాంపస్ ఎంపికలను నిర్వహిస్తుండటం, పలు ఎంఎన్‌సీ కంపెనీలు విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తుండటంతో ఇతర జిల్లాలకు చెందిన విద్యార్థులు కూడా జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో చేరుతున్నారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 26వ తేదీ లోపు ఆయా కళాశాలల్లో రిపోర్టు చేసుకుని అడ్మిషన్లను నిర్ధారించుకోవాలి. అనంతరం ఆగస్టు 4వ తేదీన తరగతులు ప్రారంభమవుతాయి.

**ముఖ్య కోర్సుల్లో భర్తీ అయిన సీట్లు**

| కోర్సులు | సీట్లు | భర్తీ |
|---|---|---|
| సీఎస్ఈ | 3872 | 2872 |
| ఏఐఎంఎల్ | 1298 | 985 |
| సీఎస్‌డీ | 216 | 22 |
| సీఎస్/ఏఐ | 768 | 697 |
| ఈసీఈ | 1632 | 1132 |
| ఈఈఈ | 372 | 177 |
| ఏఐ/డీఎస్ | 715 | 581 |
| మెకానిక్ | 276 | 113 |
| సివిల్ | 228 | 98 |
| ఐఎస్ఎమ్/డీఎస్/సీఎస్‌బీ/ఎబీటీ | 192 | 12 |
| ఈసీటీ | 48 | 0 |

## ● జిల్లాలో భర్తీ అయిన సీట్లు

ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 18 ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్ల భర్తీ వివరాలను అధికారులు ప్రకటించారు. నెల్లూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో 912 సీట్లకు 900 సీట్లు భర్తీ అయ్యాయి. గూడూరులోని నారాయణ కళాశాలలో 792 సీట్లకు 778, ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో 216 సీట్లకు 206 సీట్ల భర్తీతో వరుస మూడు స్థానాల్లో నిలిచాయి. నారాయణలోని ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 1104 సీట్లకు 1036 సీట్లు, గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో 768 సీట్లకు 677, ఏఎస్ఈలో 456 సీట్లకు 327, ఆర్ఎస్ఆర్ ఎస్ కళాశాలలో 624 సీట్లకు 440 సీట్లు భర్తీ అయ్యాయి. అలాగే పీబీఆర్ కళాశాలలో 1248 సీట్లకు 841, ఎస్వీసీఎస్ కళాశాలలో 3840 సీట్లకు 1020, డీసీఈటీ కళాశాలలో 216 సీట్లకు 66, జేబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో 432 సీట్లకు 116, సీఎస్ఎస్ కళాశాలలో 96 సీట్లకు 6, సింహపురి కళాశాలలో 192 సీట్లు 9 సీట్లు భర్తీ అయ్యాయి. అయితే, వీటిలో కూడా సీట్లు అధికంగా భర్తీ అయిన కళాశాలలు ఆనందాన్ని వ్యక్తం చేస్తుండగా సీట్ల భర్తీ కాని కళాశాలల యాజమాన్యాలు మాత్రం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో త్వరలో జరిగే రెండోవిడత వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇస్తే సీట్ల భర్తీ పెరిగే అవకాశం ఉంటుందా లేదా అని వేచి చూడాల్సిందే.

## ● సీఎస్ఈకి తగ్గని క్రేజ్

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ)కు క్రేజ్ తగ్గడం లేదు. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ప్రక్రియల్లో సమాచార వ్యవస్థ డిజైన్, అమలు, నిర్వహణకు సంబంధించిన కోర్సు కావడంతో దీనికి ఎక్కువగా క్రేజ్ పెరుగుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమల్లో ఆధునాతన వ్యవస్థలు, ఆటోమేషన్ వంటివి సీఎస్ఈ రంగానికి డిమాండ్ పెంచింది. ఏఐ, బ్లాక్‌చెయిన్ వంటి అధునాతన టెక్నాలజీలు ప్రపంచ రూపురేఖలను మారుస్తుండటం, ప్రతి రంగంలో కంప్యూటర్ల వినియోగం ఉండటంతో సీఎస్ఈకి ఎంతో ప్రాధాన్యత లభిస్తోంది. దీంతో పెద్ద కంపెనీల్లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొంది రూ.లక్షల్లో జీతాలు అందుకోవచ్చన్న ఆశతో విద్యార్థులు దీనికే మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది జిల్లాలో సీఎస్ఈలో 3872 సీట్లకు గాను తొలి విడతలో 2872 సీట్లు భర్తీ అయ్యి ప్రథమస్థానంలో నిలవగా, ఈసీఈ, ఏఐఎంఎల్‌లు తర్వాత స్థానాల్లో ఉన్నాయి.

**సాక్షి**

25/07/2025

## నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటేనే ఉద్యోగాలు



ఇంజినీరింగ్ విద్యలో నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటేనే విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. సీఎస్ఈ, ఏఐ, ఏఐఎమ్మెల్ కోర్సులతో పాటు మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ రంగాల్లో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. రానున్న రోజుల్లో సాఫ్ట్‌వేర్ రంగం పుంజుకుంటుంది. విదేశీ భాషలను నేర్చుకుంటే ఇతర దేశాల్లో ఉద్యోగాలు లభిస్తాయి. **– కుమార్, డీన్, అడ్మినిస్ట్రేషన్, గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల**

**ఆంధ్రజ్యోతి**

25/07/2025

# DEPARTMENT OF TECHNICAL EDUCATION
## (On behalf of APSCHE)

## APEAPCET-2025 ADMISSIONS (M.P.C STREAM)

# FINAL PHASE NOTIFICATION

## CERTIFICATE VERIFICATION & OPTION EXERCISING FOR WEB BASED COUNSELLING

The qualified and eligible candidates of APEAPCET-2025 desirous of seeking admission into B.E/B.Tech Courses are informed that the web counselling process comprising payment of processing fee cum registration, online certificate verification and option entry will be conducted from **27-07-2025 to 01-08-2025**. For detailed notification (containing the list of Help Line Centers, Certificates to be uploaded for online verification and schedule of counselling) visit website **https://cets.apsche.ap.gov.in**

**Date: 24-07-2025**
**Place: Mangalagiri**

**Sd/- G.Ganesh Kumar, IAS**
**Convener & DTE**

ఆంధ్రజ్యోతి
28/07/2025

రాష్ట్రంలో విద్యారంగం తీరు మారుతోంది. ఓ వైపు ఏటా వేల సంఖ్యలో సీట్లు మిగిలిపోతున్నా కొత్త కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. ఉన్న కాలేజీలు సీట్లు పెంచుకుంటున్నాయి. ఫలితంగా సీట్లున్నా.. విద్యార్థులు లేక కాలేజీలు వెలవెలబోతున్నాయి. ఇప్పటికే డిగ్రీ కాలేజీల పరిస్థితి దయనీయంగా మారింది. ఇప్పుడు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కాలేజీలు కూడా అదే దారి పడుతున్నాయి.

# సీట్లు ఫుల్.. అడ్మిషన్లు డల్!

**పాలిటెక్నిక్, ఇంజనీరింగ్‌లో భారీగా మిగిలిపోతున్న సీట్లు**

**డిప్లొమాలో మిగిలింది 34 వేలు.. ఇంజనీరింగ్‌లో భర్తీకానివి 34 వేలు.. డిగ్రీలో భర్తీ 35 శాతంలోపే**

**అయినా సీట్లు పెంచుకుంటున్న కాలేజీలు**

**అదనంగా అందుబాటులో మేనేజ్‌మెంట్ కోటా**

అమరావతి, జూలై 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కాలేజీలు ఒకప్పుడు కళకళలాడుతుండేవి. కానీ, రానురాను మారుతున్న విద్యావ్యవస్థ, విద్యార్థులు, తల్లిదండ్రుల అభిరుచుల కారణంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివేవారి సంఖ్య తగ్గుముఖం పడుతోంది. దీంతో ఆయా కాలేజీల్లో సీట్లు మిగిలిపోతున్నాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇంజనీరింగ్ తొలివిడత కౌన్సెలింగ్‌లో దాదాపు 34 వేల సీట్లు మిగలగా, తాజాగా పూర్తయిన పాలిటెక్నిక్ కౌన్సెలింగ్‌లోనూ 34 వేల సీట్లు భర్తీకాకుండా పోయాయి. ఇంజనీరింగ్‌లో మరో విడత కౌన్సెలింగ్

మిగతా 3వ పేజీలో...

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించాల్సి ఉంది. కానీ, పాలిటెక్నిక్ తుదివిడత కౌన్సెలింగ్ పూర్తయినా మరో 34 వేల సీట్లు మిగిలిపోవడం గమనార్హం.

### ఇంజనీరింగ్‌లో 33,721 మిగులు

ఇంజనీరింగ్ అడ్మిషన్ల తొలి విడత కౌన్సెలింగ్ ఇటీవల పూర్తయింది. కన్వీనర్ కోటాలో 1,52,246 సీట్లు ఉంటే వాటిలో 1,18,525 భర్తీ అయ్యాయి. 33,721 సీట్లు మిగిలిపోయాయి. యూనివర్సిటీ కాలేజీల్లో 848, ప్రైవేటు యూనివర్సిటీల్లో 1,111 సీట్లు మిగిలాయి. ప్రైవేటు కాలేజీల్లో ఏకంగా 31,762 సీట్లు భర్తీ కాలేదు. ఈ సంవత్సరం రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీలకు ఏఐసీటీఈ 2 లక్షలకు పైగా సీట్లు మంజూరు చేసింది. వీటిలో మేనేజ్‌మెంట్ కోటాలో దాదాపు 50 వేల సీట్లు ఉన్నాయి. కన్వీనర్ కోటాలో అన్ని విడతల్లోనూ సీట్ల భర్తీ ప్రక్రియ పూర్తయిన తర్వాత మేనేజ్‌మెంట్ కోటా సీట్ల భర్తీ ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే అందులోనూ కంప్యూటర్ సైన్స్ సీట్లు మినహా ఇతర కోర్ గ్రూపుల్లో సీట్లు అలాగే ఉండిపోతున్నాయి. అయితే ఎక్కువ కాలేజీల్లో అసలు మేనేజ్‌మెంట్ కోటా అవసరమే ఉండటం లేదు. మారుమూల ప్రాంతాల్లో, పెద్దగా పేరు లేని కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్ల భర్తీ కావడమే గగనమైంది. దీంతో కన్వీనర్ కోటా అయినా పూర్తిగా భర్తీ చేసుకోవాలని ఆయా కాలేజీలు నానా పాట్లు పడుతున్నాయి.

గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలు పెరుగుతున్నాయి. అనేక మంది విద్యార్థులు తొలుత ప్రైవేటు యూనివర్సిటీల్లో ప్రయత్నించి అక్కడ సీటు రాకపోతే ప్రైవేటు కాలేజీల్లో చేరుతున్నారు. టాప్ ర్యాంకర్లు ఎవరూ ప్రైవేటు కాలేజీల్లో చేరట్లేదు. రాష్ట్రంలో కొత్తగా కొన్ని కాలేజీలు డీమ్డ్ యూనివర్సిటీలుగా మారడంతో ప్రైవేటు కాలేజీల్లో అడ్మిషన్లపై ప్రభావితం చేస్తోందని తెలుస్తోంది.

### ఇంజనీరింగ్ కోసమే డిప్లొమా

ఒకప్పుడు డిప్లొమా కోర్సులకు విపరీతమైన డిమాండ్ ఉండేది. కానీ, ఇప్పుడు డిప్లొమా అంటే ఇంజనీరింగ్‌లో చేరేందుకు ఒక మార్గంగానే విద్యార్థులు భావిస్తున్నారు. 90శాతం పాలిటెక్నిక్ విద్యార్థులు కోర్సు పూర్తవగానే ఈసెట్ ద్వారా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో చేరుతున్నారు. డిప్లొమాతో ఉపాధి అవకాశాలు మెరుగ్గానే ఉన్నా వాటి వైపు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. సాఫ్ట్‌వేర్ రంగంపై ఉత్సాహంతో దాదాపు అందరూ ఇంజనీరింగ్ బాట పడుతున్నారు. దీంతో పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. దాదాపు సగం సీట్లు మిగిలిపోతున్నాయి. 2025-26లో రాష్ట్రవ్యాప్తంగా 79,367 సీట్లు అందుబాటులో ఉంటే వీటిలో 45,283(57శాతం) మాత్రమే భర్తీ అయ్యాయి. 34,084 సీట్లు మిగిలిపోయాయి. వీటిలోనూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు కొంత మెరుగ్గానే ఉన్నా ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో 46శాతం సీట్లు మిగిలిపోయాయి.

### డిగ్రీ.. మరీ దారుణం

ఇంజనీరింగ్ విద్య పెరిగిన తర్వాత సాధారణ డిగ్రీ కోర్సుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇంజనీరింగ్‌లో సీటు రానివారు, ఊర్లోనే ఉంటూ చదువుకోవాలనుకునేవారు, డిగ్రీలో బీకాం, బీబీఏ, డేటా సైన్స్‌లాంటి కోర్సులపై ఆసక్తి చూపుతున్నారు. రాష్ట్రంలో 1,200 డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. వాటిలో 4.5 లక్షల సీట్లు ఉండగా, గత మూడేళ్ల నుంచి లక్షన్నర సీట్లు దాటి భర్తీ కావడం లేదు. అంటే సగటున 30శాతం సీట్లు మాత్రమే నిండుతున్నాయి. కొన్ని కాలేజీల్లో 5-10 శాతం సీట్లు కూడా భర్తీ కావట్లేదు. ఇక, డిగ్రీ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటాను చాలా కాలేజీలు ఎప్పుడో తీసేశాయి. పట్టణ ప్రాంతాల్లో ఉండే ప్రముఖ కాలేజీల్లో కొన్ని కోర్సుల్లో మాత్రమే మేనేజ్‌మెంట్ కోటా సీట్లు నిండుతున్నాయి. 270 కాలేజీల్లో గత మూడేళ్లలో 25శాతం సీట్లు కూడా భర్తీ కాలేదు. దీంతో అసలు మేనేజ్‌మెంట్ కోటానే రద్దుచేయాలని డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. మేనేజ్‌మెంట్ కోటా రద్దుచేస్తే కొన్ని కోర్సుల సీట్లయినా వంద శాతం భర్తీ అవుతాయని యాజమాన్యాలు భావిస్తున్నాయి.

### విద్యార్థుల్లోనూ మూస ధోరణి

విద్యార్థులు, తల్లిదండ్రుల్లోనూ మూస ధోరణి పెరుగుతోంది. ఎక్కువ మంది ఏం చదివితే అదే చదవాలి అనే ఆలోచనా విధానమే ఎక్కువగా కనిపిస్తోంది. ఒకప్పుడు విద్యార్థి సామర్థ్యానికి అనుగుణంగా ఏం చదవాలనేది నిర్ణయించేవారు. కానీ ఇప్పుడు పదో తరగతి, ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులను కూడా ఇంజనీరింగ్ చదివించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. దీనికి తగ్గట్టుగా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇంజనీరింగ్ కాలేజీలు అందుబాటులోకి రావడంతో ఏదో ఒక కోర్సు అయినా ఇంజనీరింగ్‌లోనే చేర్పిస్తున్నారు. ఐటీఐ, ఇతర వృత్తి విద్య కోర్సుల్లో అడ్మిషన్ల పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

### డిప్లొమా అడ్మిషన్ల కౌన్సెలింగ్ పూర్తి

రాష్ట్రంలో 88 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 17,943 సీట్లు అందుబాటులో ఉంటే 11,954(67శాతం) భర్తీ అయ్యాయి. 5,987 మిగిలిపోయాయి. 185 ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో 61,424 సీట్లు ఉండగా వాటిలో 33,329(54శాతం) మాత్రమే భర్తీ అయ్యాయి. తుది విడత కౌన్సెలింగ్‌లో 4,626 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. పాలిసెట్‌లో మొత్తం 1,33,358 మంది అర్హత సాధించారు. వారిలో 49,707 మంది కౌన్సెలింగ్‌లో రిజిస్టర్ చేసుకున్నారు. కాగా, ఈ నెల 14 నుంచే డిప్లొమా తరగతులు ప్రారంభమయ్యాయి. తుదివిడతలో సీట్లు పొందినవారు సోమవారం నుంచి ఈ నెల 30లోగా కాలేజీల్లో రిపోర్టు చేయాలని సాంకేతిక విద్యాశాఖ తెలిపింది.

వార్త

29 Jul 2025

# ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంబెడెడ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు జూలై28 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో భారత సాంకేతిక విద్యా సమితి భాగస్వామ్యంతో ఎంబెడెడ్ సిస్టమ్స్ ఇండస్ట్రియల్ ఐవోటీ అనే అంశంపై రెండవ సంవత్సరం ఈసీ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ యు. పెంచలరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంబెడెడ్ సిస్టమ్స్, వీటితో పాటు ఇండస్ట్రియల్ ఐవోటీ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త జి. కిరణ్‌కుమార్ ఇండస్ట్రియల్ ఐవోటీ రంగాల్లో పరిశ్రమలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ఇటువంటి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రొబోమాస్ టెక్నాలజీస్ సంస్థ డొమైన్ నిపుణులు, శ్రీ సిరిల్, శ్రీ చరణ్‌లు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఈ విద్యార్థులు, అధ్యాపకులు ఉన్నారు.

సాక్షి

29/07/2025

# ఐఓటీపై వర్క్‌షాప్



కోవూరు: గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ ఐఓటీ' అనే అంశంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ జి.సుబ్బారావు మాట్లాడుతూ ఈసీఈ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి

2025-07-29



# శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-కోవూరు:** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో భారత సాంకేతిక విద్యా సమితి భాగస్వామ్యంతో ఎంబెడెడ్ సిస్టమ్స్ ఇండస్ట్రియల్ ఐఓటీ అనే అంశంపై రెండవ సంవత్సరం ఈసీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ యు. పెంచలరెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు ఎంబెడెడ్ సిస్టమ్స్, వీటితో పాటు ఇండస్ట్రియల్ ఐవోటీ రంగాల్లో అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమ సమన్వయకర్త జి. కిరణ్ కుమార్ ఇండస్ట్రియల్ ఐవోటీ రంగాల్లో పరిశ్రమలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ఇటువంటి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ పలు సూచనలు చేశారు.

## ఈనాడు

03/08/2025

# ముగిసిన పారిశ్రామిక కార్యశాల

**కోవూరు, న్యూస్‌టుడే:** గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం భారత సాంకేతిక విద్యా సమితి, భాగస్వామ్యంతో ఎంబెడెడ్ సిస్టమ్ అనే అంశంపై వారం రోజులుగా జరుగుతున్న పారిశ్రామిక ఐవోటీ కార్యశాల శనివారం ముగిసిందని కళాశాల డైరెక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రోబోమాంక్ టెక్నాలజీస్ సంస్థకు చెందిన డొమైన్ నిపుణులు వికాస్, సిరిల్, చరణ్ పాల్గొని ఐవోటీ ప్రాముఖ్యత, ఉపయోగాలు వివరించారన్నారు.



శిక్షణకు హాజరైన విద్యార్థులతో అధ్యాపకులు

## వార్త

03 Aug 2025

# నూతన సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన అవసరం

**కోవూరు, ఆగస్టు2 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోనిగీతాంజలి ఇంజినీరింగ్ కళా శాలలో కళాశాల మెకానికల్ విభాగం , అలయం టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ ఉమ్మడి ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదిన ప్రారంభమైన అడ్వాన్స్ కాటియా వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ అడ్వాన్స్ కాటియా టెక్నాలజీ ఆటో మొబైల్ పరిశ్రమలో సర్ఫేస్ డిజైనింగ్‌లో ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. పద్మశ్రావ్య, జి. నీలిమ, కళాశాల ఐఐసీ విభాగాధిపతి డాక్టర్ చక్రపాణి పలు విషయాలపై అవగాహన కల్పించారు.



## సాక్షి

03/08/2025

# ముగిసిన ఐఓటీ వర్క్‌షాప్

**కోవూరు:** గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో 'ఎంబెడెడ్ సిస్టమ్స్, ఇండస్ట్రియల్ ఐఓటీ' అంశంపై వారం రోజుల వర్క్‌షాప్ శనివారం ముగిసింది. కళాశాల డైరెక్టర్ జి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ కె.శ్రవణ్‌కుమార్ పాల్గొని, మాట్లాడారు. ఇండస్ట్రియల్ ఐఓటీ రంగంపై అవగాహన కోసం వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు.



వార్త

03 Aug 2025

# GEETHANJALI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

**(Autonomous)**

Accredited by NAAC- With 'A' Grade, Accredited by NBA

3rd Mile, Bombay Highway, Gangavaram(V), Kovur (Md), S.P.S.R. Nellore (Dt) Pin : 524137

Cell : 99125 66220, 99124 45846 Web : www.gist.edu.in /e-mail: geethanjali@gist.edu.in

## SPOT ADMISSIONS AP POLYCET - 2025

Left over seats in first year Polytechnic are to be filled up by the college as per rules and guidelines issued by Convener, **AP Polycet-2025.** Interested and eligible candidates may apply in person at the college before **04.08.2025.**

Admissions shall be made for the number of left over vacancies by duly following the guidelines as notified by Convener, **AP Polycet -2025.**

**PRINCIPAL**

ఈనాడు
08/08/2025

# సాంకేతిక కళాశాలల్లో క్రీడల అభివృద్ధి



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న జేఎన్‌టీయూ వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి నారాయణరెడ్డి

**జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే:** ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని జేఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. జేఎన్‌టీయూ అనుబంధ కళాశాలల వ్యాయామ అధ్యాపకుల సమావేశం గురువారం జరిగింది. స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి ఆచార్య నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య హాజరయ్యారు. వీసీ మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ప్రతి కళాశాలలో క్రీడలు నిర్వహించడానికి అవసరమైన సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులను క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి ఫిజికల్ డైరెక్టర్లు కృషి చేయాలన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. వ్యాయామ విద్యలో యోగాకు చాలా ప్రాముఖ్యం ఉందన్నారు. వ్యాయామ అధ్యాపకులు యోగా నేర్చుకోవాలన్నారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ.. 2024-25 సంవత్సరంలో 200 మంది క్రీడాకారులు సౌత్‌జోన్, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అందులో బంగారు పతకం ఒకటి, ఒక రజత పతకం, 3 బ్రాంజ్ మెడల్స్ సాధించారన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు.

ఆంధ్రజ్యోతి

12/08/2025

# పాలిటెక్నిక్ అడ్మిషన్లపై రూల్స్ విడుదల

అమరావతి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశాలపై సాంకేతిక విద్యాశాఖ కొత్త రూల్స్ విడుదల చేసింది. 'ఏపీ పాలిటెక్నిక్ అడ్మిషన్ల నియంత్రణ, రాష్ట్ర స్థాయి సాంకేతిక విద్యాసంస్థల నిబంధనలు-2025' పేరుతో ఈ రూల్స్ రూపొందించింది. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకూ 1988లో ఇచ్చిన 146 జీవో ఆధారంగానే ప్రతి సంవత్సరం పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు చేపడుతున్నారు. గత కొన్నేళ్లుగా వచ్చిన మార్పులకు అనుగుణంగా ప్రతి ఏడాదీ సవరణలు ఇస్తున్నారు. ఇకపై ప్రతిసారీ సవరణల అవసరం లేకుండా కొత్త రూల్స్ జారీచేశారు. పాలిసెట్ నిర్వహణ, పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లకు ప్రస్తుతం ఉన్న నిబంధనలే యథావిధిగా అమలవుతాయి. పాలిసెట్, అడ్మిషన్లకు ఆన్‌లైన్ విధానం కొనసాగుతుంది.

13 Aug 2025

# నులిపురుగులు మానవుని జీర్ణ వ్యవస్థను బలహీన పరుస్తాయి



**కోవూరు , ఆగస్టు 12ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ నులిపురుగులు మానవుని జీర్ణ వ్యవస్థను బలహీనపరచి రక్తహీనత కలిగిస్తాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నులిపురుగుల నివారణకు గానూ ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పక వేసుకోవాలన్నారు. అనంతరం మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిప్లమా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, అధ్యాపకులు, విభాగాధిపతులు, డిప్లమా విద్యార్థులు ఉన్నారు.

2025-08-13

**ప్రజాశక్తి-కోవూరు :** మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రలను ప్రతి మూడు నెలలకొకసారి తప్పక వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గీతాంజలి డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ ఎం.మహేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.మురళీకృష్ణ, అధ్యాపకులు, విభాగాధిపతులు విద్యార్థులున్నారు.

**వార్త**

14 Aug 2025

# రానున్న తరానికి ఇటువంటి వేడుకలు కీల కపాత్ర



**కోవూరు,ఆగస్టు 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాల విద్యార్థులు అంతరిక్ష శాస్త్రం సాంకేతికతపై అవగాహన ఆసక్తిని పెంపొందించడానికి నిర్వహించిన 2025 జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో బుధవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ప్రదర్శనలు మోరల్ రాకెట్ ప్రదర్శనలు, అంతరిక్ష క్విజ్‌లు, శాస్త్రవేత్తలతో ఇంటరాక్టివ్ సెషన్‌లు ఉన్నాయి. ఈ సందర్భ ంగా కగోళ శాస్త్రానికి సంబంధించిన వినూత్న ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. గగనయాన్, చంద్ర యాన్ వంటి రాబోయే మిషన్‌లతో సహా అందరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన విజయాల గురించి తెలుసుకోవడానికి ఈ కార్యక్రమంలో ఒక వేదికగా విద్యార్థులకు లభించింది. సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ గణితం వంటి కెరియర్‌ల వైపు రానున్న తరాన్ని ప్రేరేపించడంలో ఇటువంటి వేడుకలు కీలకపాత్ర పోషిస్తా యని ఈ సందర్భంగా నిర్వాహకులు సూచించారు. షార్ ప్రాజెక్టులో గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యా ర్థులు పలు ఉపగ్రహ, సాంకేతికత గ్రహ అన్వేషణ, తదితర ప్రాజెక్టులను పరిశీలన చేపట్టారు.

**ప్రజాశక్తి**

2025-08-14

# అంతరిక్ష దినోత్సవ వేడుకలు



**ప్రజాశక్తి-కోవూరు :** కోవూరు మండలం గంగ వరం గ్రామంలోని గీతాంజలి కళాశాల విద్యార్థులు అంతరిక్ష శాస్త్రం సాంకేతికతపై అవగాహన ఆసక్తిని పెంపొందించడానికి నిర్వహించిన 2025 జాతీ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో బుధవారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ప్రదర్శనలు మోరల్ రాకెట్ ప్రదర్శనలు, అంతరిక్ష క్విజ్లు, శాస్త్రవేత్తలతో ఇంటరాక్టివ్ సెషన్లు ఉన్నాయి. ఈ సందర్భంగా ఖగోళశాస్త్రానికి సంబంధించిన వినూత్న ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ గణితం వంటి కెరియర్ల వైపు రానున్న తరాన్ని ప్రేరేపించడంలో ఇటువంటి వేడుకలు కీలకపాత్ర పోషిస్తాయని నిర్వాహకులు సూచించారు. షార్ ప్రాజెక్టులో గీతాంజలి విద్యార్థులు పలు ఉపగ్రహ, సాంకేతికత గ్రహ అన్వేషణ, తదితర ప్రాజెక్టులను పరిశీలన చేపట్టారు.

వార్త

15 Aug 2025

# ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలి





**కోవూరు, ఆగస్టు 14 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగ వరం గ్రామంలోని గీతాంజలి ఇంజ నీరింగ్ కళాశాల అను బంధ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మనస్థత్వ శాస్త్ర నిపుణులు కరిముద్దుల నరసింహారెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఇతర విద్యార్థులతో పరస్పర అవగాహన చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల కార్యదర్శి ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యను ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో ఆకళింపు చేసుకుని అధ్యాపకులు చెప్పిన అంశాలను అమలు చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ దేశ పారిశ్రామిక రంగంలో పాలిటెక్నిక్ మరియు ఇంజనీరింగ్ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్, అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్ , పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ఎం. మహేంద్రబాబులు పలు సూచనలు చేశారు.విద్యార్థులు చేపట్టిన పలునృత్య రూపకాలు సభనుఅలరిం పజేశాయి.మనస్థత్వ శాస్త్ర నిపుణులు నరసిం హారెడ్డిని ఘనంగా సత్కరించారు. విభాగాధిపతులు, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
15/08/2025

# 'నాలుగేళ్ల' స్థానికతతోనే ముందుకు!

- **ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు పూర్తి**
- **తుది విడతలో 14,409 మందికి.. మొత్తంగా 1.20 లక్షల సీట్లు భర్తీ**

అమరావతి, ఆగస్టు 14 (ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపుపై ఉన్నత విద్యాశాఖ స్థానికత విషయంలో ఈ ఏడాది విడుదల చేసిన జీవో ఆధారంగానే నిర్ణయం తీసుకుంది. హైకోర్టు ఆదేశాలతో తుది విడత సీట్లు కేటాయింపు ప్రక్రియను సాంకేతిక విద్యాశాఖ గురువారం పూర్తి చేసింది. తుది విడతలో కొత్తగా 2,645 మంది దరఖాస్తు చేసుకున్నారు. అలాగే మొదటి విడతలోనే దరఖాస్తు చేసుకున్నా సీటు లభించని వారికి కలిపి మొత్తంగా 14,409 మందికి సీట్లు కేటాయించారు. అర్హత పరీక్షలకు ముందు నాలుగేళ్లలో ఒక్క ఏడాదైనా బయటి రాష్ట్రాల్లో చదివితే.. ఆ విద్యార్థులను స్థానికేతరులుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఈ ఏడాది జీవో ఇచ్చింది. అంటే ఇంజనీరింగ్, మెడిసిన్‌లో చేరాలంటే అంతకుముందు ఇంటర్మీడియట్, పది, తొమ్మిది తరగతులు కచ్చితంగా రాష్ట్రంలోనే చదివి ఉండాలి. అందులో ఒక్క ఏడాదైనా బయట చదివితే, రాష్ట్రంలో పదేళ్లు నివసించినట్లు సర్టిఫికెట్ పొందాలి. అది ఉన్న వారికి స్థానికేతరుల కోటాలో సీట్లు కేటాయిస్తారు. అందుకు అనుగుణంగానే ఉన్నత విద్యాశాఖ వైద్య విద్య, ఇంజనీరింగ్ సీట్ల కౌన్సెలింగ్ ప్రారంభించింది. అయితే ఈ నిబంధన కారణంగా తాము స్థానిక కోటా కోల్పోతున్నామని పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం విద్యార్థుల పిటిషన్లను తోసిపుచ్చింది. కోర్టు విచారణ కారణంగా ఇంజనీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు ఇప్పటివరకూ ఆగింది.

## కన్వీనర్ కోటాలో మిగిలిన 34,298 సీట్లు

తొలి విడతలో 1.18 లక్షల మందికి సీట్లు కేటాయించగా, సుమారు 13 వేల మంది కాలేజీల్లో చేరలేదు. మొత్తంగా రెండు విడతల్లో కలిపి 1,19,666 సీట్లు భర్తీ అయ్యాయి. 28,735 మంది కాలేజీలు, కోర్సులు మార్చుకున్నారు. కన్వీనర్ కోటా కింద 1,53,964 సీట్లు అందుబాటులో ఉండగా.. 34,298 మిగిలిపోయాయి. యూనివర్సిటీ కాలేజీల్లో 1,361, ప్రైవేటు కాలేజీల్లో 31,811, ప్రైవేటు యూనివర్సిటీల్లో 1,126 సీట్లు మిగిలాయి. ఈనెల 20లోగా విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టు చేయాలని సాంకేతిక విద్యాశాఖ స్పష్టం చేసింది. 18వ తేదీ నుంచి తరగతులకు హాజరు కావొచ్చని తెలిపింది.

వార్త

16 Aug 2025

# గీతాంజలిలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**కోవూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం ద్వారా లభించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. కుల మత ప్రాంతీయ భాష విభేదాలకు అతీతంగా యువత దేశాన్ని అగ్రపథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. పెహల్గామ్ టెరరిస్ట్ అటాక్ అనంతరం భారతదేశం యొక్క శక్తి మరోసారి ప్రపంచ దేశాలకు చూపించిందన్నారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎస్ కుమార్, కళాశాల అసిస్టెంట్ పీడీ అనిల్‌కుమార్, ఎస్ఎస్ఎన్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

ఈనాడు

18/08/2025

**సెప్టెంబరు 15 నాటికి**

# బీటెక్ తొలి ఏడాది తరగతులు

## అకడమిక్ క్యాలెండర్‌ను సవరించిన ఏఐసీటీఈ

**ఈనాడు, హైదరాబాద్:** దేశవ్యాప్తంగా ప్రస్తుత విద్యాసంవత్సరం(2025-26)లో బీటెక్ ప్రథమ సంవత్సర తరగతులు ప్రారంభించుకునే తుది గడువును అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) నెల రోజులు పొడిగించింది. ఆగస్టు 14 వరకు ఉన్న ఆ గడువును సెప్టెంబరు 15వరకు పెంచింది.

★ రాష్ట్రంలో ఎప్‌సెట్ చివరి విడత కౌన్సెలింగ్ ముగిసిన క్రమంలో అనేక కళాశాలలు సోమవారం నుంచి, మరికొన్ని కళాశాలలు ఈ నెల 25వ తేదీ నుంచి ఓరియంటేషన్ కార్యక్రమాలను ప్రారంభించనున్నాయి.

**బయోటెక్నాలజీ విద్యార్థులకు తర్వాత..:** బీటెక్ బయోటెక్నాలజీ కోర్సులో ఇంటర్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు చెరి సగం సీట్లు కేటాయిస్తారన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌లో బాగంగా ఎంపీసీ విద్యార్థులకు సీట్లు కేటాయించారు. బీఫార్మసీ కళాశాలలకు ఇప్పటివరకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ) అనుమతులు ఇవ్వలేదు. అవి వస్తే అటు బయోటెక్నాలజీ.. ఇటు బీఫార్మసీ సీట్లను భర్తీ చేయాలని భావిస్తున్నారు. దాంతో అనేక కళాశాలలు బయో టెక్నాలజీ విద్యార్థులకు తరగతుల ప్రారంభ తేదీని తర్వాత తెలియజేస్తామని ప్రకటిస్తున్నాయి.

**నేటి నుంచి బీటెక్ అంతర్గత స్లైడింగ్:** బీటెక్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులు బ్రాంచీలు మారేందుకు ఈ నెల 18, 19వ తేదీల్లో అంతర్గత స్లైడింగ్, వెబ్ ఆప్షన్ల నమోదు జరగనుంది. బ్రాంచీలు మారిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. 22వ తేదీలోపు సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు.

వార్త

19 Aug 2025

# తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలి






**కోవూరు , ఆగస్టు 18 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు ఒక నిర్ణీత లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ నాగ ప్రసాద్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల పట్ల, కుటుంబ విలువల పట్ల అచంచల గౌరవాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన తర్వాతనే జీవితంలో స్థిరపడాలని సూచించారు. కావలి విశ్వోదయ గ్రూప్ విద్యాసంస్థల అధ్యక్షులు వి. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మ విశ్వాసాన్ని ఆత్మాభిమానాన్ని నాయకత్వ లక్షణాలను పెంపొదించుకుంటే మరింత అద్భుత విజయాలను సాధించవచ్చన్నారు. ఈ దిశగా ప్రతి విద్యార్థి ముందుకు సాగాలన్నారు. కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇంజనీరింగ్ చదివే తమ పిల్లలపై నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. 75 శాతం హాజరు కలిగిన విద్యార్థులకు మాత్రమే ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ లభిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ కళాశాల స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అనేక విజయాలను సొంతం చేసుకుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ హెడ్ క్యాటరింగ్ డాట్ కమ్ పి. సుజిత్‌రెడ్డి పలు విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గత సంవత్సరం టాపర్‌లుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రవణ్‌కుమార్ రెడ్డి, అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, డాక్టర్ పీఎం కిషోర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

ప్రజాశక్తి

2025-08-19

# విద్యార్థులు ముందుకు సాగాలి

**ప్రజాశక్తి-కోవూరు** : ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు ఒక నిర్ణీత లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ నాగప్రసాద్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కావలి విశ్వోదయ గ్రూప్ విద్యాసంస్థల అధ్యక్షులు వి.సుధాకర్రెడ్డి, కళాశాల కార్యదర్శి సుధాకర్రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, ఇంజనీరింగ్ హెడ్ క్యాటరింగ్ డాట్ కమ్ పి. సుజిత్రెడ్డి పలు విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గత సంవత్సరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, కోశాధికారి వై. విజయశంకర్రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రవణ్ కుమార్ రెడ్డి, అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, డాక్టర్ పీఎం కిషోర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

వార్త
22 Aug 2025

# సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలి



**కోవూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు సృజనాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వి. సురేష్‌బాబు తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల సైన్స్ అండ్ హుమానిటీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మానవుని మెదడులో కుడివైపు ఉద్వేగాలు, మానవ సహజమైన భావాలు, సున్నితమైన ప్రతి స్పందనలు ఉంటాయన్నారు. మెదడు యొక్క ఎడమ వైపు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, హేతుబద్ధమైన ఆలోచనలు , ఊహా శక్తి ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ మేథా శక్తికి మరింత పదును పెట్టుకోవాలని సూచించారు. అనవసరమైన భయాలను సందేహాలను వదిలి దృడమైన ఆత్మ విశ్వాసంతో జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని విజయం సాధించాలని పిలుపునిచ్చారు. కళాశాల ఎస్అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్ మాట్లాడుతూ ఇటువంటి మోటివేషన్ కార్యక్రమాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక శక్తులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మోటివేటర్ డాక్టర్ సురేష్‌బాబును శాలువాతో సత్కరించారు.

ప్రజాశక్తి
2025-08-22

# ఆలోచనలను పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి-కోవూరు:** ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు సృజనాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వి. సురేష్ బాబు తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మానవుని మెదడులో కుడివైపు ఉద్వేగాలు, మానవ సహజమైన భావాలు, సున్నితమైన ప్రతి స్పందనలు ఉంటాయన్నారు. మెదడు ఎడమ వైపు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, హేతుబద్ధఆలోచనలు, ఊహా శక్తి ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ మేథా శక్తికి మరింత పదును పెట్టుకోవాలని సూచించారు. అనవసరమైన భయాలను సందేహాలను వదిలి దృఢమైన ఆత్మవిశ్వాసంతో జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని విజయం సాధించాలని పిలుపునిచ్చారు. కళాశాల ఎస్అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్ మాట్లాడుతూ ఇటువంటి మోటివేషన్ కార్యక్రమాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక శక్తులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మోటివేటర్ డాక్టర్ సురేష్ బాబును శాలువాతో సత్కరించారు.

ఆంధ్రజ్యోతి
23/08/2025

# ద్వితీయార్థంలో కొలువుల జాతర



## ఉద్యోగాలకు ఏఐ ముప్పు కాదు.. నౌకరీ నివేదిక

న్యూఢిల్లీ: దేశంలో ఉపాధి మార్కెట్ వర్తమాన ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో జోరందుకోనుంది. పలు యాజమాన్యాలు తమ సంస్థల్లో కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు తెలియజేశాయి. దేశంలో ఉద్యోగాల మార్కెట్ ధోరణిపై నౌకరీ నిర్వహించిన ద్వైవార్షిక సర్వేలో ఈ విషయం వెల్లడయింది. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 72% మంది యాజమాన్య ప్రతినిధులు కొత్తగా ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా సిబ్బంది విస్తరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ద్వితీయార్థంలో కొత్తగా కొంత మందిని ఉద్యోగాల్లో చేర్చుకునే యోచన ఉన్నట్టు 94% మంది తెలియజేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన 1,300 మంది యాజమాన్య ప్రతినిధులు అందించిన సమాచారం ఆధారంగా ఈ నివేదిక రూపొందించారు. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా పలువురు ఉద్యోగాలు కోల్పోతారన్న భయాలు విస్తృతంగా వ్యాపించిన వాతావరణంలో కూడా ఉద్యోగ మార్కెట్‌పై ఏఐ ప్రభావం అంతగా ఉంటుందని తాము భావించడంలేదని 87% మంది అన్నారు. పైగా ఉపాధి మార్కెట్‌కు ఏఐ చోదకశక్తిగా ఉంటుందని 13% మంది అభిప్రాయపడ్డారు. ఏఐ వల్ల ప్రయోజనం పొందే రంగాల్లో ఐటీ (42%), అనలిటిక్స్ (17%), బిజినెస్ డెవలప్‌మెంట్ (11%) ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తం అయింది. ప్రధానంగా ఏఐ ఆధారిత అవకాశాలు పెరుగుతాయన్నారు. నికరంగా అదనపు సిబ్బందిని నియమించుకోవడం ద్వారా సిబ్బంది విస్తరణ చేపట్టనున్నట్టు 72% మంది చెప్పడం ప్రోత్సాహకరమైన అంశమని నౌకరీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పవన్ గోయెల్ అన్నారు.

### కొత్త టెక్నాలజీలకే డిమాండు

స్పెషలైజ్డ్ టెక్నాలజీ విభాగాల్లో కొత్త ఉద్యోగాలకు డిమాండ్ ఉంటుందన్న సంకేతాలతో దేశంలో ఉపాధి సెంటిమెంట్ బలపడిందని నౌకరీ ఆ నివేదికలో తెలిపింది. 37% యాజమాన్యాలు ఐటీ విభాగంలో కొత్త ఉద్యోగులను నియమించుకోనున్నట్టు తెలపడం విశేషం. అయితే సాంప్రదాయిక టెక్నాలజీల కన్నా నూతన టెక్నాలజీ విభాగాల్లోనే కొత్త ఉద్యోగాల కల్పన జరుగనుంది. మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఏఐ ఆధారిత టెక్నాలజీ విభాగాల్లో సామర్థ్యాలను పెంచుకోవడం వివిధ రంగాల పరిశ్రమలకు తప్పనిసరి అయిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. అనుభవం విషయానికి వస్తే 4-7 సంవత్సరాల అనుభవం ఉన్న వారికి డిమాండు అధికంగా ఉన్నట్టు తేలింది. అనుభవం ఉన్న వారిని ఉద్యోగాల్లో చేర్చుకోవాలనుకుంటున్నట్టు 47% మంది తెలిపారు. ఎంట్రీ స్థాయి (మూడేళ్ల లోపు అనుభవం) ఉద్యోగులను నియమించుకుంటామని 29% మంది చెప్పగా 8-12 సంవత్సరాల అనుభవం గల వారిని తీసుకుంటామన్న వారి సంఖ్య 17% ఉంది. 13-16 సంవత్సరాల అనుభవం ఉన్న వారిని తీసుకుంటామన్న వారి సంఖ్య కేవలం 8% ఉంది.

వార్త

24 Aug 2025

# 2కే25 అవార్డులో సత్తాచాటిన గీతాంజలి విద్యార్థులు




**కోవూరు , ఆగస్టు 23 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం మెకానికల్ విద్యార్థులు హైడాదాన్ ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ 2కే25 సాంకేతిక పోటీల్లో తమ సత్తా చాటి అవార్డులు సాధించారని కళాశాల కార్యదర్శి ఎస్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు బి. నరేంద్ర, ఎం. కామేశ్వర్, ఎం. ప్రణవ్‌లు తమ సృజనాత్మక ఆలోచనలతో ఈ పోటీల్లో నాల్గవ స్థానంలో నిలిచి 10 వేలు రూపాయలు నగదు బహుమతిని పొంది తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రావణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఏఐఎంఎల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సీహెచ్ హర్షిత 7వ స్థానంలో నిలిచి తన ప్రతిభ చాటిందన్నారు. హైదరాబాద్ టీ హబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, బహుళ జాతి కంపెనీల సీఈవోల చేతుల మీదుగా తమ విద్యార్థులు బహుమతులు, అవార్డులు స్వీకరించి తమ కళాశాల గౌరవ ప్రతిష్టలను మరింత ఇనుమడింజేశారని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ స్వరూప తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రావ్య, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ నాగేంద్రకుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు విజేతలను అభినందించారు.

ఈనాడు

24/08/2025

# సాంకేతిక పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు



పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

కోవూరు, న్యూస్‌టుడే: హైడాథాన్ ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ 2025 అవార్డ్స్ సాంకేతిక పోటీల్లో గీతాంజలి విద్యార్థులు సత్తా చాటారు. గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థులు కామేశ్వర్, ప్రవీణ్ తమ సృజనాత్మక ఆలోచనలతో హైదరాబాద్‌లో జరిగిన ఈ పోటీల్లో 4వ స్థానంలో నిలిచి, రూ.10 వేలు నగదు అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది వారిని శనివారం అభినందించారు.

ప్రజాశక్తి

2025-08-24

# సత్తాచాటిన 'గీతాంజలి' విద్యార్థులు

**ప్రజాశక్తి-కోవూరు** : గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో తతీయ సంవత్సరం మెకానికల్ విద్యార్థులు హైడాదాన్ ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ పోటీల్లో తమ సత్తాచాటి అవార్డులు సాధించారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం కళాశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల జి.సుబ్బారావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రావణ్‌కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ స్వరూ, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రావ్య, ఎఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ నాగేంద్రకుమార్, విభాగాధిపతులు విజేతలను అభినందించారు.

వార్త

30 Aug 2025

# క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి క్రీడల పట్ల దృష్టి సారించాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలో గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడకు ఎనలేని సేవలు చేశారన్నారు. తన హాకీ క్రీడా కౌశల్యంతో అంతర్జాతీయ స్థాయిలో దేశ గౌరవ ప్రతిష్టలను ఇనుమడింపజేశారన్నారు. క్రీడల వలన అంతర్జాతీయ సంబంధాలు మరింత బలపడతాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రవణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు హుదారుద్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. అడ్మిషన్ డీన్ డాక్టర్ వీఎల్ఎన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో సాంకేతిక విద్యాబోధనతో పాటు క్రీడల పట్ల కూడా సమప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అంతకుముందు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీన్లు డాక్టర్ టి. రవికుమార్, డాక్టర్ పి. బాబు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. అశోక్‌కుమార్, అసిస్టెంట్ పీడీ అనిల్‌కుమార్, విద్యార్థులు ఉన్నారు.

వార్త

31 Aug 2025

# పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి






**కోవూరు , ఆగస్టు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు ఉచిత మెగా వైద్య శిబిరం నెల్లూరు మెడికవర్ ఆస్పత్రి వారి సహకారంతో ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ పి. మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవిన శైలి పోషక విలువలతో కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గుండె వ్యాధులను నివారించవచ్చన్నారు. అంకాలజిస్ట్ డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రాణాంతమైన వ్యాధి కాదని, ఈ వ్యాధి చికిత్సలో అనేక ఆధునిక విధానాలు ఉన్నాయన్నారు. ప్రారంభంలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే నయం చేయవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సూబ్బరావు మాట్లాడుతూ తమ కళాశాల కార్పొరేట్ సామాజిక సేవలో భాగంగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఈ మెగా వైద్య శిబిరంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు అధ్యాపకులకు బీపీ, షుగర్, క్యాన్సర్, తదితర వ్యాధులపై ఉచిత పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ డాక్టర్ టి. రవికుమార్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డాక్టర్ విజయ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

ఈనాడు
01/09/2025

# ఏఐసీటీఈ పీజీ స్కాలర్‌షిప్

అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ), భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో 2025- 26 విద్యాసంవత్సరానికి ఏఐసీటీఈ పీజీ స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం ద్వారా ఎంఈ/ ఎంటెక్/ ఎం.డెస్ కోర్సులకు ఆమోదించిన సీట్లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు గేట్/ సీఈఈడీ స్కోరు ఆధారంగా నెలకు రూ.12,400 స్కాలర్‌షిప్‌ను అందిస్తారు.

**అర్హత:** ఏఐసీటీఈ ఆమోదం పొందిన సంస్థల్లో 2025-26 విద్యాసంవత్సరపు ఆమోదిత సీట్లలో ప్రవేశం పొందివుండాలి. చెల్లుబాటు అయ్యే గేట్/ సీఈఈడీ స్కోరు కార్డు.

వయసు: పరిమితి ఏమీ లేదు.

**అవసరమైన సమాచారం:**

- గేట్/సీఈఈడీ స్కోర్ కార్డు స్కాన్ కాపీ
- ఆధార్ లింక్ చేసిన సేవింగ్స్ బ్యాంక్ ఖాతా (నో-ఫ్రిల్/జన్‌ధన్/జాయింట్ ఖాతాలను అనుమతించరు)
- ఆధార్ కార్డు స్కాన్ కాపీ
- కేటగిరీ సర్టిఫికెట్ (ఒక సంవత్సరం లోపు జారీ చేసినదై ఉండాలి)

**దరఖాస్తు:** విద్యార్థులు మొదట తమ యునిక్ ఐడీని సంబంధిత సంస్థ నుంచి పొందాలి. అనంతరం https://pgscholarship.aicte.gov.in/ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలి. అవసరమైన పత్రాలను (గేట్/సీఈఈడీ స్కోరుకార్డు, ఆధార్, బ్యాంకు వివరాలు, కేటగిరీ సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలి. సంబంధిత సంస్థ విద్యార్థుల వివరాలను ధ్రువీకరించి అర్హతను ఆమోదిస్తుంది.

**దరఖాస్తులు ప్రారంభం:** 01.09.2025

**ఇన్‌స్టిట్యూట్ ద్వారా యునిక్ ఐడీకి చివరి తేదీ:** 10.12.2025 **దరఖాస్తుకు చివరి తేదీ:** 15.12.2025 **ఇన్‌స్టిట్యూట్ ధ్రువీకరణకు చివరి తేదీ:** 31.12.2025

వార్త
02 Sep 2025

# నూతన సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన




**కోవూరు , సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్‌లో వస్తున్న నూతన అంశాలపై విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం విద్యార్థుల కోసం వీక్షాటెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో ఎంబెడెడ్ సిస్టమ్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులు కన్వెన్షనల్ సిస్టమ్స్‌ను ఆటోమెటిక్ సిస్టమ్స్‌గా మార్చేందుకు ఎంబెడెడ్ సిస్టమ్స్ ఏ విధంగా ఉపయోగపడతామో పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు, ఐఐసీసీ డీన్ డాక్టర్ పి. చక్రపాణి, ఈసీఈ విభాగాధిపతి జెడ్. చైతన్య, అధ్యాపకులు ఉన్నారు.

ఈనాడు
02/09/2025

# త్వరలో ఇంజినీరింగ్ మూడో విడత కౌన్సెలింగ్

**ఈనాడు, అమరావతి:** ఇంజినీరింగ్ మూడో విడత కౌన్సెలింగ్ నిర్వహించేందుకు త్వరలో ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయనుంది. మిగిలిన 35 వేలకు పైగా సీట్లకు మూడో విడత కౌన్సెలింగ్ జరపాలని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ గణేశ్‌కుమార్ ఉన్నత విద్యామండలికి లేఖ రాశారు. ఈ మేరకు బుధవారం సాఫ్ట్‌వేర్ సంస్థతో భేటీ అనంతరం షెడ్యూల్ ఖరారు కానుంది.

వార్త

03 Sep 2025

# సాంకేతిక రంగాల్లో ఏఐ వినియోగం విస్తరించింది



కోవూరు , సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ఏఐ భవిష్యత్తు కాదని, అది ఇప్పటికి మన రోజూ వారి జీవితంలో భాగమైందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఏఐ ఈజ్ నాట్ ఫ్యూచర్ ఇట్ ఈజ్ ప్రజెంట్ అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, పరిశ్రమలు సమాచార సాంకేతిక రంగాల్లో ఏఐ వినియోగం పూర్తిస్థాయిలో విస్తరించిందన్నారు. ఈ ఏఐ సాంకేతికతను విద్యార్థులు పూర్తిగా అవగాహన చేసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సెమినార్‌లో రిసోర్స్ పర్సన్‌గా టెక్ సొల్యూషన్ సంస్థ సీఈవో రవికిరణ్, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ వి.గాయత్రి, ఈ. చిట్టిబాబు, బి.వరలక్ష్మి, సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

ఆంధ్రజ్యోతి
03/09/2025

## గ్రామీణ ఇంజనీరింగ్ కాలేజీల

# వెనుకబాటు!

- కృత్రిమ మేధపై అవగాహన కరువు
- దేశ వ్యాప్తంగా వెయ్యి గుర్తింపు
- అప్‌గ్రేడ్‌కు సిద్ధమైన ఏఐసీటీఈ
- జాబితాలో ఏపీ, తెలంగాణ సంస్థలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని గ్రామీణ ఇంజనీరింగ్ కాలేజీలు పనితీరులో వెనుకబడ్డాయని ఏఐసీటీఈ తెలిపింది. మొత్తం 1000 కాలేజీల పనితీరు ఏమాత్రం బాగోలేదని పేర్కొంది. కృత్రిమ మేధపై అవగాహన కల్పించడంలో ఈ కాలేజీలు వెనుకబడ్డాయని, ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో పరిచయమే లేదని పేర్కొంది. మరో 500 కాలేజీలు ఉపాధి కల్పించే విషయంలో మరింత వెనుకబడినట్టు తెలిపింది. ఫలితంగా 5 లక్షల మంది విద్యార్థులపై ప్రభావం పడుతోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయా కాలేజీల పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొంది. 2028 నాటికి ఉపాధి, ఉద్యోగాల కల్పనలో ఆయా కాలేజీలపాత్ర మెరుగు పడేలా చేయనున్నట్టు ఏఐసీటీఈ వివరించింది. దీనికి అమెరికాకు చెందిన మేకర్ భవన్ ఫౌండేషన్ సహాయం తీసుకోనున్నట్టు పేర్కొంది.

### ఏపీలో 41, తెలంగాణలో 36

వెనుకబడిన గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాలల జాబితాలో ఏపీ నుంచి 41, తెలంగాణ నుంచి 36 ఉన్నాయని ఏఐసీటీఈ తెలిపింది. అదేవిధంగా తమిళనాడులో అత్యధికంగా 128, కేరళలో 60, హరియాణాలో 43, పంజాబ్‌లో 33, యూపీలో 31, మహారాష్ట్రలో 29, గుజరాత్‌లో 25, కర్ణాటకలో 17, ఒడిశాలో 16, ఉత్తరాఖండ్, బెంగాల్‌లో 11 చొప్పున ఉన్నాయి.

04 Sep 2025

# సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబర్3 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులకు సంబంధించి కళాశాలలో నిర్వహిస్తున్న సదస్సులను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ ఇంటర్‌ఫేసియల్ ఆధ్వర్యంలో కెరియర్ అవకాశాలపై బీటెక్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సులు విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో ఎంతో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్య, పోటీ పరీక్షలు ప్రభుత్వ రంగ అవకాశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఏసీఈ ఇంజనీరింగ్ అకాడమి నిపుణులు కౌశిక్ అగస్త్యరాజ్ మాట్లాడుతూ బీటెక్ తర్వాత విద్యార్థులకు ఉన్న ఉన్నత చదువు అవకాశాలు గేట్, ఈఎస్ఈ పరీక్షలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. పవన్‌కుమార్, ఐఐసీసీ డీన్ డాక్టర్ పి. చక్రపాణి, అధ్యాపకులు, విభాగాధిపతులు ఉన్నారు.

2025-09-04

# సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-కోవూరు:** ఇంజనీరింగ్ విద్యార్థులకు సంబంధించి కళాశాలలో నిర్వహిస్తున్న సదస్సులను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశా లలో ఇండస్ట్రీ ఇన్సిట్యూట్ ఇంటర్ఫేసియల్ అధ్వర్యంలో కెరియర్ అవకాశాలపై బీటెక్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సులు విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో ఎంతో కీలకపాత్ర పోషిస్తాయన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. పవన్‌కుమార్, ఐఐసీసీ డీన్ డాక్టర్ పి. చక్రపాణి, అధ్యాపకులు, విభాగాధిపతులు ఉన్నారు.

ఈనాడు
05/09/2025

# ఫీజులు నిర్ధారించాల్సింది ఇంజినీరింగ్ కాలేజీలే

## శ్లాబులు నిర్ణయించే అధికారం.. ఉన్నత విద్యా కమిషన్‌కు లేదు

**సుప్రీంకోర్టు స్పష్టీకరణ**

**ఏపీ ఉన్నత విద్యా కమిషన్ పిటిషన్ కొట్టివేత**



ఈనాడు, దిల్లీ: ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల ఫీజుల ఖరారు కోసం గరిష్ఠ పరిమితులతో కూడిన శ్లాబులు నిర్ణయించే అధికారం ఉన్నత విద్యా కమిషన్‌కు ఉండదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2023-26 మధ్యకాలానికి ఫీజుల నిర్ధారణ కోసం గార్డెనింగ్, న్యాయపరమైన ఖర్చులు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, ప్రకటనలపై ఉన్నత విద్యాకమిషన్ గరిష్ఠ పరిమితిని విధించింది. ఆ నిర్ణయాన్ని ఏపీ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాల సంఘం హైకోర్టులో సవాల్ చేసింది. ఇంజినీరింగ్ కాలేజీలకు అనుకూలంగా హైకోర్టు తీర్పునిచ్చింది. దీనిపై ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ (ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్) సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. శ్లాబులు నిర్ణయించే అధికారం కమిషన్‌కు ఉందని సంస్థ తరఫున సీనియర్ న్యాయవాది పరమేశ్వర్ సుదీర్ఘ వాదనలు వినిపించారు. దీనిపై గురువారం విచారించిన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ పీకే మిశ్రలతో కూడిన ధర్మాసనం ఉన్నత విద్యా కమిషన్ వాదనలతో విభేదించింది. పిటిషన్‌ను కొట్టేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

'ఫీజులు నిర్ధారించాల్సింది కాలేజీలే. ఉన్నత విద్యా కమిషన్ కాదు. హాస్టల్, ట్యూషన్, ల్యాబ్‌లు, స్పోర్ట్స్ రుసుముల వివరాలను అవి కమిషన్ దృష్టికి తెస్తాయి. కాలేజీలు అందిస్తున్న సేవలకు తగ్గట్టుగా ఫీజులు ఉన్నాయా? లేదా? అని మాత్రమే కమిషన్ పరిశీలించాలి. ఆ ఫీజులు డొనేషన్ల తరహాలో ఉండకుండా చూడటం వరకే మీ బాధ్యత. అంతేతప్ప మీరే ఖరారు చేయకూడదు. విద్యార్థుల నుంచి ఎంత వసూలు చేయాలనే విషయాన్ని ఫీజు ఖరారు కమిటీ నిర్ణయిస్తే విద్యాసంస్థల స్వతంత్రత ఏమవుతుంది?' అని ధర్మాసనం ప్రశ్నించింది.

### అహేతుకం ఎలా అవుతుంది?

'కొన్ని కాలేజీలు గార్డెనింగ్ పనుల కింద రూ.కోటి ఖర్చు చూపించినట్లు చెబుతున్నారు. ఇంజినీరింగ్ కాలేజీ క్యాంపస్‌లు సాధారణంగా పెద్దగా ఉంటాయి. తోటమాలులకు జీతాలు చెల్లించాల్సి వస్తుంది. అలాంటప్పుడు ఒక క్యాంపస్‌కు ఏడాది పొడవునా గార్డెనింగ్ నిర్వహణకు రూ.కోటి ఖర్చు చూపడం అహేతుకం ఎలా అవుతుంది? లీగల్ ఖర్చులకు రూ.కోటి చెల్లించడం అసాధారణమేమీ కాదు. ప్రస్తుతం ఇంజినీరింగ్ కాలేజీల్లో విద్యార్థులు చేరడం లేదు. చాలా కళాశాలలు నష్టాల్లో ఉన్నాయి. కొన్ని పట్టణాల్లో, మరికొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. అన్నింటినీ ఒకేగాటన కట్టేయకూడదు. మంచి కాలేజీల్లో సీటు కావాలంటే విద్యార్థులు అందుకు తగ్గట్టు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. కాలేజీ స్నాతకోత్సవాలకు విద్యార్థుల నుంచి కొంత మొత్తం వసూలు చేస్తుంటారు. అందులో తప్పేముంది? ఈ రోజుల్లో చిన్నచిన్న స్కూళ్లు, కాలేజీలే వార్షికోత్సవాలకు వసూలు చేస్తున్నాయి. కాలేజీలకు మిగిలే డబ్బును కార్పస్ ఫండ్‌గా చూడాలి తప్పితే లాభంగా పరిగణించకూడదు. ఆ మిగిలిన డబ్బుతోనే అవి కొత్త భవనాల నిర్మాణం, నిర్వహణ, మరమ్మతులు, ల్యాబ్‌ల ఆధునికీకరణ, ఏసీ ప్లాంట్ల మార్పు, కొత్త బస్సుల కొనుగోలు వంటివి చేయాల్సి వస్తుంది. కాలేజీలు ప్రతిపాదించిన ఫీజులు అధిక స్థాయిలో ఉంటే వాటిని సరిచేసే అధికారమే మీకు ఉంటుంది. ఖరారుచేసే అధికారం ఉండదు. ప్రశ్నావళిని రూపొందించి దాని ప్రకారం కాలేజీల ఆర్థిక వివరాలు చెప్పాలని అడగకూడదు. మీరు అన్ని వివరాలూ ఇవ్వండి ఫీజులను మేం ఖరారు చేస్తాం.. అని అనడం తప్పు' అని జస్టిస్ బీవీ నాగరత్న స్పష్టంచేశారు.

వార్త

06 Sep 2025

# గీతాంజలిలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



**కోవూరు,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామం లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశా లలో భారతదేశ మాజీ రాష్ట్రపతి విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ తెలుగు ఉపాధ్యా యుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యా యుడుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న మేకల భాస్కర్‌రావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో గురువుకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. ప్రాచీన కాలం నుంచి వేదాలు, ఉపనిషిత్తులు ఆచార్య దేవోభవ అంటూ ప్రకటించాయన్నారు. విద్యార్థులు అధ్యాపకులను గురువులుగా గౌరవించాలని, వారి యొక్క ప్రతిష్టతకు భంగం కలిగించకుండా హుందా తనాన్ని చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి సామాజిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన వృత్తి అన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మేకల భాస్కర్‌రావును శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. రవికుమార్, డాక్టర్ పీఎం కిషోర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి

08/09/2025

# APPGCET-2025 ADMISSIONS

(Conducted by Acharya Nagarjuna University)

**On behalf of APSCHE, Mangalagiri**

## Notification

The qualified and eligible candidates of APPGCET-2025 are informed to register for admission from **08-09-2025 to 15-09-2025**. The detailed notification is placed in website: **https://cets.apsche.ap.gov.in.**

**Date: 07.09.2025**
**Place: Nagarjuna Nagar**

**Sd/- Convener**
**APPGCET-2025 ADMISSIONS**

ఈనాడు

09/09/2025

# DEPARTMENT OF TECHNICAL EDUCATION
## ( On behalf of APSCHE )

## APEAPCET-2025 ADMISSIONS (M.P.C & Bi.P.C STREAMS)

# NOTIFICATION

## FOR WEB BASED COUNSELLING
## CERTIFICATE VERIFICATION & OPTION EXERCISING

**M.P.C STREAM (3rd & Final Phase):** The qualified candidates of APEAPCET-2025 (M.P.C. stream) for admission into B.E/B.Tech/B.Pharmacy/ Pharm-D Courses are informed to attend the web based counselling **3rd & Final Phase** from **09-09-2025 to 13-09-2025**.

**Bi.P.C STREAM: First Phase:** The qualified candidates of APEAPCET-2025 (Bi.P.C. stream) for admission into B.E/B.Tech/B.Pharmacy/Pharm-D Courses are informed to attend the web based counselling for **first phase** from **11-09-2025 to 19-09-2025**.

**Final Phase:** The qualified candidates of APEAPCET-2025 (Bi.P.C. stream) for admission into B.E/B.Tech/B.Pharmacy/Pharm-D Courses are informed to attend the web based counselling for **final phase** from **24-09-2025 to 26-09-2025**.

For details refer the website: **https://cets.apsche.ap.gov.in**

**Dated: 08-09-2025**
**Place: Mangalagiri**

**Sd-/ G.Ganesh Kumar, I.A.S.**
**Convenor & DTE**

ఆంధ్రజ్యోతి

09/09/2025

# నేటి నుంచి మూడో విడత ఈఏపీసెట్ కౌన్సెలింగ్

**» 11 వరకు రిజిస్ట్రేషన్.. 15న సీట్ల కేటాయింపు**

అమరావతి, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈఏపీసెట్ మూడో విడత కౌన్సెలింగ్‌కు సోమవారం సాంకేతిక విద్యాశాఖ నోటిఫికేషన్ జారీచేసింది. మంగళవారం నుంచి 11వ తేదీ వరకు విద్యార్థులకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించింది. 12వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకు గడువిచ్చింది. 13న ఆప్షన్లు మార్చుకోవచ్చు. 15న సీట్లు కేటాయిస్తారు. 15 నుంచి 17 వరకు విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టు చేయాలి. 15 నుంచి తరగతులకు హాజరుకావాలి. కాగా, ఇదే తుది విడత కౌన్సెలింగ్‌గా భావించాలని సాంకేతిక విద్యాశాఖ స్పష్టంచేసింది. అలాగే ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం బైపీసీ స్ట్రీమ్ విద్యార్థులకు ఈఏపీసెట్ తొలివిడత, తుది విడతల కౌన్సెలింగ్ షెడ్యూలు జారీచేసింది. తొలి విడతలో 11 నుంచి 16 వరకు రిజిస్ట్రేషన్, 13 నుంచి 18 వరకు ఆప్షన్ల ఎంపిక, 19న ఆప్షన్లు మార్చుకోవచ్చు. 21న సీట్లు కేటాయిస్తారు. 21 నుంచి 23 వరకు విద్యార్థులు కాలేజీల్లో రిపోర్టు చేయాలి. 21 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. తుది విడతలో 24, 25 తేదీల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

12 Sep 2025

# స్టార్టప్ జిస్ట్ ఐడియా చాలెంజ్ 2కే25లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, సెప్టెంబరు11 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో స్టారప్ జిస్ట్ ఐడియా చాలెంజ్ 2కే25 పోటీని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ శ్రవణ్ కుమార్ అడ్మిషన్ డీన్ ప్రొఫెసర్ కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ వ్యాపార స్ఫూర్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ సెల్ నిర్వహించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు అందించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ పోటీ విద్యార్థుల్లో వ్యాపారస్ఫూర్తి ఆవిష్కరణల పట్ల ఆసక్తిని రగిలించి భవిష్యత్తులో తమ ఆలోచనలు సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులుగా ప్రోత్సహిస్తుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కిషోర్, ప్రొఫెసర్ పెంచల్‌రెడ్డి, ప్రొఫెసర్ రజని, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

# గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాశక్తి కోవూరు** : మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో స్టారప్ జిస్ట్ ఐడియా చాలెంజ్ 2కే25 పోటీని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ శ్రవణ్ కుమార్ అడ్మిషన్ డీన్ ప్రొఫెసర్ కుమార్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ వ్యాపార స్ఫూర్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ సెల్ నిర్వహించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు అందించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారుప్రొఫెసర్ కిషోర్, ప్రొఫెసర్ పెంచలరెడ్డి, ప్రొఫెసర్ రజని, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

వార్త
13 Sep 2025

# గీతాంజలి కళాశాల బస్ డ్రైవర్ నిజాయితీ

**- రూ. 3 లక్షలు విలువ చేసే చైన్ అందజేత**



**కోవూరు, సెప్టెంబరు12 ప్రభాతవార్త :** ప్రస్తుతం ఈ సమాజంలో మంచి వారు కూడా ఉన్నారని ఓ బస్సు డ్రైవర్ నిరూపించాడు. కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో షేక్ మస్తాన్ అనే వ్యక్తి కళాశాల బస్సులో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇదే కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న ఎం. మానస బస్సులో రూ. 3 లక్షలు విలువ చేసే బంగారు చైన్‌ను పోగొట్టుకుంది. ఈ నేపథ్యంలో బస్సును శుభ్రం చేసే సమయ ంలో బంగారు చైన్ ఉండడంతో శుక్రవారం కళాశాల ప్రాంగణంలో కళాశాల యాజమాన్యం సమక్షంలో మానసకు మూడు సవర్ల బంగారు చైన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా బస్ డ్రైవర్ మస్తాన్ నిజాయితీని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి మెచ్చుకుని ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రావణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
13/09/2025

**ఫీజు రీయింబర్స్‌మెంట్ నమోదులో**

# సిక్స్ స్టెప్ వెరిఫికేషన్ కీలకం

**● సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శోభారాణి**



మాట్లాడుతున్న డీడీ శోభారాణి

పొదలకూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : పాలిటెక్నిక్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్ విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందడానికి సిక్స్ స్టెప్ వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కీలకమని జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ కె శోభారాణి అన్నారు. శుక్రవారం స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో 6 మండలాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు, పరిపాలయాల సిబ్బందితో ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 2025-26 ఫ్రెష్ అడ్మిషన్స్ 15,304కు గాను 427 మాత్రమే అయ్యాయని, మిగిలినవి పూర్తి చేయాలన్నారు. రెన్యూవల్స్ 32,450 మందికి గాను 26,815 మాత్రం పూర్తయ్యాయని తెలిపారు. మిగతావి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పోస్టుమెట్రిక్ హాస్టల్‌లో ఉన్నవారికి నెలకు రూ.1600 చొప్పున సంవత్సరానికి రూ.16 వేలు వస్తుందన్నారు. జిల్లాలో 72 హాస్టళ్లకు గాను 69 హాస్టళ్లు సక్రమంగా నడుస్తున్నాయన్నారు. కుదురూరు, మనుబోలు హాస్టళ్లకు రూ. 3 కోట్లు మంజూరైందన్నారు. పొదలకూరు బాలికల హాస్టల్ ప్రతిపాదనలో ఉందన్నారు. బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన వారికి జర్మన్ లాంగ్వేజ్ నేర్పించి ఇతర దేశాల్లో మూడున్నర లక్షల జీతం పొందేలా 8 నెలలపాటు శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో పొదలకూరు ఏఎస్‌డబ్ల్యూఓ సీహెచ్ సుధామణి, ఆరు మండలాల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎం.సుధాకర్‌రెడ్డి, జీఎస్ రెడ్డి, సుబ్బారావు, హనుమంతరావు, కోటి, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

వార్త

14 Sep 2025

# వ్యక్తిత్వ వికాసంపై మరింత అవగాహన అవసరం

**కోవూరు, సెప్టెంబరు13 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ప్రథమ బీటెక్ విద్యార్థులకు యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య






అతిథిగా విచ్చేసిన ప్రముఖ మనస్తత్వ శాస్త్రజ్ఞులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు జి. కోదండరామయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచి ఆత్మ విశ్వాసంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చదువు పట్ల ఆసక్తి, అభిరుచి పెంపొందించుకున్నప్పుడే చక్కని ఏకాగ్రత ద్వారా అద్భుత విజయాలు సొంతం అవుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ ఆలోచనలను శ్రద్ధను కేవలం చదువుపైనే కేంద్రీకరించాలన్నారు. దీంతో పాటు మానవతా విలువలను పెంపొందించుకుని చక్కని నడవడికను అలవరుచుకోవాలన్నారు. ముఖ్యంగా నిజాయితీతో కూడిన జీవన విధానాన్ని కుటుంబ విలువలను సామాజిక స్పృహను బాధ్యతను తప్పక కలిగి ఉండాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించాలనే పట్టుదల విద్యార్థిలో ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో గత 20 రోజులుగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించి వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికితీసేలా చొరవ తీసుకుంటున్నామన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్, అకడమిక్ డీన్, పి. బాబు, విభాగాధిపతులు , అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా కోదండరామయ్యను కళాశాల ఆధ్వర్యంలో శాలువా, మెమెంటోతో సత్కరించి సన్మానం చేశారు.

ప్రజాశక్తి
2025-09-14

# వ్యక్తిత్వ వికాసంపై అవగాహన




సన్మానిస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రథమ బీటి విద్యార్థులకు యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ మనస్తత్వ శాస్త్రజ్ఞులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు జి. కోదండరామయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచి ఆత్మ విశ్వాసంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. చదువు పట్ల ఆసక్తి, అభిరుచి పెంపొందించుకున్నప్పుడే చక్కని ఏకాగ్రత ద్వారా అద్భుత విజయాలు సొంతం అవుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ ఆలోచనలను శ్రద్ధను కేవలం చదువుపైనే కేంద్రీకరించాలన్నారు. దీంతో పాటు మానవతా విలువలను పెంపొందించుకుని చక్కని నడవడికను అలవరుచుకోవాలన్నారు. ముఖ్యంగా నిజాయితీతో కూడిన జీవన విధానాన్ని కుటుంబ విలువలను సామాజిక స్పృహను బాధ్యతను తప్పక కలిగి ఉండాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించాలనే పట్టుదల విద్యార్థిలో ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్ కుమార్రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో గత 20 రోజులుగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించి వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను వెలికితీసేలా చొరవ తీసుకుంటున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్అండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్, అకడమిక్ డీన్, పి. బాబు, విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు. ఈ సందర్భంగా కోదండరామయ్యను కళాశాల ఆధ్వర్యంలో శాలువా, మెమెంటోతో సత్కరించి సన్మానం చేశారు.

వార్త
16 Sep 2025

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## – గీతాంజలిలో స్వచ్ఛంధ రక్తదాన శిబిరం






**కోవూరు, సెప్టెంబరు 15 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రముఖ భారతీయ సివిల్ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 58వ జయంతిని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. నందీప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. రక్తదానం చేయడం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానమన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఈ సందర్భంగా దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు స్వచ్ఛందంగా 120 యూనిట్ల రక్తదానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఆర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి, పేథాలజీ విభాగాధిపతి డాక్టర్ ఫామీనా, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి డాక్టర్ అనిత, డాక్టర్ వినీత, డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ బాలాజీ , తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి

16/09/2025

## ● ఇంజనీరింగ్ విద్యార్థుల రక్తదానం

**నెల్లూరు(వైద్యం):** జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవం సందర్భంగా గీతాంజలి కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులు, సిబ్బంది సోమవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తనిధికి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

2025-09-16

## జిజిహెచ్‌లో మెగా రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి-నెల్లూరు**: ఇంజినీరింగ్ డే పురస్కరించుకొని నగరంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గీతాంజలి ఇంజినీరింగ్, ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ మాధవి మాట్లాడుతూ ఇంజినీరింగ్ డే సందర్భంగా విద్యార్థులు రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. రక్తదానం చేయడంవల్ల ప్రజల ప్రాణాలను కాపాడుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్నదృశ్యం

వార్త

18 Sep 2025

# సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, సెప్టెంబరు 17 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డేటా సైన్స్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఎవల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లను ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వర్క్‌షాప్‌లో విద్యార్థులు డాక్యుమెంటేషన్ ప్రక్రియ ఆటోమేటిక్ చేయడం, పరీక్షా కేసులు సృష్టించడం, కోడ్ లేకుండా సాఫ్ట్‌వేర్ నిర్వహించడం వంటివి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డీన్ డాక్టర్ పి. బాబు, ఐఐసీసీ డీన్ డాక్టర్ పి. చక్రపాణి, ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్ సాయి సింధూరి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

వార్త
20 Sep 2025

# స్మార్ట్ ఇండియా 2కే25లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ ఆవిష్కరణ



**కోవూరు, సెప్టెంబరు 19 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్ర వారం స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో అంతర్గత హ్యాక్ డాన్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత , నూతన అలోచనలు సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసే ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజ సమస్యలకు సృజనాత్మక పరిష్కారం అందించాలని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ హ్యాక్‌డాన్ విద్యార్థుల కెరియర్‌లో కొత్త అవసరాలకు దారి తీస్తుందన్నారు. ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తాయని స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా 360 మంది విద్యార్థులు 58 జట్లుగా మారి సమాజ సమస్యలకు సాంకేతిక పరిష్కారం చూపిస్తూ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఉత్తమ బృందాలుగా ఎంపిక చేసిన 50 జట్టులకు స్మార్ట్ ఇండియా హ్యాక్‌డాన్ పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఓసీ శివనాగమణి, డీన్‌లు ప్రొఫెసర్ బాబు, ప్రొఫెసర్ రవికుమార్, ప్రొఫెసర్ రజని, విద్యార్థులు ఉన్నారు.

ప్రజాశక్తి
2025-09-23

# 'గీతాంజలి' విద్యార్థుల ప్రతిభ



**ప్రజాశక్తి-కోవూరు** : నెల్లూరు జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (జిఐఎస్‌టి) మెకానికల్ విభాగం విద్యార్థులు కృష్ణపట్నం పోర్టులో నిర్వహించిన ఆయిల్ పొల్యూషన్ సెమినార్ అండ్ వర్క్‌షాప్లో తమ ప్రతిభను చాటారు. 11వ తేదీ నుంచి రెండు రోజులపాటు ఇండియన్ కోస్ట్ గార్డ్ స్టేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారు రూపొందించిన డిస్క్ టైప్ ఆయిల్ స్కిమ్మర్, పారిశ్రామిక వ్యర్థాల ట్రీట్మెంట్ ప్రాజెక్టులు ఉత్తమ ప్రాజెక్టులుగా ఎంపికయ్యాయి. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై.మురళీ కృష్ణ "ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ ఆయిల్ పొల్యూషన్ యూజింగ్ బూమ్స్ అండ్ స్కిమ్మర్" అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చి నిపుణుల ప్రశంసలు అందుకున్నారు. కృష్ణపట్నం పోర్ట్ కమాండెంట్ అజిత్‌కుమార్, డిప్యూటీ కమాండెంట్ అండ్ మెరైన్ హెడ్ హర్షిత్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.పద్మశ్రావ్య విద్యార్థులను అభినందించారు.

వార్త
24 Sep 2025

# అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**కోవూరు, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో మంగళవారం గేట్ అండ్ జామ్ ద్వారా అవకాశాల అన్వేషణ అనే అంశంపై మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఐఐటీ చెన్నై ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఎస్‌టీజీ రఘు ఖాన్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు గేట్ అండ్ జామ్ ద్వారా వచ్చే అవకాశాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని వాటి ద్వారా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డాక్టర్ ఆర్. రజని, కన్వీనర్‌గా కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి. గాయత్రి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రవణ్‌కుమార్, ఐఐపీసీ డీన్ డాక్టర్ పి. చక్రపాణి, సివిల్ విభాగం హెడ్ పి. ఉమాసాయి, తదితరులు ఉన్నారు.



వార్త
25 Sep 2025

# నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి




**కోవూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంజనీరింగ్‌లో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులను విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రివిట్ ఆర్కిటెక్చర్ యూజింగ్ బిమ్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకడమిక్స్ ఇండస్ట్రీ అవసరాల మధ్యగల అంతరాయాలను తగ్గించడంలో ఇటువంటి వర్క్‌షాప్‌లు నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందన్నారు. ఇటువంటి సదస్సులను విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుంటే భవిష్యత్తులో వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ సదస్సును ఐఐసీ ఆయియాన్ టెక్నాలజీస్ ఢిల్లీ సహకారంతో నిర్వహించడం జరిగిందని డీన్ డాక్టర్ పి. చక్రపాణి ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఉమా సాయి, కోఆర్డినేటర్ వి. రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

ఈనాడు
01/10/2025

# ప్రభుత్వ వర్సిటీలు, కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు

- కన్వీనర్ కోటాలో మిగిలిపోయిన అన్ని కోర్సుల్లోనూ భర్తీ
- ఇంజినీరింగ్‌లో అందుబాటులోకి 2,000కు పైగా సీట్లు

**ఈనాడు, అమరావతి:** ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో మిగిలిపోయిన కన్వీనర్ కోటా సీట్లను స్పాట్ అడ్మిషన్ల కింద భర్తీ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీట్లు ఖాళీగా ఉండటం వల్ల అటు విద్యార్థులకు ఇటు విద్యా సంస్థలకు ఎలాంటి ప్రయోజనమూ లేకుండాపోతోంది. దీంతో వర్సిటీలు, కళాశాలల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు ఈ సీట్ల భర్తీ నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంది. గతంలో పీజీ కోర్సుల వరకు స్పాట్ అడ్మిషన్లతో సీట్ల భర్తీకి అనుమతి ఇచ్చింది. ఈ ఏడాది అన్ని కోర్సుల్లోనూ మిగిలిన సీట్ల భర్తీకి అనుమతించనుంది. స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీట్ల భర్తీకి ఆయా వర్సిటీలు ప్రత్యేకంగా ప్రకటనలు విడుదల చేస్తాయి. వీటిలో చేరే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు. ఆంధ్రా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూ-కాకినాడ, అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలల్లో సీట్లకు డిమాండ్ ఉంటుంది. కొంతమంది సీట్లు వచ్చిన వారు చేరకపోవడం, మొదటి విడతలో చేరి.. ఆ తర్వాత మరో కళాశాలకు వెళ్లిపోవడం వల్ల సీట్లు మిగులుతున్నాయి. ఇప్పుడు ఇలాంటి సీట్లను ఆయా వర్సిటీలు నిర్ణయించిన ఫీజు చెల్లించి, మెరిట్ ఆధారంగా పొందేందుకు అవకాశం ఉంటుంది.

★ పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో చేరేందుకు నిర్వహించే ఈసెట్‌కు సంబంధించి ప్రభుత్వ విద్యా సంస్థల్లో రెండు వందల వరకు సీట్లు మిగిలాయి.

★ ఇంజినీరింగ్‌కు సంబంధించి 2,000కు పైగా సీట్లు వర్సిటీలు, ప్రభుత్వ కళాశాలల్లో అందుబాటులో ఉన్నాయి. ఫీజులు చెల్లించే స్తోమత ఉన్న వారు ఈ ప్రవేశాలు పొందేందుకు అవకాశం ఉంటుంది.

★ ఎంబీఏ, ఎంసీఏల్లో 1,500పైగా సీట్లు మిగిలాయి. వీటిల్లో సగం వరకు ఎంసీఏ సీట్లు ఉన్నాయి.

★ జనరల్ పీజీ కౌన్సెలింగ్ ప్రస్తుతం కొనసాగుతోంది. ఇది పూర్తి కాగానే మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నారు.

★ బీఈడీ రెండో విడత కౌన్సెలింగ్ కొనసాగుతోంది. ఇది పూర్తయిన తర్వాత మిగిలిన సీట్లకు స్పాట్ కోటా వర్తింపజేయనున్నారు.

★ బీఏ, బీకాం, బీఎస్సీ, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, బీబీఏ, బీసీఏ కోర్సులకు కన్వీనర్ కోటా కౌన్సెలింగ్ పూర్తయిన తర్వాత స్పాట్ కింద ప్రవేశాలు నిర్వహిస్తారు.

వార్త

04 Oct 2025

# GEETHANJALI INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

(Autonomous)
Accredited by NAAC- With 'A' Grade, Accredited by NBA (B.Tech.-ECE, EEE & MECH.)
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapur)
3rd Mile, Bombay Highway, Gangavaram (V), Kovur (Md), S.P.S.R. Nellore (Dt) Pin: 524137
Cell: 99125 66220, 99124 45846 Web: www.gist.edu.in

## ECET-2025 (B.TECH - LES) SPOT ADMISSIONS

Interested Candidates may attend for the SPOT ADMISSIONS at the College Campus during 03.10.2025 to 05.10.2025 at 10.00 AM with all Original Certificates, Rank Card, Hall Ticket, Photos and required fee. The Candidates qualified/ not qualified in ECET-2025 or passed in Diploma and have not taken admission in any college are eligible. This spot admission will be conducted as per the guidelines of the Chairman, APSCHE.

**PRINCIPAL**

ఆంధ్రజ్యోతి

10/10/2025

# DEPARTMENT OF TECHNICAL EDUCATION
## (On behalf of APSCHE)

**APEAPCET-2025 ADMISSIONS (M.P.C & Bi.P.C STREAMS)**

# NOTIFICATION

## CERTIFICATE VERIFICATION & OPTION EXERCISING FOR WEB BASED COUNSELLING

**M.P.C STREAM:** The qualified candidates of APEAPCET-2025 (M.P.C. stream) for admission into B.Pharmacy / Pharm-D Courses are informed to attend the web based counselling from **11-10-2025 to 14-10-2025**. For details visit website **https://cets.apsche.ap.gov.in**

**Bi.P.C STREAM: First Phase:** The qualified candidates of APEAPCET-2025 (Bi.P.C. stream) for admission into B.E/B.Tech/B.Pharmacy/Pharm-D Courses are informed to attend the web based counselling from **12-10-2025 to 18-10-2025**.

**The Final Phase** of this APEAPCET-2025 (Bi.P.C. stream) web based counselling will commence from **25-10-2025 to 29-10-2025**.

For further details visit **https://cets.apsche.ap.gov.in**

**Dated: 09-10-2025**
**Place: Mangalagiri**

**Sd-/ G.Ganesh Kumar, I.A.S.**
**Convenor & DTE**

ఈనాడు

11/10/2025

# GEETHANJALI

## INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

**AUTONOMOUS, NAAC "A" Grade, Accredited by NBA (B.Tech,-ECE, EEE & MECH.)**

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapur)

3rd Mile, Bombay Highway, Gangavaram(V), Kovur (Md), S.P.S.R. Nellore (Dt) Pin : 524137

**Cell : 99125 66220, 99124 45846** **College Code: GTNN** **Web : www.gist.edu.in**

## B.TECH – CATEGORY – A – SPOT ADMISSIONS

A few left over / not reported / dropout vacant seats in B.Tech Course are available for institutional spot admissions. Spot Admissions will be conducted for the vacant seats on **13.10.2025 at 10:00 AM.**

Candidates, who have not taken admission in any college so far are eligible for spot admissions. Admissions will be made as per the guidelines of Convener, AP EAPCET – 2025. Candidates admitted under Spot Admissions are not eligible for Fee Reimbursement.

**- PRINCIPAL**

ఈనాడు
12/10/2025

# ఇంజినీరింగ్ అధ్యాపకులకు ఐఐటీల్లో శిక్షణ

- ఆధునిక బోధనా విధానాలు నేర్పడమే లక్ష్యం
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు
- రూ.30 కోట్లు సమకూర్చిన ఇన్ఫోసిస్ ఫౌండేషన్

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యలో నాణ్యత పెంచేందుకు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు బోధన అందించి... వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) ప్రత్యేక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా అధ్యాపకులకు ఆధునిక బోధనా మెలకువలు నేర్పేందుకు ఇంజినీరింగ్ విద్యలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తాజాగా నెలకొల్పింది. అందుకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్, ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజినీరింగ్(ఐఎన్ఏఈ), ఐదు ఐఐటీలు బాంబే, మద్రాస్, ఖరగ్‌పూర్, కాన్పూర్, దిల్లీలు సహకరిస్తున్నాయి. దీనికోసం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఇప్పటికే రూ.30 కోట్లు సమకూర్చడం విశేషం. ఏఐసీటీఈ ఎంపిక చేసిన ప్రైవేటు కళాశాలల అధ్యాపకులకు ఐఐటీలు శిక్షణ ఇవ్వనున్నాయి. సొంతంగా, అనుభవపూర్వకంగా నేర్చుకోవడం, ఇతరులతో కలిసి పనిచేయడం వంటి వాటిల్లో వారికి తర్ఫీదు ఇస్తారు.

## ఏఐసీటీఈ మరిన్ని సంస్కరణలు

- ఇంజినీరింగ్‌లో కంప్యూటర్ సైన్స్, ఇతర బ్రాంచీలతోపాటు బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్(బీబీఏ), బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్(బీసీఏ) లాంటి దాదాపు 25 కోర్సుల్లోనూ ఏఐ, డేటా సైన్స్ సిలబస్‌ను ప్రవేశపెట్టనున్నారు. అందుకు 20 కమిటీలు పని చేస్తున్నాయి.
- నాలుగేళ్ల ఇంజినీరింగ్ కోర్సులో చివరి రెండేళ్లలో ఒక ఏడాది తప్పనిసరిగా పరిశ్రమల్లో పనిచేసేలా ఇండస్ట్రీ ఇంటిగ్రేటెడ్ కోర్సులను తీసుకురానున్నారు.
- ఎంటెక్‌లో సంప్రదాయ స్పెషలైజేషన్ల బదులు ఆధునిక, డిమాండు ఉన్న వాటిని విద్యార్థులు కోరుకుంటున్నారు. ఈక్రమంలో ఎంటెక్ స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్ టెక్నాలజీ, డేటాసైన్స్ లాంటి వాటితోపాటు కంప్యుటేషనల్ సైన్స్ అండ్ బయో ఇంజినీరింగ్ లాంటి కో-ఇంజినీరింగ్ కోర్సుల(సైన్స్, ఇంజినీరింగ్ మిళితం)ను ప్రవేశపెడుతున్నారు.
- ఏఐసీటీఈ గుర్తింపు ఉన్న ప్రతి కళాశాలలో పరిశోధన-అభివృద్ధి(ఆర్అండ్‌డీ) కేంద్రాలను తప్పనిసరి చేశారు. ఇప్పటికే 3 వేల కళాశాలల్లో అవి ఏర్పాటయ్యాయి. తరువాతి దశలో మేనేజ్‌మెంట్, డిజైన్స్ ఇతర కళాశాలల్లో కూడా ఆర్అండ్‌డీ కేంద్రాలను తప్పనిసరి చేస్తోంది.

ఆంధ్రజ్యోతి
30/10/2025

# ఈఏపీసెట్ రిజిస్ట్రేషన్‌కు నేటి వరకు అవకాశం

ఇంజనీరింగ్ సీట్ల భర్తీలో భాగంగా ఈఏపీసెట్ స్పాట్, కేటగిరి బీ కౌన్సెలింగ్‌లో రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల అప్‌లోడ్ గడువును గురువారం వరకు పొడిగించినట్టు ఉన్నత విద్యామండలి తెలిపింది. అలాగే లాసెట్‌లో అడ్మిషన్లు పొందిన అభ్యర్థులకు కూడా కాలేజీల్లో రిపోర్టు చేసేందుకు నేటి వరకు అవకాశం ఇచ్చింది. తుఫాను నేపథ్యంలో ఈ మేరకు గడువు పొడిగించినట్టు తెలిపింది.

వార్త

01 Nov 2025

# జాతి సమైక్యతకు పెట్టిన పేరు సర్దార్ వల్లభాయ్ పటేల్



**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రముఖ స్వాతంత్ర్య పోరాట యోధుడు, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ఉక్కు మనిషిగా ప్రసిద్ధి గాంచిన సర్దార్ వల్లబాయ్ పటేల్ భారతజాతి సమైక్యత దిశగా ఎనలేని సేవలు చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక రాజ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడానికి ఎనలేని కృషి చేశారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

ప్రజాశక్తి

2025-11-01

**ప్రజాశక్తి-కోవూరు :** కోవూరు మండలం గంగవరం గ్రామంలో వెలసి ఉన్న గీతాంజలి కళాశాలలో శుక్రవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు విజిలెన్స్ అవేర్నెస్పై విజిలెన్స్ ఇన్స్పెక్టర్ షేక్ సుభాని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విజిలెన్స్ తహశీల్దార్ కృష్ణప్రసాద్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్ కుమార్, కళాశాల డీన్ కిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

వార్త

01 Nov 2025

# అవినీతి రహిత భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి




**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలో వెలసి ఉన్న గీతాంజలి కళాశాలలో శుక్రవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు విజిలెన్స్ అవేర్‌నెస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ షేక్ సుభాని మాటాడుతూ ప్రతి సంవత్సరం ఇటువంటి వారోత్సవాలను క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో జరిగే దేశాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అవినీతి రహిత భారత దేశం నిర్మాణం పట్ల కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. విజిలెన్స్ తహసీల్దార్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విజిలెన్స్ అవేర్‌నెస్ అంటే కేవలం అవినీతి నివారణ కాదని, నమ్మకాన్ని నిర్మించడం, న్యాయాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని బలపరచడమే అన్నారు. అవినీతి రహిత బలమైన భారతదేశ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అందరూ కలిసి బాధ్యతాయుతంగా నిబద్ధతతో ఉండాలని ప్రమాణం చేయాలన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, కళాశాల డీన్ కిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఈనాడు

01/11/2025

# అవినీతి రహిత సమాజం నిర్మిద్దాం

**విడవలూరు, కోవూరు, పొదలకూరు, కొడవలూరు, మనుబోలు, న్యూస్‌టుడే:** అవినీతి రహిత సమాజం అందరి బాధ్యత అని విడవలూరు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.ఎస్.మధు అన్నారు. విడవలూరులోని పీఆర్ఆర్ అండ్ వీవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విజిలెన్స్ వారోత్సవాలు, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.పీవీ ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ● పొదలకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పటేల్ దేశానికి చేసిన సేవలు గురించి విద్యార్థులకు వివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. బుచ్చి పురపాలక పరిధిలోని రామచంద్రాపురం ప్రభుత్వ పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కోవూరు మండలం గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో, కొడవలూరు మండలం నార్తురాజుపాళెం శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి

05/11/2025

# సర్టిఫికెట్లు ఇవ్వకపోతే విద్యాసంస్థల గుర్తింపు రద్దు

- రూ.15 లక్షల వరకు జరిమానా కూడా
- ఉన్నత విద్యాసంస్థలకు ఉన్నత విద్య కమిషన్ హెచ్చరిక
- నిలిపివేసిన సర్టిఫికెట్లు తక్షణమే ఇవ్వాలని ఆదేశం

అమరావతి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా నిలిపివేస్తే ఆ కాలేజీ లేదా ప్రైవేటు యూనివర్సిటీ గుర్తింపు రద్దునకు సిఫారసు చేస్తామని ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ హెచ్చరించింది. అలాగే రూ.15లక్షల వరకు జరిమానా కూడా చెల్లించాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థలపై అనేక ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో కమిషన్ మంగళవారం కీలక ఆదేశాలు జారీచేసింది. కమిషన్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ డి.సూర్యచంద్రరరావు అన్ని ప్రైవేటు విద్యా సంస్థలకు ఈ ఆదేశాలు పంపారు. 'విద్యార్థుల కోర్సులు పూర్తయినా ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆపడం, విద్యా సంస్థల్లో పనిచేసే ఫ్యాకల్టీ ఒరిజినల్ సర్టిఫెట్లు తీసుకోవడం, ప్రభుత్వం నిర్దేశించినదాని కంటే అదనంగా ఫీజులు వసూలు చేయడం లాంటి ఉల్లంఘనలు తరచూ జరుగుతున్నాయి. ఇప్పటికే ఇలాంటి ఫిర్యాదులు అందాయి. విద్యార్థులు, ఫ్యాకల్టీల సర్టిఫికెట్లు నిలిపివేయడం అంటే వారి తదుపరి చదువులు, ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయడమే. ఇలాంటి అక్రమాలకు పాల్పడటం శాసనబద్ధమైన నిబంధనలను ఉల్లఘించడమే. దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నాం. కనుక నిలిపివేసిన సర్టిఫికెట్లను వెంటనే విద్యార్థులు, ఫ్యాకల్టీకి ఇవ్వాలి. ఒకవేళ అదనంగా ఫీజులు వసూలు చేసి ఉంటే వాటిని వెంటనే తిరిగి చెల్లించాలి. ఈ నిబంధనలను పాటించకుండా విద్యార్థులను, ఫ్యాకల్టీని ఇబ్బంది పెట్టే విద్యా సంస్థలకు రూ.15లక్షల వరకు జరిమానా తప్పదు' అని కమిషన్ హెచ్చరించింది. అలాగే ఆ విద్యా సంస్థ అఫిలియేషన్ ఉపసంహరణకు, గుర్తింపు రద్దునకు సిఫారసు చేస్తామని స్పష్టంచేసింది. ఇకపై కమిషన్ రెడ్రెసల్ సెల్ నిరంతరం పర్యవేక్షిస్తుందని, ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని తెలిపింది.

వార్త
07 Nov 2025

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



**కోవూరు, నవంబర్ 6 ప్రభాతవార్త :** కోవూరు మం డలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆ ధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిక్షిం చుకోవాల్సిన భాధ్యత అందరిపై ఉంద న్నారు. వేగవంతమైన పారిశ్రామికరణ త్వరితంగా విస్తరి స్తున్న నగరాలు, పర్యావరణానికి హానికరంగా పరిగణించాయన్నారు. స్వచ్ఛమైన గాలి, పారిశుధ్యమైన జలం లభ్యతకు పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ కళాశాల కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందు కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పీఎం కిషోర్, డాక్టర్ పెంచలయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళికృష్ణ, డిప్లమా ప్లేస్‌మెంట్ అధికారి టి. అనిల్‌కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

వార్త

09 Nov 2025

# గీతాంజలిలో ఆరోగ్యం, పరిశుభ్రతపై వెబినార్

**కోవూరు, నవంబర్ 8(ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి శనివారం వరకు రుతుక్రమ ఆరోగ్యం, పరిశు భ్రతపై వారం రోజుల పాటు వెబినార్ కార్య క్రమా న్ని నిర్వహించినట్లు కళాశాల ఉమెన్ ప్రొటె క్షన్ సెల్ ఆధ్వర్యంలో జరుగుతుందని కన్వీ నర్ కె. విజయ తెలిపారు. ఈ వెబినార్‌కు ఫాతిమా అఫ్రీన్ గ్లోబల్ హాంట్ ఫౌండేషన్ రీసెర్చ్ అసోసియేట్ ముఖ్య




అతిథిగా వ్యవహరి స్తార న్నారు. ఈ వెబినార్‌లో కళాశాలకు సంబంధించిన ప్రథమ బీటెక్ బాలికలు 400 మంది పాల్గొన్నారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. బయట లభించే వివిధ రకాల జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండి ఆరోగ్యం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వెబినార్‌లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, విభాగాధిపతులు, ఉమెన్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఈనాడు
09/11/2025

# భర్తీకాని ఇంజినీరింగ్ సీట్లు 1,764

- ఎంటెక్, ఎంఫార్మసీల్లో 1,296
- ఇదీ ప్రభుత్వ కళాశాలల పరిస్థితి
- స్పాట్ కోటా కింద భర్తీకి అవకాశమివ్వాలని కోరుతున్న విశ్వవిద్యాలయాలు
- అలా చేస్తే నాణ్యత దెబ్బతింటుందని ఆ ప్రతిపాదనలు పక్కన పెట్టిన ఉన్నత విద్యాశాఖ

ఈనాడు, అమరావతి: ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో భారీగా సీట్లు మిగిలిపోయాయి. ఇంజినీరింగ్‌లో 24%, ఎంసీఏ, ఎంబీఏల్లో 28%, ఎంటెక్, ఎంఫార్మసీల్లో 51%, సాధారణ పీజీ కోర్సుల్లో మొదటి విడత పూర్తయ్యాక 67% సీట్లు మిగిలాయి. ఇంజినీరింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అనంతపురం, కాకినాడ, విజయనగరం జేఎన్‌టీయూల్లోనూ 269 సీట్లు భర్తీ కాలేదు. ఒక్క జేఎన్‌టీయూ కాకినాడలోనే 130 మిగిలిపోయాయి. వైఎస్సార్ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్‌లో ఈఏపీసెట్ కింద భర్తీ 3% సీట్లు 4 మాత్రమే నిండాయి.

ఇంజినీరింగ్ సీట్ల భర్తీకి సాంకేతిక విద్యాశాఖ 3 విడతల ప్రవేశాల కౌన్సెలింగ్ నిర్వహించింది. ఈ కౌన్సెలింగ్‌లో చేరిన కొంతమంది ఇతర వాటిల్లో అవకాశాలు రావడంతో ఆ సీట్లను వదులుకున్నారు. కొన్ని బ్రాంచిలకు డిమాండ్ లేకపోవడంతో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. ఎక్కువగా సీఎస్ఈ, ఈసీఈ, ఐటీకి డిమాండ్ నెలకొంది.

## ఎంటెక్, ఎంఫార్మసీల్లోనూ..

- ఎంటెక్, ఎంఫార్మసీల్లో ప్రవేశాలకు నిర్వహించే పీజీఈసెట్‌లో అన్ని ప్రభుత్వ వర్సిటీలు, కళాశాలల్లో కలిపి 2,547 సీట్లు ఉండగా.. 1,251(49%) మాత్రమే నిండాయి.
- ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్‌కు సంబంధించి 3,540 సీట్లు ఉంటే 2,561(72%) భర్తీ కాగా 979(28%) సీట్లు మిగిలాయి.
- ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో మిగిలిపోయిన సీట్లను మెరిట్ ప్రాతిపదికన స్పాట్ కోటాలో భర్తీ చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని వర్సిటీలు కోరుతున్నాయి. తరగతిలో ఎంత మంది విద్యార్థులున్నా బోధనా వ్యయం ఒక్కటేనని, ఎక్కువ మంది పిల్లలు ఉంటే నిర్వహణకు నిధులు వస్తాయని ఉన్నత విద్యామండలి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కానీ, అలా అనుమతిస్తే వర్సిటీల ప్రతిష్ఠ మసకబారుతుందని ఉన్నత విద్యాశాఖ పేర్కొంటోంది.

## సాధారణ పీజీ భారం..

ఎంఏ, ఎంకాం, ఎమ్మెస్సీ, ఎంహెచ్ఆర్ఎం, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంఈడీ, లైబ్రరీ కోర్సుల్లో మొదటి విడత కౌన్సెలింగ్ పూర్తయ్యాక 67% సీట్లు మిగిలిపోయాయి. రెండో విడత కౌన్సెలింగ్ పూర్తయినా.. సీట్లు పొందిన విద్యార్థులు పూర్తిస్థాయిలో చేరలేదు.

- వర్సిటీల్లో సుమారు 50%పైగా సీట్లు ఖాళీగానే ఉన్నాయి. ఆంధ్ర, ఆదికవి నన్నయ, ఆచార్య నాగార్జున, శ్రీవేంకటేశ్వర లాంటి వర్సిటీల్లోనే సాధారణ పీజీ సీట్లు భారీగా మిగిలిపోతున్నాయి.
- పీజీ కోర్సుల్లో పూర్తి స్థాయిలో మార్పు చేయకపోవడం, చదివినా ఉపాధి లభిస్తుందనే భరోసా లేక అభ్యర్థులు చేరేందుకు ఆసక్తి చూపడం లేదు.

**ఇంజినీరింగ్‌లో మిగిలిన సీట్లు**

| వర్సిటీ | సీట్లు | భర్తీ | మిగులు |
|---|---|---|---|
| ఆదికవి నన్నయ | 330 | 257 | 73 |
| ఆచార్య ఎన్జీరంగా | 138 | 54 | 84 |
| ఆచార్య నాగార్జున | 528 | 502 | 26 |
| ఆంధ్ర | 968 | 902 | 66 |
| డా.బీఆర్ అంబేడ్కర్ | 330 | 177 | 153 |
| జేఎన్‌టీయూ అనంతపురం | 1,089 | 1,035 | 54 |
| జేఎన్‌టీయూ కాకినాడ | 825 | 695 | 130 |
| జేఎన్‌టీయూ గురజాడ | 396 | 311 | 85 |
| కృష్ణా | 198 | 100 | 98 |
| రాయలసీమ | 396 | 184 | 212 |
| శ్రీకృష్ణదేవరాయ | 462 | 321 | 141 |
| శ్రీపద్మావతి మహిళ | 396 | 327 | 69 |
| శ్రీవేంకటేశ్వర | 528 | 470 | 58 |
| శ్రీవేంకటేశ్వర వెటర్నరీ | 21 | 17 | 4 |
| యోగి వేమన | 396 | 169 | 227 |
| వైఎస్సార్ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ | 308 | 4 | 304 |
| మొత్తం | 7,289 | 5,525 | 1,764 |

**మొదటి విడత కౌన్సెలింగ్ తర్వాత సాధారణ పీజీ సీట్ల భర్తీ**

| వర్సిటీ | సీట్లు | భర్తీ | మిగులు |
|---|---|---|---|
| అబ్దుల్ హక్ ఉర్దూ | 198 | 18 | 180 |
| ఆదికవి నన్నయ | 2,121 | 675 | 1,446 |
| ఆంధ్ర కేసరి | 600 | 43 | 557 |
| ఆచార్య నాగార్జున | 1,530 | 603 | 927 |
| ఆంధ్ర | 2670 | 1,001 | 1,679 |
| డా.బీఆర్ అంబేడ్కర్ | 811 | 347 | 464 |
| క్లస్టర్ వర్సిటీ | 396 | 32 | 364 |
| ద్రవిడ | 220 | 23 | 197 |
| కృష్ణా | 1047 | 222 | 825 |
| రాయలసీమ | 580 | 181 | 399 |
| శ్రీకృష్ణదేవరాయ | 1504 | 263 | 1,241 |
| శ్రీపద్మావతి మహిళ | 926 | 292 | 634 |
| శ్రీవేంకటేశ్వర | 2917 | 853 | 2064 |
| విక్రమసింహపురి | 1012 | 262 | 750 |
| యోగివేమన | 664 | 101 | 563 |
| జేఎన్‌టీయూ అనంతపురం | 28 | 18 | 10 |
| మొత్తం | 19,404 | 6,124 | 12,280 |

**వార్త**

14 Nov 2025

# గీతాంజలి ఎన్‌ఎస్‌ఎస్ విభాగానికి జేఎన్‌టీయూ పురస్కారం



**కోవూరు, నవంబర్ 13 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ ఎన్‌ఎస్‌ఎస్ విభాగానికి జేఎన్‌టీయూ అనంతపురం విశ్వవిద్యాలయం స్థాయిలో అత్యుత్తమంగా ఎన్‌ఎస్‌ఎస్ విభాగంలో ఎంపికై పురస్కారాన్ని అందుకోవడం త మ కళాశాల పేరు ప్రతిష్టలను మ రింత ఇనుమడింపజేశారని కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం కళాశాల ఆవరణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, జేఎన్‌టీయూ అనంతపురం వైస్ చాన్సలర్ డాక్టర్ సుదర్శనరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కిష్టయ్య చేతుల మీదుగా శాలువా, ప్రశంసాపత్రం, రూ. 5 వేల నగదు పురస్కారం అందుకోవడం తమకెంతో గర్వకారణం అన్నారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మురళీకృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో ముందుకు సాగుతుందన్నారు. ఇటీవల యోగాంధ్ర పోటీల్లో రాష్ట్ర స్థాయిలో నాల్గవ బహుమతి కైవసం చేసుకుందన్నారు. జాతీయ స్థాయి సమైక్యతా శిబిరాల్లో తమ ఎన్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారని, ఇప్పటికే తమ ప్రోగ్రామ్ ద్వారా ఎన్నో ఉచిత వైద్య శిబిరాలను, దంత శిబిరాలను సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం వలనే ఈ విజయం సాధ్యమైందన్నారు. ఇందుకు సహకరిస్తున్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

**ఈనాడు**

14/11/2025

# GEETHANJALI

## INSTITUTE OF SCIENCE & TECHNOLOGY

AUTONOMOUS, NAAC "A" Grade, Accredited by NBA (B.Tech, ECE, EEE & MEC.)

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUA, Anantapur)

3rd Mile, Bombay Highway, Gangavaram(V), Kovur (Md), S.P.S.R. Nellore (Dt) Pin : 524137

**Cell : 99125 66220, 99124 45846** **College Code: GTNN 1** **Web : www.gist.edu.in**

**M.TECH - ADMISSIONS: Category-B (Management Quota)/ SPOT Seats**

Vacant Seats in First Year M.Tech Category - B (Management Quota) / SPOT Seats likely to arise out of not - reporting / dropout / unfilled vacant seats in M.Tech Courses * are to be filled up by the college as per rules. Interested and eligible candidates may attend the college during **15.11.2025 to 17.11.2025** along with Original certificates to register their names.

Admissions will be made as per the guidelines of the **APSCHE/Convener, AP PGECET - 2025.**

- **PG Courses Available: i) M.Tech - CSE**
  **ii) M.Tech - Embedded Systems and VLSI**

**- DIRECTOR.**

ఆంధ్రజ్యోతి
19/11/2025

# ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల సంఘం నూతన కార్యవర్గం

అమరావతి, నవంబరు 18 (ఆంధ్ర జ్యోతి): ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఐనకోయి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా గ్రంధి సత్యనారాయణ, కోశాధికారిగా గద్దె రాజలింగం, ఉపాధ్యక్షులుగా కేవీ సుబ్బారెడ్డి, ప్రగతి కృష్ణారావు, వీవీ నాగేశ్వరరావు, కార్యదర్శులుగా కేవీవీ సత్యనారాయణ., ఎస్.వెంకట రామిరెడ్డి, ఎస్వీ రమణారెడ్డి ఎన్నికయ్యారు.

వార్త
29 Nov 2025

# చదరంగం మెదడుకు మంచి పదును అందిస్తుంది

## - అంతర్ కళాశాలల చెస్ పోటీలకు ఎంపికలు





**కోవూరు, నవంబరు 28 ప్రభాతవార్త :** చదరంగం క్రీడ ద్వారా మెదడు మరింత పదును పదుతుందని జేఎన్‌టీయూ విశ్వ విద్యాలయ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ టి. నారాయణ రెడ్డి తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలోని అనుబంధ కళాశాలల చెస్ పోటీలకు సంబంధించి ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి 100 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం క్రీడ అనేది పురాతన కాలం నుంచి రాజులు, చక్రవర్తులు ఆడే ప్రతిష్టాత్మక క్రీడ అన్నారు. ఈ క్రీడ 15వ శతాబ్దం నుండి భారతదేశంలో ప్రముఖ స్థానం ఆక్రమించిందన్నారు. ప్రాచీనకాలంలో అనేకమంది రాజులు , చక్రవర్తులు చదరంగం క్రీడ ద్వారా తమ యుద్ధ వ్యూహాలకు పదును పెట్టేవారన్నారు. ఈ చదరంగం క్రీడ ఆడడం ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, ఆలోచనా విధానం అభివృద్ధి చెందుతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి విద్యార్థి చెస్ క్రీడను తమ జీవితాల్లో అంతర్భాగంగా మార్చుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై. సుమన్ మాట్లాడుతూ భారతీయ చెస్ క్రీడాకారులు కోనేరు హంపి, డి. గుకేష్, ప్రజ్ఞానందన్ వంటి క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో కొనసాగడం భారతదేశానికి గర్వ కారణం అన్నారు. భారతీయ చెస్ క్రీడ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని భారతదేశ కీర్తిప్రతిష్టతలను అంతర్జాతీయ స్థాయికి నిలపాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎస్‌వీఎల్ఎస్ కుమార్, కళాశాల విభాగాధిపతి పి. ఉమా సాయికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ పి. అశోకకుమార్, సహాయక ఫిజికల్ డైరెక్టర్ అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు. అనంతపురం పరిధిలోని వివిధ కళాశాలల నుంచి వచ్చిన 100 జట్లు ఈ ఎంపికలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ నారాయణరెడ్డి, చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై. సుమన్‌లను కళాశాల యాజమాన్యం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

ప్రజాశక్తి
2025-11-29

# చెస్ పోటీలు ప్రారంభం

**ప్రజాశక్తి-కోవూరు** : గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం జెఎన్‌టియు అనంతపురంకు చెందిన అనుబంధ కళాశాలల చెస్ ఎంపికల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి దాదాపు 100 జట్లు పాల్గొన్నాయి. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఎన్‌టియు -ఎ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రొఫెసర్ టి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ చెస్ క్రీడ రాజులు, చక్రవర్తులు ఆడే ప్రతిష్టాత్మకమైన క్రీడగా 15వ శతాబ్దం నుండి భారతదేశంలో ప్రముఖ స్థానం సంపాదించిందని తెలిపారు. మరొక విశిష్ట అతిథి ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై.సుమన్ మాట్లాడుతూ భారతీయ చెస్ క్రీడాకారులలో డి.గుకేష్, ప్రజ్ఞానంద, కోనేరు హంపి వంటి ఆటగాళ్ళు ప్రపంచ పటంలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి వై.విజయ శంకర్ రెడ్డి, అడ్మిషన్ డీన్ డాక్టర్ టి.ఎస్.వి.ఎల్.ఎస్. కుమార్, విభాగాధిపతి పి.ఉమాసాయికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ పి.అశోక్‌కుమార్, సహాయ పి.డి. అనిల్ కుమార్, ఇతర విభాగాధిపతులు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఈనాడు**

29/11/2025

# చెస్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకోండి



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**కోవూరు, న్యూస్‌టుడే:** చదరంగం ఆడటంతో విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆలోచన విధానం, సృజనాత్మకత పెరుగుతుందని జేఎన్‌టీయూఏ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ నారాయణరెడ్డి అన్నారు. గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూ అనంతపురం అంతర కళాశాలల చెస్ ఎంపిక పోటీలు శుక్రవారం నిర్వహించారు. పోటీల్లో దాదాపు వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కోనేరు హంపి, గుకేష్, ప్రజ్ఞానందన్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పీడీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ మొత్తం ఆరుగురు విద్యార్థులు, ఆరుగురు విద్యార్థినులు ఎంపికయ్యారని.. వీరు జాతీయ స్థాయిలో ఆడతారని తెలిపారు. కార్యక్రమంలో ఏపీ చెస్ అసోషియేషన్ కార్యదర్శి సుమన్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**సాక్షి**

29/11/2025

# ఉత్సాహంగా చెస్ పోటీలు

కోవూరు: జేఎన్టీయూ, అనంతపురం పరిధిలోని అనుబంధ కళాశాలలకు సంబంధించిన చెస్ పోటీలను గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి 100 జట్లు హాజరయ్యాయి. జేఎన్టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ నారాయణ రెడ్డి, చెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుమన్, కళాశాల కోశాధికారి విజయశంకర్‌రెడ్డి, డీన్ కుమార్, విభాగాధిపతి ఉమా సాయికృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనాడు

02/12/2025

# దేవగుడి చిత్ర యూనిట్ సందడి



**కోవూరు, న్యూస్‌టుడే:** కోవూరు మండలం గంగవరం ఇంజినీరింగ్ కళాశాలలో దేవగుడి చిత్ర యూనిట్ సభ్యులు సోమవారం సందడి చేశారు. చిత్రంలోని హీరో, హీరోయిన్‌లు అభినవ శౌర్య, అనుశ్రీ సినిమాలోని పాటలకు స్టెప్పులేసి, డైలాగులతో అలరించారు. కళాశాల సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ శ్రావణ్‌కుమార్, డీన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాక్షి

02/12/2025

# గీతాంజలిలో సినీ యూనిట్ సందడి

నెల్లూరు(టౌన్): కోవూరు సమీపంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం దేవగుడి చిత్ర యూనిట్ సందడి చేసింది. పుష్యమి ఫిలిమ్ మేకర్స్ పతాకంపై బెల్లం రామకృష్ణారెడ్డి దర్శకత్వంలో నిర్మించిన సినిమాలోని పాటను ప్రదర్శించారు. హీరోయిన్ అనుశ్రీ సినిమాలోని కొన్ని డైలాగులను చెప్పారు. హీరో, హీరోయిన్ మరో పాటకు డ్యాన్స్ వేసి అలరించారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేవగుడి సినిమా ఈనెల 19న విడుదలవుతుందన్నారు. రెండు రోజులు ముందుగానే నెల్లూరులో ప్రివ్యూ షోలు వేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ సుబ్బారావు,



కళాశాలలో దేవగుడి చిత్ర యూనిట్

వైస్ ప్రిన్సిపల్ శ్రావణ్‌కుమార్, డీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
02/12/2025

# 'గీతాంజలి'లో దేవగుడి చిత్ర బృందం సందడి




కళాశాలలో దేవగుడి చిత్ర యూనిట్

నెల్లూరు(విద్య), డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం దేవగుడి చిత్ర బృందం సందడి చేసింది. ఆ సినిమా నిర్మాత, దర్శకుడు బెల్లం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆశీర్వదించేలా సినిమా నిర్మాణం చేపట్టామని, హీరో అభినవ్ శౌర్య చేసిన సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. సినిమాను ఈనెల 19న విడుదల చేస్తామని, నెల్లూరులో రెండు రోజుల ముందుగానే ప్రివ్యూ షో వేస్తున్నామని ప్రకటించారు. అనంతరం ఈ సినిమాలోని పాటలను గాయకులు పాడగా నటీనటులు డ్యాన్సలు వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎస్ సుధాకర్‌రెడ్డి, డైరెక్టర్ గుండ్లపల్లి సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ కలికి శ్రవణ్‌కుమార్, డీన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
06/12/2025

# రైలు ప్రమాదాలు గుర్తించొచ్చు

కిశోర్, వాణి, ఎస్కే బేగం, సుభాషిణి, సుధీర్ కుమార్, ఉమాసాయి కృష్ణలు బృందంగా ఏర్పడి 'రైల్వే ట్రాక్ ఇన్‌స్పెక్షన్ యూజింగ్ రోబో'ను తయారు చేశారు. ఈ రోబోను రైల్వే ట్రాక్ మధ్యలో పంపుతారు. ట్రాక్‌లో ఏవైనా సమస్యలున్నా.. ఏదైనా వస్తువులు అడ్డుగా ఉన్నా.. వెంటనే గుర్తించి సమీప రైల్వేస్టేషన్‌లో ఉన్న కంట్రోల్ గదికి చిత్రాలతో సహా సమాచారం చేరవేస్తుంది. ఈ పని చేయాలంటే ప్రత్యేకించి ట్రాక్‌మెన్ పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. ఈ రోబో సాయం తీసుకుంటే సమయం ఆదాతో పాటు ట్రాక్ గన్‌మెన్ శ్రమ తగ్గుతుంది.



రోబో పనితీరును వివరిస్తున్న అధ్యాపకులు

07 Dec 2025

# ఇండో ఎంఐఎం ప్రాంగణ ఎంపికల్లో గీతాంజలి బీటెక్ విద్యార్థుల ప్రతిభ

**కోవూరు, డిసెంబరు 6, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లోని బీటెక్ విద్యార్థులు తమిళనాడు రాష్ట్రంలోని శ్రీ



పెరంబు చెందిన ఇండో ఎంఐఎం సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 64 మంది విద్యార్థులు అత్యంత ప్రతిభ ప్రదర్శించి ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ శ్రీ ఎన్ సుధాకర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీ డాక్టర్ జి సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు కోర్ రంగం లో ఉద్యోగాలకు ఎంపిక కావడం తమకు ఎంతో గర్వకారణం అని తమ కళాశాల కేవలం సాంకేతిక విద్యాబోధన మాత్రమే కాక విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో అవిశ్రాంత కృషి చేస్తుందని తెలియజేశారు డిప్లమా ప్లేస్మెంట్ అధికారి శ్రీ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికలు క్లిష్టం గా జరుగుతున్న నమయంలో తమ కళాశాల బీటెక్ విద్యార్థులు 64 మంది కోర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం సంతోషించదగిన విషయమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రావణ్ కుమార్ గారు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎం మహేంద్ర బాబు గారు అడ్మిషన్స్ డీన్ శ్రీ డాక్టర్ టి ఎన్ వి ఎల్ ఎన్ కుమార్ గారు ఇతర డీన్ లు విభాగాధిపతులు ప్లేస్మెంట్ కోఆర్డినేటర్స్ బృందం పాల్గొని ఎంపికైన విద్యార్థులు అభినందించారు

2025-12-07

# గీతాంజలి విద్యార్థుల ప్రతిభ


**ప్రజాశక్తి-కోవూరు:** జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బీటెక్ విద్యార్థులు, తమిళనాడు రాష్ట్రంలోని శ్రీపెరంబూర్‌లోని ఇండో ఎంఐఎం సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో మెరిసి, మొత్తం 64 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విషయంను కళాశాల సెక్రటరీ ఎన్ సుధాకర్ రెడ్డి పత్రికా ప్రకటనలో వెల్లడించారు.కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి సుబ్బారావు మాట్లాడుతూ, తమ కళాశాల విద్యార్థులు కోర్ రంగ ఉద్యోగాలకు ఎంపిక కావడం గర్వకారణమని, సాంకేతిక విద్యతో పాటు ఉపాధి అవకాశాల కోసం కళాశాల నిరం తరం కృషి చేస్తుందని తెలిపారు.డిప్లమా ప్లేస్మెంట్ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రాంగణ ఎంపికలు కఠినంగా జరుగుతున్న సమయంలో 64 మంది విద్యార్థులు కోర్ రంగంలో ఉద్యోగాలు సాధించడం సంతోషించదగిన అంశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రావణ్ కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎం మహేంద్ర బాబు, అడ్మిషన్స్ డీన్ డాక్టర్ టి ఎస్ వి ఎల్ ఎన్ కుమార్, ఇతర డీన్లు, విభాగాధిపతులు, ప్లేస్మెంట్ కో ఆర్డినేటర్లు పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఈనాడు
08/12/2025

# 3 కోర్ బ్రాంచీలుంటేనే అదనపు బీటెక్ సీట్లు

- ఏప్రిల్ 30 నాటికి ఇంజినీరింగ్ కళాశాలలకు అనుమతులు జారీ
- ఆగస్టు 14 నుంచి ఫస్టియర్ తరగతులు ప్రారంభం: ఏఐసీటీఈ వెల్లడి

బీటెక్ సీట్లు పెంచుకోవాలంటే ఈసారి కేవలం నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బీఏ) ఉంటే సరిపోదు. కచ్చితంగా మూడు కోర్ ఇంజినీరింగ్ బ్రాంచ్ కోర్సులు తప్పనిసరి. ఇప్పటికే ఈ నిబంధన ఉన్నా అందులో కనీసం రెండు కంప్యూటరేతర బ్రాంచీలు తప్పనిసరిగా ఉండాలి. ఈ మేరకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం(2026-27) ఇంజినీరింగ్ కళాశాలలకు అనుమతుల విధాన పత్రాన్ని తాజాగా విడుదల చేసింది. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌కు సంబంధం లేనివి కనీసం రెండు కోర్ బ్రాంచీలు ఉంటేనే అదనపు సీట్లు మంజూరు చేస్తామని పేర్కొంది. కోర్ బ్రాంచీలను మూసివేస్తున్నారని, ఇంజినీరింగ్ కళాశాల అంటే కంప్యూటర్ సైన్స్ అన్నట్లు పరిస్థితి మారిపోయిందన్న ఆందోళన నిపుణుల్లో వ్యక్తమవుతోంది. కోర్ అయిన ఈసీఈ, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ వంటి వాటి స్థానంలో సీఎస్ఈ- ఏఐ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ తదితర స్పెషలైజేషన్లను ప్రవేశపెడుతున్నారు. ఈక్రమంలోనే ఏఐసీటీఈ ఈ నిర్ణయం తీసుకుంది. గత ఏడాది వరకు ఎన్‌బీఏ గుర్తింపు ఉంటే అదనపు సీట్లు పెంచుకునే వీలుండేది. ఈసారి నుంచి అది కుదరదు.




## ముందుగానే అనుమతులు...

ఏఐసీటీఈ జారీ చేసే అనుమతుల షెడ్యూల్‌ను పరిశీలిస్తే ఈసారి చాలా ముందుగానే కళాశాలలకు అనుమతులను జారీ చేయనున్నట్లు స్పష్టమవుతోంది. ప్రస్తుత సంవత్సరం అది జూన్ వరకు కొనసాగింది. ఈసారి ఏప్రిల్ 30 నాటికి ఏఐసీటీఈ అనుమతులు ఇస్తుంది. ఆయా వర్సిటీలు మే 31 నాటికి అనుబంధ గుర్తింపు జారీ చేయాలి. బీటెక్ ప్రథమ సంవత్సరం తరగతులు ఆగస్టు 14 నుంచి ప్రారంభమవుతాయి.

■ ఇప్పటివరకు వర్కింగ్ ప్రొఫెషనల్స్ కోసం సాయంత్రం కోర్సులు ప్రవేశపెట్టాలంటే ఆ కళాశాలలో మూడేళ్ల పాటు రెగ్యులర్ సీట్లు సగటున 80 శాతం నిండాలి. అప్పుడే ఏఐసీటీఈ అనుమతి ఇచ్చేది. ఈసారి ఆ నిబంధనను ఎత్తివేశారు. నిబంధనల ప్రకారం కళాశాలలు నడుస్తుంటే చాలు.. సాయంత్రం కోర్సులను మంజూరు చేస్తారు.

■ అనుభవపూర్వక అధ్యయన కోర్సులను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టనున్నారు. అంటే పరిశ్రమల్లోనే 50 శాతం అనుభవాన్ని పొందుతారు. లేదా పని ఆధారంగా నేర్చుకుంటారు. అక్కడ ప్రాజెక్టు ఆధారంగా నేర్చుకోవడం, ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమల ఎసైన్‌మెంట్లు చేస్తుంటారు. వర్కింగ్ ప్రొఫెషనల్స్(ఉద్యోగులు) లేదా నైపుణ్యాలను పెంచుకునే వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ జాబితాలో ఉన్న వాటికే ఈ కోర్సులకు అనుమతిస్తారు. ఆ కళాశాలలు రూ.100 కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న పరిశ్రమలతో ఎంఓయూ కుదుర్చుకోవాల్సి ఉంటుంది. సిలబస్ సైతం కళాశాలలు, పరిశ్రమల నిపుణులు కలిసి రూపొందిస్తారు.

■ ఇప్పటివరకు యూజీ, పీజీ కోర్సుల్లో విదేశీ విద్యార్థులకు సూపర్‌న్యూమరరీ కింద 15 శాతం సీట్లు కేటాయించేవారు. ఇక నుంచి ఇంజినీరింగ్ పీజీ, ఇంజినీరింగేతర కోర్సులకు సంబంధించి యూజీ, పీజీలో 25 శాతానికి పెంచారు.

- ఈనాడు, హైదరాబాద్

వార్త

09 Dec 2025

# పాలిటెక్నిక్ విద్యపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, డిసెంబరు8 ప్రభాతవార్త :** పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలకమని, అనంతరం విద్యార్థులు డిప్లమా కోర్సుల్లో చేరితే మంచి భవిష్యత్తు ఉందని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ డిప్లమా కళాశాల అధ్యాపకులు ఎస్. వెంకట్, ఎస్కే అవేజ్‌లు తెలిపారు. కోవూరులోని వచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాలలో సోమవారం వారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్యపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో నెల్లూరు జిల్లా పెద్ద పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందే పరిస్థితి ఉందన్నారు. తడలోని శ్రీసిటీ, పెళ్లకూరులోని సెజ్‌లలో ఇప్పటికే అనేక పరిశ్రమలు స్థాపించబడ్డాయన్నారు. రానున్న రోజుల్లో డిప్లమా విద్యార్థులకు భారీ డిమాండ్ ఉంటుందన్నారు. తద్వారా డిప్లమా విద్యార్థులకు చక్కని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

వార్త
17 Dec 2025

# వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త** : వ్యక్తిగత పరిశుభ్రతపై కళాశాల విద్యార్థినులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ దుర్గా అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామం లోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళ వారం చర్మ సంబంధిత వ్యాధులు , వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై రెండవ సంవత్సరం బీటెక్ విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రస్తుతం ఈ శీతాకాలంలో చర్మరక్షణకు సంబంధించిన పలు విషయాలపై విద్యార్థినులు అవగాహన పెంచు కోవా లన్నారు. చర్మ వ్యాధులు రాకుండా తగు నివారణ చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఎస్కే గులాబీ తెలిపారు. డైరెక్టర్ డాక్టర్ జీ. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాలలో అసంఖ్యాకమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, కాలుష్య నివారణ, సామాజిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ రెడ్డి, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె. విజయ, తదితరులు ఉన్నారు.

2025-12-17

# చర్మ సంబంధిత వ్యాధులపై అవగాహన

**ప్రజాశక్తి-కోవూరు** : గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో మంగళవారం ద్వితీయ సంవత్సరం బీటెక్ విద్యార్థినుల కోసం హెచ్‌పివి, చర్మ సంబంధిత వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. కిమ్స్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీదుర్గ హెచ్‌పివి, ఋతుస్రావ సమస్యలు, పిసిఒడికి సంబంధించిన అంశాలపై వివరించి, వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిష్కారాలను సూచించారు. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ చర్మవ్యాధుల నిపుణురాలు డాక్టర్ ఎస్.కె. గులాబీ, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ కన్వీనర్ డా. కె. విజయతో పాటు విభాగ సభ్యులు పాల్గొన్నారు.

వార్త
23 Dec 2025

# గణిత మేధావి రామానుజన్ జీవితం ఆదర్శం



**కోవూరు,డిసెంబరు 22ప్రభాతవార్త :** అంర్జాతీయ స్థాయిలో భారతీయ గణితానికి గుర్తింపు గౌరవాన్ని తెచ్చిన గణిత మేధావి రామానుజన్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలోశుక్రవారం ప్రముఖ భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 129వ జయంతి వేడుకలు పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నంచే రామానుజన్ తన అసమాన గణిత శాస్త్ర పాండిత్యంతో ప్రపంచ మేధావులను సైతం ఆశ్చర్య చకితులను చేశారన్నారు. రేఖా గణితం, ఆల్‌జీబ్రా, కలనగణితం, గణిత శాస్త్ర శాఖలలో రామానుజన్ విస్తృతమైన పరిశోధనలు చేసి అసంఖ్యాకమైన గణిత సూత్రాలను, సిద్ధాంతాలను ప్రతిపాదించారన్నారు. ఆయన ప్రతిపాదించిన ఆవిష్కరణాత్మక సిద్ధాంతాలు నేటికీ ప్రపంచ వ్యాప్తంగా గణిత శాస్త్రజ్ఞులను ఉత్తేజపరుస్తున్నాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రవణ్‌కుమార్‌మాట్లాడుతూ భారతీయ యువ గణిత శాస్త్రజ్ఞులకు రామానుజన్ జీవితం ఆదర్శనీయమన్నారు. ఆయన చూపిన బాటలో పయనించి గణిత శాస్త్రంలో ప్రపంచ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ కళాశాలలో విద్యార్థుల్లో గణిత శాస్త్రం పట్ల మరింత అవగాహన కల్పిస్తూ సృజనాత్మక ఆవిష్కరణకు దోహదం చేసే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎస్‌అండ్‌హెచ్ విభాగాధిపతి పీఎం కిషోర్, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ కె. విజయ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రజాశక్తి
2025-12-23

**ప్రజాశక్తి-కోవూరు:** జిల్లాలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. కళాశాల సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం, ఎన్ఎస్ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో భారతీయ గణిత శాస్త్రవేత్త ఎస్. రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి
23/12/2025

# మే 12 నుంచి ఈఏపీసెట్

**మే 4న లాసెట్, ఎడ్‌సెట్.. పలు ప్రవేశ పరీక్షల షెడ్యూలు విడుదల**

అమరావతి, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): వచ్చే 2026-27 విద్యా సంవత్సరంలో పలు కోర్సుల్లో అడ్మిషన్లకు సంబంధించి నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూలును ఉన్నత విద్యామండలి సోమవారం విడుదల చేసింది. ఇంజనీరింగ్ అడ్మిషన్ల కోసం ఈఏపీసెట్‌ను వచ్చే ఏడాది మే 12 నుంచి 18వ తేదీన మధ్య ఐదు రోజులు నిర్వహించనున్నట్లు తెలిపింది. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు ఈఏపీసెట్ పరీక్షలు 19, 20 తేదీల్లో జరుగుతాయని వెల్లడించింది. ఈ ఏడాది మే 19న ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కాగా, వచ్చే ఏడాది వారం ముందుగానే పరీక్షలు నిర్వహించేలా ఉన్నత విద్యామండలి ప్రణాళిక రూపొందించింది. అలాగే త్వరలో అడ్మిషన్ల షెడ్యూల్‌ను కూడా ప్రకటించేందుకు సన్నద్ధమవుతోంది. ఆలస్యం జరుగుతుందనే విమర్శలు రాకుండా వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా ఎడ్‌సెట్, లాసెట్ మినహా మిగిలిన అన్ని ప్రవేశ పరీక్షలు రోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో జరుగుతాయి.

**ప్రవేశ పరీక్షల షెడ్యూలు ఇదీ..**

| ప్రవేశ పరీక్ష | నిర్వహణ తేదీలు | సెషన్లు |
|---|---|---|
| ఈసెట్ | ఏప్రిల్ 23 | 2 |
| ఐసెట్ | ఏప్రిల్ 28 | 2 |
| పీజీఈసెట్ | ఏప్రిల్ 29, 30, మే 2 | 6 |
| లాసెట్ | మే 4 | 1 |
| ఎడ్‌సెట్ | మే 4 | 1 |
| పీజీసెట్ | మే 5, 8- 11 | 10 |
| ఈఏపీసెట్ (ఇంజనీరింగ్) | మే 12- 15, 18 | 10 |
| ఈఏపీసెట్ (అగ్రి, ఫార్మసీ) | మే 19, 20 | 4 |

2025-12-27

# జిల్లా క్రీడల్లో 'గీతాంజలి' కీర్తి పతాకం

- వరుసగా నాలుగోసారి ఓవరాల్ ఛాంపియన్



జిల్లా క్రీడల్లో సత్తా చాటిన 'గీతాంజలి' విద్యార్థులు

**ప్రజాశక్తి-కోవూరు**

గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో డిసెంబర్ 21, 22 తేదీల్లో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ (ఐపిఎస్‌జిఎం) జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అద్భుత విజయాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి ఎస్.సుధాకర్ రెడ్డి శుక్రవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కళాశాల కోశాధికారి వై.విజయశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల్లో బాలికలు వ్యక్తిగత ఛాంపియన్‌షిప్, గేమ్ ఛాంపియన్‌షిప్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్ డబుల్స్, షటిల్ డబుల్స్, కోకో, వాలీబాల్, ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్స్‌లో ప్రథమ స్థానాలు సాధించారని తెలిపారు. అలాగే బాలురు బాల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ డబుల్స్, షటిల్ డబుల్స్‌లో విజేతలుగా నిలిచి కబడ్డీ, వాలీబాల్‌లో తృతీయ స్థానాలు సాధించారని వివరించారు. వరుసగా నాలుగోసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించడం గర్వకారణమని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులు జనవరి 28, 29, 30 తేదీల్లో తిరుపతిలోని ఎస్.వి. పాలిటెక్నిక్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ అండ్ డైరెక్టర్ డాక్టర్ జి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రావణ్ కుమార్, ప్రిన్సిపాల్ ఎం.మహేంద్రబాబు, అసిస్టెంట్ పీడీ టి.అనిల్‌కుమార్, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## సాక్షి

27/12/2025

# రాష్ట్రస్థాయి పోటీలకు పాలిటెక్నిక్ విద్యార్థులు



గీతాంజలి విద్యార్థులకు అభినందన

**కోవూరు:** గూడూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జరిగిన అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో కోవూరు గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. అత్యధిక పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను కళాశాల సిబ్బంది శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా కోశాధికారి వై విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ బాలికల విభాగంలో వ్యక్తిగత చాంపియన్‌షిప్‌తో పాటు గేమ్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే టేబుల్ టెన్నిస్, షటిల్, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో బాలికలు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. కళాశాల డైరెక్టర్ జీ సుబ్బారావు, వైస్‌ప్రిన్సిపల్ శ్రావణ్‌కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ మహేంద్ర బాబు,అసిస్టెంట్ పీడీ అనిల్‌కుమార్ పాల్గొన్నారు .

వార్త

27 Dec 2025

# జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో గీతాంజలి పాలిటెక్నిక్ విద్యార్థుల విజయభేరీ



కోవూరు, డిసెంబరు26 ప్రభాతవార్త : గూడూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిసెంబర్ 21 నుంచి నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ , పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో గీతాంజలి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించారని కళాశాల కార్యదర్శి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో క్రీడాకారులకు సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం చదువే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడల పట్ల కూడా ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా దేహదారుఢ్యంపెరిగి మానసిక ఉల్లాసం కూడా పెరుగుతుందన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు వరుసగా నాల్గవ సారి ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించడం తమకెంతో గర్వకారణం అన్నారు. బాలికల వ్యక్తిగత చాంపియన్ షిప్, బాలికల గేమ్ చాంపియన్ షిప్, టేబుల్ టెన్నిస్, షటిల్, ఖోఖో, వాలీబాల్‌లో కూడా తమ పాఠశాల బాలికలు ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. గెలుపొందిన విద్యార్థులు జనవరి 28,29,30 తేదీల్లో ఎస్వీ పాలిటెక్నిక్ తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి స్పోర్ట్స్‌లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణ్‌కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్రబాబు, కళాశాల అసిస్టెంట్ పీడీ అనిల్‌కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

వార్త

29 Dec 2025

# జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొన్న గీతాంజలి విద్యార్థులు



**కోవూరు, డిసెంబరు27 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎస్ వెంకట ఆనంద్, పి. రాజేశ్వరిలు ఈ నెల 17వ తేది నుంచి 23 తేది వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొన్నారని కళాశాల కార్యదర్శి ఎస్. సుధాకర్‌రెడ్డి తెలిపారు.ఈ  మేరకు శనివారం కళాశాల ఆవరణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం తరపున అనంతపూర్ జేఎన్‌టీయూ నుంచి విద్యార్థులు ఈ జాతీయ సమైక్యతకు ఎంపికయ్యారన్నారు. ఈ పోటీల్లో తమ విద్యార్థి ఎస్.వెంకట ఆనంద్ వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి పొంది గోల్డ్ మెడల్ సాధించారన్నారు. అదేవిధంగా రంగోలి పోటీలో రాజేశ్వరికి తృతీయ బహుమతి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఇరు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులు రెడ్డి, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, అడ్మిన్ డాక్టర్ శ్రీ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, ఏఐడీఎస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. సాయి సింధూరి, ఎస్‌కే ఖాజా రసూల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు.

సాక్షి

28/12/2025

# జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

**కోవూరు:** మండల పరిధిలోని గంగవరంలో ఉన్న గీతాంజలి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ సుధాకర్‌రెడ్డి శనివారం మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో ఈనెల 17 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ సమైక్యతలో తమ కళాశాలకు చెందిన ఎస్.వెంకట ఆనంద్, పి.రాజేశ్వరి జాతీయ స్థాయి శిబిరానికి ఎంపికై సత్తా చాటడం అభినందనీయమన్నారు. వక్తృత్వ పోటీల్లో ఎస్.వెంకట ఆనంద్ గోల్డ్ మెడల్ కైవసం చేసుకోగా, రంగోలీ పోటీల్లో పి.రా



జేశ్వరి తృతీయ బహుమతి సాధించారని తెలిపారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

**వార్త**

31/12/2025

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి





కోవూరు, డిసెంబరు30 ప్రభాతవార్త : ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ భావి జీవితానికి బాటలు వేసుకోవాలని కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ అధికారి సీహెచ్‌వీ శేషయ్య అన్నారు. కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలో ఉన్న గీతాంజలి కళాశాలలో సేవ్ బీచ్ బాగ్ డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమంలో బాగంగా .రెండ 'సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన శారీరక, మానసిక ఆరోగ్యం క్షీణిస్తాయన్నారు. ముఖ్యంగా మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తి తన శరీరంపై, మెదడుపై అదుపు కోల్పోతాడన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించినా, తమ దగ్గర ఉంచుకున్నా అటువంటి వ్యక్తిని చట్టం కఠినంగా శిక్షిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఇంజనీరింగ్ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల పట్ల తమ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూనే ఉన్నామన్నారు. అదేవిధంగా సముద్ర స్నానానికి వెళ్లినప్పుడు వీలైనంత వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి. కిషోర్ బాబు, ఎం. జానకిరామ్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

**సాక్షి**

31/12/2025

# చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం

కోవూరు: చెడు వ్యసనాలతో జీవితాలు నాశనం అవుతాయని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఇసుకపల్లి కోస్టల్ సెక్యూరిటీ సిబ్బంది కోరారు. గంగవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 'సేఫ్ బీచ్ బాత్, డ్రగ్స్ నియంత్రణ' అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోస్టల్ సెక్యూరిటీ అధికారి సీహెచ్‌వీ శేషయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే శారీరక, మానసిక ఆరోగ్యం క్షీణించడమే కాకుండా మెదడుపై నియంత్రణ కోల్పోతారన్నారు. అలాగే మెరైన్ పొల్యూషన్ (సముద్ర కాలుష్యం) పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలు, ర్యాగింగ్ వంటి సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ సముద్ర స్నానాల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు.



మాట్లాడుతున్న కోస్టల్ సెక్యూరిటీ అధికారి శేషయ్య